ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
10-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 310, పేజీలు : 10+6 వెల : 6.50

**ఆయుధ వ్యాపారి విక్టర్ బౌట్‌ను రష్యాకు అప్పగించిన అమెరికా** 5లో

**ఉమ్మడి పౌరస్మృతిపై దద్దరిల్లిన రాజ్యసభ**

# 'అల'కల్లోలం



సముద్రతీరంలో ఎగసిపడుతున్న అలలు

## మాండూస్ తుఫాను ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు

## నెల్లూరు, చిత్తూరు జిల్లాలు సహా పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవు

## కాకినాడ- ఉప్పాడ తీరంలో 10మీటర్లు ముందుకు వచ్చిన సముద్రం

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మాండూస్ తుఫాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి.సాధారణ జల్లు వానలుగా ఉన్న ఇవి మోస్తరు నుంచి భారీ వర్షాలుగా మారే అవ కాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులు వీస్తున్నాయి.మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి..ఇప్పటికే సముద్ర తీరాల్లో తుఫాను ప్రభావంతో అలలు ఎగసి పడుతున్నాయి.దీంతో ఆయా ప్రాంతాల్లో బీచ్‌ల సందర్శనాన్ని నిలిపి వేయాలని ప్రభుత్వం ఆదేశించింది.పార్కులను మూసివేసింది.తుఫాను ఉధృతమయ్యే చోటు చేసు కునే పరిణామాలను దృష్టిలో ఉంచుకుని నెల్లూరు, చిత్తూరుతో సహా పలుజిల్లాలో పాఠశాలలకు, కళా శాలకు శెలవులను ప్రకటించారు.నెల్లూరు జిల్లాలో మాండూస్ తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తు న్నాయి. వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తుఫానుకు సంబంధించి జిల్లా అధికార యంత్రాం గంతో సమీక్షను నిర్వహించారు. తిరుపతి జిల్లాలో తుఫాను ప్రభావం ఉండే అవ కాశాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సహాయక చర్యలు ము మ్మ రం చేసారు.తిరుపతిలోని లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రజలకు సహకయక చర్యలు చేపట్టారు.తిరుపతిలో నగర పాలక సంస్థ కమీషనర్ అనుపమ ఆధ్వర్యంలో ఈ సహాయక చర్యలు జరుగుతున్నాయి. బాధితులకు సహాయం గా ఉండేందుకు నగర పరిధిలో హెల్ప్‌లైన్ నెం బరును ఏర్పాటు చేసారు. మాండూస్ తుఫాను ప్రభావంతో తూర్పు గోదావరి జిల్లాలో వాతారణం చల్లబడింది. ఆకాశం మేఘావృ ≫2

### మూడు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్

**చెన్నై:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ మాండూస్ తీవ్ర తుపాన్ అతి తీవ్ర తుపాన్‌గా మారే సూచనలున్నాయని భారత వాతావరణ విభాగం(ఐఎండి) తెలిపింది. పుదుచ్చేరి, శ్రీహరికోట మధ్య శుక్రవారం అర్ధరాత్రి లేదా శనివారం తెల్ల వారుజామున ఇదితీరందాటనుందని పేర్కొంది. తీరం దాటే సమయంలో 89 నుంచి 117 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశమున్నదని తెలిపింది. దాంతో, తుపాన్ ప్రభావం చూపే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి రాష్ట్రా ల్లోని పలు జిల్లాల్లో రెడ్ అలర్ట్ ≫2

# ఆహార శుద్ధి రంగంలో రాష్ట్రం ప్రత్యేకం

## శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు ల్యాండ్ బ్యాంకు..

## ఈ రంగంలోకి ఉద్యానసాగు పరిధిలోని అన్నిపంటలు: సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారశుద్ధి రంగంలో మేక్‌ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కన్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులు ఆదేశించారు.రైతులను ఉద్యానపంటల సాగులో ప్రోత్సహించేందుకు అన్ని రకాలుగా ప్రభుత్వం ప్రోత్సాహన్ని అందిస్తోందని తెలిపారు.వ్యవసాయాన్ని అత్యంత కీలక ఆర్థిక వనరుగా గుర్తించినట్లు సీఎం తెలిపారు. వ్యవసాయరంగంలో కౌలు,చిన్న,సన్నకారు రైతాంగానికి భాగస్వామ్యాన్ని అందిస్తున్నామన్నారు.వారికి రైతు భరోసా పెట్టుబడి సాయంతో పాటుగా బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామన్నారు.అన్ని రకాల రాయితీలను వారి అందిస్తోన్నట్లు వివరించారు.ఆహారశుద్ధి రంగంలో కొత్త విధానం అమలు ద్వారా ప్యాకేజింగ్ పరిశ్రమకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టామన్నారు. రైతు ఆధారిత విధానంగానే దీనికి ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ తెలిపారు.ఆహార శుద్ధి రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఉద్యానపంట సాగు, వాణిజ్యపంటల సాగును మార్కెట్ స్థితి గతులకు అనుగుణంగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు వీలుగా నూతన ఆహారశుద్ధి విధానం అమల్లోకి వచ్చినందున రైతుభరోసా కేంద్రాలు ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలుగా మారనున్నట్లు ముఖ్యమ ంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు నైపుణ్యాభివృద్ధి సంస్థలు, ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్ల అభివృద్ధి, ఆహార న్యాణ్యతా పరీక్ష కేంద్రాలు, విత్తన నిర్వాహణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో వ్యవసాయ.ఉద్యానశాఖాధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల న్నారు. ప్రాసెసింగ్ రంగంలో మామిడి,అరటితో ,చీనీ,బత్తాయిలతో పాటుగా టమోటోను ప్రోత్స హించాలన్నారు.ఉద్యానరంగంలో అన్ని ఉత్పత్తులను ప్రాసెసింగ్ రంగంలోకి తీసుకుని రావడం వలన రైతు సాగుపై మరింత ఆసక్తి పెరుగుతుందన్నారు,దీనితో పాటు ఆర్థికంగా పరిపుష్టంకాగల మనే నమ్మకం,గ్యారెంటీని కలుగుతుందన్నారు. రైతుకు ఆ దిశలో భరోసాను ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. వ్యవసాయరంగాన్ని మనం ప్రధాన ఆర్థికవనరుగా భావిస్తున్న దశలో రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించాల్సిన అవసరం ఉంద న్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులు, ఇతరం శాలపైన ఆయన అధికారులనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.ఆయా పథకాలను అమలు చేసే క్రమంలో అనుసరించాల్సిన విధానాలపై పలుమార్గదర్శకాలు, ≫2



# సకల సమాచారంతో టిటిడి ప్రత్యేక యాప్

## త్వరలో భక్తుల చేతుల్లోకి

**తిరుమల,డిసెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతున్న నేపధ్యంలో వెంకన్న దర్శనంతోబాటు స్వామివారికి నిర్వహించే సేవల టిక్కెట్లను,గదుల సౌలభ్యాన్ని,టిటిడి నోటిఫికేషన్స్ వంటి సమాచారం నేరుగా భక్తుల చెంతకే అందుబాటులో తీసుకువచ్చే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఐటి విభాగం కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. గతంలో గోవిందయాప్ పేరుతో ప్రస్తుతం దేవుని పేరుస్మృశించేలా టిటిడి నూతన యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా శ్రీవారి భక్తులు దేశ విదేశాల్లో ఎక్కడ నుండైనా సులభంగా ఇష్టదైవమ్ గోవిందుని దర్శనానికి సంబంధించిన సమాచారమేగాకుండా టిటిడి తీసుకునే అన్ని రకాల సకల సమాచారం భక్తులు సులభంగా పొందను న్నారు. ఇప్పటికే భక్తులు తిరుమలకు రావడానికి ముందుగానే ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వసతి కోసం గదులు బుక్ చేసుకునే సదుపాయం మాత్రమే ప్రస్తుతం అం దుబాటులో ఉంది. ఇదీకూడా అనేక విధాలుగా అమలవుతోంది. అయితే అన్నీ ఒకేచోట అందు బా టులో ఉంచేలా టిటిడి ఒక నూతన యాప్‌ను రూ పొందించింది, వీలైనంత త్వరలోనే భక్తుల చెంతకు దీన్ని తీసుకువస్తున్నారు. ప్రస్తుతం టిటిడిలో శ్రీవారి దర్శనానికి సంబంధించి ఆర్జితసేవలను భక్తులు సులభంగా బుక్‌చేసుకునేందుకు వీలుగా ఆన్ లైన్‌లో టిటిడి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ≫2

# సాయుధ దళాల సేవలే ఆదర్శం

## వీరనారీమణులకు గవర్నర్ ఘనసత్కారం

## సాయుధ దళాల పతాక నిధికి లక్ష విరాళం

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** సాయుధ దళాలు దేశానికి అందిస్తున్న సేవలు అందరికి స్ఫూర్తిదాయకమని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రశంసించారు. రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయుధ దళాల పతాక దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో హోంమంత్రి తానేటి వనితతో కలిసి వీరనారీమణులు గవర్నర్ హరిచందన్‌తో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ మాట్లాడుతూ సరిహద్దుల రక్షణకే సాయుధ దళాలు పరిమితం కాకుండా అంతర్గత సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, భూకంపాలు తదితర క్లిష్టపరిస్థితుల్లో వారు సమాజానికి అండగా నిలుస్తున్నారన్నారు. పా ్లగ్‌డే వారిని ప్రతి సంవత్సరం వారిని గౌరవించుకుంటున్నామన్నారు. సాయుధ దళాల శౌర్యం, విధి నిర్వహణ పట్ల అంకిత భావం మరువలేనిదన్నారు,అత్యున్నత స్థాయి వృత్తి నైపుణ్యం దేశానికి భిన్న రూపాలలో సహాయకారిగా ఉందన్నారు. యుద్ధ క్షేత్రంలో ప్రత్యర్థులపై సమరబేరీ మోగించి అత్యున్నత త్యాగాలతో వారు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. మాతృ భూమి రక్షణలో తమ ఆత్మీయులను కోల్పోయిన వీర నారీమణులను ఈ సందర్భంగా సన్మానించడం మన అదృష్టమన్నారు.2021 సాయుధ దళాల పతాక దినోత్సవం




సాయుధ దళాల పతాక దినోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

నేపథ్యంలో అత్యధిక నిధులను సమీకరించిన ఏలూరు,పశ్చిమగోదావరి జిల్లాల కలెక్టర్లు ప్రసన్న వేంకటేష్, ప్రశాంతిలు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు,రాష్ట్ర సైనిక సంక్షేమశాఖ డైరెక్టర్ వెంకట రెడ్డి గవర్నర్‌కు పతాక దినోత్సవ స్టికర్‌ను అందించారు.ఆయన అందించిన పతాక నిధిని స్వీకరించారు.గవర్నర్ హరిచందన్,హోంమంత్రి తానేటి వనితలు వీరనారీమణులు ఐశ్వర్య,లక్ష్మి, సత్యకళ, మమతలతో పాటు నాయక్ సుభాన్ షేక్, గ్యాలంట్రీ అవార్డు పొందిన ఆంజనేయులకు పురస్కారం అందించారు.వీరితో పాటుగా రెండవ యుద్ధంలో పాలు పంచుకున్న నిమ్మగడ్డ నాగభూషణంలు ఒక్కొక్కరికి రూ.25వేల నగదు పురస్కారాన్ని అందించారు.సాయుధ దళాల పతాక నిధికి గవర్నర్ స్వయంగా రూ.లక్ష విరాళం అందించారు.

# జి20పై ప్రధాని సమావేశం

## విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న గవర్నర్, సిఎం

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** జీ-20సదస్సు సన్నాహకాలపై భారత్ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పలు రాష్ట్రాల సీఎంలు, లెఫ్టినెంట్ గవర్నర్‌లతో వీడియో కాన్పరెన్స్ నిర్వహించారు.ఈ సదస్సులో ఏపీ ప్రభుత్వం తరపున గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,ఏపీ సీఎం జగన్ పాల్గొన్నారు.జీ-20 సదస్సు సన్నాహకాలకు విశాఖ పట్టణం వేదిక కావడం తమ రాష్ట్రానికి దక్కిన అవకాశంగా పేర్కొన్నారు.ఈ సదస్సు అత్యంత విజయవంతం కావడానికి ప్రభుత్వం సహకరిస్తోందన్నారు.దేశవ్యాప్తంగా జరగబోతున్న సదస్సులో ఏపీకి కేంద్ర అధిక ప్రాధాన్యతను లభించింది. ఫిబ్రవరి,ఏప్రిల్‌లో మూడు సదస్సులను ఏపీలో నిర్వహిం చాలనే యోచనలో ప్రధాని ఉన్నారు.ఈ ఏడాది డిసెంబరు నుంచి వచ్చే ఏడాది నవంబర్ వరకు సదస్సులు, వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఇందులో భాగంగా దేశంలోని 56 నగరాలు.పట్టణాల్లో వివిధఅంశాలకు సంబంధించి 200 సదస్సులు నిర్వహించబోతుంది.ఏపీ నుంచి విశా ఖపట్టణాన్ని సదస్సుకోసం కేంద్రం కోసం ఎంపిక చేసింది.ఈ సదస్సుల నిర్వహణలో సహకరించాలని ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాలను కోరారు.

# విశాఖ నుంచే మళ్లీ ఎంపిగా పోటీచేస్తా



## సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీ నారాయణ వెల్లడి


**విశాఖపట్నం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** విశాఖ నుంచే తాను మళ్లీ ఎంపీగా పోటీచేస్తానని, ఏ పార్టీ తరపున పోటీచేస్తున్నదీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు. రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల భర్తీ నేపథ్యంలో ఆయా అభ్యర్థుల్ని దృష్టిలో వుంచుకొని నిరుద్యోగ యువతకు జేడీ ఫౌండేషన్ ద్వారా పోటీ పరీక్షల శిక్షణ నిమిత్తం హెచ్‌వైడీఎస్ ఊపీసీఈ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఉచితంగా శిక్షణ ఇచ్చే నిమిత్తం ఆ అంశాన్ని ప్రకటించేందుకు గురువారం విజెఎప్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు లక్ష్మీనారాయణ బదులిచ్చారు. ఏ పార్టీ నుంచి ఎంపీగా పోటీచేస్తున్నదీ నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేస్తూనే స్వతంత్రంగా పోటీచేసే అకాశం ఉందని కూడా వివరించారు. గత ఎన్నికల్లో తన అజెండా ఏంటనేది బాండ్ పేపర్ ద్వారా తెలియజేశానని, తాను చెప్పింది చేయకపోతే క్రిమినల్ కేసులు పెట్టుకోవచ్చన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలూ కలిసి పోతాయని చాలా మంది అంటున్నారని, ఆ విధంగా చేస్తే బావుంటుందన్నారు. అన్ని పార్టీలు కలిసి కూర్చొని మాట్లాడితే సమస్యలే ఉండబోవని ఆయన స్పష్టంచేశారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు 'వైసిపి' క్షమాపణ చెప్పాలి

## రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేందుకే సమైక్యమంటూ 'సజ్జల' వ్యాఖ్యలు

## జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**విశాఖపట్నం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఏపీ ఉమ్మడి రాష్ట్రం కాగలిగితే మొదటి స్వాగతించేది వైసీపీనే అని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర ముఖ్యనాయకులు మాట్లాడటం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలను అవమానించడమేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌ను గౌరవిస్తామని, దానికి అనుగుణంగా పనిచేస్తామని వైసీపీ 2012 ప్లీనరీ తీర్మానం చేసి, ఇప్పుడు ఇరు రాష్ట్రాలు కలిసిపోతే స్వాగతిస్తామని చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం సీతంపేట సమీపంలో వున్న పబ్లిక్ లైబ్రరీలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పాలన చేతకాక ప్రజలను పక్కదారి పట్టించేలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులు ఇరు రాష్ట్రాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పరిపాలన చేతకాక వైసీపీ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, మూడు రాజధానుల పేరు చెప్పి రాష్ట్రంలోని మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఆయన ముఖ్య సలహాదారు హోదాలో ప్రభుత్వ నిర్ణయంగా ఆ మాటలు చెప్పారు అనుకోవాలా? ఏ హోదాలో ఆ విషయం వెల్లడించారో తెలియాలన్నారు. ఉద్యోగులకు జీతాలు, వృద్ధులకు పెన్షన్లు



ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. దీని నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నట్టు తెలుస్తోందన్నారు.

**మొదటి మూడు నెలల్లోనే ఆస్తులు ఇచ్చేశారు**

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి నిజంగా రాష్ట్రం మీద ప్రేమే వుంటే ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లోనే మన రాష్ట్రం అధీనంలో వున్న ఉమ్మడి ఆస్తులను తెలంగాణ ప్రభుత్వానికి ఎందుకు బదలాయించారు? తెలంగాణ రాష్ట్రంలో వాళ్ళు కొత్తగా ఏర్పడిన జిల్లాకో కలెక్టరేట్ నిర్మించుకుంటుంటే.. ఇక్కడ ఎందుకు కట్టలేకపోతున్నారో? సమాధానం చెప్పాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఎంపీలతో రాజీనామా చేయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు ఆ పని ఎందుకు చేయలేకపోతున్నారు? ప్రజల మధ్య చిచ్చు పెట్టి వారి చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నారన్నారు. ఇటువంటి రాజకీయాలు చేయడానికేనా ప్రజలు 151 మంది ఎమ్మెల్యేలను గెలిపించిందా? అని ప్రశ్నించారు.


# పిఎం గతిశక్తి కింద రూ. 202 కోట్లు

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** ప్రధానమంత్రి గతిశక్తి కింద ఆంధ్రప్రదేశ్‌కు 202 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ సహాయ మంత్రి సోంప్రకాష్ తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైయస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఈ విషయం తెలిపారు. 5వేల కోట్ల రూపాయల వ్యయంతో రూపొందించిన ప్రధాన మంత్రి గతిశక్తి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు 202 కోట్లు కేటాయించినట్టు మంత్రి చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్రాలకు స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ కేపిటల్ ఇవెస్టిమెంట్ స్కీం కింద రాష్ట్రాలకు వడ్డీ లేకుండా దీర్ఘకాలిక రుణా మంజూరుకు లక్ష కోట్ల రూపాయలు అదనంగా కేటాయించినట్టు తెలిపారు. పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ అనేది జీఐఎస్ ఆధారిత డిజిటల్ కాంపోనెంట్. అందులో వివిధ మంత్రిత్వశాఖలు, డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన పోర్టల్స్ను, 2021 అక్టోబర్‌లో ప్రారంభించినట్టు మంత్రి తెలిపారు. ఏకీకృత ప్రణాళిక రూపొందించడం, ప్రాజెక్టుల ప్రాధాన్యతను గుర్తించడం, ఏకకాలంలో అమలు పరచడం, ఖర్చులు, సమయం ఆదా చేయడం ప్రాజెక్టు మానిటరింగ్ పథకం లక్ష్యాలను చెప్పారు. వివిధ మంత్రిత్వశాఖలు డిపార్ట్‌మెంట్ల ద్వారా దేశ వ్యాప్తంగా వివిధ ఎకనమిక్ జోన్లకు మల్టీ మోడల్ కలెక్టివిటీని అభివృద్ధి చేసి తద్వారా లాజిస్టిక్ వ్యయం ఆదా చేయడం ప్రాజెక్టు ముఖ్యఉద్దేశం. మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు, వివిధ కేంద్ర మంత్రిత్వశాఖలు, డిపార్ట్‌మెంట్ల మధ్య సమన్వయం కోసం కేబినెట్ సెక్రటరీ అధ్యక్షతన ఎంపవర్డ్ గ్రూప్ ఆఫ్ సెక్రటరీస్‌తో నెట్ వర్క్ ప్లానింగ్ గ్రూప్‌ను సంస్థాగతంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో కేంద్ర మం త్రిత్వశాఖలు డిపార్టమెంట్లు, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి సుమారు 2వేల డేటా లేయర్లు అప్‌లోడ్ చేసినటుట తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వఖాలు, డిపార్టుమెంట్ల ద్వారానే కాకుండా ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ డిపార్లమెంట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూపుల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు మంత్రి సోం ప్రకాష్ తెలిపారు.

**డేటా ప్రొటెక్షన్ బిల్లుపై సంప్రదింపులు...**

ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు-2022 పేరుతో ఒక ముసాయిదా బిల్లును రూపొందించిందని, ప్రస్తుతం ఈముసాయిదా బిల్లు సంప్రదింపుల దశలో ఉందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ డేటా ప్రొటెక్షన్ బిల్లులో వినియోగదారుల హక్కులు, విధులు, వారి వ్యక్తిగత సమాచార భద్రత, ఫిర్యాదు విధానం వంటి అంశాలను పొందుపరిచినట్టు మంత్రి తెలిపారు. గూగుల్ ద్వారా వినియోగదారుని లోకేషన్ అక్రమంగా ట్రాకింగ్ చేస్తున్న విషయం మీ దృష్టికి వచ్చిందా? దీనిని అరికట్టేందుకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు? అన్న ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ఇతర దేశాల్లో గూగుల్ ద్వారా వినియోగదారుల లోకేషన్ అక్రమంగా ట్రాకింగ్ చేస్తున్నట్టు మీడియా కథనాల ద్వారా తమ దృష్టికి వచ్చింది. అటువంటి సంఘటనలు మనదేశంలో జరిగినట్టు ఎటువంటి ఫిర్యాదులు తమ దృష్టికి రాలేదని మంత్రి చెప్పారు.



# ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారు, బైక్‌ఢీకొని ముగ్గురి మృతి 3లో

## ఆవిష్కరిస్తామన్న తెలంగాణ సిఎం కెసిఆర్

### వచ్చేది రైతు ప్రభుత్వమే..

### అబ్‌కీబార్ కిసాన్ సర్కార్ నినాదంతో ముందుకు

### బిఆర్ఎస్ పతాకావిష్కరణ

### కర్ణాటకతోనే జాతీయ రాజకీయ ప్రస్థానం

### బిఆర్ఎస్ ఆవిర్భావానికి హాజరైన కుమారస్వామి, ప్రకాష్‌రాజ్

### తెలంగాణ భవన్‌లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

# ఎర్రకోటపై గులాబి జెండా!






కర్ణాటక మాజీ సిఎం కుమార స్వామిని ఆహ్వానిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్9:** దేశ రాజకీయ యవనికపై కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సారథ్యంలో భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) ఏర్పాటైంది. తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్) పేరు భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా మార్పు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావానికి సంబంధించి ఈసీ పంపిన లేఖపై కెసిఆర్ సంతకం చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో తొలుత కెసిఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఈసీ పంపిన లేఖకు అంగీకారం మధ్యాహ్నం ఒంటి గంట 20 నిమిషాల దివ్య ముహూర్త సమయంలో పార్టీ అధినేత సిఎం కెసిఆర్ సంతకం చేశారు. దీంతో భారత్ రాష్ట్ర సమితి అమల్లోకి వచ్చినట్లయింది. కెసిఆర్ సంతకం చేసిన లేఖను అధికారికంగా ఈసీకి పంపనున్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా సిఎం కెసిఆర్‌కు జెడిఎస్ నేత, కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి,ప్రముఖ సినీనటుడు ప్రకాశ్‌రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్,రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు తొలి పలుకులతో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు మాట్లాడారు.

ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ భవన్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.బాణ సంచా కాలుస్తూ ఆ పార్టీ కార్యకర్తలు,నేతలు సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఎగుర వేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఆనాడు పిడికెడు మందిమి వేల్లై,లక్షలై ఉప్పెనలా ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న,ఊహించని రీతిలో దేశానికే మార్గదర్శనం చేస్తున్నం అని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్లు భారత ప్రజలు అవకాశమిస్తే రెండేండ్లలో బిఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం 24 గంటల పాటు కరెంట్ అదించగలదన్నారు. సంవత్సరానికి 25లక్షల కటుంబాలకు దళితబంధు అందించగలమన్నారు. దేశాన్ని నూతన ఆలోచన దిశగా వినూత్న ప్రగతి ఒరవడిని సృష్టించడానికి బిఆర్ఎస్ నడుం కడుతుందన్నారు. రాజకీయాల్లో ప్రజలే గెలవాలనే పద్ధతికి బిఆర్ఎస్ ద్వారా శ్రీకారం చుట్టబడాలని, దేశానికి దేశమే సమాన హక్కులతో పరిఢవిల్లబడాలని తెలిపారు. పాలనలో నియంతృత్వ ధోరణి పోవాలె, ఫెడరల్ స్ఫూర్తి కొనసాగాలె,స్వయం పాలన విధానం అమలు కావాలన్నారు.

దేశ సౌభాగ్యం కోసం వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న దేశ రైతాంగం కోసం,ఉత్పత్తి కులాల,సబ్బండ వర్గాల సౌభాగ్యం కోసం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముందుకు పోతుందన్నారు. రాబోయే కర్ణాటక ఎన్నికల్లో మనం జెడిఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతునిస్తూ ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు. కర్ణాటక ఎన్నికల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొని జెడిఎస్ పార్టీని గెలిపించి కుమారస్వామిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామన్నారు.బిఆర్ఎస్ జాతీయ రాజకీయ ప్రస్థానం కర్ణాటకతోనే ప్రారంభమవుతుందని వివరించారు. డిసెంబర్ 14వ తేదీన ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించు కుందామని, అదే రోజు బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు. పార్టీ ముఖ్యులంతా 13వ తేదీ సాయంత్రానికి ఢిల్లీ చేరుకోవాలని ఆదేశించారు. మరో రెండు,మూడు నెలల్లో సొంత బిఆర్ఎస్ భవనం పూర్తవుతుందని, అక్కడి నుంచే పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించుకోవచ్చునన్నారు. దేశ పరివర్తన కోసమే బిఆర్ఎస్ ఏర్పడుతుందని, ఢిల్లీ ఎర్రకోటపై ఎగిరేది గులాబీ జెండానేనని నినదించారు. టిఆర్ఎస్ కుటుంబ సభ్యుల సంఖ్య 60లక్షలు, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా,ఎంపీలుగా,మంత్రులుగా,చైర్మన్లుగా,సర్పంచులుగా లక్షలాది మంది నాయకత్వం తయారైందన్నారు. వెనుకబడిన ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రాంతాన్నే ఇంత గొప్పగా అభివృద్ధి చేసుకున్నప్పుడు రత్నగర్భ అయిన భారత దేశాన్ని ఇంకెంత గొప్పగా అభివృద్ధి చేసుకోగలమన్నారు.

అద్భుతమైన జల వనరులు,సాగు భూమి,సమ శీతోష్ణ వాతావరణం ఈ ప్రపంచంలో మరే దేశానికీ లేదు. మనకున్న వసతులకు ప్రపంచంలోనే అతిపెద్ద ఫుడ్ చైన్ దేశంగా ఇండియా మారాల్సి ఉండిందని చెప్పారు. మానవ వనరులను వాడుకోలేకపోతున్నామని, అద్భుతమైన యువ సంపత్తి నిర్వీర్యమై పోతున్నదన్నారు. యువతను మతోన్మాదులుగా మార్చే కుట్రలు జరుగుతున్నాయని, దీన్ని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇది బిఆర్ఎస్ నుంచే ప్రారంభం కావాలని, ఈమేరకు దేశంలో భావజాల వ్యాప్తిని,దేశ ప్రజలను చైతన్యం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఉత్తమమైన,గుణాత్మకమైన మార్పు కోసం ఉన్నత స్థాయికి చేరుకునే ఆర్థిక ప్రగతి కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తదని, ఇన్నాళ్లు మనం కొనసాగిస్తూ వచ్చిన అదే అంకితభావంతో ముందుకు పోదామని పార్టీ శ్రేణులకు పిలుపినిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా, నూతన విధానాలను అమల్లోకి తెద్దామన్నారు. 40వేల కోట్ల ఎకరాల సాగు భూమి ఉండి, 70వేల టిఎంసీల నీటి వనరులుండి,రైతులు ధర్నాలు ఇంకెంత కాలం? ఆకలి ఇండెక్స్‌లో మనం ఎందుకు ముందు వరుసలో ఉన్నాం? ఎన్నో ఉద్యమాలు వచ్చినా ఈ దేశంలో పరిస్థితి ఎందుకు మారడం లేదు? అని ప్రశ్నించారు.

రాజకీయాలంటే ఒక పార్టీ ఎన్నికల్లో గెలవడం, ఓడిపోవడం కాదు, ఎన్నికల్లో ప్రజలు గెలవాలె,ప్రజాప్రతినిధులు గెలవాలె. సరిగ్గా ఇదే పరివర్తన కోసం ఏర్పాటైందే బిఆర్ఎస్ పార్టీ, ఎన్నో విమర్శలను అధిగమించి ఇంతదూరం వచ్చినం, ఎవరో చైతన్య దీపం వెలిగించకపోతే ఈ దేశంలో కారు చీకట్లు కొనసాగుతునే ఉంటయి, ఈ చీకట్లో వెలిగించిన చిరుదీపమే బిఆర్ఎస్ పార్టీ. నూతన రాజకీయ విధానాలు అవసరమని తెలిపారు. దేశానికి నూతన వ్యవసాయ విధానం, నూతన జలవనరుల పాలసీ, నూతన విద్యుత్ పాలసీ,నూతన ఆర్థిక విధానం,నూతన పర్యావరణ పాలసీ తేవాల్సి ఉందనానరు. దేశంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నూతన విధానం, మహిళా సాధికారత విధానం తేవాల్సి ఉందన్నారు. ఈ విధి విధానాల రూపకల్పన కోసం మాజీ జడ్జీలు,ప్రముఖ ఆర్థిక,సామాజిక వేత్తలతో,మేధావులతో కసరత్తు కొనసాగుతున్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ పూజా కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక సభ్యుడు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో సిఎం కెసిఆర్ కొబ్బరి కాయ కొట్టించారు



బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సంబరాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు

# 'అల'కల్లోలం

తమైంది. పలు చోట్ల సన్నటి జల్లునుంచి మోస్తరు వానలు పడుతున్నాయి. కాకినాడ జిల్లా తుఫాన్ ప్రభావంతో ఉప్పాడ వద్ద సముద్రంలో తీరలు ఎగిసి పడుతున్నాయి,10 మీటర్లు మేరకు సముద్రం వచ్చింది.ఈ తీరంలో రెండు రోజుల పాటు అధికారులు మత్స్యకారులను చేపల వేటకు అనుమతించడం లేదు.అంతర్వేది,ఓడలరేవు,కాట్రేని కోన ప్రాంతాల్లో సమద్రపు అలలు ఎగిసి పడు తున్నాయి. కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో సముద్రతీరాల్లో అలలు ఎగిసి పడుతున్నాయి.మోస్తరు వానలు ఈదురు గాలుల నడుమ కురుస్తుంది.బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన మండూస్ తుఫాను కేంద్రీకృతమైంది. సాయంత్రం కల్లా మహాబలిపురం- పాండిచే ్చరి మధ్య తీరం దాటే అవకాశాలు కన్పిస్తున్నాయని అధికారుల చెబుతున్నారు.గంటలకు 12 కీలో మీటర్లు వేగంతో మాండూస్ తుఫాను కదులుతుంది. మాండూస్ తుఫాను తాకే సమయంలో గంటలకు 85 కిలో మీటర్లు వేగంతెట ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.తుఫాను ప్రమాదాన్ని దృష్టిలోఉంచుకుని అన్ని ప్రభావిత జిల్లాల్లో అధికార యంత్రాంగం భారీగా సహాయక శిబిరాలను ఏర్పాటు చేసింది.బాదితులకు ఆహారంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.తుఫాను ప్రభావం చూపే 210 మండలాల్లో ముందస్తు సహాయక చర్యలను జిల్లా యంత్రాంగం తీసుకుంది.సహాయచర్యల కోసం 5 ఎన్డీఆర్ఎఫ్,4 ఎస్డీఆర్ఎఫ్ బృందాలును సిద్ధంగా ఉంచారు.ప్రకాశం జిల్లాకు 2,నెల్లూరు జిల్లాకు 3 ఎన్డీఆర్ఎఫ్ దళాలు కేటాయించారు. తిరుపతికి రెండు,చిత్తూరుకు రెండు ఎస్డీఆర్ఎఫ్‌దళాలను కేటాయించారు.విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు.పలు జిల్లాల్లో సముద్ర ప్రాంతాల్లో నివసించే జాలర్ల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.సముద్రతీరాల్లో ఎగిసి పడుతున్న అలలు చూసేందుకు జనం భారీగా తరలివస్తుండటంతో అధికార యంత్రాంగం అ ప్రమత్తమై వారిని అక్కడ నుంచి పంపించి వేస్తున్నారు.

# మూడు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్

ప్రకటించారు. మాండూస్ తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. చెంగలపట్టు, కాంచీపురం, విల్లుపురం జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ చేసింది. తుపాన్ ప్రభావం అధికంగా ఉండే 12 జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దని పుదుచ్చేరి పోర్టులో హెచ్చరికలు జారీ చేశారు. చెన్నైలో ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. గ్రేటర్ చెన్నైలో అన్ని పార్కులు, ఆటస్థలాలను మూసివేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముందు జాగ్రత్త చర్యగా చెన్నై నుంచి బయలుదేరే 16 విమానాలను రద్దు చేశారు. అందులో అంతర్జాతీయ విమానాలు కూడా ఉన్నాయి. సముద్రతీరానికి వెళ్లొద్దని పౌరులను హెచ్చరించారు. తీరప్రాంతంలోని దుకాణాలన్నిటినీ మూసివేయించారు. బాధితుల కోసం రాష్ట్రంలో 5093 సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్క చెన్నైలోనే 169 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 149445
2nd Prize Rs.7000/- 26954
3rd Prize Rs.3500/-
08078 10952 30218 43744 51690
61937 62677 66212 67946 73151
4th Prize Rs.200/-
0209 0617 1344 3968 5784 6477 7365
8359 8761 9565
5th Prize Rs.100/-
0094 0128 2231 3491 3518 3663 5049
5873 6164 6937
6th Prize Rs.50/-
0126 1452 2929 4440 6238 7773 8683
0192 1500 2942 4555 6323 7806 8797
0378 1570 3029 4558 6378 7868 8977
0421 1626 3062 4591 6398 7881 9490
0462 1753 3271 4988 6410 7921 9559
0469 2056 3278 5109 6465 8117 9621
0615 2110 3345 5170 6543 8196 9635
0746 2186 3476 5204 6691 8281 9674
0751 2367 3544 5257 7175 8361 9745
0878 2386 3625 5278 7399 8436 9967
0959 2478 3815 5373 7405 8518
0965 2579 4049 5725 7492 8522
1016 2605 4139 5793 7549 8553
1223 2870 4315 5799 7652 8619
1301 2899 4434 6161 7717 8653

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 353576
2nd Prize Rs.7000/- 96769
3rd Prize Rs.3500/-
35652 54763 58094 59554 60557
72180 73840 77508 83018 86067
4th Prize Rs.200/-
1463 2117 2271 4165 4338 5150 5696
6492 7875 9872
5th Prize Rs.100/-
0264 1676 4898 6224 6618 6979 7412
7448 8317 9603
6th Prize Rs.50/-
0017 1296 3356 4648 5842 7013 9043
0310 1400 3389 4702 5879 7350 9058
0387 1518 3556 4747 5934 7369 9134
0411 1544 3565 4800 6133 7431 9414
0445 1749 3713 4900 6207 7554 9447
0461 1853 3727 4974 6414 7945 9492
0466 1935 3905 5085 6560 7955 9833
0577 1995 3933 5199 6578 8171 9865
0641 2104 4088 5216 6663 8547 9909
0779 2393 4148 5281 6672 8618 9913
0821 2760 4152 5377 6746 8774
0844 2788 4259 5386 6772 8781
0856 2816 4282 5392 6791 8837
1008 3025 4325 5645 6833 8983
1142 3352 4383 5711 6915 8994

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:09/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 281693
2nd Prize Rs.7000/- 46643
3rd Prize Rs.3500/-
08812 15542 27293 41488 43067
48370 56207 74639 95198 99572
4th Prize Rs.200/-
0400 1393 2580 2581 8933 8947 9016
9043 9598 9794
5th Prize Rs.100/-
0742 2996 3647 3823 4003 4029 4172
5267 5369 8237
6th Prize Rs.50/-
0066 1731 3494 4798 6515 7948 9522
0151 1992 3499 4959 6628 8005 9586
0317 2048 3563 5009 6649 8007 9603
0401 2198 3607 5068 6916 8016 9670
0442 2253 3644 5125 7007 8272 9743
0527 2459 3732 5209 7044 8407 9805
0701 2524 3804 5471 7074 8414 9824
0786 2587 3812 5593 7116 8709 9868
0817 2639 3919 5629 7214 9066 9896
1115 2654 3966 5787 7255 9145 9943
1286 2675 4060 6185 7350 9266
1323 2792 4416 6243 7354 9275
1407 2802 4478 6363 7356 9306
1442 2939 4519 6369 7695 9339
1449 2950 4791 6498 7831 9394

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 592834
2nd Prize Rs.7000/- 48958
3rd Prize Rs.3500/-
01650 13465 19940 22464 39206
51717 51817 58802 74384 99412
4th Prize Rs.200/-
1458 3616 5520 5578 6302 7524 8167
8572 9239 9493
5th Prize Rs.100/-
2158 2870 3466 4976 5584 5765 7033
9467 9506 9755
6th Prize Rs.50/-
0166 2035 3210 4567 5489 7011 8693
0427 2047 3229 4731 5616 7062 8700
0476 2129 3248 4755 5707 7183 8746
0687 2235 3318 4760 5946 7299 8838
0781 2308 3416 4887 5994 7449 9261
0858 2385 3457 4903 6000 7611 9283
0924 2472 3515 4938 6052 7622 9568
1202 2735 3603 4953 6084 7637 9789
1287 2836 3609 5144 6289 7811 9914
1288 2981 3631 5229 6334 7829 9968
1310 2987 3706 5278 6472 7944
1438 3036 3732 5317 6759 8112
1450 3049 3945 5430 6775 8449
1726 3052 3993 5457 6818 8472
1891 3128 4192 5473 6994 8550

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 456369
2nd Prize Rs.7000/- 93648
3rd Prize Rs.3500/-
02246 06477 34706 38775 40926
45598 57288 79358 81511 95559
4th Prize Rs.200/-
0747 1952 4020 4565 5227 6312 6835
6980 8734 8746
5th Prize Rs.100/-
2818 6822 6873 7185 7254 7360 8752
9107 9883 9991
6th Prize Rs.50/-
0065 1107 3056 5065 6506 7664 8910
0124 1134 3262 5117 6529 7784 9185
0129 1268 3294 5197 6564 7814 9304
0142 1468 3297 5219 6581 7816 9376
0476 1746 3300 5535 6621 7831 9546
0595 1937 3374 5601 6681 7925 9667
0596 1958 3480 5727 6748 7948 9809
0639 2134 3548 5735 6815 8014 9882
0725 2326 3566 5746 6874 8107 9900
0890 2489 3760 5761 7109 8158 9978
0905 2502 3785 5917 7322 8268
0908 2683 4283 6083 7343 8358
0973 2778 4547 6136 7371 8495
0979 2836 4863 6213 7530 8549
1006 2888 4957 6279 7633 8579

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 875482
2nd Prize Rs.7000/- 53607
3rd Prize Rs.3500/-
02734 08854 09332 39879 56308
59650 84719 89304 91791 94349
4th Prize Rs.200/-
0352 1872 2489 4091 4698 5763 6641
7075 8576 9205
5th Prize Rs.100/-
1183 2438 4291 5061 5690 6167 6452
7621 8629 9313
6th Prize Rs.50/-
0047 1409 2695 5177 6564 7378 8725
0225 1441 2757 5287 6567 7400 8887
0275 1532 2803 5601 6570 7624 9036
0426 1581 2889 5633 6587 7643 9052
0495 1823 2907 5675 6689 7669 9274
0506 1835 3009 5768 6702 7718 9567
0520 1907 3033 5943 6842 7803 9586
0529 1982 3219 6138 6850 7821 9631
0568 2079 3247 6193 7003 7859 9767
0822 2127 3606 6238 7015 7936 9796
1109 2166 3789 6321 7038 8132
1146 2208 4318 6391 7088 8151
1302 2404 4442 6413 7149 8260
1327 2416 4561 6449 7247 8341
1373 2553 4850 6523 7322 8550

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 519219
2nd Prize Rs.7000/- 96058
3rd Prize Rs.3500/-
13423 15940 16558 31542 45320
50743 82979 85121 88278 94917
4th Prize Rs.200/-
0730 1340 3461 3854 4695 5027 5641
6373 6588 6953
5th Prize Rs.100/-
0384 0639 1986 2674 4768 4992 6064
7365 8742 9718
6th Prize Rs.50/-
0038 1082 2127 4565 6118 7716 8755
0160 1201 2212 4580 6194 7754 8870
0183 1247 2421 4586 6338 7792 9036
0212 1292 2432 4611 6491 7810 9114
0380 1327 2688 4657 6714 7876 9209
0394 1402 2690 4685 6865 7918 9480
0399 1499 2785 4986 6867 8076 9511
0411 1816 2968 5088 6923 8185 9671
0428 1824 3344 5118 7116 8199 9733
0452 1854 3460 5146 7165 8328 9990
0675 1934 3493 5389 7202 8336
0683 1972 3598 5397 7238 8340
0701 1991 3784 5600 7337 8437
0790 2075 4180 5930 7487 8565
1009 2081 4260 5951 7613 8699

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 679565
2nd Prize Rs.7000/- 81466
3rd Prize Rs.3500/-
13901 21332 33076 40345 49249
49951 64620 76754 86851 90044
4th Prize Rs.200/-
0024 0229 0425 2609 4607 5309 6478
9266 9734 9908
5th Prize Rs.100/-
0076 0949 3380 3798 4108 6839 7304
7562 7623 8838
6th Prize Rs.50/-
0469 1720 3023 4645 5862 7607 9187
0474 1839 3059 4807 5965 7611 9319
0497 1978 3111 4866 6191 7657 9338
0571 2026 3231 5096 6449 7828 9668
0641 2118 3233 5106 6608 7954 9781
0663 2153 3314 5111 6687 8050 9849
0791 2173 3511 5121 6714 8132 9897
0872 2249 3623 5123 6745 8260 9903
0905 2380 3720 5194 7204 8318 9922
1121 2515 3725 5343 7346 8556 9942
1267 2616 3777 5404 7369 8772
1431 2647 3788 5458 7423 8778
1501 2775 3903 5761 7451 8824
1560 2847 4089 5793 7546 8839
1611 3012 4399 5846 7575 9084

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 744721
2nd Prize Rs.7000/- 36876
3rd Prize Rs.3500/-
26823 56672 57942 59700 66321
70324 80903 87211 97517 98632
4th Prize Rs.200/-
0628 1321 4004 4499 4653 5611 5625
6403 7419 8232
5th Prize Rs.100/-
1057 2502 2974 3490 4436 8732 8793
9371 9632 9915
6th Prize Rs.50/-
0022 2115 3715 4850 5818 7304 8297
0115 2249 3842 4856 5938 7350 8379
0130 2270 3880 4911 6014 7423 8572
0292 2317 3987 4983 6029 7489 9036
0415 2366 4230 5028 6033 7567 9375
0740 2404 4327 5074 6101 7611 9410
0806 2419 4382 5135 6408 7621 9419
0874 2565 4438 5189 6444 7682 9457
0980 2602 4485 5314 6463 7851 9804
1178 2874 4612 5322 6682 7897 9819
1465 3299 4620 5462 6753 7900
1550 3310 4747 5592 6775 7907
1583 3376 4814 5626 6931 7993
1621 3430 4825 5690 6941 8018
2002 3699 4826 5707 7237 8100

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 536652
2nd Prize Rs.7000/- 48242
3rd Prize Rs.3500/-
00342 00807 07416 15790 23265
24203 31383 36735 64687 66368
4th Prize Rs.200/-
0762 0856 2260 3672 4683 6628 6875
7243 8601 9879
5th Prize Rs.100/-
1237 1437 2026 2066 3167 4157 5846
7099 8683 9844
6th Prize Rs.50/-
0067 1650 2507 4292 5802 7272 9104
0068 1664 2517 4385 5859 7391 9171
0296 1709 2719 4434 5924 7655 9173
0386 1793 3039 4444 6125 7946 9195
0908 1874 3089 4850 6129 8022 9198
0971 1889 3146 4881 6319 8280 9242
0976 1921 3194 4908 6416 8295 9335
1089 1931 3207 5060 6420 8324 9660
1201 1973 3308 5118 6624 8406 9663
1235 1977 3355 5134 6626 8506 9701
1339 1991 3404 5151 6712 8642
1390 2199 3429 5603 6766 8656
1455 2284 3736 5642 6865 8803
1472 2347 3749 5651 6897 8934
1611 2435 3856 5800 7073 9053

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 742708
2nd Prize Rs.7000/- 86546
3rd Prize Rs.3500/-
18819 29354 29982 31487 31904
53239 53737 64773 75121 97307
4th Prize Rs.200/-
0482 1834 2302 4626 5066 6674 7217
8492 9677 9991
5th Prize Rs.100/-
0403 0542 0713 0937 1483 1547 6454
8801 8888 9445
6th Prize Rs.50/-
0192 1387 3223 4805 6110 7764 8969
0193 1404 3287 5043 6118 7973 9047
0198 1574 3325 5073 6142 7984 9113
0378 1971 3343 5325 6188 8086 9176
0416 1986 3636 5351 6514 8093 9293
0438 2044 3778 5415 6607 8241 9423
0463 2259 3888 5418 6866 8274 9486
0539 2392 3901 5455 6924 8304 9575
0641 2662 3955 5634 7099 8315 9694
0740 2733 3980 5653 7184 8510 9990
0779 2928 4054 5668 7366 8730
0888 2964 4183 5676 7463 8735
1139 3002 4267 5829 7467 8813
1220 3027 4548 5915 7493 8871
1346 3129 4716 5993 7672 8918

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 241726
2nd Prize Rs.7000/- 52918
3rd Prize Rs.3500/-
17794 28167 39941 41247 52266
63332 74711 85604 96112 96522
4th Prize Rs.200/-
0620 1290 1557 4200 4544 5225 5704
7356 7667 9694
5th Prize Rs.100/-
0203 0250 2719 4157 4667 6634 7992
8316 9267 9748
6th Prize Rs.50/-
0012 1017 2159 3375 5205 7306 8553
0123 1072 2216 3476 5441 7331 8607
0248 1078 2242 3490 5585 7486 8700
0255 1089 2454 3772 5694 7559 9036
0474 1281 2496 3779 6007 7600 9201
0683 1760 2726 4048 6023 7646 9551
0717 1778 2977 4119 6058 7955 9653
0757 1830 2990 4180 6318 8093 9732
0770 1840 3005 4403 6641 8109 9744
0817 1846 3012 4422 6646 8143 9980
0891 1855 3015 4700 6747 8326
0895 1887 3028 4849 6762 8368
0939 1933 3081 4912 6848 8402
0978 2040 3101 4922 6911 8496
1013 2129 3153 5168 7006 8507

# ఆహార శుద్ధి రంగంలో రాష్ట్రం ప్రత్యేకం

సూచనలు చేసారు.రైతులకు అవసరమై పనిముట్లును రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు.రైతుల అవసరాలకు అనుగుణంగా ఇవి అందుబాటులో ఉంటాయ న్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహారశుద్ధిలో కొత్త విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసు కొచ్చింది. వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కావడంతో ప్రభుత్వం రాష్ట్రంలో అందుబాటులో వున్న వివిధ వనరుల్ని దృష్టిలో ఉంచుకుని ఈ విధానాన్ని రూపొందించినట్లు స్పష్టం చేసింది. ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటు కోసం విస్తృతమైన ల్యాండ్ బ్యాంక్‌ను అందుబాటులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి అధికారయంత్రాంగం కార్యచరణ చేపట్టింది.ఇందుకు అనుగుణంగా భూమిని సిద్ధం చేసే దిశలో చర్యలు చేపట్టింది.ఈ కార్యకలపాలపై సీఎం జగన్ అధికారులనుంచి సమాచారాన్ని సేకరించారు.ఎంత వరకు ల్యాండ్‌బ్యాంకు ఏర్పాటు చర్యలో పురోభివృద్ధి చోటు చేసుకున్నదనే అంశంపై అధికారులతో చర్చించారు.ఆహారశుద్ధి విధానంలో భాగంగా చేపట్టే చర్యలకు అనుగుణంగా రాష్ట్రంలో ల్యాండ్ బ్యాంకుఅందుబాటులో ఉందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తుల కోసం కూడా ఇది ఉపయోగపడుతుందని వారు సీఎం జగన్ తెలిపారు.ఆహార శుద్ధి రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు..వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే అనుమతులు జారీ చేసినందున ఆ దిశలో నియామకాలు వెంటనే పూర్తిచేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో డైరెక్టర్ మెడికల్ విద్య, ఎపి వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ కింత ఆస్పత్రుల్లో మొత్తం 7,590 రెగ్యులర్ పోస్టుల భర్తీకి అనుమతించి ఇప్పటివరకు 6,106 పోస్టులను భర్తీ చేసినందున మిగిలిన నియామకాలు వెంటనే జరగాలన్నారు. రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ మెడికల్ విద్య, ఎపి వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ కింద 2,120 పోస్టులు మంజూరును మనం చేసినప్పటికి 1,528 పోస్టులను భర్తీ చేశామన్నారు. మిగిలినవాటి పరిస్థితి ఏమిటని అధికారులను సీఎం జగన్ ప్రశ్నించారు. 592 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు వైద్య శాఖ అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. పట్టణ,నగరపాలక సంస్థల ఆదాయాన్ని అక్కడే ఖర్చు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడమే కాకుండా సిబ్బంది వేతనాలను ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసారు . మున్సిపాలిటీ ఉద్యోగుల జీత భత్యాలు 010 పద్దు ప్రకారం ప్రభుత్వమే చెల్లిస్తో ందన్నారు.మున్సిపాలిటీలు స్వయం సమృద్ధిని సాధించాలన్నారు.

# సకల సమాచారంతో టిటిడి ప్రత్యేక యాప్

అవకాశం కల్పిస్తోంది. ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు, కొండపై కరెంట్ బుకింగ్‌లో లక్కీడిప్ ద్వారా కొన్ని సేవల టిక్కెట్లను కేటాయిస్తోంది. గదులను ఆన్‌లైన్‌లో,ఆఫ్‌లైన్‌లో భక్తులకు మంజూరుచేస్తున్నారు. అయితే ఇప్పుడు తిరుమలకు వచ్చే భక్తులకు అవసరమైన మొత్తం సమాచారంఒకేచోట లభించేలా ఒక యాప్ సిద్ధం చేశారు. తిరుమలకు సంబంధించిన పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో నూతన యాప్‌లో ఉంచనున్నారు. దర్శనం, సేవా టిక్కెట్లు, వసతి బుక్‌చేసుకునేందుకు వీలుగా ఏ రోజు ఏ సమయంలో ఎంతవరకు అందుబాటులో ఉన్నాయనే సమాచారం నూతన యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి టిటిడి ఐటి విభాగం అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారు. ఈ యాప్ రూపకల్పన కూడా దాదాపు పూర్తి కావచ్చిందని సమాచారం .

**-తాజా సమాచారం భక్తుల ముందుకు!:** అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు ఏడుకొండల వెంకన్న దర్శనార్థం ప్రపంచనలుమూలల నుంచి లక్షలాదిమంది భక్తులు వస్తున్నారు, ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు అందుకుని నిర్ధేశించిన సమయానికి ఆ రోజు కొండకు చేరుకుని ఇష్టదైవాన్ని సంతృప్తికరంగా దర్శించుకుంటున్నారు. అయితే సేవలకు సంబంధించిన టిక్కెట్లు మినహా ఇతరత్రా అవకాశాలు లేవు. గతంలో టిటిడి గోవింద యాప్‌ను రూపొందించి దర్శనం, వసతి అందుకునే సకల సమాచారం వివరాలు ఉన్నా భక్తులకు ఉపయోగంలో లేకపోయింది. ఇదే సమయంలో టిటిడికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసే విషయాలు కూడా భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆధునిక సాంకేతికతను వినియోగించేలా ఐటి విభాగంను బలోపేతం చేస్తున్నారు. ఈ కోవలోనే నూతన యాప్ ద్వారా స్వామివారి సేవలను వినేందుకు కూడా రూపకల్పన చేస్తున్నారు. భక్తులకు అవసరమైన పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్‌తో యాప్ సిద్ధమైంది.

**శ్రీవారి సేవలు వినొచ్చు!:** టిటిడి ఐటి విభాగం కొత్తగా రూపొందించి అందుబాటులోకి తీసుకువస్తున్న నూతన యాప్ ద్వారా భక్తులకు అద్భుత అవకాశం కలగనుంది. దీంతో ఏడుకొండల వెంకన్నకు తెల్లవారుజామున జరిగే సుప్రభాతం, తోమాల,అర్చన వంటి సేవల పూజా కార్యక్రమాలను వినేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది నిజంగా దేశవిదేశాల్లో ఉన్న శ్రీవారి భక్తులకు లభించే అరుదైన అద్భుత అవకాశంగా టిటిడి అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ యాప్‌ను భక్తుల చెంతకు తీసుకువచ్చే దిశగా చూస్తోంది.

## వారం - వర్జ్యం

**10-12-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
విదియ ఉ.11-04; ఆరుద్ర మ.03-54
వర్జ్యం తె.05-10 ల
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. సోదరుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది. గృహ యోగం.

**వృషభం:** వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చులు.

**మిథునం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**కన్య:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** ఆకస్మిక ధన లాభం. క్రయ-విక్రయాలు యథాతథంగా వుంటాయి.

**వృశ్చికం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మీనం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి పోటీ ఉంటుంది. దేవాలయం సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.24కోట్లు
మరణాలు-66.55 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 243
మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 16
మృతులు -0

# ప్రకాశంలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారు, బైక్ ఢీకొని ముగ్గురు మృతి



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** దర్శి నియోజకవర్గ పరిధిలోని దొనకొండ మండలంలోని రుద్రసముద్రం గ్రామం దగ్గర కారు బైక్ ఢీకొని ముగ్గురు మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పెద్దారవీడు మండలం శివాపురం గ్రామం నుంచి ముండ్లమూరు మండలం పులిపాడు గ్రామానికి వెళ్తున్న కారు దొనకొండ మండలం రుద్రసముద్రం వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ని కారు ఢీకొట్టడంతో దర్శిమండలం చందలూరుగ్రామానికి చెందిన శెట్టినేని నరేంద్ర(27) దరిమడుగు గ్రామంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. అతను దరిమడుగు వెళ్తున్న క్రమంలో కారును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న సంతోష్‌రెడ్డి(13) అక్కడికక్కడే మృతిచెందాడు. పలిపాడు గ్రామానికి చెందిన గుంటక రామలక్ష్మమ్మ అనేవృద్ధురాలు కొట్టుమిట్టాడుతూ ప్రాణాలు విడిచింది. కారులో ఉన్న మరోఇద్దరికితీవ్రగాయాలుకావడంతో మార్కాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# తమిళ సరిహద్దుల్లో కుండపోత

## మాండూస్ ప్రభావంతో తుఫాను గాలులు, విపరీతమైన చలితో వణుకుతున్న ప్రజలు

**తడ, డిసెంబరు 9 ప్రభాతవార్త:** మాండూస్ తుపాను ప్రభావం ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో అల్లకల్లోలం సృష్టిస్తోంది. శుక్రవారం సాయంత్రానికి చెన్నైకి 260 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమైందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 12 కిలోమీటర్ల వేగంతో తుపాను తీరం వైపు పయనిస్తుందని అధికారులు చెప్తున్నారు. తమిళనాడులోని పాండిచ్చేరి ఏపీలోని శ్రీహరికోటల మధ్య మహాబలిపురం వద్ద తుపాను తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 120నుంచి 150కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరికలు అందుతున్నాయి. ఇదే జరిగితే ఇటు శ్రీహరికోట, చెన్నైల మధ్య గాలుల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని భయ పడుతున్నారు. ఈకారణంగా కొత్తగా తీరప్రాంతం విస్తరించిన తిరుపతిజిల్లా అధికారులు అప్రమత్తం అయ్యారు. ఆయా మండల కేంద్రాలకు ఎన్‌డిఆర్ ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపించారు. మండల స్థాయిఅధికారులతో గంటగంటకు మాట్లా డుతున్నారు. మండల అధికారులు సైతం గ్రామ గ్రామానికి ప్రత్యేక బృందాలను నియమించారు. ఇదిలా వుంటే శుక్రవారం మొత్తం కుండపోతవర్షం కురుస్తోంది. రెండురాష్ట్రాల సరిహద్దుల్లోని తడలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 100 మిమీలవర్షపాతం నమోదైంది. తడ మండలంలోని కొన్ని తీరప్రాంతగ్రామాల వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. తహాశీల్దార్ రామయ్య, ఎంపిడిఓ మురళీకృష్ణ, ప్రత్యేక అధికారి నాగరాజు తదితరులు తడకంద్రిగ పంచాయతీ పరిధిలోని అనపగుంట ఎస్టీకాలనీ వారిని తడ హైస్కూలు పునరావాస కేంద్రానికితరలించారు. పులికాట్ సరస్సు దీవులు, కుప్పాలలో పదిమందికి పైగా ప్రభుత్వ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు మండల కేంద్రానికి సమాచారం అందిస్తున్నారు.



తడ హైస్కూలులో తుఫాను బాధితుల పునరావాసం

# 23, 24 తేదీల్లో విజయవాడలో ప్రపంచ తెలుగు మహాసభలు

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పిబి సిద్దార్ధ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఈ నెల 23,24తేదీల్లో 5వ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగనున్నాయి. ప్రపంచ తెలుగు రచయితల సంఘం కృష్ణాజిల్లా తెలుగు రచయితలసంఘం సహకారంతో ఈ మహాసభలను నిర్వహించనున్నది. ఈ సభలకు సన్నాహక కార్యక్రమాలు ఆరంభమైనాయని సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సభలకు సంబంధించి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇప్పటి వరకు ప్రపంచంలో వివిధ దేశాలు, ఏపీ, తెలంగాణలతో సహా దేశంలో దాదాపు అన్నిరాష్ట్రాల నుంచి 1300లకుపైగా ప్రతినిధులు నమోదయ్యారని తెలిపారు. 2007, 2011, 2015, 2019 సంవత్సరాల్లో ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పుడు తమసంఘం తరుపున 5వ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. మారుతున్న దేశ, కాలమాన పరిస్థితుల్లో తెలుగు భాష, సంస్కృతి, చరిత్ర, సామాజికరంగాల అభివృద్ధిలో రచయిత(త్రు)ల పాత్ర, కర్తవ్యం, కార్యచరణ లక్ష్యాలుగా సభలో సాహితీవేత్తల సమక్షంలో సదస్సులు, చర్చలు ఉంటాయన్నారు. మహాసభలకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# జనవరి ఆర్జితసేవా టిక్కెట్లు 12న విడుదల

**తిరుమల,డిసెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆర్జితసేవలకు సంబంధించి 2023 జనవరినెల కోటా టిక్కెట్లు ఈనెల 12వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఆర్జితసేవల టిక్కెట్లును మధ్యాహ్నం 3గంటలకు విడుదలచేస్తే సామాన్యభక్తులు సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా 14వతేదీఉదయం 10గంటల వరకు లక్కీడిప్ నమోదు ప్రక్రియ ఉంటుంది. భక్తులు'తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి, ఇన్'వెబ్‌సైట్ ద్వారాబుక్‌చేసుకోవాలి.

# గతంలో పార్టీకి దూరంగా ఉన్న వారికి ప్రాధాన్యం: అనంతజిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను పార్టీలోకి తీసుకుని ప్రాధాన్యత ఇస్తామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రి ఉషాశ్రీ చరణ్ వ్యక్తిగత కార్యాలయంలో నియజకవర్గపు సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలను సేకరించారు. అనంతరం విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ.. 2109 ఎన్ని కల ముందు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర మ్యాన్యుఫెస్టో ద్వారా ప్రజల మనసులో ముద్ర వేయించుకున్నారన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చామన్నారు. ప్రజల కష్టాలు దగ్గరి నుంచి చూసి అన్ని వర్గాలను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేశారన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు న్యాయం చేస్తున్న పార్టీ వైఎస్ఆర్‌సిపి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా 175 సీట్లు టార్గెట్‌గా నియోజకవర్గ పార్టీ ప్రతిష్టతపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో రీజనల్ కోఆర్డినేటర్లు, నియోజకవర్గాల పరిశీలకులు పార్టీ పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇస్తున్నారని, వీటి ద్వారా పార్టీని పటిష్టపరిచేటువంటి విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పార్టీలోనూ అసంతృప్తి అనేది సహజమన్నారు. మా పార్టీల ఇలాంటి వాటికి తావు లేదని అందరినీ కలుపుకుని 2024లో సీఎం వైఎస్ జగన్ ముఖ్యమంత్రిచేస్తామని ధృమా వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం వినడానికి మనకేమీ ఖర్మ అనేలా ఉందని ఎద్దేవా చేశారు. బిసిల ద్రోహిచంద్రబాబు అని అన్నారు.

# వైఎస్సార్సీ ప్రభుత్వంలో పట్టాల మహోత్సవం

## ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన పార్టీ మాటలతో నిరుపేదలను మభ్యపెట్టారు. ఎందరో దళితులు, గిరిజనులు బహుళ అంతస్తుల భవనాలు నిర్మించుకున్నారు. కానీ ఏ ఒక్కరికి పట్టాలు లేవు. కానీ తన హయాంలో నియోజకవర్గంలో ఏ ఒక్కరికి పట్టాలు లేదు అనే అసంతృప్తి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో నిరుపేదలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఇంటి నివేశన స్థల పట్టాలు అందించారు.

**నిరుపేదలకు పట్టాలు: ప్రభుత్వంపై సానుకూలం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎంతో కాలంగా నిరుపేదలు ఇళ్లు నిర్మించుకొని పట్టాల కోసం నాయకులు చుట్టూ, అధికారుల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసారు. కానీ నిరుపేదల బాధలు పట్టించుకున్న సందర్భాల్లేదని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. అంతేకాక ఏర్పేడు మండలంలోని పలు ప్రధాన గ్రామాల్లో గిరిజనులు బహుళ అంతస్థుల భవనాలు నిర్మించుకున్నా వారికి పట్టాల్లేక ప్రతి ఎన్నికల్లో రాజకీయ నాయకులను అభ్యర్థించారు. కానీ ఎవ్వరూ పట్టించుకోలేదు. ప్రస్తుతం తాను రెవెన్యూ అధికారులతో చర్చించామని వివరించారు. తన నియోజకవర్గంలో ఏ ఒక్కరు తమకు పట్టాల్లేదనే అసంతృప్తిలేకండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేడు రాష్ట్రంలో జగనన్న పాలనలో ఏ నిరుపేదలు కూడా అసంతృప్తికి గురికాకుండా ఉండాలన్నది లక్ష్యమన్నారు. ఇందుకు ఆయన అడుగుజాడల్లో తాను చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేడు నిరుపేదల ముఖాల్లో నవ్వే ముఖ్యంగా పని చేస్తున్నామన్నారు. తమతో ఉంటూ తమను వెన్ను పోటు పొడిచే వారి కన్నా ఓటర్లే తమకు దేవుళ్ళుగా వారికి సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు.

**తమ కల సాకారమైంది:** ఈ సందర్భంగా పట్టాలు పొందిన 13వ వార్డులోని 13 మంది మాట్లాడుతూ తాము ఎన్నో ఏళ్ళుగా గృహాలు నిర్మించుకు న్నామన్నారు. నాయకుల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగామని కానీ ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. యువనాయకుడు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తమకు ఇళ్ల పట్టాలు అందించారన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యను పరిష్కరించే విధంగా కార్యచరణ చేపడతామని ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో పాటు తనయ బియ్యపు పవిత్రరెడ్డి, నెమళ్ల పార్థసారధి, అట్ల రమేష్, ముద్దు మూడి రవి, భక్తవత్సలం, మనోహార్, తహాశీల్దార్ జరీన అధికారులు పాల్గొన్నారు.



13వ వార్డులో నిరుపేదలకు పట్టాలు అందించిన వారితో ఎంఎల్ఎ బియ్యపు మధుసూధన్‌రెడ్డి

# పేదవాడి ఇంటికలను కల్లలు చేసిన ప్రభుత్వం

## టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబరు 9, ప్రభాతవార్త :** పేదవారి ఇంటి కలను నిర్వీర్యంచేసిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి దక్కుతుందని ప్రజల అభీష్టానికి ప్రతికూలంగా, అన్ని రంగాలను నాశనంచేస్తూ పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్న దుస్థితికి, అప్పులపాలవుతున్న ఆర్ధిక పరిస్థితులకు వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పతనం అవుతుందని, రాష్ట్రానికి పట్టిన ఖర్మ రాబోవు రోజుల్లో వదలిపోతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని రెండవ వార్డు కాకానినగర్‌లో శుక్రవారం నిర్వహించిన ఇదేం ఖర్మ బాబు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు టిడ్కో ఇండ్లను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని ఎద్దేవా చేశారు. పేదలంతా నాణ్యమైన జీవితం గడపాలని టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇండ్లను రూపకల్పనచేసి నిర్మిస్తే మూడున్నరేండ్లుగా వాటి గురించి పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికి తెలుసునన్నారు. వైఎస్ఆర్‌సిపి పాలనలో ప్రజలు విసిగెత్తిపోయారని, పాదయాత్రలో ఇచ్చిన హామీలను మర్చిపోయి ఉద్యోగులను, ఉపాధ్యాయులను మోసగించి, ప్రజలను వంచించిన తీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా నుండి సిపిఎస్ రద్దు, పెట్రోల్-డీజిల్, విద్యుత్, ఆర్టీసి బస్‌ఛార్జీలు పెంచి అన్ని వర్గాల ప్రజలను మోసగించారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించి చంద్రబాబును మళ్ళీ సిఎంగా చేస్తే అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు. కాగా ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, సామినేని మనోహార్, పేరం సైదేశ్వరరావు, గునుగు భాస్కరరావు, ఎం శ్రీనివాసరావు, కల్లం రామిరెడ్డి, వెనిగండ్ల పండు, గింజుపల్లి రాము, ఎం రాజబాబు, కె రాజశేఖర్, కెవెస్ఆర్ ప్రసాదు, జి చంటి, వై కిషోర్, ఎం నాగరాజు, పి నాగేశ్వరరావు, ఖాజా, కె ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలో 136 రోజులుగా కొనసాగుతున్న అన్నక్యాంటీన్‌ను శుక్రవారం మాజీ ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య ప్రారంభించారు. 630 మంది నిరుపేదలు, కార్మికులు క్యాంటీన్‌లో ఆకలి తీర్చుకున్నారు.



జగ్గయ్యపేట పట్టణంలో ఇదేం ఖర్మ బాబు కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

# గ్రామ దేవతల అనుగ్రహాంతోనే సకల సౌభాగ్యాలు

## చాటింపు శిలా ప్రతిష్ఠలో చైర్మెన్

**శ్రీకాళహస్తి,డిసెంబరు 9 ప్రభాతవార్త:** గ్రామ దేవతల అనుగ్రహాంతోనే సకల సౌభాగ్యాలు వర్తిస్తాయని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని నగరి వీధిలో జాతర చాటింపు నూతన శిలా ప్రతిష్ట కార్యక్రమం నిర్వాహాకులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అంజూరు తారక శ్రీనివాసులు విచ్చేసారు. పురాతన కాలం నుంచి జాతర సందర్భంగా చాటింపు శిలారాయి నగరి వీధిలో ఉంది. అయితే ఇటీవల కాలంలో రోడ్డు నూతనంగా నిర్మించటంతో శిలారాయి దిగువకు మూసుకుపోయింది. దాంతో జాతర కమిటి నిర్వాహాకులు జాతర చాటింపుకు శిలారాయి రోడ్డులో మూసుకుపోవటంతో దానిని బాగు చేయటానికి నిర్ణయించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు నియమించబడిన తరువాత జరుగుతున్న మొదటి ఏడుగంగమ్మల జాతర నిర్వహణలో కీలకమైన చాటింపు రాయిని బాగా ఎత్తు పెంచటానికి నిర్ణయించుకున్నారు.

**శాస్త్రోక్తంగాశిలా రాయి ఎత్తు పెంపు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల సూచనలతో నగరివీధిలోని జాతర చాటింపు రాయి ఎత్తు పెంచుటకు తీర్మానించారు. ఈ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. స్థానిక వాస్తు సిద్దాంతి అర్చకులు తంగిరాల లక్ష్మీనారాయణ సారధ్యంలో అర్చకులు స్థానిక రజక పూజారులు శిలారాయి వద్ద హోమ పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారు జామున సంప్రదాయ పూజా పద్దతిలో వేద పండితుల మంత్రోచ్చారణలతో ఎత్తైన దిమ్మెను నిర్మించి శిలా ప్రతిష్టను అత్యంత వైభవంగా నిర్వహించారు. చాటింపు శిలా రాయిపై ఏడుగంగమ్మల బీజాక్షరాలు, సుబ్రమణ్యం స్వామి, గంగమ్మల ప్రతిమలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా చైర్మెన్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడు గంగమ్మల జాతరను శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మాత్రమే నిర్వహించటం ప్రత్యేకత అన్నారు. పురాతన కాలం నుంచిఇక్కడ జాతరను నిర్వహించుటకు నాడు పరిపాలించిన రాజుల కాలం నుంచివస్తుందన్నారు. పునఃప్రతిష్ట నిర్వహించటం తన అదృష్టమన్నారు. గ్రామ దేవతలను పూజించి వారిని సంతృప్తి పరిస్తే వారి దివ్య అనుగ్రహాంతో గ్రామాలు ప్రజలు సుభిక్షంగా ఉంటారని వివరించారు.

ఈ కార్యక్రమాల్లో ఏడు గంగమ్మల జారత కమిటి అధ్యక్ష కార్యదర్శులు పోలస్వామి స్వర్ణమూర్తి, పెన్నీరుకుప్పం శేఖర్, అంజూరువెంకటేష్‌బాబు, కొల్లూరు హరినాధ్ నాయుడు, రవిశంకర్, నాని, జగదీష్, విజయ్, నాని, బుగ్గ హరి, ప్రసాద్, సునీల్. తేజ, తేజు స్థానిక రజకులు, ప్రముఖులు పాల్గొన్నారు.



గంగమ్మ రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న అతిధులు

# జోరువానలోనూ సమస్యలు తెలుసుకున్న లోకేష్

## గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేసినా ఆగని లోకేష్ పర్యటన

**మంగళగిరి, డిసెంబరు 9, ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో ఓవైపు జోరు వాన, మరోవైపు జగన్ సర్కారు కక్షతో పవర్ కట్ చేయించింది. అయినా టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పర్యటన ఆగలేదు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలమండలం పెనుమూలిలో శుక్రవారం ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. జోరువానలోనూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలసమస్యలు తెలుసుకున్నారు. ఏళ్ళుగా వస్తున్న పెన్షన్లు సైతం తీసేస్తున్నారని వృద్ధులు ఆవేదన వ్యక్తంచేశారు. ఎటువంటి ఆసరాలేని వృద్ధులు అని కనికరం చూపకుండా వైసీపీ ప్రభుత్వం దుర్మార్గం వ్యవహరిస్తుందని లోకేష్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సరిగా రావడం లేదని పలువురు విద్యార్థులు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. గతప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళకు బిల్లులు ఆపేశారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీకి మద్దతు ఇవ్వడంలేదనే కారణంతో తమపై అక్రమ కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. రాష్ట్రంలో ఆకాశన్నంటుతున్న ధరలు తగ్గాలంటే సీఎం జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో పేరుకు పోయిన సమస్యలుఒక్కటి కూడా ఎమ్మెల్యే పరిష్కరించలేదని ఆరోపించారు. లోకేష్ పర్యటన ప్రారంభం అవుతుండగానే గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. చిమ్మచీకటిలోనూ గ్రామంలో తన పర్యటనని కొనసాగించారు.



# ప్రమోషన్లు ఇచ్చారు..పోస్టింగ్‌లు మరిచారు

## రాష్ట్ర వ్యాప్తంగా 285 మంది ఆర్.పి.ఎస్.ఐలు

## ఎస్.ఐలుగా శిక్షణ పొంది యేడాది

## లూప్‌లైన్‌లో 56 ఖాళీలు

## పోస్టింగ్ కోసం ఎదురు చూపులు

**కడప, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి :** పోలీసు శాఖలో 1984-85-86లో పోలీసులుగా నియమితులయ్యారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ర్యాంక్ ప్రమోటర్లుగా ఎస్.ఐలుగా పదోన్నతులు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరిలో 2014 ఏఎస్‌ఐలుగా పదోన్నతులు పొందారు. రాష్ట్ర విభజన అనంతరం 2021లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విశాఖ పట్టణం రేంజ్, ఏలూరు రేంజ్, గుంటూరు రేంజ్, కర్నూలు రేంజ్ నాలుగుజోన్లు కలిపి సుమారు 285 మంది ఆర్.ఎస్.ఐలుగా పదోన్నతులు పొందారు. వీరికి అనంతపురంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. 2021 నవంబర్ నుంచి ఫిబ్రవరి 2022కు శిక్షణ పూర్తి అయింది. ఎస్.ఐ.లుగా అర్హత పొందారు. ఏడాది కావస్తున్నా ఎక్కడా వీరికి పోస్టింగ్ ఇవ్వకపోవడంతో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్నారు. కర్నూలు రేంజ్‌లో 87 మంది నేటికి వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నారు. యేడాదిగా పోస్టింగ్ కోసం ఎదురు చూపులే కాని ఎస్ఐ నియామం దరిచేరే సూచనలు కనిపించలేదు. కాలయాపనతో వారి వయస్సు పెరిగిపోతోంది. వయస్సు మీద పడేకొద్ది వారిలో ఆందోళన మొదలవుతుంది. ఎస్.ఐ.గా కొనసాగకుండానే ఎక్కడ ఉద్యోగ విరమణ చేయాల్సి వస్తుందోనని అనుమాన తీవ్రత ఎక్కువైంది. పదవీ విరమణ చేసేలోగా పదోన్నత ఫలాలు అందుకుంటామో లేదా అని వారిలో గుబులు మొదలైంది. సుమారు లూప్‌లైన్‌లో 56 ఖాళీలు ఉన్నా భర్తీ కాలేదని తెలిసింది. లూప్‌లైన్‌లో ఉద్యోగాలు, డైరెక్టుగా అర్హత సాధించిన వారితో భర్తీ చేస్తారని, ప్రమోషన్ పొందిన ర్యాంకర్లతో భర్తీ చేయరని సమాచారం. అయితే 30 శాతం పైబడి ర్యాంకర్లతో భర్తీ చేసే అవకాశాలు ఉన్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎస్ఐలు ప్రమోషన్ల అర్హత సాధించినా ఏఎస్ఐలుగానే మిగిలిపోయారు. జిల్లాలోని ప్రతి స్టేషన్‌లో ఇద్దరు, ముగ్గురు విధులు నిర్వహిస్తున్నారు. ఖాళీలు ఏర్పడితే తప్పా వీరికి పోస్టింగ్ ఇచ్చే పరిస్థితులు కనపడడం లేదు. పోలీసు యూనియన్ నాయకులు కూడా ఈవిషయంపై అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఎటువంటి స్పందన కనపడలేదు. కొన్ని రేంజ్‌లలో మాత్రం పోస్టింగ్స్ ఇచ్చినట్లు తెలిసింది. మిగిలిన వారికి పోస్టింగ్స్ ఎప్పుడు ఇస్తారో వేచి చూడాల్సిందే మరీ.



# మాండూస్ ప్రభావంతో తిరుమలలో జోరువాన

**తిరుమల,డిసెంబరు 9 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మాండోస్ తుఫాన్ ప్రభావంతో తిరుపతిజిల్లాతో బాటు తిరుమలలో జోరు వానకురుస్తోంది. శుక్రవారం ఉదయం నుంచి మోస్తరుగా వర్షం కురిసింది, మధ్యాహ్నం నుంచి బలమైన వాన కురుస్తుండటంతో తిరుమలలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయంలోపలకు వెళ్ళేందుకు, దర్శనానంతరం వెలుపలకు రావడానికి భక్తులు తడుస్తూనే వస్తున్నారు. వర్షంతో చలివాతావరణం బాగా పెరిగింది. తిరుపతి జిల్లా వ్యాప్తంగా తుఫాన్ కారణంగా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలను ముందుజాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమయ్యారు.



# బెంగళూరు వైద్యనిపుణుల సహకారంతో టిటిడి బర్డ్‌ఆస్పత్రిలో ఏడుగురికి గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు

**తిరుమల,డిసెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న బర్డ్ ఆస్పత్రిలో బెంగళూరుకు చెందిన వైద్యనిపుణుల సహకారంతో ఒకేసారి ఏడుమంది చిన్నారులకు గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకున్న చిన్నారులను శుక్రవారం ఆస్పత్రి వైద్యులు డిశ్చార్జి చేశారు. బర్డ్ ఆస్పత్రిలో గత సెప్టెంబర్‌లో గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు ప్రారంభించారు. ఇప్పటి వరకు 20 మంది చిన్నారులకు విజయవంతంగా నిర్వహించగా నాలుగురోజుల క్రిందట ఆరు నెలల లోహిత, తొమ్మిదినెలల తన్విష్, నాగహిమ, ఏడాది ఉన్న నాగలక్ష్మి, రెండేళ్ళ రేఖ, మూడేళ్ళ జాహ్నవి, 12 ఏళ్ళ నవీన్‌లు అడ్మిషన్ కాగా 7వతేదీ శస్త్రచికిత్సలు చేయగావీరిలో ఇద్దరికిపెదవికి, నోటిలోపల శస్త్రచికిత్సలను విజిటింగ్ డాక్టర్లు డాక్టర్ ప్రీతమ్‌శెట్టి, డాక్టర్ దీపేష్ ఎన్, రావు, బర్డ్ ఆస్పత్రి ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఝన్సీ విజయవంతంగా చేశారు. వైద్యబృందాన్ని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి అభినందించారు.


# 17నుంచి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు



**తిరుమల,డిసెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభ సందర్భంగా కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ఈనె 17వతేదీ నుంచి జనవరి 14వరకుతిరుప్పావైప్రవచనాలు పఠిస్తారు. ఆనెలరోజులు ఏకంగా తెల్లవారు జామున తిరుమల ఆలయంలో గోదాదేవి రచించిన తిరుప్పావై ప్రవచనాలతోనే గోవిందుడిని ఆలయ అర్చకులు, పరిచారికలు మేల్కొలుపుతారు. రోజుకో పాశురం వంతున 30 రోజులుపాటు ఈ పాశురాల పఠిస్తూ మేల్కొలుపుతారు. ఏడాదిలో తిరుమల ఆలయంలో నెలరోజులు తప్ప మిగిలిన రోజుల్లో ప్రతిరోజూ బ్రహ్మీముహూర్తంలో తెల్లవారుజామున 2.30గంటలనుంచి 3గంటల మధ్యలో శ్రీనివాసుడికి జయవి జయులఅనుజ్ఞతో 'కౌసల్యా సుప్రజా రామాపూర్వాసంధ్యా ప్రవర్తితే'అంటూ సుప్రభాతసేవ జరుగుతుంది. ఆ తరువాత ఆనందనిలయంలో ద్వారాలు తెరచి లోపలకు ప్రవేశిస్తారు. భగవంతుని ధ్యానించి నవనీతము నివేదిస్తారు. ధనుర్మా సంలో స్వామిరికి ఎంతో ప్రీతిపాత్రమైన బెల్లం దోసెలను నివేదిస్తారు. ఈ ఏడాది ఈనెల16వ తేదీ సాయంత్రం 6.12గంటలకు ధనుర్మాస ఘడియలు ఆరంభమవుతాయి.

# నంద్యాలమీదుగా వెళ్లే పలురైళ్లు పొడిగిస్తూ ఉత్తర్వులు

**నంద్యాల విద్య, డిసెంబరు 9, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాల రైల్వేస్టేషన్ జంక్షన్ మీదుగా నడుస్తున్న కొన్ని రైళ్ల గమ్యస్థానాలు పొడిగిస్తూ రైల్వేబోర్డు అంగీకారం తెలుపుతూ ఉత్తర్వులు జారీచేసింది. జనరల్ మేనేజర్ జారీచేసిన ఉత్తర్వులు 2022/సిహెచ్‌జి/16/ఎస్‌సిఆర్ మేరకు పలు రైళ్ళను పొడిగిస్తు జారీచేశారు. నంద్యాల మీదుగా నడిచే ట్రైన్‌నం.17226/17225 హుబ్లీ - విజయవాడ అమరావతి ఎక్స్‌ప్రెస్‌రైలును నరసాపురంవరకు పొడిగించనున్నారు. ట్రైన్ నం.17215/17216 ధర్మవరం-విజయవాడ ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైలును మచిలిపట్నం వరకు పొడిగిం చనున్నారు. ట్రైన్ నం.777401/77402నంద్యాల-కడప నంద్యా డెమో ప్యాసింజర్ రైలును రేణిగుంట వరకు పొడిగించనున్నారు. ట్రైన్‌నం.17208/17207ను విజయవాడనుండి రైలును సాయినగర్ షిర్డిఎక్స్‌ప్రెస్‌ను మచిలీపట్నం వరకు పొడిగించారు. ట్రైన్‌నం. 19713/19714 జైపూర్ టు సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలును కర్నూలుసిటి వరకు పొడిగించారు. ట్రైన్‌నం. 22701/22702 విశాఖపట్నం టు విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలును గుంటూరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రైల్వేప్రయాణికులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైల్వే ఉన్నతాధికారులు పేర్కొన్నారు.



# చిట్‌ఫండ్ కంపెనీ సమాచారం ఇవ్వాలి

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో చిట్‌ఫండ్ కంపెనీలు ఎక్కడ వ్యాపారం చేస్తే అక్కడి సమాచారం ఇవ్వాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రామకృష్ణ స్పష్టం చేసారు. ఇది చట్టపరమైన నిబంధనన్నారు. ఇందులో ఏ ఒక్క సంస్థకు ప్రత్యేక మినహాయింపు ఉండదన్నారు. చిట్‌ఫండ్ కంపెనీలకు కొత్త గైడ్‌లైన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

టెండర్ ప్రకటన

RC.No. 1306/2022/TO తేది: 25.11.2022

ap e-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం ద్వారా 2022-23 సంవత్సరానికి 2 పనులకు విశాఖపట్నం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల పార్క్ ఇ-టెండర్లు కోరుతోంది. 2 పనులకు అంచనా ధర: రూ. 1.36 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 16.12.2022 మ.12గం. వరకు. తదుపరి వివరాలు https://tender.apeprocurement.gov.in ఇ-మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును. ఫోన్ నం. 0891-2552081.

సం/-. క్యూరేటర్, ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్, విశాఖపట్నం.

DIPR.No. 7035/CL/Advt/1/1/2022-23 తేది: 09.12.2022


వార్త

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.

-సిసిరో

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశం మొత్తం సంపద వేళ్లమీద లెక్కపెట్టుకోగలిగినా గుప్పెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయిందని ఏనాటి నుంచో అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ అంతరాయం పెరిగిపోతున్నది. గతంలో అమెరికాకు చెందిన ఆక్స్‌ఫోమ్ వెల్లడించిన నివేదికలో స్పష్టమయ్యాయి. భారతదేశంలో కేవలం ఎనభైనాలుగు మంది మిలియనీర్ల చేతుల్లో 16.6 లక్షల కోట్ల సంపద ఉన్నట్లు ఆనాడే వెల్లడయింది. దేశజనాభాలో 70శాతం మంది వద్ద ఎంత సంపద ఉందో కేవలం ఆ గుప్పెడు మంది చేతుల్లో అంత సంపద చిక్కుకుపోయింది. ఆర్థిక అసమానతలు సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. మొత్తం మీద ప్రపంచవ్యాప్తంగా చూసినా సంపన్నుల సంపద మరింత పెరుగుతుండగా పేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. మొన్న కరోనా కాలంలో కోట్లాది మంది జీవనోపాధి కోల్పోయి,ఆదాయంలేక, ఉన్న ఆస్తులను తెగనమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కోట్లాది మంది వలస కార్మికులు సొంత గ్రామాల బాట పట్టారు. పనిలేక, జీవనోపాధి లేక నేటికీ వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. మొత్తం మీద భారతదేశంలో కానీ, ప్రపంచవ్యాప్తంగా చూసినా పేదల ఆదాయం కరోనా కాలంలో గణనీయంగా పడిపోయింది. అర్థాకలితో అల్లాడేవారి సంఖ్య కోట్ల సంఖ్యలో పెరిగింది. ఇప్పటికీ కరోనా సృష్టించిన ఆర్థికసంక్షోభం నుండి కొన్నికోట్ల కుటుంబాలు బయటపడలేకపోతున్నాయి. అదే సమయంలో కొందరు లక్ష్మీపుత్రుల ఆదాయంకరోనా కాలంలో కూడా ఊహించని రీతిలో పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా పేదరిక నిర్మూలించే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తున్నాయి. నిర్దిష్టమైన కార్యక్రమాలు కూడా చేపడుతున్నాయి. పేదరికాన్ని 2030 నాటికి మూడుశాతం కంటే దిగువకు తగ్గించాలని ప్రపంచబ్యాంకు లక్ష్యంగా నిర్దేశించింది. ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఐక్య రాజ్యసమితి భావిస్తున్నది. దక్షిణాసియా, మరి కొన్ని ఆఫ్రికాదేశాల్లో పేదరిక ఛాయలు అధికంగానే ఉన్నాయి. ప్రపంచంలో పేదలు అధికంగా దక్షిణాసియా, సబ్ సహారా ఆఫ్రికా దేశాల్లోనే ఉన్నారు. 1990తో పోల్చితే ఆ దేశాల్లో జనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అంతే స్థాయిలో పెరిగిపోతున్నది. ఇక భారతదేశానికి సంబంధించి పేదరికంపై స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండిపోరాటం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ లక్షలాది కోట్ల రూపాయలు పెద్దఎత్తున వివిధరకాల పథకాలకు వెచ్చించారు, వెచ్చిస్తూనే ఉన్నారు. కానీ వాటి ఫలితాలు మాత్రం ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్ప వృద్ధి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలిబాధలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నోసబ్సిడీ పథకాలను ప్రభుత్వం రూపొందించింది. ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దది. దేశంలో సగానికి పైగా ప్రజలు ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. మరోక పక్క లక్షలాది కోట్లతో గ్రామీణాభివృద్ధికి, పేదల అభ్యున్నతికి చేపడుతున్న పథకాలు ఎంతో ఫలితాలు ఇస్తున్నాయని, దారిద్ర్యం నుండి వారిని బయటపడేసినట్లు చెప్పుకుంటున్నా పెరుగుతున్న రేషన్‌కార్డులు అందుకు భిన్నంగా కన్పిస్తున్నాయి. గ్రామీణాభివృద్ధి సంస్థచెప్తున్న లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతన ఉండటం లేదు. కారణాలు ఏమైనా, కారకులుఎవరైనా ప్రతి వస్తువు ధర అందుకోలేనంతగా పెరిగిపోయాయి. అన్నింటికంటే ముఖ్యంగా డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడం వ్యవసాయ రంగంతోపాటు అన్నిరంగాలపై ప్రభావం చూపుతున్నాయి. పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. ఎంత భూమి సాగు చేస్తే అంత నష్టం అనే పరిస్థితులు దాపురిస్తున్నాయి. మరోకపక్క నిరుద్యోగం తాండవిస్తున్నది. ఇంజినీరింగ్‌తో పాటు ఎందరో పట్టభద్రులు ఉద్యోగాలు దొరక్క వీధుల్లో తిరుగుతున్నారు. ఆర్థిక సంస్కరణల పేరిట ప్రభుత్వ ఉద్యోగాలు అంతంత మాత్రంగానే దొరుకుతున్నాయి. ప్రైవేట్‌రంగంలో పారిశ్రామిక వృద్ధిఎంతగా మందగించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పారిశ్రామిక ప్రగతి లేకుంటే ఉపాధి కల్పన జరగదు. నిరుద్యోగం సగటు మనిషి జీవన ప్రమాణాలను రోజురోజుకూ దెబ్బతీస్తుంది. మధ్యతరగతి కుటుంబాలు కూడా తమ ఇంట్లో ఒకరికి అనారోగ్యం సంభవిస్తే పేదరికంలో కూరుకుపోతున్నారు. ఆస్పత్రి ఖర్చులు సగటు మనిషి భరించే స్థాయి దాటిపోయాయి. విద్యఎంత ఖరీదైన వస్తువుగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా దేశంలో ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పేదరికం దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే భ్రమే. ఆసియా దేశాల్లోనా ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెప్తున్నది. ఆర్థికాభివృద్ధితోపాటు వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్య సేవల విస్తరణ, విద్య, తదితర అంశాలు కేంద్రీకరించి పేదరిక నిర్మూలనకు నిర్మాణాత్మక, ఆచరణయోగ్యమైన విధానాలతో కృషి జరగాలి.



ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.

బెర్ట్రాండ్ రస్సెల్



అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.

జార్జి ఆర్వెల్

# ప్రజావాక్కు



## అసభ్యకర పోస్టులు పెట్టడం మానండి!

నా భార్య పిల్లలపై దుర్మార్గంగా పోస్టులు పెడుతున్నారని అధికార వైకాపా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వాపోతున్నారు. ఇలాంటి పోకడలను సభ్య సమాజం హర్షించదు. అయితే ఈ పరిణామాలకు ఎవరిని నిందించాలి? చట్టసభలో ప్రతిపక్ష నేత కుటుంబ సభ్యులపై అధికార పార్టీ ఎమ్మెల్యేలు అసభ్యకర,అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే ముఖ్యమంత్రి, శాసనసభాపతి కూడా ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ సదరు సభ్యులకు మరింత ఊతం ఇచ్చారు. ఇవన్నీ ఒక ప్లాన్ ప్రకారం ప్రభుత్వాన్ని నడుపుతున్న వారు చేస్తున్న తప్పుడు పనులు అని ప్రతిఒక్కరికి తెలుసు. అలాగే న్యాయస్థానం తీర్పులపైకూడా జడ్జీలపై కులంపేరు పెట్టి మరీ అసభ్యకర పోస్టులు పెడితే ఇప్పుడు వారిని రక్షించే వారు లేరు. అన్నీ రిటర్న్‌గిఫ్ట్ రూపంలో వస్తాయి. కాస్త ముందూ వెనుకా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఆరోగ్యశ్రీ పథకంలో మార్పులు

ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఆరోగ్య శ్రీ పథకంలో నగదు బదలీ ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ ఆలోచన ఆస్పత్రులోని రోగుల తక్షణ చికిత్సలకు ఆటంకంగా మారుతోంది. పేదలునగదు చెల్లించకుండా కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలుపొందాలన్న ఆరోగ్యశ్రీ ప్రకటిత లక్ష్యానికి ప్రభుత్వ నిర్ణయం విఘాతం కలిగిస్తోంది. ఇప్పటివరకు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్సలకు అయ్యే నగదు ఆస్పత్రుల యాజమాన్యాల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమచేసింది. ఇక నుండి రోగి ఖాతాలో వేసే పద్ధతి తీసుకురావాలని, రోగి ఖాతా నండి ఆస్పత్రి బిల్లుచెల్లించే విధానం ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టారు. కానీ ఈ పద్ధతి లబ్ధిదారుల వడపోతలకు, లబ్ధిలో జాప్యానికి దారితీస్తుండడంవలన ఆస్పత్రులలో తక్షణ చికిత్సలు అందించే విషయంలో ఆస్పత్రివర్గాలు అలసత్వం కనబరుస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వ ఈ నిర్ణయంపై మరోసారి ఆలోచించాలి.

-కె.నాగరుజు, హైదరాబాద్

## పుస్తక పఠనం అవసరం

పుస్తక పఠనం చాలామందికి అలవాటు. ప్రతీవ్యక్తి రోజుకి రెండు గంటలయినా పుస్తక పఠనం చేయాలి. పుస్తక పఠనం ద్వారా తెలియని ఎన్నో విషయాలు తెలుస్తాయి. నీవెంత చదివితే నీ అజ్ఞానం భయటపడుతుంది అని సర్వేపల్లెరాధాకృష్ణన్ మాటలు మనకి ఆదర్శం. కానీ నేటి విద్యార్థులు సినిమాలు,షికార్లు,సెల్‌ఫోన్,వగైరాలతో కాలక్షేపంచేస్తున్నారు. పాఠశాలలో గ్రంథాల యాలు ఉండాలి.

-కె.వి. శశిధర్, విశాఖపట్నం

## ఆహార భద్రతపై నిర్లక్ష్యం

ఇటీవలే భారత్ ప్రపంచంలో అయిదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అయితే ఆహార భద్రతాపరంగా మనకు ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి. ఐక్యరాజ్యసమితి సెప్టెంబరులో విడుదల చేసిన ప్రపంచ ఆహార భద్రతా సూచీలో 113 దేశాల పట్టికలో71వస్థానంలో,ప్రపంచ ఆకలిసూచీలో 101వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటకట్టుకుంది. ఆహార భద్రతపై మన ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య, నిర్లిప్తపూరిత వైఖరికి ఈ ర్యాంకులే నిదర్శనంగా భావించవచ్చు. సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధి సాధిస్తున్న మన దేశంలో ఇంకా ప్రజలందరికీ సరిపడినన్ని ఆహార ధాన్యాలు లభించడం లేదు. పైగా ఇంకా ఎన్నో ప్రాంతాలలో ఆకలిచావులు సంభవిస్తుండడం దురదృష్టకరం. ఆహారం కొనుగోలు సామర్థ్యం విషయంలో పొరుగు దేశాలపైన పాకిస్థాన్,శ్రీలంక కంటే భారత్ వెనుకబడిఉంది. మొత్తంగా ఆహార భద్రతలో ఐర్లాండ్, ఆస్ట్రేలియా, బ్రిటన్, ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్ అమెరికా అగ్రస్థానంలో ఉన్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## సమాచార గోప్యత పాటించాలి

ఆధార్ కార్డు వినియోగంపై, డేటా గోప్యతపై తొలి నాటి నుండి ఎన్నో సందేహాలు, భయాందోళనలు వ్యక్తమవుతున్నా వాటిని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొట్టివేస్తూ వచ్చింది. కిందటి సంవత్సరం డేటా వివిధ సంస్థలకు చేరడంపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌లో ఆధార్ సర్వర్‌లో సమాచారం, అత్యంత గోప్యంగా ఉంటుందని, దుర్వినియోగం కావడానికి ఎటువంటి అవకాశమే లేదని అఫిడవిట్‌లో కూడాపేర్కొంది. దేశంలో వివిధ కోర్టులలో దాఖలైన ఇతర పిటిషన్‌లలో ఆధార్‌డేటా గోప్యతపై పలు భయాందోళనలు వ్యక్తంకావడం సర్వసాధారణమై పోయింది. ఒకపక్క ఆధార్ ఏమాత్రం తప్పనిసరి కాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగాపేర్కొన్నా, ఆచరణలలో మాత్రం ఆధార్ కార్డు లేక, నెంబరు లేనిదే రోజు గడవని పరిస్థితిని మన ప్రభుత్వాలు తీసుకువచ్చాయి.

-ఎన్.మురళీకృష్ణ, భూపాలపల్లిజిల్లా

## ఎవరైతే ఏంటి?

ఏ దేవుడి భక్తులైనా, ఏదేవుడి పేరుఉన్న వారయినా, రంగులు పూసుకునే నటులయినా, బ్యాట్‌పట్టుకునే క్రీడాకారులైనా, ఏరంగానికి చెందిన వారైనా ఎంతటి ప్రేరు ప్రఖ్యాతులు గడించిన వారైనా రాజకీయాల్లో రాణించి పదవులు అధిష్టించాలంటె రాజయోగం ఉండాలి. లేకుంటే ఏమీ కాలేక, ఏమీచేయలేక వెనుతిరగవలసి వస్తుంది.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎందుకీ ఉత్తభద్రయ్యలు?

**మూణ్ణాళ్ల ముచ్చట పదవుల కాలపరిమితి ముగిసిన తర్వాత కొందరికి పూటగడవని పరిస్థితులు ఏర్పడినా పట్టణాలకు వలసపోయి వాచ్‌మెన్‌గానో, సర్వర్‌గానో, స్వీపర్లుగానో పనిచేయడానికి సిద్ధపడుతున్నారే తప్ప స్వస్థలంలో వ్యవసాయం కానీ, చేతివృత్తులు కానీ, ఇతర కూలి పనిచేయడానికి ఇష్టపడడం లేదు.కింది స్థాయిలో జరుగుతున్న ఈ రాజకీయ అవినీతిని నివారించేందుకు ఏరకమైన అడ్డులేదు, అరికట్టే యంత్రాంగం కూడా లేదు. పార్టీలకు అతీతంగా సీనియర్ నేతలు అందరూ ఆలోచించాలి. రాజకీయ గారడీ నుంచి ఆ కుటుంబాలను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ రాజకీయ అవసరాల కోసం కష్టపడి పనిచేసుకుంటున్న ముఖ్యంగా యువతను ఒట్టి భద్రయ్యలుగా మార్చి సమాజం మీదకు వదిలిపెట్టడాన్ని చరిత్ర క్షమించదు.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి తమ అనుచరులను ఏదోఒక పదవిలో కూర్చోబెట్టే ధ్యేయంతో భాగంగా పలురకాల కమిటీల పేరుతో దళారీ వ్యవస్థను పార్టీలు, ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యాలనాకు తూట్లు పొడవడంతో గత రెండు,మూడు దశాబ్దాలుగా లక్షల సంఖ్యలో నాయకులు పెరిగి, చేయడానికి పనులు, నిధులు లేక కింది స్థాయి నుండే అవినీతి మితిమీరిపోతున్నది. గ్రామీణ వికాసానికి సంబంధించి నిధులు, నిర్ణయాధికారం ఆయా ప్రాంతాల ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకే పరిమితమై ఉంటే స్థానిక అవసరాలను బట్టి అవి సద్వినియోగం అయ్యే అవకాశాలు ఉండేవి. అందులో కొన్ని పొరపాట్లు జరిగినా మంచి ఫలితాలు సిద్ధించడానికి ఆస్కారముండేది. గ్రామస్థాయి నుంచి మంచి నాయకులు తయారయ్యేవారు. గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగినవారిలో నీలం సంజీవరెడ్డి,జలగం వెంగళరావు తదితర మహామహులు ఎందరో ఉన్నారు. ఆనాటి పంచాయతీరాజ్ వ్యవస్థ సమర్థులైన నాయకులను ఎందరినో అందించింది.కానీ మూడంచెల విధానాన్ని రద్దుచేసి దానిస్థానంలో ఐదంచెల పద్ధతిని ప్రవేశపెట్టి నిధులు, విధులు చివరకు కూర్చోడానికి సీటు కూడా లేని పదవులను సృష్టించారు. దీనికితోడు ఆస్పత్రి కమిటీలు, విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు,మార్కెట్ కమిటీలు, దేవాలయ పాలకమండళ్లు, వనరక్షణ సమితులు అంటూ అనేక కమిటీలు నియమించడంతో పల్లకిలు ఎక్కేవారి సంఖ్య అపరిమితంగా పెరిగిపోయింది. వీధికోనాయకుడు, ఇంటికో జెండాలాగా గ్రామాల పరిస్థితి తయారైంది. అధికారం, ఆదాయం లేని కమిటీలకు ఎన్నికలు నిర్వహించడంతో ముఠాలు,ఘర్షణలు జరిగి ఆయా వ్యక్తులు చివరకు పోలీసులను ఆశ్రయించి ఏళ్లతరబడి కోర్టులచుట్టూ తిరుగుతున్నారు.గ్రామాల్లో జరిగే అనేకకార్యక్రమాల్లో వ్యవస్థకు మూలస్తంభాలైన సర్పంచుల ప్రమేయం లేకుండా జరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇరవై వేలకుపైగా సర్పంచులు, అంతేసంఖ్యలో ఉపసర్పంచులు రెండున్నర లక్షల సంఖ్యలో వార్డు మెంబర్లు దాదాపు దిష్టిబొమ్మలుగా తయారయ్యారు. ఇక మండల స్థాయిలో మండలాధ్యక్షుడు, జిల్లాపరిషత్ అధ్యక్షులకు మాత్రమే నిధులు, విధులు, కూర్చోవడానికి ఒక ఆఫీసు,కుర్చీ ఉంటుంది. జెడ్పీటీసీలు, ఎంపిటీసీలకు నిధుల సంగతి దేవుడెరుగు.విధులు ఏమిటో ఇప్పటికీ స్పష్టత లేదు. కనీసం కూర్చోవడానికి ఒక సీటే కాదు కేరాఫ్ అడ్రస్ ఉండదు. మొత్తం మీద రెండు రాష్ట్రాల్లో కలిపి ఆరులక్షల వరకు పదవులు ఉండవచ్చునని అంచనా. ఇకపోతే రాజకీయ పార్టీల్లో పదవులకు అంతే లేకుండాపోయింది. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ బూత్ కమిటీలతో మొదలై గ్రామకమిటీలు,మండల కమిటీలు, జిల్లా కమిటీలు రాష్ట్రస్థాయి వరకు పరిగణనలోకి తీసుకుంటే లక్షలాది మంది నాయకులు పుట్టుకొచ్చారు. ఉదాహరణకు తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీని తీసుకున్నా బూత్ కమిటీ నుంచి రాష్ట్రస్థాయి వరకు దాదాపు లక్షల సంఖ్యలో ఏదో రకమైన పదవుల్లో ఉన్నారు.అలాగే టిఆర్‌ఎస్‌లోనూ, టిడిపిలో,బిజెపిలో పార్టీ పదవుల్లో పెద్దసంఖ్యలోనే ఉన్నారు. ఈ స్థాయిలో కొనసాగిపోయినా ఉభయ కమ్యూనిస్టులతోపాటు చిన్నాచితక పార్టీలు అన్నీ కలిపితే లక్షల సంఖ్యలో నాయకులు ఉంటారు. వీరందరికీ పని ఉందా? రాజకీయ పార్టీల సభలకు, ఇతర విస్తృతంగా జరుగుతున్న సామాన్యులు, సమ్మేళనాలకు, ప్రముఖుల ముఖోపన్యాసాలు వినడానికి జనాన్ని తరలించుకువచ్చే పని మాత్రం వీరు ఉపయోగపడుతున్నారు. పని, ఆదాయం లేని పదవులపైఎందుకు మొగ్గుచూపుతున్నారనే ప్రశ్న ఉదయించక తప్పదు. గతంలో పరిస్థితి మరోలా ఉండేది. సర్పంచ్ కావాలనుకున్నా, సమితి అధ్యక్షుడిగా పోటీ పడాలనుకున్నా, ఎమ్మెల్యే కావాలనుకున్నా కొంత వెనుకాముందు ఆలోచించేవారు. తమ అనుభవం, తమ స్థాయి మరిచి ఆశపడేందుకు జంకేవారు. మొదటిసారి సర్పంచ్ అయినవారు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్యే కావాలని మనసులో ఉన్నా ఆ కోరిక బయటపెట్టేందుకు ప్రజలు ఏమనుకుంటారోననే ముందువెనుకా ఆలోచించేవారు.పరిస్థితులు కలిసివచ్చి అలా అయిన వారుండవచ్చు. వారి సంఖ్య వేళ్లమీద లెక్కించవచ్చు. ఇందిరా కాంగ్రెస్ ఆవతరించిన తర్వాత పరిస్థితిలో మార్పు

ఒక్క మాట

వచ్చింది. ఊహించని విధంగా టిక్కెట్లు ఇవ్వడంతో సర్పంచ్‌గా నెగ్గలేనివారు కొందరు ఇందిరమ్మ గాలిలో ఎమ్మెల్యేలుగా కాదు మంత్రులుగా కూడా ఎదిగిపోయారు. దీంతో గ్రామాల్లో సర్పంచ్‌గా నెగ్గలేనివారు సైతం మంత్రిపదవులకు, కేబినెట్‌స్థాయిలో ఉండే కార్పొరేషన్ ఛైర్మన్ పదవులకు ఆశపడడం ప్రారంభమైంది. కొందరు అందులో సఫలీకృతం అయ్యారు. ఇక తెలుగుదేశం ఆవిర్భావంతో మరింత ఊపందుకుంది. ఎలాంటి రాజకీయ అనుభవం, ప్రజాసేవపట్ల అంకితభావం, అవగాహన లేనివారు సైతం నాయకులుగా ఎదిగిపోయారు. అప్పటివరకు సాధారణ జీవితం గడిపేవారు ఎందరో ఊహకు అందని విధంగా అన్నివిధాలుగా పెరిగిపోయారు. సైకిల్‌తో రాజకీయ ప్రవేశం చేసినా కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు సమకూర్చుకోగలిగారు. ఇక టిఆర్‌ఎస్ ఆవిర్భావం తర్వాత ఉద్యమకారులు ఎందరో రాజకీయ ప్రవేశం చేసి నాయకులుగా ఎదగగలిగారు. తమకళ్లముందు జరిగిన, జరుగుతున్న మార్పును గమనిస్తున్నవారు ముఖ్యంగా యువత రాజకీయాలవైపు సహజంగానే ఆకర్షితులవుతున్నారు. దీంతో పోటీ పెరుగుతున్నది. నామమాత్రపు పదవులకు కూడా భారీ ఎత్తున పోటీపడుతున్నారు. ఉదాహరణకు ఉపమండల అధ్యక్ష పదవినే తీసుకుందాం. ఆ పదవి కేవలం చెప్పుకోవడానికే తప్ప ఎలాంటి నిర్ణయాధికారం లేనిది. నామమాత్రమైందని అందరికి తెలుసు. మండలాధ్యక్షుడికే చేతినిండా పనిలేదు. సర్పంచులకు, రాజ్యాంగం ప్రకారం ఇవ్వాల్సిన అధికారాలను పాలకులు నేటికీ వారికి ఇవ్వలేదు. ఇక ఉప మండల అధ్యక్షులను, ఉప సర్పంచ్‌లను ఎవరు అడుగుతారు? వనితలకు, వనితేవారి ఈ పదవులకు జరిగినపోటీలు చూస్తే ఆశ్చర్యం కలగకతప్పదు. కుట్రలు, కుతంత్రాలు లక్షలాది రూపాయలు వెచ్చించి ఓట్లకొనుగోళ్లు,కిడ్నాప్‌లు పరిశీలిస్తే ఇదంతా ప్రజాసేవకే అనుకోవడం భ్రమ మాత్రమే. అలాగే కొందరు ఈ పదవులతో తామేదో ఉన్నత శిఖరాలకు చేరుకున్నట్టు ఊహించుకొని ఆ స్టేటస్‌ను నిలబెట్టుకోవడంకోసం రకరకాల పనులకు పాల్పడుతున్నారు. చాలాచోట్ల పేరుకుపోయిన బుదులు మారిపోతున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి వ్యవసాయం, కూలీలుగా చేసుకుంటున్న ఎంతోమంది యువకులు ఈ పదవుల మోజులో పడుతున్నారు. ఫలితంగా అటు వ్యవసాయం చేయలేక, కూలిపనిచేయడం, నామోషీగా భావించడం ఈ పదవుల వల్ల అధికారంకానీ ఆదాయం లేకపోవడంతో కొత్త అలవాట్లు చేసుకుంటున్నారు. ఇలా ఒకరిని చూసి ఒకరు ఆ దారి పట్టడం కొందరు అధికారులతో చేతులు కలపడంతో అవినీతి కిందిస్థాయి నుండే మహావృక్షంగా వేళ్లనుకుపోతున్నది.నాకు తెలిసిన వ్యవసాయ కుటుంబం ఉంది. ఉన్న నాలుగుఎకరాలు సాగుచేసుకుని ఉన్నంతలోసుఖంగా ఉండే వారు.తమ వ్యవసాయం చేసుకోవడమేకాదు కూలీగా కూడా ఉన్నప్పుడు ఎద్దు,నాగలితో కూలికిపోయేవాడు. ఒక రాజకీయపార్టీ వారు తమ వారు ఎవరూ లేకపోవడంతో విధిలేనిపరిస్థితిలో ఆ యువరైతును విద్యాకమిటీ అధ్యక్షుడిగా చేశారు. రెండు పూలదండలు వేసి, పాఠశాలలో ఉన్నత ఆసనంపై కూర్చోబెట్టారు. పెద్దలు శుభాకాంక్షలు తెలపడం, టీచర్లు తమ ముందు కూర్చోవడం, పిల్లలు నమస్కారాలతో ముంచెత్తడంతో తానేదో ఉన్నత శిఖరాలకు చేరుకున్నట్టు ఆ యువ రైతు ఊహాలోకానికి వెళ్లిపోయాడు. ఇంట్లో వారు కూడా తమవాడు బాగా పెరిగిపోయాడని భావించడంతో వ్యవసాయానికి దూరమైపోయాడు. వచ్చే ఆదాయం లేకుండాపోయింది. రోజూ పొద్దునే తయారుకావడం, మండల కేంద్రానికి వెళ్లడం, ఎమ్మార్వో కార్యాలయం వద్దనో,పోలీసు స్టేషన్ వద్దనో చిన్నచిన్న పైరవీలతో కాలం గడుపుతున్నాడు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కొన్ని లక్షల కుటుంబాలు ఈ రాజకీయ మాయలో పడి పతనమవుతున్నాయి. మూణ్ణాళ్ల ముచ్చట పదవులకాలపరిమితి ముగిసిన తర్వాత కొందరికి పూటగడవని పరిస్థితులు ఏర్పడినా పట్టణాలకు వలసపోయి వాచ్‌మెన్‌గానో,సర్వర్‌గానో, స్వీపర్లుగానో పనిచేయడానికి సిద్ధపడుతున్నారే తప్ప స్వస్థలంలో వ్యవసాయం కానీ, చేతివృత్తులు కానీ, ఇతర కూలి పనిచేయడానికి ఇష్టపడడం లేదు.కింది స్థాయిలో జరుగుతున్న ఈ రాజకీయ అవినీతిని నివారించేందుకు ఏరకమైన అడ్డులేదు,అరికట్టే యంత్రాంగం లేదు. పార్టీలకు అతీతంగా సీనియర్ నేతలు అందరూ ఆలోచించాలి. రాజకీయ గారడీ నుంచి ఆ కుటుంబాలను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ రాజకీయ అవసరాల కోసం కష్టపడి పని చేసుకుంటున్న ముఖ్యంగా యువతను ఒట్టి భద్రయ్యలుగా మార్చి సమాజం మీదకు వదిలిపెట్టడాన్ని చరిత్ర క్షమించదు. ●

# మన మనుగడకే 'మానవ హక్కులు'

మిద్దె సురేష్

మానవుని మనుగడకై హక్కులు తప్పనిసరి అవసరం. వ్యక్తి పుట్టుకతోనే స్వేచ్ఛ జీవి ఇతరుల హక్కులకు ఇబ్బంది కలుగ చేయకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిం చవచ్చు. ఐక్యరాజ్యసమితి సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన (యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్-యూడిహెచ్ ఆర్)ను ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబరు 10న ప్రకటించింది. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబరు 10న ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా జరుపుకొంటున్నాం. ఐదేళ్లకొకసారి అమెరికా సంయుక్త రాష్ట్రాలు మానవ హక్కులకు సంబంధించిన వారికి ఇచ్చే పురస్కారం, అలాగే అత్యున్నత నోబెల్ బహుమతి అందుకున్న వారిని ఈ రోజున సత్కరిస్తారు. ప్రపంచంలో అన్నిప్రాంతాలకు చెందిన, చట్టపరమైన అంశాల్లో,సాంస్కృతిక వ్యవహారాల్లో వేర్వేరు నేపథ్యాలున్న ప్రతినిధులు అందరూకలిసి రెండు సంవత్సరాలు కృషి చేసి ఈ మానవ హక్కులు రూపొందించారు.అమెరికాకు చెందిన ఎలీనర్ రూజ్వెల్ట్ అధ్యక్షతన 18మంది సభ్యులతోకూడిన కమిటీ ముసాయిదా బిల్లును ఆమోదించింది. యావత్ దేశాల ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్‌రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించింది. దేశాలు పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను మొదటిసారిగా ప్రకటించారు. జాతి, వర్ణ, లింగ,కుల, మత, రాజకీయ ఏవిధమైన వివక్షకు గురికాకుండా ఉండేహక్కు. చిత్రహింసలు, క్రూరత్వం, వెట్టిచాకిరీ, బానిసత్వం, గృహ హింస, మానవ అక్రమ రవాణా నుండి రక్షణ పొందే హక్కు, పూర్తి ఆధారాలు లేకుండా ఏ మానవున్ని నిర్బంధించకుండా ఉండే హక్కు, స్వేచ్ఛగా స్వదేశంలో లేదా విదేశాల్లో పర్యటించే హక్కు,మానవ హక్కులు జాతి, లింగ,జాతీయత, భాష,మతం లేదా మరే ఇతర హోదాతో సంబంధం లేకుండా మానవులందరికీ స్వాభావికమైన హక్కులు. మానవ హక్కులలో జీవించే హక్కు ముఖ్యమైనది. స్వేచ్ఛ, బానిసత్వం, హింస,అభిప్రాయం, వ్యక్తీకరణ స్వేచ్ఛ,




పని, విద్యహక్కు మొదలయినవి. ప్రతిఒక్కరూ ఎలాంటి వివక్షత లేకుండా ఈ హక్కులను పొందవచ్చు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం మానవ హక్కులు వ్యక్తులు లేదా సమూహాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రోత్సహించడానికి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక 1976లో అమల్లోకి వచ్చింది. ఒడంబడికను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ప్రయత్నిస్తున్న మానవహక్కులు న్యాయమైన, అనుకూలమైన పరిస్థితుల్లో పనిచేసే హక్కు, సామాజిక రక్షణ హక్కు, తగిన జీవన ప్రమాణాలు,శారీరక, మానసిక శ్రేయస్సు అత్యధిక సాధిం చదగిన ప్రమాణాలకు విద్యాహక్కు, సాంస్కృతిక స్వేచ్ఛ,శాస్త్రీయ పురోగతి, ప్రయోజనాలను పొందడం పౌర రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక మొదటి ఐచ్ఛిక ప్రోటోకాల్ 1976లోఅమల్లోకి వచ్చింది. రెండవ ఐచ్ఛిక ప్రోటోకాల్ 1989లో ఆమో దించబడింది. ఒడంబడిక ఉద్యమ స్వేచ్ఛవంటి హక్కులతో వ్యవ హరిస్తుంది. భారత రాజ్యాంగం మూడవ భాగంలోని ప్రాథమిక హక్కులను ఆర్టికల్ 12నుంచి35 వరకు పొందుపర్చడంజరిగింది. మానవ హక్కుల పరిరక్షణ కోసం 1993 చట్టం తీసుకువచ్చారు.1993 అక్టోబరు 12నాడు మానవ హక్కుల కమిషన్ ఏర్పడింది. మన దేశంలో మొదటగా మానవ జాతీయ హక్కుల కమిషన్ ఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ మానవ హక్కులఉల్లంఘన జరిగినప్పుడు ఫిర్యాదు మేరకు విచారణచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రాథమిక హక్కుల ఉల్లం ఘనను మానవ హక్కుల ఉల్లంఘన అంటారు. మానవ హక్కుల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కోర్టులతోపాటు మానవ హక్కుల కమిషన్‌లు పనిచేస్తున్నాయి.మానవహక్కుల ఉల్లంఘన మనం నిత్యం మీడియాలో చూస్తుంటాం.ప్రపంచంలో మొదటిసారిగా బ్రిటన్ రాజరికవ్యవస్థకు వ్యతిరేకంగా న్యాయబద్ధపాలన ఉండాలని 1215లో ప్రపంచవ్యాప్తంగా మాగ్నాకార్టా ప్రకటించింది. మానవ హక్కుల పరిరక్షణకై జాతీయ,రాష్ట్రాల మానవ హక్కుల కమిషన్‌లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్ప వచ్చు. రష్యా-ఉక్రెయిన్, సిరియా,ఇజ్రాయిల్, పాలస్తీనా, మయన్మార్, ఇరాన్ వంటి దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రంగా జరుగుతుంది. మానవ హక్కుల పరిరక్షణకోసం ఐక్య రాజ్య సమితి, ప్రభుత్వ సంస్థలతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా నిరంతరం పనిచేస్తున్నాయి. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడే మానవ హక్కులు విజయవంతం అవుతాయి. ●

# జంతువుల పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగన భట్ల

హక్కులు కేవలం మనిషికే కాదు జంతువులకూ ఉండాలన్న ఉద్దేశ్యంతో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ అనిమల్ రైట్స్‌ని ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌ని 1998లో ప్రపంచ దేశాలు ఆమోదించాయి. మానవ హక్కుల దినమైన డిసెంబర్ 10న జంవతువుల హక్కుల దినంగా చేయడం ద్వారా మనుషులు, జంతువుల ఒకటేనన్న సందేశం అందరికీ అందించడమే ఈ దిన ప్రధాన లక్ష్యం. మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతువులను ఉపయోగించుకుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు.జంతుసంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా కానీ, నిర్లక్ష్యంగా కానీ బంధించినా ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26నుంచి ఈ చట్టం అమలులోఉంది. భూమి మీద మనుషులతో పాటు ఎన్నోరకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నంఅవుతుంది. అయితే భూమి ఆవిర్భవించిన తరువాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతుజాతులు కనుమరగైపోతున్నాయి. మానవ మనుగడకు అనివార్యమైన జంతుసంపదను పరిరక్షించడం వృద్ధి చేయడం, ప్రధానంగా జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియచేస్తుంది. భారతదేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవజాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంతమవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీప్రాంతాలు రానురాను కనుమరగైపో



తున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులను నరుకుతూ మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతుజాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. జంతు సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు, వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్దఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడుచెదిరిన వన్యప్రాణుల జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతుసంపదను పరిరక్షించడానికి భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11(1) నుండి (ఒ),ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం,ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడం వంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్లు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్లే వారికి రూ.100 లేదా మూడు నెలల కారాగారశిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షాస్మృతి సెక్షను 428, 429 కింద జంతువులను భయపెట్టడం, గాయపరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షణకులను భయకంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటూ లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు.జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధిచేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతిఒక్కరిబాధ్యత.జంతువులపట్ల మానవీయంగా ప్రవర్తించడం,ఈస్ఫూర్తిని భావితరాలకు తెలియచేయడం అవసరం. ●

10-12Pg5 final:Layout 1 12/10/22 12:54 AM Page 1



# ప్రముఖ ఆయుధ వ్యాపారి విక్టర్‌బౌట్‌ను రష్యాకు అప్పగించిన అమెరికా

## డీల్‌లో భాగంగా అమెరికా జైలు నుంచి విడుదల

### తిరుగుబాటు సంస్థలకు భారీ ఆయుధాలను విక్రయిస్తాడని బౌట్‌పై ఆరోపణలు

**మాస్కో, డిసెంబరు9:** రష్యాకు చెందిన ప్రముఖ ఆయుధ వ్యాపారి విక్టర్‌బౌట్‌ను అమెరికా విడుదల చేసింది. 2008లో బౌట్‌ను అరెస్ట్ చేసి జైలులో పెట్టిన అమెరికా గురువారం అతణ్ని రష్యాకు అప్పగించింది. ఇందుకోసం రష్యా..అమెరికాకు మధ్య ఓ ఒప్పందం జరిగింది. ఆ డీల్ ప్రకారం బౌట్‌ను విడుదల చేయాలంటే..అమెరికాకు చెందిన బాస్కెట్ బాల్ క్రీడాకారిణి బ్రిట్నీ గ్రినెర్‌ను రష్యా జైలు నుంచి విడుదల చేయాలి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మాస్కో



విమానాశ్రయంలో గ్రినెర్ వద్ద గంజాయి తైలం ఉన్నట్లు గుర్తించిన రష్యా పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. డీల్‌లో భాగంగా వాషింగ్టన్ నుంచి ఓ ప్రైవేట్ విమానంలో బౌట్‌ను అబుదాబి తీసుకొచ్చారు. ఓ ప్రైవేట్ జెట్‌లో గ్రినెర్‌ను మాస్కో నుంచి తీసుకొచ్చారు. ఇద్దరు ఖైదీలను ఇరు దేశాల అధికారులు విమానాశ్రయంలోనే పరస్పరం మార్చుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగులను రష్యా మీడియా సంస్థలు విడుదల చేశాయి. ఈ రెండు దేశాల మధ్య డీల్ కుదర్చడంలో సౌదీ యువరాజు మహమ్మద్‌బిన్ సల్మాన్, యుఎఇ అధ్యక్షుడు మహమ్మద్‌బిన్ జయేద్ అల్ నహ్యాక్ మధ్యవర్తులుగా వ్యవహరించారు. అయితే, మధ్యవర్తిత్వాన్ని అమెరికా అంగీకరించలేదు. తమ అధికారులే నేరుగా రష్యాతో సంప్రదించినట్లు వైట్‌హౌజ్ పేర్కొంది. విక్టర్ బౌట్(55) గతంలో సోవియట్ సైన్యంలో అనువాదకుడిగా పని చేశాడు. 1967లో తజఃస్థాన్‌లో పుట్టిన బౌట్..సోవియట్ మిలటరీ ఇనిస్టిట్యూట్‌లో విదేశీ భాషల్ని నేర్చుకున్నాడు. సోవియట్ పతనం తర్వాత అంతర్జాతీయ రవాణా వ్యాపారిగా మారాడు. ఆ తర్వాత ఆయుధ వ్యాపారిగా మారాడు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆయుధాలను విక్రయించాడు. ఆయుధాల వ్యాపారం కోసం పలు తిరుగుబాటు సంస్థలతో పరిచయాలు పెంచుకున్నాడు. దాంతో, అతడి ఆయుధాల వ్యాపారం అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, ఇరాక్, సూడాన్, అంగోలా, కాంగో, లైబీరియా, ఫిలిప్పీన్స్, రువాండా, సియార్రో లియోన్‌కు విస్తరించింది. సోవియట్ యూనియన్ ఇంటెలిజెన్స్ సంస్థ జిఆర్‌యు సహకారంతో ఇతడు ఆయుధ వ్యాపారాలు నిర్వహించినట్లు ఆరోపణలున్నాయి. బౌట్‌కు సొంతంగా పెద్ద సంఖ్యలో విమానాలున్నాయి. తొలి మూడు విమానాలను జిఆర్‌యు సమకూర్చింది. ఆ విమానాల ద్వారానే తిరుగుబాటు సంస్థల యుద్ధ క్షేత్రాలకు ఆయుధాలను సరఫరా చేస్తాడు. అయితే, ఇతడు కొన్ని మంచి పనులు కూడా చేస్తాడని చెబుతారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాన్ని సోమాలియాకు తరలించడానికి, ఐరాస ఆహార సహాయాన్ని కాంగోకు చేర్చడానికి కూడా బౌట్ తన విమానాలను వినియోగించాడు. మరోవైపు అల్‌ఖైదా, తాలిబన్లతో ఇతడికి సంబంధాలున్నట్లు ఆరోపణలున్నాయి. 2008లో బౌట్‌ను పట్టుకునేందుకు అమెరికా భారీ వ్యూహమే రచించింది. అమెరికా అధికారులు తాము కొలంబియాకు చెందిన ఎఫ్ఎఆర్‌సి రెబల్స్‌గా బౌట్‌తో పరిచయం చేసుకున్నారు.

కొలంబియాలో అమెరికా హెలికాప్టర్లను కూల్చివేసే ఆయుధాలు కావాలంటూ బేరమాడారు. 2008 మార్చిలో అమెరికాకు చెందిన డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ థాయ్‌లాండ్‌లో బౌట్‌ను పట్టుకుంది. 2010లో అమెరికాకు తరలించింది. 2012లో అమెరికా కోర్టు బౌట్‌కు 25 ఏళ్ల జైలుశిక్ష విధించింది.

ఎఫ్ఎఆర్‌సి రెబల్స్‌కు వందల సంఖ్యలో సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్స్, 20 వేల ఎకె 47లను అమ్మేందుకు ఒప్పందం కుదుర్చుకున్నందుకు బౌట్‌కు ఆ శిక్ష విధించినట్లు కోర్టు తన తీర్పులో పేర్కొంది.

# ఉమ్మడి పౌరస్మృతిపై దద్దరిల్లిన రాజ్యసభ



## ప్రైవేటుబిల్లుగా ఎగువసభలో ప్రవేశపెట్టిన బిజెపి ఎంపి

## ఎంతమాత్రం అనుమతించవద్దంటూ విపక్షాల ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఉమ్మడి పౌరస్మృతిపై ప్రైవేటు బిల్లును ఒక బిజెపి సభ్యుడు పార్లమెంటులోప్రవేశపెట్టడంపై విపక్షాలు తీవ్రనిరసన వ్యక్తంచేసాయి. దేశవ్యాప్తంగా ఒకే పౌరస్మృతి ఉండాలని ఈ ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారు. అయితే రాజ్యసభలో ఈ బిల్లుపై విపక్ష సభ్యులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. బిజెపి సభ్యుడు కిరోడిలాల్‌మీనా వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని, సభా ఛైర్మన్ జగ్‌దీప్‌ధంకర్‌ను ఈ బిల్లు ఆమోదించవద్దని అనుమతించవద్దని ఈ బిల్లు అమలుకు వస్తే దేశ లౌకిక తత్వం దెబ్బతింటుందని వాదించారు. ఈబిల్లుద్వారా జాతీయ తనిఖీ మరియు విచారణ కమిటీ ఏర్పాటుచేసి ఉమ్మడి పౌరస్మృతి రూపకల్పనకు ముసాయిదా తయారీకి నిర్దేశించింది. తద్వారా ఈ యుసిసిని దేశవ్యాప్తంగా అమలుచేసే లక్ష్యంతో ఎన్‌డిఎ ప్రభుత్వం ఉందని వాదోపవాదనలు మిన్నంటాయి. కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ ఈ బిల్లుప్రవేశపెట్టడాన్ని సమర్ధించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక సూత్రాలప్రకారం ఈ బిల్లును ఏసభ్యుడైనాసరే లేవనెత్తవచ్చని ఆయన అన్నారు. సభలో ఈ బిల్లుపై చర్చను స్వాగతించాలనికోరారు. ప్రకాష్‌జవ్‌దేకర్ ఈ బిల్లుపై వివరాలిస్తారని, తర్వాత చర్చలుజరగాలని కోరారు. బిల్లుప్రవేశపెట్టే సమయంలోనే విమర్శలు మంచిది కాదని ఈబిల్లును సభలోప్రవేశపెట్టడాన్ని సమర్ధిస్తున్నట్లు గోయల్ తెలిపారు. ప్రైవేటుసభ్యుల బిల్లు ప్రభుత్వ మద్దతుతో పార్లమెంటులో ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు నిర్వహించిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 63, వ్యతిరేకంగా 23 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్, టిఎంసి, ఆమ్ ఆద్మీపార్టీ సభ్యులు సభలో లేరు. ఓటింగ్‌సమయంలో వారు సభలో లేకపోవడం సందేహాలను లేవనెత్తింది. బిల్లును వ్యతిరేకిస్తూ ఎండిఎంకెకు చెందిన వైకో అధికారపక్షంపై విమర్శలతో ధ్వజమెత్తారు. దేశభక్తి అనేది మీ గుత్తాధిపత్యం కానేకాదని అన్నారు. మీకు మెజార్టీ ఉండవచ్చు. ఆర్‌ఎస్‌ఎస్ అజెండాను మీరు అమలుచేస్తున్నారని, వారు ఇప్పటికే కాశ్మీర్‌ను ఫినిష్‌చేసారని, ఇపుడు దేశంలో అస్థిరతకు విపత్తులకు విచ్ఛిన్నానికి పనిచేస్తున్నారని ఆరోపించారు. మైనార్టీలను ఘోరంగా అవమానించారని, ఈబిల్లును సభలో ఆమోదించకూడదని వైకో పేర్కొన్నారు. ఐయుఎంఎల్ అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ ఈబిల్లును ఎంతమాత్రం దేశంలో అమలుచేయడానికి వీలులేదని, ఇది ఎంతమాత్రం నేరప్రవృత్తికి సంబంధించిన స్మృతి కాదని ప్రతిచోటా అసహనం పెరిగిపోయిందని, దేశానికి మంచి జరగదని, ఈ బిల్లును వెనక్కితీసుకోవాలనికోరారు. సిపిఐనుంచి ఎలమారమ్ కరీమ్ మాట్లాడుతూ భారత్ ఒక లౌకికవాద రాజ్యమని అనేక ఇతర ప్రాథమిక సూత్రాలుకూడా ఉన్నాయని, కార్మికులకు వేతనాల స్థిరీకరణ ముఖ్యమని, ఈ ప్రభుత్వం ఎందుకు అమలుచేయడంలేదని, హటాత్తుగా ఈ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టాలని, దేశాన్ని ఈ బిల్లు మంటల్లో దహింపచేస్తుందని కరీమ్ ఆరోపించారు. సిపిఎం సభ్యుడు బికాస్‌రంజన్ భట్టాచార్య మాట్లాడుతూ బిజెపి సభ్యుడు దేశ సమైక్యతకోరుతున్నారా లేక విచ్ఛిన్నాన్ని కోరుతున్నారా అని ప్రశ్నించారు. ఈ బిల్లువల్ల వైవిధ్యం మొత్తం దెబ్బతింటుదన్నారు. దేశం సంక్షోభం ఎదుర్కొంటున్నదని సమైక్యతను పునరుద్ధరించాలని, ప్రజల్లో విభజన తీసుకురావడం దేశాన్ని ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురాలేదని ఆయన అన్నారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన సిపిఎం సభ్యుడు మాట్లాడుతూ ఈబిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. కేరళ సిపిఎం సభ్యుడు వి శివదాసన్ మాట్లాడుతూ ఈబిల్లు మౌలిక స్వరూపం దేశ సమగ్రతనే దెబ్బతీస్తుందని భిన్నత్వంలో ఏకత్వాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాళ్లు, ఇటుకలపై భారత్ నిర్మాణంజరగలేదని, స్వాతంత్ర్యసమరయోధుల స్ఫూర్తితో నిర్మాణంజరిగిందన్నారు. సిపిఎంనుంచి జాన్‌బ్రిట్టస్ మాట్లాడుతూ 21వ లాకమిషన్ యుసిసి ఎప్పటికీ ఆమోదనీయం కాదని, ఆచరణీయం కూడా కాదని స్పష్టంచేసిందని, న్యాయశాఖమంత్రి ముందు ఆ నివేదిక గుర్తుచేసుకోవాలని హితవుచెప్పారు. సమాజ్‌వాదిపార్టీకి చెందిన రామ్‌గోపాల్‌యాదవ్‌మాట్లాడుతూ రాజ్యాంగ మౌలికసూత్రాలకు విరుద్ధంగా ఈ బిల్లు ఉందని, ముస్లింలు తొలుత సవతిసోదరిలను వివాహంచేసుకుంటారని, హిందువుల్లో అది సాధ్యం అవుతుందా ఈ బిల్లును అన్ని వర్గాలకు ఎలా అమలుచేయగరని ప్రశ్నించారు. ప్రజల్లో అపోహలను పెంచుతుందని యాదవ్ అన్నారు. డిఎంకెనుంచి తిరుచ్చి శివ మాట్లాడుతూ ఈ బిల్లును గతంలో అనేకసార్లు ప్రవేశపెట్టారని, సభ్యుల విజ్ఞప్తిమేరకు చేయలేదని గుర్తుచేసారు. ఈ ప్రైవేటుసభ్యుల బిల్లును ఆమోదిస్తే దేశానికి అతిపెద్దప్రమాదం జరుగుతుందని అన్నారు. చర్చకు అనుమతిస్తే మెజార్టీ ఉంది కదా అని ఆమోదించుకుంటారని, మైనార్టీల భావాలను పట్టించుకోరా అని చెప్పారు. విభజనసమయంలోనే జిన్నా ముస్లింలను పాకిస్థాన్‌కు వచ్చేయాలని కోరారని, అయితే వారు మనదేశంలోనే ఉండిపోయారని, ఆర్థికవ్యవస్థకు ఎంతోచేసారని, దేశంకోసం పోరాటంచేసారని వాటిని విస్మరించలేమన్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి ఎల్ హనుమంతయ్య మాట్లాడుతూ వామపక్ష తీవ్రవాదం, అతివాద హిందూసిద్ధాంతాలు రెండూ ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అన్నారు. ఇలాంటి అతివాద భావజాలాలను భారత్‌లాంటిప్రజాస్వామ్యదేశాల్లో అనుమతించకూడదన్నారు. టిఎంసినుంచి జవహర్ సర్కార్‌మాట్లాడుతూ ఈ బిల్లు అప్రజాస్వామికమని అనైతికమని ప్రభుత్వం మద్దతుకోసమే ఈ బిల్లు పరోక్షంగాప్రైవేటు బిల్లుగా ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి జెబిమాతర్ హాషిమ్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, ప్రజోపయోగంకోసం బిల్లు ఉండాలని కేవలం ఒక పార్టీకోసం కాదని ఈ బిల్లు అమోదిస్తే దేశంలో శాంతి సామరస్యవాతావరణం దెబ్బతింటుందన్నారు. ఆర్జేడి మనోజ్‌ఝూ మాట్లాడుతూ గడచిన ఆరు సందర్భాల్లో వచ్చినా ఈ బిల్లు అనుమతించలేదన్నారు. కుటుంబాలు, గ్రామాలు కూడా విచ్ఛిన్నం అవుతాయన్నారు. ఇది దేశశ్రేయస్సుకోసం నిర్దేశించిన బిల్లుకాదన్నారు. ఎన్‌సిపి ఫౌజియా ఖాన్‌మాట్లాడుతూ కేవలం హిందూముస్లింలమధ్య వివాదాలకోసమే ఈ బిల్లును తెస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌కు చెందిన ఇమ్రాన్‌ప్రతాప్‌గర్హి మాట్లాడుతూ రెండు మతాల విభజనకు నిర్దేశించిన బిల్లుగా ఉందని, దేశవిభజనసమయంలో లేని బిల్లు ఇపుడు ప్రవేశపెట్టి అమలుచేయాలనుకోవడం పొరపాటు అని తేల్చిచెప్పారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 243

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,74,439

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 243 కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,74,439 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,39,558 మంది కోలుకోగా 4228 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,653కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,107కి చేరగా, 79, 87,447 మంది వరకు కోలుకున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,959కి చేరింది. అందులో 67,53,953 మంది కోలుకున్నారు. 71,520మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,493కి చేరింది.



# 76వ వసంతంలోకి సోనియా

## ప్రధాని మోడీ, ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలియన్స్ (యుపిఎ) ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ శుక్రవారం 76వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీతో పాటు పలువురు ప్రముఖులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు మంచి ఆరోగ్యంతో కూడిన సుదీర్ఘ జీవితాన్ని భగవంతుడు ప్రసాదించాలని మోడీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌తో పాటు పలువురు నేతలు సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ‘పుట్టిన రోజు సందర్భంగా యుపిఎ ఛైర్‌పర్సన్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి శుభాకాంక్షలు. ఆమెకు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా’ అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షిద్ ట్వీట్ చేశారు. యూత్ కాంగ్రెస్ నేత శ్రీనివాస్ బివి కూడా ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. భారత్ జోడో యాత్ర రాజస్థాన్‌లో కొనసాగుతున్న క్రమంలో గురువారం జైపూర్‌కు చేరుకున్నారు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ. రెండు రోజుల పాటు రాజస్థాన్‌లో పర్యటించనున్నారు. గురువారం జైపూర్ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో సవాయ్ మాధాపుర్‌కు చేరుకున్నారు. షేర్ బాఘ్ హోటల్‌లో శుక్రవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# తరన్, తరన్ బాంబుపేలుడు కేసులో ప్రధాన సూత్రధారి బిక్రమ్ జిత్‌సింగ్ అరెస్టు : ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** పంజాబ్‌లో తరన్ తరన్ బాంబు పేలుడు కేసులో సంబంధం ఉన్న ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్‌ను గురువారం జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసింది. నేరస్తుల అప్పగింత ఒప్పందం మేరకు ఆస్ట్రేలియాలోని వియన్నా నుంచి బిక్రమ్‌జిత్‌సింగ్‌ను భారత్‌కు అప్పగించిన నేపథ్యంలో అతడిని ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఆస్ట్రేలియాలోని లింజ్‌కు చెందిన సంబంధిత అధికారయంత్రాంగం ఇంటర్‌పోల్‌తో సమన్వయం చేసుకుని సదరు ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్‌ను అప్పగించడంతో, అతడిని అక్కడి నుంచి ఢిల్లీకి తరలించారు. కాగా, ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్ ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని పంజాబ్‌లో ఉగ్రదాడులు నిర్వహించాడని ఎన్ఐఎ పేర్కొన్నది. అతడిపై 2019లో ఉగ్రదాడులకు సంబంధించి కేసు నమోదు అయిన తర్వాత దేశం విడిచి పారిపోయాడు. కాగా, అతడిని కస్టడీలోకి తీసుకునేందుకుగాను ఎన్ఐఎ దర్యాప్తు బృందాన్ని ఆస్ట్రేలియాకు పంపింది. బిక్రమ్‌జిత్‌సింగ్‌కు మొహాలి ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయగా ఆ తర్వాత ఇండియన్ రెడ్‌నోటీసు జారీ అయింది. అప్పటి నుంచి పరారీలో ఉన్న సదరు ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్‌ను గత యేడాది మార్చి 22న లింజ్‌లో అదుపులోకి తీసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత అతడి అప్పగింతకు సంబంధిత కోర్టు అనుమతించింది. ఎన్ఐఎ పేర్కొన్న వివరాల ప్రకారం.. ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్ అతడి ముఠా సభ్యులు, ఇతరులను ఉగ్ర వాద చర్యలకు ప్రేరేపించడమే కాకుండా వారికి మెరుగైన పేలుడు పదార్థాలను తయారుచేయడం, వాటిని ఉపయోగించడంలో శిక్షణ కూడా ఇచ్చాడు. వివిధ ఊరేగింపులు, నిరసన ఆందోళనల సందర్భంగా అతడు బాంబు దాడులకు పాల్పడడమే కాకుండా, ప్రజల్లో భయోత్పాతాన్ని కల్పించేందుకు ప్రభుత్వ సంస్థలపై కూడా దాడులకు ఇతరులను కూడా ప్రేరేపించేవాడు. డేరా మురద్‌పుర టార్గెట్‌కు కుట్ర వెనుక ప్రధాన సూత్రధారి ఇతడేనని ఎన్ఐఎ పేర్కొన్నది.



# కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో జంతర్‌మంతర్‌వద్ద ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** అఃలభారత కిసాన్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో వందలాదిమంది రైతులు నగరంలోని జంతర్‌మంతర్‌వద్ద నిరసనప్రదర్శన నిర్వహించారు. కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని, రైతుల ఆందోళనలో చనిపోయిన కుటుంబాల రైతు పిల్లలకు పరిహారం చెల్లించాలంటూ వారు డిమాండ్‌చేసారు. వేలాదిగా పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌కు చెందిన రైతులు దేశరాజధానికి చేరుకుని జంతర్‌మంతర్‌వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైతు చట్టాలు రద్దుచేయాలని కోరిన నిరవధిక ఆందోళనల్లో చనిపోయిన రైతు కుటుంబాల పిల్లలకు పరిహారం చెల్లించాలన్నారు. కాంగ్రెస్‌పార్టీకి అనుబంధంగా ఉన్న కిసాన్‌కాంగ్రెస్ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడింది. రైతులకు సహాయనిరాకరణ చేస్తోందని రైతు ఉద్యమంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఏడాదిపాటు ఢిల్లీసరిహద్దుల్లో జరిగిన ఆందోళనను నిర్లక్ష్యంచేసిందని దుయ్యబట్టారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రణదీప్ సూర్జేవాలా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను పెండింగ్‌లో ఉంచిందని రైతు వ్యతిరేక ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. రైతు వ్యతిరేకప్రభుత్వం కావడంవల్లనే కనీసమద్దతుధరను చట్టబద్ధం చేయ లేకపోతోందని ఆయన విమర్శించారు. జంతర్ మంతర్‌కే ఈ ఆందోళనపరిమితం కాదని దేశవ్యాప్తం చేస్తామని ఆయన హెచ్చరించారు. పార్టీనేత అల్కాలాంబా మాట్లాడుతూ రైతులకిచ్చిన ఎంఎస్‌పి చట్టబద్ధత హామీనివిస్మరించిందని పేర్కొన్నారు. ఎఐకెసి జాయింట్ కోఆర్డినేటర్ హార్‌గోవింద్‌సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎంతమాత్రం సహకరించకపోగా రైతు సమస్యలను అసలు పట్టించుకోవడంలేదన్నారు. కేంద్రం వెంటనే రైతు కుటుంబాలకు పరిహారం విడుదలచేయాలని డిమాండ్ చేసారు. పంజాబ్‌నుంచి వచ్చిన దిలీప్‌సింగ్ మాట్లాడుతూ రైతులు తమకు న్యాయబద్ధంగా చెందాల్సిన హక్కుల పరిరక్షణకు ఉద్యమిస్తారని హెచ్చరించారు.

# హిమాచల్ సిఎం ఎంపిక హైకమాండ్‌కు సవాలే

## పరిశీలకుల ముందు అభ్యర్థుల బలప్రదర్శన

**సిమ్లా, డిసెంబరు 9:** హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారం చేపట్టేందుకు అవసరమైన మెజార్టీస్థానాలు సాధించిన కాంగ్రెస్ పార్టీకి ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయించడమే సవాలుగా మారింది. రేసులోనలుగురు అభ్యర్థులు కనిపిస్తున్నారు. 30 ఏళ్లపాటు హిమాచల్‌ను ఏకఛ్ఛత్రాధిపత్యంతోపాలించిన వీరభద్రసింగ్ సతీమణి ప్రతిభాదేవిసింగ్‌తోపాటు ఆమెకుమారుడు విక్రమాదిత్యసింగ్‌లతోపాటు సుఖ్వీందర్‌సింగ్‌సుకు, ముఖేష్ అగ్నిహోత్రిలు కూడా రేసులో



ఉన్నారు. ఇక హర్షవర్ధన్‌చౌహాన్‌వంటి వారుకూడా రేసులో నలుచున్నారు. ఇపుడు మూడు వర్గాలకుమ్ములాటగా అంతర్గతంగా హిమాచల్‌కాంగ్రెస్‌లో నెలకొంది. ప్రస్తుతం రాష్ట్రచీఫ్‌ప్రతిభాదేవిసింగ్‌కు మద్దతుగా పరిశీలకులు బసచేసిన హోటల్‌ముందు బలప్రదర్శన నిర్వహించారు. వారంతాకూడా ప్రతిభాదేవికే మద్దతుపలుకుతూప నినాదాలుచేసారు. ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో చర్చలుజరిపిన తర్వాత ముఖ్యమంత్రిని నిర్ణయించనున్నట్లు సీనియర్‌నేత రాజీవ్‌శుక్లా మీడియాకు తెలిపారు. సిమ్లాలోని ఒబరాయ్ ససిల్‌లో బసచేసిన పరిశీలకులకు తమ బలప్రదర్శనతో ప్రతిభాదేవినే నియమించాలంటూ పట్టుబట్టారు. ఛత్తీస్‌ఘర్‌సిఎం భూపేష్ భాగెల్ ఇతర సీనియర్లు పరిశీలకులుగా వచ్చారు. భాగెల్‌కారును చుట్టుముట్టి కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలుచేసారు. మరోపక్క సుఖ్వీందర్‌మద్దతుదారులు కూడా హోటల్ బయట గుమికూడారు. సుఖ్వీందర్‌సుఖు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలోకూడా ముఖ్యమంత్రి అభ్యర్థిగా పరిశీలనకు వచ్చారు. తనభర్త వీరభద్రసింగ్‌ప్రతిష్టతో గెలిచిన ఎన్నికలని మరిచిపోవద్దంటూ మరోపక్కప్రతిభాదేవి హెచ్చరిస్తున్నారు. సోనియాజీ అవకాశం ఇస్తే తాను రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించగలనని ఆమెచెప్పారు. సీఎంగా పగ్గాలుచేపట్టాలని వారు ఆదేశించాలని, తనబాధ్యతలను ఎంతో హుందాగాను, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతూ నిరంతర కృషిచేస్తానిచెప్పారు. వీరభద్రసింగ్‌కుటుంబాన్ని పక్కనపెడతారని భావించలేమని, ఆయనప్రతిష్టతోనే రాష్ట్రంలో 40 స్థానాలు గెలుచుకోగలిగామని ఆమె ఉద్వేగంగా చెప్పారు. వీరిలో సుఖు న్యాయవిద్యలో పట్టభద్రుడయ్యారు. ఎన్ఎస్‌యుఐనుంచి అంచలంచెలుగా ఎదిగారు. కాంగ్రెస్‌లో ముఠాతత్వంలేదని, వీరభద్రసింగ్ మృతితోనే అది తెరమరుగయిందని ఇటీవలే ఒక ఇంటర్వ్యూలోకూడా స్పష్టంచేసారు. పరోక్షంగా సుఖు ప్రతిభాదేవిని ప్రస్తావించినట్లయింది. రాయల్‌కుటుంబనుంచి వచ్చిన వీరభద్రసింగ్ వైఖరితో ఎప్పుడూ సుఖు విభేదిస్తూనే వచ్చారు. హిమాచల్‌ప్రదేశ్‌యూనివర్సిటీ విద్యార్థిగా ఎన్ఎస్‌యుఐను నడిపించారు. రాష్ట్ర యువజనకాంగ్రెస్ అధ్యక్షుడుగా కూడా పనిచేసారు. అయితే మూడుపర్యాయాలు ఎంపిగా పనిచేసిన ప్రతిభాదేవిసింగ్‌కంటే ఆయన వెనుక వరుసలోనే ఉన్నట్లు అంచనా. రాంపూర్‌బుషర్ రాయల్‌కుటుంబానికి చెందినప్రతినిధిగా ప్రతిభాదేవీసింగ్‌కు భారీ మద్దతు ఉన్న మాట కూడా నిజమే. ఆమెభర్త వీరభద్రసింగ్ ఆరుసార్లు సిఎంగాపనిచేసారు. మరో అభ్యర్థి ముఖేష్ అగ్నిహోత్రి కూడా విపక్షనేతగా ఉన్నారు. ఐదోసారి ఎన్నికయిన ముఖేస్‌కూడా సీఎంరేసులో పోటీ ఇస్తున్నారు.

# 65.24కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు

## 66.55 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,డిసెంబరు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. చిన్నదేశాల్లో ఈ వైరస్ ఉద్ధృతి మరింత పెరుగుతోంది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 65.24కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.55 లక్షలమంది చనిపోయారు. మరో 37,439 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.83కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.75 కోట్లమందివరకూ ఇప్పటికీ చికిత్సల్లోనే మగ్గుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.98 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.66 లక్షలమంది చనిపోయారు. మరో 7776 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది,. రికవరీలు 23.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.98 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.68 లక్షలమందిచనిపోయారు. మరో 8929 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.82 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 20.11కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.01 లక్షలమంది చనిపోయారు. మరో 9547 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.13కోట్లకుపైగా నమోదుకాగామరో 83.82 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.56 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.37 లక్షలమంది చనిపోయారు. మరో 10,189 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.34 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 8.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం బాధితులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.38 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.32 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,596 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదయ్యాయి.





## స్వలింగ, కులాంతర వివాహాలకు

# అమెరికా చట్టబద్ధత

## సెనెట్, ప్రతినిధుల సభల్లో ఆమోదం

**వాషింగ్టన్,డిసెంబరు 9:** స్వలింగ వివాహాలతోపాటు కులాంతర వివాహాలకు సైతం రక్షణ కల్పించే బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. సెనేట్‌లో గతనెల ఈ బిల్లు ఆమోదం పొందితే గురువారం ప్రతినిధులసభలోప్రవేశపెట్టారు. స్వలింగ వివాహాలకు సమాఖ్య రక్షణ కల్పించేబిల్లుకు అనుకూలంగా రిపబ్లికన్ చట్టసభ సభ్యులు కొందరు ఓటువేసారు. ఈ చట్టం ఆమోదించినపుడు సభలో సభ్యులు హర్షం ప్రకటించారు. ఈ బిల్లు 1996 వివాహ పరిరక్షణ చట్టాన్ని రద్దుచేస్తోంది. ఈ బిల్లును చట్టంగా మారేందుకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకంకోసం పంపించినట్లు సభ ప్రతినిధి వెల్లడించారు. అంతకుముందు సెనేట్‌లో ఈ బిల్లును ఆమోదించారు. ప్రతినిధులసభలో ఈ బిల్లు 258:169ఓట్లతో మెజార్టీ ఆమోదం పొందింది. డెమొక్రాట్లతోపాటు 39 మంది రిపబ్లికన్‌ప్రతినిధులు ఈ బిల్లుకు అనుకూలంగ ఆ ఓటేసారు. ఆ పార్టీకి చెందిన 169 మంది మాత్రం వ్యతిరేకించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకంతో ఈ బిల్లు చట్టంగా మారుతోంది. ఆయన ఆమోదం కోసం బిల్లును పంపించినట్లు ప్రతినిధులు ఆయన ఆమోదించినట్లుగానే చట్టంగా మారుతుంది. ఈ బిల్లును గతనెలలోనే సెనేట్ ఆమోదించింది. స్వలింగ, వర్ణాంతర వివాహాలు సమాఖ్య చట్టంలో పొందుపరిచినట్లు బిల్లునిర్ధారిస్తుంది. గతనెలలో సెనేట్ ఈ బిల్లును 61:36 ఓట్లతేడాతో ఆమోదించాక వివాహచట్టంకోసంఓ టింగ్ నిర్వహించారు. సెనేట్ డెమొక్రాట్లు, 12 మంది రిపబ్లికన్లు బిల్లుకు సానుకూలం ప్రకటించారు. స్పీకర్ నాన్సీ పెలోసీ మాట్లాడుతూ ప్రతి అమెరికన్ గౌరవం, సమానత్వాన్ని కాపాడేందుకు డెమొక్రాట్ల పోరాటంలో చరిత్రాత్మక ముందడుగు వేస్తున్న వివాహచట్టానికి మద్దతుగా నిలిచానన్నారు.

## రేపు వెలమల వన సమారాధన మహోత్సవ కార్యక్రమం



మాధవధార, డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

విశాఖ ఉత్తర నియోజకవర్గ వెలమ వన సమారాధన మహోత్సవ కార్యక్రమం డిసెంబర్ 11న ఆదివారం ఉదయం 9 గంటలకు మాధవధార మాధవ స్వామి గుడి దగ్గర మామిడి తోటలో నిర్వహిస్తున్నట్టు మురళీ నగర్-మాధవధార వెలమ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాశాల సూర్యనారాయణ, వెన్నెల సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం మురళీనగర్‌లోని వెలమ సంఘం కార్యాలయంలో వెలమ వన సమారాధన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఉత్తర నియోజకవర్గం వెలమ సంఘం పెద్దలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని వెలమ కుటుంబ సభ్యులందరూ ఒకే వేదికపై కలుసుకోవాలనే సదుద్దేశ్యంతో ఈ వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ వన భోజన మహోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లాలోని వెలమ సామాజిక శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు మాజీ శాసనసభ్యులు, జిల్లాలో ఉన్న వెలమ పెద్దలు పాల్గొంటారని తెలిపారు. ఈ మహోత్సవానికి వెలమ సోదరులు కుటుంబ సమేతంగా నిర్ణీత ప్రారంభ సమయానికి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించే వినోద కార్యక్రమాలు ఆట,పాటలు వనభోజనాల్లో పాల్గొని వెలమల ఐక్యతను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలమ పెద్దలు బోకం శ్రీనివాసరావు, అల్లు శంకర్రావు, చిపురుపల్లి సూర్యనారాయణ, బోకం దేముడు మాస్టారు, లాలం జానకిరామ్, సిరికి పోతురాజు, రంది పరదేశి నాయుడు, దరిమిరెడ్డి దేముడు, యడ్ల దేముడు తదితరులు పాల్గొన్నారు.

## మూలకు చేరిన స్వచ్ఛ సంకల్ప రిక్షా వాహనాలు



హుకుంపేట, డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ సంకల్ప రిక్షా వాహనాలు మూలకు చేరాయి. గత కొన్ని నెల కిందట పంచాయితీలకు పంపిణీ చేయవలసిన ఈ వాహనాలు ఎందుకు పంపిణీ చేయలేదో అధికారులకే తెలియాల్సి ఉంది. అధికారులకు సమయం లేకనో మరి కావాలనే జాప్యం చేస్తున్నారో వారికే తెలియాలి. ఇలాగే మరికొంత కాలం ఈ వాహనాలు ఇక్కడే ఉంటే మరమ్మత్తులకు గురై లక్షలాది రూపాయలు వృధా అవుతాయి. సుమారు 15 వాహనాల వరకు ఇక్కడ ఆవరణలో ఉన్నాయి. నూతన అధికారులు బదిలీపై వస్తు వెళుతున్న కారణంగా అలంకారప్రాయంగా ఉన్న ఈ వాహనాలను చూసే నాధుడే కరువయ్యాడు. ఇప్పటికైనా గ్రామ పంచాయితీకి పంపిణీ చేసి వీటిని ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

## సింగర్బ సచివాలయానికి బదిలీపై వెళ్లిన రవిశాస్త్రి

హుకుంపేట, డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

మండలంలోని పాతకోట సచివాలయం కార్యదర్శిగా పదవి బాధ్యతలు నిర్వహిస్తూ జి.మాడుగుల మండలంలోని సింగర్బ సచివాలయానికి బదిలీపై వెళ్లిన రవిశాస్త్రికి పాతకోట సచివాలయ సిబ్బంది, 16 గ్రామాల ప్రజలు కలిసి శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సత్వరమే స్పందిస్తూ చురుకైన పాత్ర పోషించేవారు. ప్రజలతో ఆత్మీయంగా ఉన్న రవి శాస్త్రి బదిలీపై వెళ్లడంతో గ్రామాల ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. ఈ కార్యక్రమంలో ఒల్లా సచివాలయం కార్యదర్శి అశోక్ కుమార్ సర్పంచ్ పార్వతి లక్ష్మి వైస్ సర్పంచ్ కొత్తపల్లి బాలయ్య స్థానిక సచివాలయం సిబ్బంది డి.పి బాలన్న వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటరావు సింహాచలం అధి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజలు ఆందోళన చెందవద్దు

### కేంద్ర గిరిజన వ్యవహారాలు శాఖ సహాయ మంత్రి భరోసా : గడుతూరి రాంగోపాల్



గూడెంకొత్తవీధి డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన తెగల జాబితాలో వెనుకబడిన కులాలకు చెందిన బోయ వాల్మీకి, శ్రీకాకుళం జిల్లాలో బెంతు ఒరియా కులాలను గిరిజన తెగలు జాబితాలో చేర్చాలనే ఉద్దేశ్యంతో శామ్యూల్ ఆనంద్ కుమార్ అనే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమిస్తూ జీవో నెంబర్ 52 విడుదల చేసి నెల రోజులలో నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశాలు జారీ చేయడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక స్వర పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుండడంతో ఇదే విషయంపై కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రిని కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపాదన గిరిజన ప్రజలకు వ్యతిరేకమని గిరిజన ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రతిపాదనను తిరస్కరించమని కోరుతూ కేంద్ర మంత్రిని కలవడానికి న్యూ ఢిల్లీ వెళ్లినట్లు భారతీయ ఆదివాసుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గడుతూరి రాంగోపాల్ తెలిపారు. ఆయన పత్రికలతో మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో తీరికలేకున్నప్పటికీ రేణుక సింగ్ సరూత కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రిని గురువారం కలవడానికి చాలా ప్రయత్నాలు చేసి ఆమెతో కలిసి బోయ వాల్మీకు, బెంతు ఒరియాలను గిరిజన తెగల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేర్చే ప్రయత్నం చేస్తుండడం వలన గిరిజన ప్రజలకు జరిగబోయే అన్యాయం గురించి వివరించి వినతి పత్రం అందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ప్రజల ఆవేదన గురించి వివరించడం జరిగింది. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ బోయ వాల్మీకులను గిరిజన తెగలు కలిపమని గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయంలో ప్రతిపాదనలు వచ్చాయని వాటిని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని ఇప్పుడు మీ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన వ్యతిరేక ప్రతిపాదనలు పంపిన తిరస్కరిస్తామని దీనిపై గిరిజన ప్రజలు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. గిరిజన ప్రజల సమస్య కోసం సమయం కేటాయించిన సమస్యను సానుకూలంగా స్పందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ప్రజలను మనోధైర్యాన్ని కలిగేలా కేంద్రమంత్రి రేణుకసింగ్ సరూత ఆంధ్రప్రదేశ్‌కు గిరిజన ప్రజల అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని భారతీయ ఆదివాసుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గడుతూరి రాంగోపాల్ తెలిపారు.


## వసువాడలో సిసి రోడ్లు నిర్మాణం ప్రారంభం



గూడెంకొత్తవీధి డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

గూడెంకొత్తవీధి మండలంలో సంకాడ పంచాయితీ పరిధిలో పసువాడ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం వైఎస్ఆర్సిపి నాయకులతో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగిందని స్థానిక సర్పంచ్ నాగులమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తుందని, అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్సీపి ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి ఏంటో లబ్ది పొందిన ప్రజలందరికి తెలుసునని గత ప్రభుత్వాల హయంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోతా దేముడు, దేవరపల్లి ఎంపీటీసీ కృష్ణమూర్తి పంచాయితీ వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 30వ జాతీయ బాలల రాష్ట్ర స్థాయి పోటీలకు గిరిజన విద్యార్థుల ఎంపిక




గూడెంకొత్తవీధి డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

గూడెంకొత్తవీధి మండలంలో 30వ జాతీయ బాలల కాంగ్రెస్ రాష్ట్రస్థాయి పోటీలకు గిరిజన విద్యార్థులు ఎంపికయ్యారు. నేల అవసరం-నేల సంరక్షణపై ప్రాజెక్టును తయారు చేసిన ఈ విద్యార్థులు 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గిరిజన విద్యార్థులు టీం ఈ నెల 10,11 తేదీలలో తిరుపతి జిల్లా గూడూరులో ఆది శంకరాచార్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వద్ద జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. ఈ పోటీలలో ఏబులం గ్రామానికి చెందిన సాగిన భువన శృతి, చింతపల్లి గ్రామానికి చెందిన మఠం దీప్తి, సాగిన సారిక, చెరుకుంపాకలు గ్రామానికి చెందిన నంది గౌరిలు ఎంపికయ్యారు. ప్రాజెక్టు గ్రూపు లీడర్ సాగిన భువన శృతి రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాజెక్టును ప్రదర్శించడానికి పాఠశాల తరుపున పాల్గొనుంది.

## 12,13 తేదీల్లో మండల స్థాయి సైన్స్ ఫేర్



ఎస్.రాయవరం, డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

ఈ నెల 12, 13 తేదీలైన సోమ, మంగళవారాలలో మండల స్థాయి సైన్స్ ఫేర్ నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమ రావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మండలస్థాయిలో జరిగే సైన్స్ ఫేర్‌ను దార్లపూడి నుండి కొరుప్రోలు క్లష్టర్లను కలపి కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రెండురోజుల్లో వివిధ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను ప్రద ర్శిస్తారని తెలిపారు. రెండు రోజుల కార్యక్రమాలకు కొరుప్రోలు సహకార బ్యాంకు అధ్యక్షులు గ్రామ వైకాపా నాయకులు చేకూరి శ్రీరామ చంద్రరాజు సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## యువకునికి పాము కాటు



చింతపల్లి డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

పొలం పని చేస్తున్న ఓ గిరిజన యువకుడిని పాము కాటేసింది. మండలంలోని కొత్తపాలెం పంచాయితీ, బిల్లబడ్డు గ్రామానికి చెందిన కిలో దాసుబాబు(25) రాజ్‌మా చిక్కుళ్ళు కోస్తుండగా పాము కాటేసింది. అది గమనించిన బంధు వులు స్థానిక ఏపీ వివిపి(సామాజిక ఆరోగ్య కేంద్రం)కి తరలించారు. వైద్యాధికారిణి ఇందిర చికిత్స నందిస్తున్నారు. యువకుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆమె తెలిపారు.

## తహశీల్దార్ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జిలతో విచారణ చేపట్టాలి

### గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎం.ఎం.శ్రీను డిమాండ్

ముంచంగిపుట్టు, డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండల తహశీల్దార్ ఓ.శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకున్నట్లు వస్తున్న విమర్శలపై సిట్టింగ్ జడ్జిలతో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎం.ఎం.శ్రీను, నేతలు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పాడేరులో ఐటిడిఏ పిఓ నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాశ్వత భూహక్కు సర్వే నిర్వహణ నివేదికలో పురోగతి లేదని పెదబయలు తహశీల్దార్ మనస్థాపం చెందే విధంగా దుర్భాషలాడినట్లు రెవెన్యూ సిబ్బంది నుండి విమర్శలు వస్తున్నాయని, మారుమూల గిరిజన ప్రాంతంలో కుటుంబాలను సైతం కాదని విధులు నిర్వహిస్తున్న అధికారులకు మనోధైర్యం కల్పించి సమర్థవంతమైన విధులు నిర్వహణకు తోడ్పాటు ఇవ్వాల్సిన ఉన్నతాధికారులే వికృత చేష్టలతో ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదన్నారు. ఐటీడీపీఓ రుణంకి గోపాలకృష్ణ రెవెన్యూ శాఖతో పాటు వివిధ శాఖలను ఉద్యోగులపై వేధింపులకు గురి చేస్తున్నట్లు ఇప్పటికే విస్తృతమైన ప్రచారం జరుగుతుందని, తహశీల్దార్ శ్రీనివాసరావు మృతిపై సిట్టింగ్ జడ్జిలతో సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులైన అంతటివారైనా సరే కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గిరిజన ప్రాంతంలో పలుశాఖలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మనోధైర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు ఉండాలని ఆయన కోరారు. మండల వైస్ ఎంపీపీ-1 సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి భీమరాజు, గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు రామదాసు, గణపతి, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, భీమన్న, డొంబూరు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ

### క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు : వైస్ ఎంపీపీ శ్రీను



ఆనందపురం డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

రాష్ట్రస్థాయి కరాటి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, ఉపాధ్యాయులు అభినందించారు. ఈనెల నాలుగో తేదీన కర్నూల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి విక్టరీ షాటో గుజిరియా కరాటే పోటీలలో గిడిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఇద్దరు బంగారు పతకాలు, ఇద్దరు సిల్వర్ పథకాలు సాధించారు. గిడిజాల గ్రామానికి చెందిన శినగం చంద్రశేఖర్ (9), కర్రి హేమలత(16) కరాటే పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించారు. గిడిజాలకు చెందిన బోడ సింగి లికిత (15), దిబ్బడి పాలెం గ్రామానికి చెందిన శినగం జగన్ (14) కరాటే పోటీల్లో పాల్గొని సిల్వర్ పథకాలు సాధించారు. పాఠశాల శిక్షకుడు కే.రాజు ఆధ్వర్యంలో కరాటే పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఆనందపురం మండల ఉపాధ్యక్షుడు పాండ్రంకి శ్రీను రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. వైస్ ఎంపీపీ శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని క్రీడల ద్వారా శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పథకాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం గిడిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సర్పంచ్ సినగం అప్పలరాజు, పిఈటి కే.రాజు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నాయకులు విద్యార్థులను అభినందించారు.

## మంచినీటి పరీక్షలపై శిక్షణ కార్యక్రమం



ఆనందపురం డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

ఆనందపురం గ్రామ సచివాలయంలో మంచినీటి పరీక్షలపై అంగన్వాడీ, ఆశ, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జలజీవన మిషన్ ద్వారా ప్రజలకు త్రాగునీటిని అందించే ఉద్దేశ్యంతో నీటి పరీక్షలు జరిపి మంచినీటి అందించడానికి ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా మంచినీటి అందించడం జరుగుతుందన్నారు. సచివాలయంలోని అంగన్వాడీ, ఆశ, వాలంటీర్లలో ఐదుగురు సభ్యులకు శిక్షణ ఇచ్చి మంచినీటి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం అధ్యక్షులు ఛందక సూరిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి.రమ్య, ఏఎన్ఎం పైడిరాజు, అంగన్వాడీ కార్యకర్త దొంతల కాసులమ్మ, గౌరి ఆశా వర్కర్లు అన్నపూర్ణ, పద్మ, లక్ష్మి వాలంటీర్ శాంతి కుమారి, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలు



భీమునిపట్నం, డిసెంబర్, 9, (ప్రభాతవార్త)

జీవీఎంసీ పరిధి తాళ్లవలస ఒడిశా డాబా వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొని ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలు అయ్యాయి. భీమిలి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం విశాఖపట్నం నుంచి ఒడిశా వెళ్తున్న లారీని విశాఖపట్నం నుండి అవంతి కాలేజీకి వెళ్తున్న ఇద్దరు విద్యార్థులు ఓ పెట్రోల్ బంకు ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఇద్దరకు తీవ్ర గాయాలయ్యాయి. విశాఖపట్నం, కూర్మన్నపాలెంకు చెందిన జె.జస్వంత్, అవంతి కాలేజీలో సైబర్ కోర్సు, ఓ.మౌళి సి.ఎస్.సి. తృతీయ సంవత్సరం చదువు చున్నారు. కాలేజీకి ఆలస్యం అవుతుందని పల్సర్ బండి పై అధిక వేగంతో రావడంతో ఆగి ఉన్న లారీని ఢీ కొన్నారు. ఇద్దరు హెల్మెట్ ధరించడంతో తలకు ఎటువంటి గాయాలు కాలేదు. పోలీసులు స్థానిక అనిల్ నీరుకొండ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఆసుపత్రి వైద్యులు చికిత్స చేస్తున్నారు. వారిరువురికి ఎటువంటి ప్రాణనష్టం లేదని వైద్యులు తెలిపారు.

## భిక్ష అందించిన వారికి సత్కారం



భీమునిపట్నం, డిసెంబర్ 9, (ప్రభాతవార్త)

స్థానిక సాగర్ తీరంలో ఉన్న శ్రీ అయ్యప్ప సేవా సంఘం వారు గత 10సం.లు నుండి అయ్యప్ప స్వాములకు, భవానీ మాలదారులకు 45 రోజుల నుండి భిక్ష ఏర్పాటులో భాగంగా సేవాసంఘం సభ్యులకు, సేవ అందించిన వారికి, మాతలకు హిందూధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ మైలపల్లి షణ్ముఖరావు అందరికి చిరుసత్కారం చేసి వారందరికి పేరుపేరునా అభినందిస్తూ పలములు అందించి, ఇలా కొనసాగించి, భీమిలిని ఆధ్యాత్మికంగా వర్ధిల్లినట్లు చేస్తున్నందుకు, కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా కమిటీ సభ్యులు అయిన ఎర్రినాయుడు, నల్లి నరసింగరావు, గుగ్గిళ్ల సాయి, గాడు ఆనంద్, మోహన్, కదిరి జగన్నాధం, మహేష్, సత్యనారాయణ, సన్నిబాబు, చురకల రమణ, ముత్యాలరావు, తదితరులకు 27 మంది కి సత్కరించారు. షణ్ముఖరావుతో పాటు, బొండా నరసింహామూర్తి, గాడు అప్పలనాయుడు, పెంటపల్లి యోగీ, హాజరు అయ్యారు.

## కార్మికుల శ్రమని అడ్డంగా దోచుకుంటున్నారు : సిఐటియు

భీమునిపట్నం, డిసెంబర్ 9, (ప్రభాతవార్త)

విశాఖపట్నం జీవీఎంసీ పరిధిలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న కార్మికుల శ్రమని అడ్డంగా దోచుకుంటున్న సెక్యూరిటీ మెయింటెనెన్స్ సంస్థలు జీవీఎంసీ పరిధిలో సుమారుగా 300 చిన్న పెద్ద సెక్యూరిటీ మెయింటినెన్స్ సంస్థలు ఉండవచ్చు. ఈ సంస్థల్లో సుమారుగా 20,000 మంది సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారని ఒక అంచనా వీరంతా వుడా పరిధిలో టూరిస్ట్ కేంద్రాలు బీచ్ ప్రాంతాలు సెంట్రల్ పార్కు ఉడ పార్కు తెన్నేటి పార్కు ఆర్కే బీచ్ తొట్లకొండ రిసార్ట్ హోటల్స్ షాపింగ్ మాల్స్ కమర్షియల్ కాంప్లెక్స్ ఇలా వివిధ సంస్థల్లో కొన్నిచోట్ల 8 గంటలు కొన్నిచోట్ల 12 గంటలు పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో అష్ట కష్టాలు పడుతున్నారు. వీరికి 8 గంటల పని చేస్తే రూ.7700, 12 గంటల పని చేస్తే రూ.12000 నెలకి 30 రోజులుగా పని చేస్తేనే ఈ వేతనాలు చెల్లిస్తున్నారు. వీరికి ఎటువంటి వీక్ ఆఫ్ లీవ్ ఉండదు. ప్రైవేటుగా పనిచేస్తున్న ఏ కార్మికుడికైనా కనీస వేతనం రూ.21000 చెల్లించాలని సెంట్రల్ కార్మిక బోర్డు సూచించిన దీనికి సుప్రీంకోర్టు సమర్థించిన దీన్ని ఎవరు పట్టించుకోవడం లేదు. దీన్ని అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రభుత్వం కూడా ఉదాసీనతో కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుంది. కార్మికుల కోసమే పని చేస్తున్నామని చెప్పుకుంటున్న లేబర్ డిపార్ట్మెంట్ కూడా కాంట్రాక్ట్ కార్మికులకు ఇంత అన్యాయం జరుగుతున్న లేబరు అధికారులు లేబర్ డిపార్ట్మెంట్ కళ్ళు మూసుకుని నిద్రపోతున్నారు. ఈ డిపార్ట్‌మెంట్ కాంట్రాక్టర్ కోసమే తప్ప, కార్మికుల కోసం ఎక్కడ పని చేస్తున్న దాఖలాలు లేవు. సెక్యూరిటీ గార్డ్‌లే కాకుండా అనేకమంది ప్రైవేట్ కూలీలుగా హౌస్ కీపర్ లాగా ఇల్లు పని వారిలాగా ఇంకా అనేక రంగాల్లో నగర పరిధిలోనే అనేక వేల మంది పనిచేస్తున్న వీరికి కనీస వేతనాలు గానీ పని భద్రతగాని కొన్నిచోట్ల పిఎఫ్ ఈఎస్ఐ లేకుం డా ఇంత తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారు. అంటే కార్మికులందరినీ ఉద్ధరిస్తానని చెబుతున్న ప్రభుత్వంగానే కార్మికుల కోసమే పని చేస్తున్నామని లేబర్ డిపార్ట్మెంట్ గాని ఏం చేస్తున్నాయో వారికే తెలియాలి కాంట్రాక్ట్ కార్మికులందరికి ప్రైవేట్‌గా పని చేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేసే విధంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఏ నాయుడు సిఐటియు భీమిలి జోన్ తెలిపారు.

## నూతన శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన



యలమంచిలి, డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

యలమంచిలి మున్సిపాలిటీ పరిధి పెదపల్లి గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించబోయే శివాలయానికి గ్రామ పెద్దలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతి రావు, ఎంపిపి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, జనసేన నాయకులు బొద్దపు శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాలు కల్పించాలి



రంపచోడవరం, డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

రెవెన్యూశాఖలో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఏజెన్సీ రెవెన్యూ యూనియన్ ప్రెసిడెంట్ పి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది రంపచోడవరం సబ్ కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీలో రెవెన్యూ ఉద్యోగులు పలు సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ఏజెన్సీ అటవీ ప్రాంతం కావడంతో ఇంటర్నెట్ సిగ్నల్ లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో పనిభారం అధికంగా పెరిగిపోయిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అనగా రీ సర్వే మోటివేషన్ పాడి స్పందన కార్యక్రమాలతోపాటు టెలికాన్ఫిరెన్స్ వీడియో కాన్ఫరెన్స్‌లు అధికంగా ఉండడంతో ఉద్యోగులు ఒత్తిడి అనారోగ్యాలకు ఆర్థిక సంక్షోభానికి గురి అవుతున్నారన్నారు. రెవెన్యూశాఖలో పూర్తిస్థాయిలో అన్ని పోస్టులను భర్తీ చేయాలని అలాగే టెలికాన్ఫరెన్స్ వీడియో కాన్ఫరెన్స్‌లు తగ్గించాలని ఆయన కోరారు. రెవెన్యూ యూనియన్ సెక్రటరీ జిలాని అక్రమ రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

పాడేరు, డిసెంబర్9,(ప్రభాతవార్త)

పెదబయలు మండలం మావోయిస్టు ప్రాబల్య ప్రాంతం రూడా కోట నుంచి జామి గూడా వరకు నూతనంగా నిర్మిస్తున్న తారు రోడ్డు నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని శుక్రవారం పాడేరు ఐటీడీఏ స్పందనలో బీజేవైఎం ఆధ్వర్యంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ పిఓకు, జేసి శివశ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే అరకు మ్యూజియం వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ టెండర్‌లో అన్యాయానికి గురైనా అరకు మండలానికి చెందిన గరం గిరిబాబుకి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. రూడాకోట రోడ్డు పరిశీలనకు క్వాలిటి కంట్రోల్ అధికారులను పరిశీలనకు పంపిస్తామని అలాగే అరకు మండలానికి చెందిన గిరిబాబుకి షాపింగ్ కాంప్లెక్స్ కేటాయించి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ సానుకూలంగా స్పందించారని బీజెవైఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు, బాధిత ప్రజలు పాల్గొన్నారు.

## వయో పరిమితి 35 సం.లకు పెంచాలి

పాడేరు, డిసెంబర్9,(ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఉద్యోగాలకు జారీ చేసిన నోటిఫికేషన్ నాలుగు సం.లుగా ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్ర నిరాశను కలిగించిందని గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి వస్తే పోలీసు శాఖలో ఏడాదికి 6700 పోస్టులు చొప్పున భర్తీ చేస్తామని వాగ్దానం చేశారని హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిరుద్యోగులు ప్రభుత్వ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారని, కానీ నాలుగు సం.లుగా నోటిఫికేషన్లు వెలువడలేదని అభ్యర్థుల వయోపరిమితి 35సం.కు పెంచాలని కోరుతున్నామని అప్పలనర్స డిమాండ్ చేశారు. నాలుగేళ్ళుగా ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ శిక్షణ తీసుకుంటున్న యువతకు న్యాయం చేసే విధంగా పోలీసుశాఖ లోనున్న ఖాళీలన్నింటినీ భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అప్పలనర్స కోరారు.

## ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ, మహాధర్నా

### గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల మరణాలు అరికట్టాలి


### -హాస్టల్స్‌లో హెల్త్ వాలంటీర్లను నియమించాలి -ఇంటర్, డిగ్రీ పరీక్ష ఫీజులు తగ్గించాలి



పాడేరు, డిసెంబర్9,(ప్రభాతవార్త)

గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థుల మరణాలను అరికట్టాలని, ఇంటర్, డిగ్రీ పరీక్ష ఫీజు తగ్గించాలని ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఐటిడిఎ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ వద్ద విద్యార్థులతో మహా ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమా ర్‌కు ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మరణిస్తున్నా ఐటిడిఎ పిఓ, జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో హెల్త్ వాలంటీర్లను తక్షణమే నియమిం చాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయం కోసం పెట్టుకున్న సంఘాలను విద్యా సంస్థ ల్లోకి రానీయకుండా, తోటి విద్యార్థులతో మాట్లాడకుండా చీకటి జిఓ సర్క్యులర్‌ను జారీ చేయ డం పనికిమాలిన పనిగా వారు అన్నారు. తక్షణమే ఈ చీకటి జీఓను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడలన్నారు. ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు జీవన్ క్రిష్ణ, కార్తీక్, నరేష్, గౌతమ్, ధర్మతేజ, చిన్నారావు రావణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 11న పాడేరులో ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ సమావేశం



పాడేరు, డిసెంబర్9,(ప్రభాతవార్త)

ఈ నెల 11న పాడేరు కాఫీహౌస్‌లో ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ సమావేశం జరగనుందని రాష్ట్ర సమన్వయ కర్త చిట్టపులి శ్రీనివాసు పడాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమెలి సింహాచలం, అల్లూరి జిల్లా కన్వీనర్ గాదబారి సొంబాబు పేర్కొన్నారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు మధుకర్ ఉయికే నాగపూర్ (మహారాష్ట్ర) జాతీయ సమన్వయ కర్త సురేష్ కన్నకే, జాతీయ ఉపాధ్యక్షులు మాధవరావు గవాండ్, గడ్చిరోలి (మహారాష్ట్ర), సాదేసింగ్ కొమ్రే (ఛత్తీస్‌గఢ్), సెంట్రల్ కోఆపరేటివ్ ప్రెసిడెంట్ దేవా పవార్, సింధుదుర్గ్ హాజరు కానున్నారని ఎపి రాష్ట్ర సమన్వయ కర్త చిట్టపులి శ్రీనివాసు పడాల్ తెలిపారు. అలాగే కేంద్ర కమిటి సభ్యుడు, ఎపి రాష్ట్ర అధ్యక్షుడు మడివి రాజా మార్కండేయ (నెహ్రూ మడివి), కేంద్ర సభ్యులు రవీంద్ర మడావి (తెలంగాణ), జితేంద్ర ధృవ (ఒరిస్సా)లతో పాటు ఆంధ్రప్రదేశ్, కేరళ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, కర్ణాటక రష్యాల నుండి కేంద్ర, రాష్ట్ర కమిటీల ఆఫీస్ బేరర్లు సుమారు 150 మంది వరకు పాల్గొనన్నారని శ్రీనివాసు పడాల్ తెలిపారు. పాడేరులో నిర్వహించే జాతీయ సమావేశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి ఉద్యోగులు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చర్చకు వస్తాయని, బోయ వాల్మీకి నకిలివెందువరియ కులాలను ఇష్ట జాబితాలో చేర్చడం, జీవో నెంబర్ 3 రద్దు, షెడ్యూల్ ప్రాంతాలలో నాన్ డ్రైవర్స్‌కు ఇల్లు పట్టాలు జారీ, బోగస్ కుల ధ్రువీకరణ పత్రాల రద్దు, ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి హక్కుల ఉల్లంఘన మొదలైన జాతీయ రాష్ట్రీయ స్థానిక సమస్యలపై చర్చ జరగనుందని శ్రీనివాసు పడాల్ తెలిపారు.

## డిఎఫ్ఒను కలిసిన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు



నర్సీపట్నం, డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

డిఎఫ్ఒగా బాధ్యతలు చేపట్టిన రాజారావును శుక్రవారం నర్సీపట్నంకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు కలిశారు. ఈ మేరకు డిఎఫ్ఓ రాజారావు ప్రతినిధులతో మాట్లాడుతూ భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణపై కార్యక్రమాలు చేయాలని, దీనికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. డీఎఫ్ఓ రాజారావు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు ముఖ్యంగా అదివాసి గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ ఆరోగ్యం, విద్య, ఉపాధిపై పనిచేస్తునందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రగతి సిరి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి గెడ్డం విజయలక్ష్మి, శ్రామిక రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి మోపాడ రమణ, వికాసవాణి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి రెల్లు జగ్గారావు, ప్రగతి సిరి ఏపిఒ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాళ్ల అమ్మతల్లిని దర్శించుకున్న తెదేపా నాయకులు పైలా



మాడుగుల, డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

మాడుగుల మండలం కేజే పురం గ్రామంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు సంతోషి మాత ఆలయాన్ని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ళ అమ్మతల్లి నాయుడు పైలాను శాలువతో సత్కరించారు. ఆలయంలో నిత్యాన్నదాన సేవలకు పైలా రూ.పది వేలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాపేటి జోగినాయుడు, ఆడారి సన్యాసిరావు, పైలా యువసేన అధ్యక్షుడు దాడి రామ లక్ష్మణరావు, బొడ్డేటి వెంకట్రావు, ఎల్లపు రాము, తనకల శివ తదితరులు పాల్గొన్నారు.



## బ్లడ్ డోనేషన్ డ్రైవ్ 2022

### ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి






అల్లిపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం సీతమ్మధార హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నిర్వహించిన బ్లడ్ డోనేషన్ డ్రైవ్2022 కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొనడం జరిగింది. తొలుత వెంకటరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. అనంతరం కాయల వెంకటరెడ్డిని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిబ్బంది శాలువ పూలమాలలతో సత్కరించడం జరిగింది. కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు ఈ బ్లడ్ క్యాంప్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. సహజంగా వ్యాపార అభివృద్ధి కోసమే పనిచేస్తుంటాయి అటువంటి క్రమంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు 2007వ సంవత్సరంలో 4,387 యూనిట్లుతో మొదలైన మీ ప్రస్థానం ఈరోజు 5లక్షల యూనిట్లు వరకు చేరింది అంటే చాలా గొప్ప పరిణామం, 5లక్షల యూనిట్లు అంటే 5లక్షల మంది ప్రాణాలను కాపాడటం అని వెంకటరెడ్డి పేర్కొన్నారు. బ్యాంకు యాజమాన్యనికి మిగతా 11లో

# 175 స్థానాలు గెలిచేలా కార్యాచరణ

### అభివృద్ధి తెలియజేసేందుకు సమాంతర కేడర్ టీటీడీ చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి





11లో

## పీఎం గతిశక్తి కింద ఏపీకి రూ. 202 కోట్లు

### రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్రధానమంత్రి గతిశక్తి కింద ఆంధ్రప్రదేశ్‌కు 202 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ సహాయ మంత్రి సోంప్రకాష్ తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైయస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఈ విషయం తెలిపారు. 5వేల కోట్ల రూపాయల వ్యయంతో రూపొందించిన ప్రధాన మంత్రి గతిశక్తి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు 202 కోట్లు కేటాయించినట్టు మంత్రి చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్రాలకు స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ కేపిటల్ ఇవెస్టిమెంట్ స్కీం కింద రాష్ట్రాలకు వడ్డీ లేకుండా దీర్ఘకాలిక రుణా మంజూరుకు లక్ష కోట్ల రూపాయలు అదనంగా కేటాయించినట్టు తెలిపారు. పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ అనేది జీఐఎస్ ఆధారిత డిజిటల్ కాంపోనెంట్. అందులో వివిధ మంత్రిత్వశాఖలు, డిపార్ట్‌మెంట్లకు సంబంధిం చిన పోర్టల్స్ను, 2021 అక్టోబర్‌లో ప్రారంభించినట్టు మంత్రి తెలిపారు. ఏకీకృత ప్రణాళిక రూపొందించడం, ప్రాజెక్టుల ప్రాధాన్యతను గుర్తించడం, ఏకకాలంలో అమలు పరచడం, ఖర్చులు, సమయం ఆదా చేయడం ప్రాజెక్టు మానిటరింగ్ పథకం లక్ష్యాలను చెప్పారు. వివిధ మంత్రిత్వశాఖలు డిపార్ట్‌మెంట్ల ద్వారా దేశ వ్యాప్తంగా వివిధ ఎకనమిక్ జోన్లకు మల్టీ మోడల్ కలెక్టివిటీని అభివృద్ధి చేసి తద్వారా లాజిస్టిక్ వ్యయం ఆదా చేయడం ప్రాజెక్టు ముఖ్యఉద్దేశం. మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు, వివిధ కేంద్ర మంత్రిత్వశాఖలు, డిపార్ట్‌మెంట్ల మధ్య సమన్వయం కోసం కేబినెట్ సెక్రటరీ అధ్యక్షతన ఎంపవర్డ్ గ్రూప్ ఆఫ్ సెక్రటరీస్‌తో నెట్ వర్క్ ప్లానింగ్ గ్రూప్‌ను సంస్థాగతంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో కేంద్ర మం త్రిత్వశాఖలు డిపార్టుమెంట్లు, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి సుమారు 2వేల డేటా లేయర్లు అప్‌లోడ్ చేసినట్టు మిగతా 11లో

## మంత్రి అమర్‌నాథ్‌ను కలిసిన కియా ప్రతినిధులు

### అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో పాల్గొనాలని ఆహ్వానం



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఇండియా సంస్థ ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను శుక్రవారం స్థానిక సర్క్యూట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ క్యాబ్ డాంగ్ లీ, లీగల్ హెడ్ యోగిల్మా, ప్రిన్సిపల్ అడ్వైజర్ టి. సోమశేఖర్ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కియా కార్యకలాపాలు గురించి మంత్రి అమర్నాథ్ కియా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కియా వ్యాపార అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమర్నాథ్ వారితో మాట్లాడుతూ వచ్చేఏడాది మార్చి మూడు, నాలుగో తేదీల్లో విశాఖలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పాల్గొని కియా సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరారు. రాష్ట్రంలో కియా వ్యాపార విస్తరణకు ప్రభుత్వం తరపున కావాల్సిన సహాయ సహకారాల అందిస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో మెను ఖచ్చితంగా అమలు చేయాలి

### జిల్లాపరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర





ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెను ప్రకారం ప్రతిరోజు భోజనం విద్యార్థులకు అందించాలని జిల్లాపరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 1 నుంచి 7 స్థాయి సంఘ సమావేశాలు జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభ ద్ర అధ్యక్షతన జరిగాయి. సమావేశంలో ప్రణాళిక మరియు ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమం, వ్యవసాయం, డ్వామా, బిసి సంక్షేమం, ఎస్‌సి సంక్షేమం మరియు హౌసింగ్ పథకాలకు సంబంధించి మండలాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, మధ్యాహ్నం భోజనపథకం, జగనన్న గోరుముద్ద తదితర అంశాలపై జిల్లా విద్యాశాఖాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధులు వారి పరిధిలో ఉన్న పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న పిహెచ్‌సీల్లో శాశ్వత ప్రాతిపధికన డాక్టర్లను నియమించాలని, వైద్య ఆరోగ్యశాఖాధికారిని కోరారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రభుత్వం చేపట్టిన గొప్ప పథకంగా అభివర్ణించారు. గ్రామీణ ప్రాంతాల్లో జలజీవన మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీళ్ళు చర్యలు చేపట్టాలని రూరల్ వాటర్ సప్లయ్ అధికారులను కోరారు. ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ శ్రీరామమూర్తి, డిప్యూటీ సిఇఒ సత్యనారాయణ, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.




ప్రజా ప్రణాళిక ప్రచారం -2022 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి టిఓటిల శిక్షణా కార్యక్రమం స్టాండింగ్ కమిటీ(శిశు, మహిళా సంక్షేమం) చైర్‌పర్సన్ ఈర్లె అనురాధ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. జడ్పీటీసీలు వివిధ అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పలువురు జడ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అల్లిపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త



రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్ర వారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులుకు తక్కువ ధరకు అమ్మవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనగోలు కేంద్రాల్లో ఏ గ్రేడు రకానికి రూ.2060, సాదారణ రకానికి 2040 ఇస్తామన్నారు. వర్షానికి తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నూతన విధానాల ద్వారా రైతుల కష్టాలు, ఇబ్బందులు తొలిగాయని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ధాన్యం విక్ర యించిన రైతులకు 21రోజులలోపే నగదు చెల్లింపు చేస్తున్న ఘణత ప్రభు త్వాని దని మంత్రి అన్నారు. రైతు విక్ర యించిన ధాన్యం వాటి విలువ తదితర వివరాలు కూడిన రశీదు (ఎఫ్‌టిఒ) కొనుగోలు సమయంలోనే ఇవ్వడం జరుగుతుందని మంత్రి అన్నారు.



## తెలుగు రాష్ట్రాల ప్రజలకు 'వైసీపీ' క్షమాపణ చెప్పాలి

### రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేందుకే సమైక్యమంటూ 'సజ్జల' వ్యాఖ్యలు -పాలన చేతకాకే వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ -జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహార్



11లో

## 31వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

### దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త గండి బాబ్జీ



11లో

## మాడుగుల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహణ

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు






11లో

## నగర కార్యాలయంలో ఈస్ట్ ప్రీమియం లీగ్ పోస్టర్ విడుదల

### విశాఖ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి




11లో

## విశాఖ నుంచే మళ్లీ ఎంపీగా పోటీచేస్తా

### సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ వెల్లడి



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ నుంచే తాను మళ్లీ ఎంపీగా పోటీచేస్తానని, ఏ పార్టీ తరపున పోటీచేస్తున్నదీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు. రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల భర్తీ నేపధ్యంలో.. ఆయా అభ్యర్థుల్ని దృష్టిలో వుంచుకొని నిరుద్యోగ యువతకు జేడీ ఫౌండేషన్ ద్వారా పోటీ పరీక్షల శిక్షణ నిమిత్తం హెచ్‌వైడీఎస్ ఊఎపీఈ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఉచితంగా శిక్షణ మిగతా 11లో

## ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో ఎదురెదురు కాల్పులు 11లో

### ఇద్దరు మహిళా మావోలు హతం

## ఉమ్మడి విశాఖ జిల్లా ప్రథమ మహిళా మార్ట్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి






అల్లిపురం డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో మాడుగుల మండల కేంద్రంలో ప్రథమంగా ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ ప్రథమంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ మహిళా మార్ట్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శుక్రవారం జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. సుమారు 45 లక్షల రూపాయలతో పూర్తి డ్వాక్రా మహిళ ఆర్థిక సహకారం ఆధిపత్యంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల ప్రజాప్రతినిధులు డ్వాక్రా సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ భారతి జన్మదినోత్సవ వేడుకలు





విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సతీమణి భారతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని చైర్‌పర్సన్ ఛాంబర్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ చేతులమీదుగా కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుభద్ర, జడ్పీటీసీ ఈర్లె అనురాధ కేక్‌ను ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం అక్కడున్న జడ్పీటీసీలు, అధికారులకు పంపిణీచేశారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ బీజేవైఎం వినతి



చోడవరం, డిసెంబరు 9, ప్రభాతవార్త

జిల్లాలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఖాళీగా వున్న 240000 ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రతి ఏడాది జనవరి నెలలో జాబు క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులు విద్యార్థుల ఓట్లతో గద్దెనెక్కిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కూడా ఆ యొక్క హామీని నెరవేర్చకపోవడం నిరుద్యోగ యువతి యువకులను విద్యార్థులను మోసం చేసారు. ముఖ్యంగా జిల్లాలో అనేక మంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక నిరాశ విస్పృహ తో కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లాలో వున్న అనేక పెద్ద కంపెనీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ కోచింగ్‌లు తీసుకుంటున్నప్పటికీ ఉద్యోగాలు లేక యువత తలడిల్లుతున్నారు.కార్యక్రమంలో ముత్యాల నాయుడు, భాస్కరరావు, పోతాల శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కలినడకన భవానీ భక్తులు



చోడవరం, డిసెంబరు 9, ప్రభాతవార్త

చోడవరం మండలం చీడికాడ రోడ్డులో గల శ్రీశ్రీ దుర్గాలమ్మ గుడి వద్ద నుంచి ముగ్గురు భవాని భక్తులు మూడోసారి కాలినడకన విజయవాడ దుర్గమ్మ దగ్గరకు బయలు దేరారు. రొంగలి పెంటారావు, యాల శ్రీను, కందల శ్రీను అనే భవాని భక్తులు ఈ యాత్రను ప్రారంభించారు.

# ఉషోదయ విద్యార్థులు పతకాల పంట



చోడవరం, డిసెంబరు 9, ప్రభాతవార్త

స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాల చోడవరం విద్యార్థులు 29,30తేదీలలో ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం అంతర్ కళాశాలలో అథెలెటిక్స్ లలో భాగంగా విద్యార్థులు పతకాలు పంట కురిపించారు. వై.శ్యామకుమార్ 21కిలోమీటర్ల విభాగంలో మూడోస్థానం, 5వేల మీటర్ల నాలుగోస్థానం, టీ.వాణి 400మీట్ల విభాగంలో రెండో స్థానం, కే.మహేష్ 400మీటర్ల విభాగంలో మూడోస్థానంలో నిలిచి పతకాలు సాధించారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ జె.రమణాజీ, డీన్ వెంకటవాసు, ప్రిన్సిపాల్ ఎస్ఎస్‌నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్.నాయుడు అభినందించారు.

# పాపయ్యపాలెంలో ఎమ్మెల్యే గణేష్‌కు సాదర స్వాగతం



మాకవరపాలెం డిసెంబర్ 9 ప్రభాతవార్త

ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా సంక్షేమ పథకాల ఫలితమే గ్రామాల్లో ప్రజలు వైసిపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాపయ్యపాలెంలో ప్రతీ ఇంటికి ఎమ్మెల్యే నేరుగా వెళ్లి ప్రజలతో మాట్లాడారు. పాపయ్యపాలెం వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు యర్రా లోవరాజు అధ్వర్యంలో గ్రామంలోని వస్తున్న ఎమ్మెల్యే గణేష్‌కు భారీస్థాయిలో అపూర్వ స్వాగతం పలికారు. పాపయ్యపాలెం చేరుకున్న ఎమ్మెల్యే గణేష్‌కు అప్పటికే స్థానిక నాయకులు యర్రా లోవరాజు తన కార్యకర్తలు అధికసంఖ్యలో మహిళలతో సాధర స్వాగతం పలికేందుకు తరలి వచ్చారు. ఎమ్మెల్యే గ్రామంలో చేరుకోగానే మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పాపయ్యపాలెం గ్రామంలో ప్రధాన రోడ్డులో కలియ తిరిగి ప్రజలు ప్రభుత్వ పరంగా అందుతున్న పథకాలు వివరాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తిరిగే ఎమ్మెల్యేకు ప్రజలు పలు సమస్యలు తెలియజేశారు. నివాస గృహాల మధ్య రహదారితోపాటు డ్రైనేజీ లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. తాగునీరు సైతం దూరంగా ఉన్న బోరు భావిపై ఆధారపడు తున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణంలో ఎటువంటి ఆటంకాలు రాకుండా మీరే చూడాలంటూ స్థానికులతో చెప్పారు. ఇంజనీరింగ్ అధికారుల రోడ్డు నిర్మాణానికి అంచనా విలువ వేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ మండల వైసిపి అధ్యక్షులు రుత్తల రాము పిఎసిఎస్ అధ్యక్షులు పాసెల నాగేశ్వరరావు మండల వైసిపి యూత్ అధ్యక్షులు వీరా శ్రీను వైసిపి నాయకులు పెట్ల భద్రాచలం మూకల బాలకృష్ణ చిటికల వెంకటరమణ అడిగర్ల శ్రీను బొద్దు గోవింద రుత్తల రాజుబాబు మాకిరెడ్డి అయ్యప్ప అధికసంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



# అందుబాటులో మినుము, పెసర విత్తనాలు

## వ్యవసాయ కార్యాలయంలో లభ్యం



పరవాడ, డిసెంబరు 9, ప్రభాతవార్త

మినుము, పెసర విత్తనాలు 50శాతం రాయితీతో రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవశాయ అధికారిణి చంద్రావతి తెలిపారు. శనివారం మండల వ్యవశాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 2300 మంది రైతులు పిఎం కిసాన్ ఈకెవైసి నమోదు చేయించుకోవల్సివ ఉందని అన్నారు. వెంటనే ఆయా గ్రామాల్లో రైతులు రైతు భరోసా కేంద్రాల్లో నమెదు చేసుకోని యడల 13వ విడత సిఎం కిసాన్ నిధులు జమ కావని అన్నారు.రభీ పంట నమోదు త్వరలో ఆరంభం అవుతుందని అన్నారు.పశువుల్లో సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన టీకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. గడ్డి విత్తనాలు కోసం రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమెదు చేయించుకోవాలని రైతులకు కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అశ్విని, రైతు సలహా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకం

## ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



అరకులోయ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

భారత దేశంలో సమాజాభివృద్ధిలో పాత్రికేయల పాత్ర ఎంతో కీలకమని అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తవలస శిక్షణా కేంద్రంలో అరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్‌బి వెంకటేశ్వరావు, కార్యదర్శి రావుపల్లి రవి ఆద్వర్యంలో అరకులోయ, అనంతగిరి, దుంబ్రిగుడ మండలాలకు చెందిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులుతో వనభోజనాల కార్యక్రమం జరిగింది. ఈ వన భోజనాల కార్య క్రమంలో స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. నిరంతరం వార్తల సేకరణలో బిజీగా గడిపే పాత్రికేయులు ఒక్క రోజు పాటు సంతోషంగా గడిపేందుకు గాను వన భోజనాల కార్య క్రమంను ఏర్పాటు చేసుకోవడం, అందులో తాను ముఖ్య అతిదిగా పాల్గోనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పత్రికా రంగం ఎంతో ముఖ్యమైన దన్నారు. సమాజాభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకమని, ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారదిగా ఉండి సమస్యలు పరిష్కారానికి పాత్రికేయులు చేస్తున్న కృషి మరువలేనిదని కొనియాడారు. సమాజ సేవకు అంకితమైన పాత్రికేయుల సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి జరుపుతానని, తనవంతు సకారం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. ఇదిలా ఉండగా అరకులోయలో ప్రెస్‌క్లబ్ ప్రారంభం కాకుండా నిలిచిపోయిందని కార్యక్రమంలో పాల్గొన్న పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, దీనికి స్పందించిన ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ వెంటనే భవనం నిర్మించిన సంబందిత అదికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను అక్కడకక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిది సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధిలో పాత్రికేయులు తమకు అండగా నిలుస్తున్నారని, ఈ సందర్భంగా తాను పాత్రియులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. గిరిజన సమస్యలు పరిష్కరించడంలో తాము ముందుంటామన్నారు. మరో ముఖ్య అతిది స్థానిక ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ సమాజంలో పోలీసు, పొలిటికల్, ప్రెస్ సేవలు ముఖ్యమైన వన్నారు. అందరూ కలిసి వనభోజనాల కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనంతరం పాత్రికేయులు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, సర్పంచ్ దాసుబాబు, ఎస్ఐ సంతోష్, మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజా రమేష్, ఎంపిటిసి ఎల్‌బి భీమరాజు లకు పుష్పగుచ్చా అందించి దుశ్శాలువాలులో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అరకు, దుంబ్రిగుడ, అనంతగిరి మండలాల పాత్రికేయులు, వైకాపా నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందివ్వడానికే పోలీసు హెల్ప్ లైన్ డెస్క్‌లు

## అల్లూరి జిల్లా ఎస్పీ - సతీష్ కుమార్



అరకులోయ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ప్రజలకు పోలీసు సేవలు మరింత దగ్గరయ్యేలా పోలీసు శాఖ ప్రత్యేకంగా చర్యలు చేపట్టిందని, దీనిలో బాగంగానే అరకులోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతాలు వద్ద పోలీసు హెల్ప్ లైన్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం అరకులోయ నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలీసు సహాయ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఏర్పడిన తరువాత కొన్ని కొన్ని వషయాలపై తాము ప్రత్యేక దృష్టి పెట్లామన్నారు. ముఖ్యంగా ప్రమాదాలు జరగకుండా ఉండేందు గాను, అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా ఉండేలా చర్యలు చేపట్టామని చెప్పారు. అదే విదంగా అరకులోయ కు విచ్చేసే పర్యాటకులకు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు గైడెన్స్ అందించేందుకు గాను హెల్ప్ లైన్ డెస్క్‌లను ఏర్పాటు చేశామన్నారు. దీనిలో బాగంగా ప్రముఖ సందర్శిత ప్రాంతాలు వద్ద పోలీసు సహాయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అరకులోయకు విచ్చేసే పర్యా టకులు సంతోషంగా తిరిగి వారి స్వగ్రామాలకు చేరుకోవాలన్నదే తమ ఉద్ధేశ్యమన్నారు. అనంతగిరి మండలం సరియా జలపాతం వద్ద గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది మరణాలు తగ్గాయన్నారు. అందుకు అరకు సిఐ జి డి బాబు, అనంతగిరి ఎస్ఐ రాము, ఇతర సిబ్బంది తీవ్రంగా కృషి జరిపారని తెలియజేస్తూ, వారిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, వైకాపా నాయకులు, శెట్టి అప్పాలు, ఎంపిటిసి లు ఎల్‌బి భీమరాజు, దురియా ఆనంద్, గురు, సుక్ర, యాసీను, గెడ్డం నర్సింగరావు, టీడీపీ నాయకులు శెట్టి బాబురావు, పొద్దు అమ్మన్న, నాగరాజు, వాలంటీర్లు, అరకులోయ సిఐ జి డి బాబు, ఎస్ఐలు సంతోష్, కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ముసురుమిల్లి పాఠశాల విద్యార్థులు



రంపచోడవరం.డిసెంబర్ 9 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో ఆర్చెరీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ముసురుమిల్లి విద్యార్థులు అండర్ 17 విభాగంలో మొదటి మరియు రెండు స్థానాలు అండర్ 14 విభాగంలో రెండు స్థానాలు రాష్ట్రస్థాయి పోటీలకు విజయం సాధించారు. ఈనెల 7న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయిలో జరిగిన జిల్లా ఎంపికలో అండర్ 17 విభాగంలో పదవతరగతికి చెందిన పల్లాల విజయకుమార్ రెడ్డికి మెదటిప్లేస్, కుంజం దొరబాబుదొర రెండవ ప్లేస్, అండర్ 14 విభాగంలో 8వ తరగతికి చెందిం కనుగల రాధ, పునుబల్లి వరుణ్ కుమార్ సెలక్ట్ అవ్వడం జరిగింది. వీరు త్వరలో రాష్ట్ర స్థాయిలో మన్యం జిల్లా పార్వతిపురంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలో జిల్లా తరుపున పాల్గొంటారు. ఇటీవల జరిగిన ట్రైబల్ స్పోర్ట్స్ మీట్ నందు విశాఖపట్నంలో పల్లాల విజయ్ కిరణ్ రెడ్డి, కుంజం దొరబాబు మెదటి, రెండు స్థానాలను రాష్ట్ర స్థాయిలో సాధించియున్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఆర్.పి కుమార్, పాఠశాల విలు విధ్య ఉపాధ్యాయులు యం. బుచ్చనదొర మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# ఘనంగా పాత్రికేయుల వనభోజనాలు



అరకులోయ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

అరకులోయ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో శుక్రవారం మండలంలోని కొత్తవలస శిక్షణా కేంద్రంలో పాత్రికేయుల వనభోజనాల కార్య క్రమం ఘనంగా జరిగింది. అరకులోయ, దుంబ్రిగుడ, అనంతగిరి మండలాలకు చెందిన పాత్రికేయులతో ఏర్పాటుచేసిన వన భోజనాలలో పాత్రికేయులు అదిక సంఖ్యలో పాల్గొని ఆనందంగా గడిపారు. రోజంతా వార్తల సేకరణతో బిజీ ఉండే పాత్రికేయులు ఒక్కరోజు పాటు సంతోషంగా తోటి పాత్రికేయులతో కలిసి సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులను ఉద్దేశించి మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, స్థానిక ఎస్ఐ సంతోష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజారమేష్, ఎంపిటిసి ఎల్‌బి భీమరాజు, వైకాపా సీనియర్ నాయకులు కృష్ణారావులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ప్రముఖులకు పాత్రికేయుల బృందం పుష్పగుచ్చాలు అందించి, వారిని దుశ్శాలువాలుతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మూడు మండలాల పాత్రికేయులు, వైకాపా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# తాటాకుఇల్లు దగ్ధంలో సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబానికి సహాయం అందజేత



రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ మద్దిబందల గ్రామానికి చెందిన ఆవూరి రాంబాబు అనే గిరిజనుడుకి చెందిన తాటాకుయిల్లు 8 తేదీ సాయంత్రం ఆకస్మిక అగ్ని ప్రమాదంలో సర్వం కాలిపోయిన విషయం తెలిసిందే. కనీసం ఉండటానికి ఇల్లు, కట్టుబట్టలు కూడా లేని గిరిజన కుటుంబానికి తక్షణ ప్రభుత్వం సహాయంలో భాగంగా సర్పంచ్ కోండ్ల సూరిబాబు చేతులు మీదుగా 25 కిలోలు బియ్యం, నూనె, పంచదారను అందించారు. రూ.1.50 వేలు నష్టం జరిగినట్లు గుర్తించామని విఆర్వో గొర్లె సూర్యాకాంతం అన్నారు. సర్పంచ్ సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావులు రూ.3వేలు ప్రమాద కుటుంబీకులకు అందించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని విఆర్వో సూర్యాకాంతం తెలిపారు. గ్రామ గిరిజన పూజారి కాకర అర్జునరావు ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి 25 కిలోలు బియ్యం, దుప్పట్లు, చీరలను అందించారు. చిన్నారులకు కనీసం పాఠశాలకు వెళ్ళడానికి పుస్తకాలు, బ్యాగ్‌లు కూడా కాలిపోయాయి. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, విఆర్వో గొర్లె సూర్యాకాంతం, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, గ్రామ వలంటీరు పొత్తూరి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణ ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు




రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ శివారున జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులు వదన్న శుక్రవారం జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను చేసారు. రోడ్డు పనులులో 30 మీటర్ల విస్తీర్ణంలో జరుగుతున్న రీత్యా వాహనాలపై వేగంగా వెళ్ళి ప్రమాదాలకు గురికాకూడదని వాహనదారులకు ఎస్ఐ షరీఫ్ అవగాహన కల్పించారు. ప్రతీరోజూ సాయంత్రం నాలుగు గంటలు నుండి ఏడు గంటల వరకూ వాహన తనిఖీలను నిర్వహిస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు దుర్గారావు, ప్రసాద్‌రెడ్డి, ఎపియస్‌పి సిబ్బంది విధులను నిర్వహించారు.

# వరి దిగుబడి దశలో రైతన్నపై మాండూస్ తుపాన్ ప్రభావం



రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త

వరి దిగుబడి దశలో రైతన్నను మాండూస్ తుపాన్ వెంటాడుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఈ ఏడాది 2, 400 హెక్టార్లలో వరి సాగు చేయగా, 600 ఎకరాల్లో వరి ధాన్యం దిగుబడి అయ్యి అమ్మకాలకు సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు తెలిపారు. 400 ఎకరాల్లో కోసిన వరి పనలపై ఉన్నట్లు ఏఓ అన్నారు. తుపాన్ వల్ల పనులపై ఉన్న వరికి నష్టం ఉండే అవకాశం ఉంటుందన్నారు. మండలంలో ప్రత్తి 200 ఎకరాలు, బర్లీ పొగాకు 400 ఎకరాల్లో వాణిజ్య పంటలు సాగు చేస్తున్నా రైతులకు ఈ తుపాన్ వలన నష్టం తక్కువ ఉంటుందన్నారు

# అమేజాన్ ఫ్యాషన్‌పై వార్డు రోబ్ రిఫ్రెష్‌సేల్ 11వ ఎడిషన్

అల్లిపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

డిసెంబర్ 9 నుంచి 14వరకు మళ్ళీ వచ్చింది. నేషనల్ డిసెంబర్ అమోజన్ ఫ్యాషన్ తమ అతి పెద్ద షాపింగ్ కార్యక్రమం వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్ 11 వ ఎడిషన్‌ను అత్యంత ఇష్టపడే ఫ్యాషన్, బ్యూటీ బ్రాండ్స్ లో డీల్స్ లో ప్రకటించింది. సంవత్సరం ముగియనున్న నేపధ్యంలో ఆదివారం నాడు లాంచ్ లో వివాహ సమయంలో ఇంటోల చేసే పార్టీలో లేదా నూతన సంవత్సరం సంబరాలలో అత్యంత ఇష్టపడే ఫ్యాషన్‌బుల్ గుర్తుచేసుకుని సంబరం చేసుకునే సమయం అని, దుస్తులు, బూట్లు, హ్యాండ్, బ్యాగ్స్, వాచీలు, జ్యువెలనీ కిడ్స్ వేర్ బ్యూటీ కాటగిరీలలో విస్తతమైన ఎంపికతో కవర్ చేశాము. కొలంబియా, మైఖల్‌కోర్స్, ఎంపోరియా అర్మాని మోకోబర, డీకేఎన్ వై, హైడిజైన్, అల్డో, ఎన్నో బ్రాండ్స్ నుంచి కూడా 50-80శాతం వరకు తగ్గింపుకు పొందవచ్చు. కస్టమర్స్ కోరుకునే బ్రాండ్స్ నుంచి కనీసం 70శాతం తగ్గింపుకు క్లియెరెన్స్ స్టోర్ నుంచి షాపింగ్ చేయవచ్చు. ప్రధానంగా మొదటి అర్డర్ డెలివరీని ఉచితంగా పొందవచ్చు, ఎక్కువ ఉత్పత్తులు కొనగోలుపై 30శాతం వరకుఅదనంగా ఆదాచేయవచ్చు.సీజన్‌లో ఉత్తమమైన ట్రెండ్స్‌ను కొనుగోలు చేయవచ్చు.

# రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు



నక్కపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం దేవవరం గ్రామంలో వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్ రైతులకు గ్రామసభ నిర్వహించి వరిపండించిన రైతులు ప్రభుత్వం ఇచ్చే కనీస మద్దతు ధర ద్వారా లబ్ధిపొందాలని తెలిపారు. గ్రేడ్ ఎ రకంకు సాధారణ రకంనకు రూ2040 ఇవ్వడం ఉంటుందన్నారు. అనంతరం గొడ్డిచెర్ల గ్రామంలో క్షేత్రపర్యటనచేసి ముందస్తు తుపాను కారణంగా రైతులు కోతలు రెండు మూడు రోజులు వాయిదావేసుకోవాలని కోసిన పంటను వెంటనే కుప్పలుగా వేసుకోవాల్సిందిగా సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణ, గ్రామనాయకులు నర్సింహమూర్తి, పంచాయితీసెక్రటరీ సాయిలక్ష్మి, వ్యవసాయ సహాయకులు సురేంద్రరాజేష్ రైతులు పాల్గొన్నారు.

# సత్యవరంలో ఇదేంకర్మ... రాష్ట్రానికి



పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో శుకృవారం తేదేపా మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో ఇదేంకర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జి కంకిపాటివెంకటేశ్వరరావు, యూనిట్‌ఇంచార్జి కీర్తిసీతారామ్, మాజీమండల పార్టీఅధ్యక్షులు చింతకాయల రాంబాబు, పేటపట్టణ పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, డిగోవిందు, భూత్‌ఇంచార్జి దొరబాబు, కీర్తి నాగేశ్వర రావు, కూలినానాజీ, కొండ్రపుగుర్రాజు, పాలపర్తిలోవరాజు, గోపి, మాసాహెబ్‌పేట కంకిపాటివెంకట నాగేశ్వరరావు, అప్పన్న, నాగమల్లేశ్వరరావు, కొంతం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ యాదవ మహాసభల ప్రెసిడెంట్‌గా అల్లుతాసు నియామకం

నక్కపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం భారతీయ యాదవమహాసభల ప్రెసిడెంటుగా నక్కపల్లి మండలం దోనెవానిలక్ష్మీపురం గ్రామానికి చెందిన అల్లుతాసు నియమితులయ్యారు. భారతీయ యాదవమహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅధ్యక్షులు నమ్మిఅప్పలరాజు చేతులమీదుగా నియామకపత్రం తీసుకున్నారు. ఈపదవి రెండు సంవత్సరాల కాలపరిమితిగా చెప్పారు. యాదవకులస్తుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అవిరామంగా పనిచేస్తున్న అల్లుతాసు సేవలు గుర్తించిన అధిష్టానం ఇందుకు సంభందించిన అల్లుతాసుకు అప్పగించారు. తనమీద ఉన్న అపారమైన నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నమ్మిఅప్పలరాజుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు అల్లుతాసు తెలియచేసారు.

# గర్భిణులకు హెల్త్ ఎడ్యుకేషన్



పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ప్రధానమంత్రి మాతృత్వవందన యోజనకార్యక్రమంలో భాగంగా గర్భిణీమహిళలకు వైద్యాధికారిణి పికావ్య డాక్టర్ నవీనతులసి రక్తపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీచేసారని అలాగే హెల్తు ఎడ్యుకేషన్ ఇచ్చినట్లు హెల్తువిజిటర్ ఎస్‌రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి ఆర్‌కెబాలాజీసింగ్, కాంట్రాక్టుహెల్తు అసిస్టెంటు మలేరియా నోడల్‌ఇంచార్జి పిఎన్‌విఎస్ ప్రసాద్, సచివాలయం హెల్తుసెక్రటరీలు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# పాల్తేరులో గ్రామదేవత ముత్యాలమ్మ జయంతి వేడుకలు



పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి తొలిజయంతి వేడుకలను పురస్కరించుకుని ముత్యాలమ్మసేవాకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ ఆడపడుచులు గ్రామపెద్దలు కమిటీ సభ్యులు అంతా ఎంతో భక్తిశ్రద్ధలతో నైవైద్యం సమర్పించి హారతులు ఇచ్చి ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు ఆచరించారు. అమ్మవారి తీర్ధప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి జయంతికార్యక్రమం సంధర్భంగా రోజంతా ఏకాహం భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు దేవవరపు వెంకట్రావు, విశ్వనాదుని బద్రీనాద్‌నారాయణ, సహకారం అందించిన సభ్యులు దేవవరపుగోవిందు, హైస్కూలు కమిటీచైర్మన్ గోనెలసత్తిబాబు, దేవవరపునర్సింగరావు, దేవవరపుబుజ్జి, గొల్లపల్లిరాము, దేవవరపు రమణ, అరట్లకోటదొరబాబు, సిద్దదొరబాబు, కోలాగణేష్, గొల్లపల్లిసత్తిబాబు, దేవవరపు సత్యనారా యణ, పారేపల్లి అప్పారావు, కొంకిపూడిమాలయ, కొంకిపూడిరాజకొండ, కోలాసీమయ్య, కర్రిరామారావు, కొమ్మిరెడ్డి రాము, జీన్‌సత్యనారాయణ, చిట్టియ్యబదర్సు, అక్కిరెడ్డిబాబ్జి, దేవవరపుసాయి, ముత్యాలమ్మకమిటీ సభ్యులు గ్రామపెద్దల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియచేసారు.

# గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక శిక్షణ


## ఎంపీడీఓ సాంబశివరావు



పాయకరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేట మండల గ్రామపంచాయితీ అభివృద్ధిప్రణాళికశిక్షణ కార్యక్రమం స్థానిక శ్రీశక్తిభవనం వద్ద మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సాంభశివరావు శుకృవారం తెలియచేసారు. ఉదయం 10నుండి సాయంత్రం 5గంటలవరకూ శిక్షణాకార్యక్రమం సమయంగా తెలిపారు. ఈనెల 12వతేదీన మండలంలో పెదరామభద్రపురం, కొత్తూరు. సత్యవరం, మంగవరం, గోపాలపట్నం, పెంటకోట, అరట్లకోట, మాసాహెబ్‌పేట అలాగే 13వతేదీన పాల్మన్‌పేట, ఈదటం, కందిపూడి, పాల్తేరు, వెంకటనగరం, రాజవరం, కేశవరం, శ్రీరామపురం 14వతేదీన పాయకరావుపేట, పడాలవానిలక్ష్మీపురం, నామవరం, గుంటపల్లి, సీతారామపురం, ఎస్‌నర్సాపురం, రాజగోపాలపురం, కుమారపురం పైనపేర్కొన్న ఆయాతేదీలలో ఆయాగ్రామాలవారీగా జరగనున్న శిక్షణకు పంచాయితీ కార్యదర్శులు, గ్రామపంచాయితీలపరిధిలో ఉన్న సర్పంచ్, ఎంపీటీసి, సచివాలయం సిబ్బంది, పాఠశాల హెచ్‌ఎం అంగన్వాడీటీచర్లు, వెలుగుసిబ్బంది తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకాలసిందిగా ఎంపీడీఓ సాంభశివరావు కోరారు.


# పిసిసి ప్రెసిడెంట్ రుద్రరాజుకు గజమాలతో సన్మానం



పాయకరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త

పిసిసి ప్రెసిడెంట్ రుద్రరాజుకు పాయకరావుపేటకు చెందిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రఅధికారప్రతినిధి జగతాశ్రీనివాస్ గజమాలతో సన్మానం చేశారు. శుక్రవారం విజయవాడ కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన పిసిసి ప్రెసిడెంట్ రుద్రరాజును జగతాశ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసారు. రుద్రరాజు న్యాయకత్వాన్ని స్వాగతిస్తూ జగతాశ్రీను గజమాల ఆయన మెడలో వేసి తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల నాయకులు ఎన్ఎస్‌వి, కర్రిహేమంత్, మోర్త సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# 104 మంది గర్భిణీలకు వైద్యపరీక్షలు



రాజవొమ్మంగి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

శుక్రవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సిలో ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకంలో భాగంగా 104 మంది గర్భిణీలకు డా.సుజి, డా.యామిని ప్రియ వైద్యపరీక్షలను చేసి వారిలో ఇద్దరు హైరిస్క్‌గా గుర్తించారు. ఈ కార్యక్రమంలో డా.సుజి, డా.యామిని ప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్‌వి భూముల వెంకటరమణ, స్టాప్‌నర్స్ నరం నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శ్యామూల్, పార్మాసిస్ట్ దీపిక, దుర్గ, ల్యాబ్ టెక్నీషియను సత్యనారాయణ, ఎఎన్‌ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# హెచ్‌ఎం భర్తపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

రంపచోడవరం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

రంపచోడవరం మండలం కాకవాడ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో గిరిజన విద్యార్థునులపై అసభ్యంగా ప్రవర్తిస్తూ, చిన్నారుల మనసులు తీవ్రంగా గాయపరిచిన ఆ పాఠశాల హెచ్.యం భర్తపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌరం అధ్యక్షులు కంగల శ్రీనివాస్, కత్తుల ఆదిరెడ్డి కడబాల రాంబాబు డిమాండ్ చేసారు. తన భర్త అరాచకాలకు కాకకులైన కాకవాడ ఆశ్రమ పాఠశాల హెచ్.యం. పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.

# బీసీల విద్యా, సామాజిక గణన చేపట్టాలి

## రాజ్యసభలో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టిన విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



దేశంలో వెనకబడిన తరగతులకు జనాభాకు తగినట్టుగా రిజర్వేషన్ కల్పించి వారి అభ్యున్నతి, సంక్షేమం న్యాయబద్ధంగా జరిగేలా చూడాలంటే బీసీల విద్యా, సామాజిక గణన జరగాలి. దీనికి వీలు కల్పించేలా రాజ్యాంగ సవరణ చేపట్టి కొత్తగా ఆర్టికల్ 342 బీని చేర్చాలని ప్రతిపాదిస్తూ వైఎస్సార్‌సీపీ సభ్యులు వి. విజయసాయిరెడ్డి శుక్రవారం రాజ్యసభలో ప్రైవేటు సభ్యుడి బిల్లును ప్రవేశపెట్టారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం సుంకాలు, సర్‌చార్జీల రూపంలో వసూలు చేస్తున్న రెవెన్యూలో రాష్ట్రాలకు కూడా వాటా ఇచ్చేలా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 270, 271, 280ను సవరించాలని కోరుతూ విజయసాయిరెడ్డి మరో రాజ్యాంగ సవరణ బిల్లు, 2022ను సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభా 68 కోట్లున్నసమయంలో వెనుకబడిన తరగతుల వారి సంఖ్య 52 శాతం ఉన్నట్లు 1980 లో మండల్ కమిషన్ నిర్ధారించింది. ఇప్పుడు దేశ జనాభా 138 కోట్లకు చేరింది. అయినప్పటికీ ఇందులో బీసీల జనాభా ఎంత ఉందో ఖచ్చితంగా తెలియదు. సామాజికపరంగా బీసీల ప్రస్తుత స్థితిగతులున్నప్పటికీ కావాలంటే వెనుకబడిన కులాల గణన జరపడం అనివార్యం. అప్పుడే వారి అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రభుత్వం తదనుగుణంగా విధానాలకు రూపకల్పన చేసి వాటిని విజయవంతంగా అమలు చేయగలుగుతుంది. కాబట్టి బీసీ కులాల గణన జరపాలని కోరుతూ ఈ బిల్లును ప్రవేశపెట్టామని విజయసాయిరెడ్డి అన్నారు.

# వివాదాల సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఉత్తమ మార్గం

## గీతం న్యాయ సదస్సులో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నాగేశ్వరరావు

రుషికొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త



దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న వివాదాలను సత్వరం సమసిపోయేలా పరిష్కరించుకోవడానికి మధ్యవర్తిత్వం (మీడియేషన్) సరైన మార్గమని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్న నూతన శతాబ్దిలో వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అనే అంతర్జాతీయ సదస్సు ను ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. దేశంలో వివాదాల పరిష్కారానికి ఏళ్ల తరబడి అనుసరిస్తున్న ప్రత్యామ్నాయ న్యాయ పరిష్కార మార్గాలను ఆయన వివరించారు. న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు, పరిశోధకులు మీడియేషన్ ఆర్బిట్రేషన్ అంశాలపై లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం ప్రస్తుత కాలంలో మీడియేషన్ ద్వారా కేసుల పరిష్కారం అవసరమన్నారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు, సదస్సు కన్వీనర్ డాక్టర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సదస్సులో వివిధ ప్రపంచ దేశాలకు చెందిన న్యాయ నిపుణులు, న్యాయ కళాశాల విద్యార్థులు, 350మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత దివ్యాంగుల క్రికెట్ పోటీలు ప్రారంభం

రుషికొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో గీతం వేదికగా డిసెంబర్ 13వ తేదీ వరకు దివ్యాంగుల కోసం నిర్వహిస్తున్న సౌత్ ఇండియా వీల్ చైర్ క్రికెట్ కప్ పోటీలు శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం క్రికెట్ స్టేడియంలో ప్రారంభం అయ్యాయి. పోటీలకు దక్షిణ భారతదేశంలోని కేరళ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల నుంచి 120మందికి పైగా దివ్యాంగ క్రికెటర్లు హాజరయ్యారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. దివ్యాంగులు క్రీడలలో పాల్గొనడం వారిని మానసికంగా దృఢంగా నిలుపుతున్నాయన్నారు. తానా ఫౌండేషన్ క్రీడా విభాగం కోఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ మాట్లాడుతూ దివ్యాంగులలో క్రీడాస్ఫూర్తిని నింపడానికి ఈ తరహా పోటీలు మొదటి సారి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జీవీఎమ్‌సీ డిప్యూటీ మేయర్ జే.శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ వీల్ చైర్ అండ్ డిజేబిలిటీ క్రికెట్ అసోసియేషన్ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు రుణ్యారావు, కార్యదర్శి రామ్‌సుబ్బారావు, మాట్లాడుతూ సాధారణ క్రికెట్ పోటీ తరహా లోనే దివ్యాంగుల క్రికెట్ పోటీలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ లో గణనీయ సంఖ్యలోనే దివ్యాంగ క్రికెట్ లో రాణిస్తున్నారని మిగిలిన వారికి ప్రస్తుత పోటీలు స్ఫూర్తిని అందించగలవన్నారు. ప్రారంభ కార్యక్రమంలో విజ్ఞాన్ కళాశాల రెక్టార్ వి మధుసూదనరావు ప్రిన్సిపాల్ డాక్టర్ బి అరుంధతి, సుగుణ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి రావు తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

# రోలర్ హాకీ నేషనల్ స్కేటింగ్‌కు హర్ష ఎంపిక

గాజువాక, డిసెంబర్9, ప్రభాతవార్త.



రోలర్ హాకీ స్కేటింగ్ 60వ నేషనల్‌లో ఆంధ్రప్రదేశ్ తరుపున క్వాడ్ రోలర్ హాకీలో సీనియర్ మెన్ విభాగంలో 11వ తారీఖున నుండి బెంగుళూరులో జరగనున్న గేమ్స్‌కు గాయత్రి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మాడిశ హర్ష ఎంపికయ్యాడు. శుక్రవారం కళాశాల యాజమాన్యం నుండి అనుమతి పొంది తీసుకొని బయలుదేరాడు. హర్షకు యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపింది. నేషనల్‌లో విజయం సాధించి రావాలని ఆశిస్తున్నామన్నారు.

# క్యాన్సర్‌పై వైద్యాధికారులకు అవగాహన

అగనంపూడి, ప్రభాతవార్త



అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో గర్భాశయ క్యాన్సర్ చాతిక్యాన్సర్ పై సిబ్బందికి అవగాహన కల్పించిన డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు క్యాన్సర్ పట్ల పూర్తిగా అవగాహనకల్పించిని ఉద్దేశంతో అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా క్యాన్సర్ స్కానింగ్ చేయబడును క్యాన్సర్ పై వైద్యాధికారులకు ఉన్నత అధికారులైన రాజేంద్రప్రసాద్ శుక్రవారం వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రమేష్‌కిషోర్, ఆసుపత్రి సూపరెండెంట్ ఉషశ్రీ, డాక్టర్ గోపి కిసోర్, కళ్యాణ్‌బాబు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 11న కళాకారుల సమావేశం

## -ముడసర్లోవలో వనసమారాధన విజయవంతం చేయండి -విజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు

అల్లిపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త



విశాక కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఏపీ మా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశం వన సమారాధనను విజయవంతం చేయాలని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు జాతీయ జర్నలిసుటల సంఘం కార్యదర్శి విజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. అనంతరం వన సమారాధన జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖలో కళాకారలందరూ ఈ కార్యక్రమానికి హాజరై ఈ పిక్నిక్ ను విజయవంతం చేయాలని కోరారు. విజెఎఫ్ ఎప్పుడు కళాకారులను ప్రొత్సహిస్తుందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా వారికి అండగా ఉంటుందని చెప్పారు. కళాకారులకుఏఅవసరం వచ్చిన సరే వ్యక్తిగతంగా తాను సహాయం చేస్తానని చెప్పారు. సాయిమాత క్రియేషన్స్ అధినేత, సినీ నిర్మాత దర్శకులు సాయిరామ్ మాట్లాడుతూ తాను త్వరలో తీయబేయే టీవీ సిరియల్‌కు సంబందించి విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఏపీ మా అసోసియేషన్‌ల కళాకారులకు మాత్రమే అవకాశం ఇస్తానని చెప్పారు. షూటింగ్ మొత్తం విశాఖలో చేస్తానని వెల్లడించారు. ఈనెల 11న నిర్వహజంచే పిక్నిక్ విజయవంతం కావాలని చెప్పారు. కళాకారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావలని కోరారు. అనంతరం ఈ పిక్నిక్‌కు సంబందించి పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజెఎఫ్ వైకస్ ప్రెసిడెంట్ ఆర్ నాగరాజుపట్నాయక్ కళాకారుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు జనార్ధన్ ఏపీ మా అధ్యక్షులు ఎం కృష్ణ కిషోర్, కమిటీ సభ్యులు భాషా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే పరమావధిగా సాగుతున్న జగన్ ప్రభుత్వం

## -పథకాల పట్ల ప్రజల్లో సంతృప్తి - గడప గడపకు మన ప్రభుత్వం : మంత్రి అమర్నాధ్ వెల్లడి

అనకాపల్లి, ప్రభాతవార్త



సంక్షేమమే పరమావధిగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. స్థానిక 84వ వార్డులో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సరిసవారి వీధిలో 11.50లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు, కాలువలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు అక్కడ సమస్యలను మంత్రి అమర్నాధ్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక కరణాల వీధిలో ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు మంత్రిని కోరారు. ఆయన సంబంధిత అధికారులను పిలిపించి ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవలని ఆదేశించారు. సుమారు 10సంవత్సరాలు వయస్సున్న ఎల్లపు హార్షవర్ధన్ తల్లి అభ్యర్థించింది దీనిపై స్పందించిన మంత్రి ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా అమర్నాధ్ మాట్లాడుతూ పేదవాడి కష్టం తెలుసుకొని ఆదకుంటున్నది జగన్మోహన్‌రెడ్డిప్రభుత్వమేనని మళ్ళీ ఈ



ప్రభుత్వామే అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అన్ని వర్గాలను ఆదుకుంటున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ప్రజలు వీటిని నమ్మవద్దని అమర్నాధ్ కోరారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన జీవనాన్ని సాగించాలని లబ్ధిదారులను కోరారు. ఇదిలా ఉండగా కశింకోట మండలం సింగవరంలో శ్రీ సీతారామ దేవాలయ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీఫ్‌కుమార్, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పలక యశోద జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానికిరామరాజు, జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకరవి కోరుకొండ రాగవ 83వ వార్డు ఇంచార్జి జాజుల రమేష్ కొణతాల మరళీకృష్ణ, కోరుకొండ రమేష్, పొలమరశెట్టి మురళీకృష్ణ, మాధురినాయుడు, గున్నయ్యనాయుడు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, ఆళ్ళ నాగేశ్వరరావు, క్రాంతి కుమార్, సకల గోవిందు, కారుకొండ కన్నబాబు, కె యం నాయుడు, మోహన్ మనోజ్, మూనురు శ్రీను, ఉగ్గిన అప్పారావు, రమేష్, పిల్లా రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి అరంగేట్రం

గాజువాక, డిసెంబర్9, ప్రభాతవార్త



గాజువాక ఉడాకాలనీ శివాలయంలో శ్రీమాతృశ్రీసాయి అకాడమి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యకారుల అరంగేట్రం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గౌరవ అతిధిగా గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొన్నారు. కూచిపూడిలో తర్ఫీదు పూర్తయిన 20మంది విద్యార్థులకు కూచిపూడి గురు నిషిత ఆధ్వర్యంలో వేదపండితుల చేత గజ్జలకు పూజ చేసి అతిధుల చేతుల మీదుగా ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఆంధ్రాలో పుట్టినటువంటి కూచిపూడి నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో మంచి ఆదరణ ఉందని అన్నారు. కార్యక్రమంలో తిప్పల దేవన్‌రెడ్డి, ఇమ్రాన్, ఆలయ కమిటీ ట్రస్టీ బోర్డు మెంబర్లు, భువనేశ్వరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపాలెం శివారుల్లో హత్య

గోపాలపట్నం, డిసెంబరు 9, ప్రభాతవార్త



కొత్తపాలెం శివారు మూడుగుడుల ప్రాంతంలో శుక్రవారం ఒక వ్యక్తి హత్యకు గురయ్యాడు. సుమారు 50 సంవత్సరాల వయసు పైబడి వున్న గుర్తు తెలియని వ్యక్తిని దారుణంగా తలపై కొట్టి హత్యకు పాల్పడినట్టు తెలుస్తుంది. సంఘటన చోటు చేసుకున్న పరిసరాలను బట్టి మద్యం లేదా గంజాయి మత్తులో ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం స్థానికులు సుమారు 3.30 గంటల ప్రాంతంలో అందించిన సమాచారం మేరకు గోపాలపట్నం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నీలం రంగు గళ్ళ చొక్కాతో పాటు అదే రంగు ఫ్యాంటు ధరించిన వ్యక్తి మృతిచెంది పడి వుండడాన్ని గమనించారు. మృతుని నుదుటిపై తీవ్ర గాయాలు వుండడాన్ని గుర్తించారు. సంఘటన స్థలంలో మద్యం సీసాలతో పాటు గంజాయి పొట్లాలను తలపించే విధంగా ప్యాకెట్లు వుండడం గమనించారు. దీన్ని బట్టి మృతునితో పాటు వచ్చిన వ్యక్తులే ఈ ఘాతుకానికి పాల్పడి వుండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్తపాలెం చౌరస్తా వద్ద నలుగురు వ్యక్తులు మధ్యాహ్నం బిర్యానీ తదితర తినుబండారాలను కొనుక్కుని వెళ్ళినట్టు స్థానికులు చెబుతున్నారు. సంఘటన జరిగిన ప్రాంతంలో తరచూ గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి, మద్యం సేవనానికి వస్తుంటారన్నది సమాచారం. ఈ నేపథ్యంలో వచ్చిన వ్యక్తుల మధ్య మత్తులో ఘర్షణ తలెత్తి వుండొచ్చని, ఘర్షణలో దాడి చేసి హత్యకు పాల్పడి వుండొచ్చన్న ఊహాగానాలు వినవస్తున్నాయి. కాగా మృతుని గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. శుక్రవారం సాయంత్రం వర్షం పడుతుండడంతో కొంత మేర ఆలస్యం చోటుచేసుకున్నట్టు తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

### విచ్చలవిడిగా గంజాయి సేవనం

గోపాలపట్నం పరిదిలోని పలు ప్రాంతాలలో యువకులు గంజాయిని సేవిస్తున్నట్టుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అతి తక్కువ ఖరీదుతో ఎక్కువ కిక్కునిచ్చే గంజాయి పట్ల యువత మొగ్గుచూపుతున్నట్టు వినికిడి. గంజాయి సేవించిన యువకులు నేరపూరిత కార్యక్రమాలకు పాల్పడుతుండడం గమనార్హం. ముఖ్యంగా గోపాలపట్నంలోని సింహాచలం రైల్వే స్టేషన్‌ను ఆసరాగా చేసుకుని ఏజెన్సీ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గంజాయి సరఫరా జరుగుతున్నట్టు సమాచారం. దీంతో పాటుగా రోడ్డు మార్గం గుండా కూడా గంజాయి రవాణా చేస్తున్నట్టు తెలుస్తుంది. గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిదిలో గతంలో పలుమార్లు గంజాయి సరఫరా వాహనాలతో పాటు నిందితులు కూడా పట్టుబడడం దీనికి ఉదాహరణలు. ముఖ్యంగా పాతగోపాలపట్నం గ్రామం శివారు జువ్వాలమ్మ ప్రాంతం వద్ద వున్న రైల్వే బ్రిడ్జి, వెంకటాపురం ఐదు మదుములు, కొత్తపాలెం శివారు పరదేశమ్మ అమ్మవారి గుడి, గోపాలపట్నం స్మశానవాటిక ప్రాంతం ఇలా అనేక ప్రాంతాలల్లో గంజాయి సేవిస్తున్నట్టు వినికిడి. పూటుగా గంజాయి సేవించిన వ్యక్తులు, యువకులు ఆనక మత్తులో స్థానికులపై దాడికి దిగడం, వారిలో వారే గొడవపడడం పరిపాటిగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నగరానికి చెందిన పలువురు యువకులు గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో గంజాయి సేవించేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నట్టు స్థానికులు చెబుతుండడం గమనార్హం. మద్యం సేవించాలంటే వందల రూపాయలు వెచ్చించే కన్నా కేవలం అతి తక్కువ మొత్తానికి దొరికే గంజాయిని ఆశ్రయిస్తున్నట్టు వినికిడి.

# పేదరికం రహిత గ్రామాలు రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా పరిషత్ చైర్పపర్సన్ జల్లిపల్లి సుభద్ర



ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా వెళ్ళాలంటే గ్రామ సభలు, సమావేశాలు గ్రామాల్లో నిర్వహించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ప్రణాళిక ప్రచారం -2022 కార్యక్రమంలో భాగంగా జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపిపిలు, అధికారులకు జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 73వ రాజ్యాంగ సవరణ చట్టం 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రభుత్వ శాఖల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా స్థానిక ప్రభుత్వాలు అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకోవాలన్నారు. ప్రజా ప్రణాళిక ప్రచారం 2022లోగా గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌ల స్థాయిలో ప్రణాళిక తయారు చేయాలన్నారు. జిపిడిపి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక , బిపిడిపి బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, డిపిడిపి జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ శ్రీరామమూర్తి, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్సాహంతో ఉప్పొంగుతున్న హాట్‌మెటల్ ఉత్పాదన

## -బ్లాస్ట్ ఫర్నేస్ 2 -కృష్ణ మరొక వినూత్నమైన రికార్డు స్థాపన

అల్లిపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ఉత్సాహంతో ఉప్పొంగుతున్న హాట్ మెటల్ ఉత్పాదన బ్లాస్ట్ ఫర్నేస్2 కృష్ణ మరొక వినూత్నమైన రికార్డు స్థాపన ప్రారంభమైంది. మొదటి సారి గత 3వరస రోజుల్లో ప్రతి రోజు 8000టన్నులకు పైగా హాట్ మెటల్‌ను స్థిరంగా ఉత్పత్తి చేయడం ద్వారా మరో రికార్డును సృష్టించింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ లోని స్టీల్ ఉక్కు కార్మాగారం కి చెందిన బ్లాస్ట్ ఫర్నేస్-2, 2022డిసెంబర్ 6, 7 మరియు 8వ తేదీల్లో వరుసగా 8030 టన్నులు, 8100టన్నులు, 8500 టన్నులు ఉత్పత్తి చేసింది. పట్టుదలతో సమిష్టి కృషితో బిఎఫ్ కార్మికులు, అధికారులు కలిసికట్టుగా బ్లాస్ట్ ఫర్నేస్ 1 అండ్ 2 ఒకే రోజు రెండుబ్లాస్ట్ ఫర్నేస్ నుంచి రరోజువారీ ఉత్పత్తి ప్రారంబం నుంచి అత్యుత్తమ రోజువారీ ఉత్పతిత్త సాదించిన కీర్తి పొందింది. (100శాతం కంటే ఎక్కువ సామర్థ్యం వినియోగం) ఇంతకు ముందు బ్లాస్ట్ ఫర్నేష్ 1, 2, కలిపి శు క్రవారం సాధించిన 15,700టన్నులు సాధించిన మునుపటి ఉత్తమ రోజువారీ హాట్ మెటల ఉత్పత్తి రికార్డును తిరగరాసిన ఘనత సాధించాయి. స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్, డైరెక్టర్ (ఆపరేషన్) ఏకె సక్సేనా రికార్డు ఉత్పత్తిని సాదించినందుకు స్టీల్‌ప్లాంట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# జోరువానలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

అల్లిపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఔట్-2 సచివాలయం రజకుల కాలనీలో



విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు గడపగడపకుమన ప్రభుత్వం ద్వారా ప్రతి సచివాలయానికి 20లక్షలు అందిస్తూ గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా వచ్చే సమస్యలు పరిష్కరించే దిశగా తక్షణ పరిష్కారం కోసం నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మి,కిరణ్‌రాజు, ఆళ్ళ శ్రీను, డైరెక్టర్స్ ఆళ్ళ శివగణేష్, రాయుడు శ్రీను, నూకరాజు, రత్నాకర్ , షేక్ బాబ్జి గోవింద్, గాలి ప్రసాద్, గురువోజీ, బల్ల శ్రీను, కోడూరు సత్యనారాయణ, ఆదిరెడ్డి అప్పారావు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి గుడివాడ అమర్నాధ్ అనకాపల్లికి ఏం చేశారో చెప్పాలి

## మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి నియోజకవర్గం లో జరుగుతున్న ల్యాండ్, శాండ్, గ్రావెల్ మాఫియాలకు మంత్రి గుడివాడ అమర్నాధ్ లీడర్ అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. అనకాపల్లి మంత్రి గుడివాడ అమర్నాధ్ ఏం చేశారో ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. మంత్రి గుడివాడకు అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం గవరపాలెం లోని స్థానిక పార్టీ కార్యాలయంలో అనకాపల్లి మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో మాట్లాడుతూ మండలలంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి వైకాపా నిరంకుశ పాలనను వివరిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని బిసిల కార్పొరేషన్‌కు ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, పచ్చికుర రాము, చెక్కల శ్రీను, నంబారి శ్రీను, ఎంపిటిసి కడిమి గణేష్, క్లస్టర్ ఇంచార్జి తలారి కాశీ నాయుడు, రేబాక ప్రసాద్, అక్కిరెడ్డి రమణబాబు, రేఖా, రమణమూర్తి నందారపు సూరిబాబు, దాడి పెంటరావు, మెడిశెట్టి నూకరాజు, పల్లెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ భారతమ్మ జన్మదిన వేడుకలు



గాజువాక, డిసెంబర్9, ప్రభాతవార్త.

బీసీ రోడ్డు టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్లో డీసీఎంఎస్ చైర్మన్ పల్లాచినతల్లి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సతీమణి శ్రీమతి వైఎస్ భారతమ్మ, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయి కేక్ కటింగ్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతమ్మ ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం అభివృద్ధి కోసం భర్త జగన్మోహన్‌రెడ్డికి అన్ని విధాల చేదోడు వాదోడుగా ఉంటూ అటు కుటుంభాన్ని తన పరిశ్రమలును సాక్షి పేపర్‌ను శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, ఈగలపాటి యువశ్రీ, నురాని, ప్రమీల, శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వరరావు, రోజారాణి, మీరా, పిట్టారెడ్డి, అప్పారావు, కనక, పెంటారావు, రామలక్ష్మీ, పద్మ, లక్ష్మీ, విజయలక్ష్మీ, ఉమా, అన్నపూర్ణ, పల్లా పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన వంశీరెడ్డి పుట్టినరోజు సంబరాలు

గాజువాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త



సేవాతత్పరుడు, మృదుస్వభావి అన్నా అని పిలిచిన వెంటనే నేనున్నాను అంటూ పలికే అందరివాడు అయిన గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి పెద్దకుమారుడు, 74వ వార్డు కార్పొరేటర్, వైసీపీ విశాఖ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి



పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. రాత్రి 12గంటలు దాటిన దగ్గర నుండి ఆయన అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి కేక్ కటింగులు చేయించి, శాలువా, గజమాలలు, పూలమాలలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



కార్యక్రమంలో భాగంగా ఆయన సోదరుడు గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి అతి పెద్ద భారీ కేక్‌ను అభిమానుల మద్య కట్ చేయించి తినిపించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, వివిద శాఖల అధికారులు, అభిమానులు పాల్గొన్నారు.

## డ్రైడే -ఫ్రైడే కార్యక్రమం



**పిఎం పాలెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం నగర పరిధిలో గల కనకమ్మ వీధి, చైతన్యనగర్, ఇసుకతోట పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో డ్రైడే -ఫ్రైడేలో భాగంగా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచి నీటిపై మూతలు సరిగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. డెంగ్యూ నివారణ పద్ధతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజ్ శుభ్రంగా ఉంచుకోవాలని, స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే-ఫ్రైడే పాటించాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. డా.బి.ఉమాపతి, డబ్ల్యుహెచ్ఓ మణి, డిఎంఒ స్థానిక వైద్యులు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా డా.పేడాడ జగదీశ్వరరావు





**పి.ఎం.పాలెం/మాధవధార, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా డా.పేడాడ జగదీశ్వరరావు సిటిపిల మీద సంతకం చేస్తూ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కె.కోటపాడు సిహెచ్‌సిలో విధులు నిర్వహించారు. ఇంత వరకు ఇక్కడ డిఎంహెచ్‌ఓగా పనిచేసిన డా.కె.విజయలక్ష్మిని గుంటూరు రీజనల్ ల్యాబ్‌కు బదిలీ చేశారు. మాధవధారకు చెందిన డా.జగదీశ్వరరావుకి ప్రజలు, డాక్టర్లు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు. డా.పేడాడ జగదీశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో జరిగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలు అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని, ప్రభుత్వం నిర్వహించే అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో పాల్గొంటానని, జిల్లాలో గల మాతృ మరణాలు, శిశుమరణాలు తగ్గిస్తానని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, డయేరియా మొదలగు ఎపిడమిక్ వ్యాధులు రాకుండా మనకున్న 8 ప్రాథమిక, 63 పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది చేత బాధ్యతాయుతంగా పని చేసేటట్లు కృషి చేస్తానని తెలిపారు. డా.ఎన్.రమారెడ్డి, డా.భాస్కర్, డా.ఉమాపతి, ఫుడెన్ హెల్త్ ఆఫీసర్, బి.నాగేశ్వరరావు, బి.ఎస్. సుమతి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి వై.నారాయణరావు, కార్యాలయ సూపరింటెండెంట్ అధికారులు పాల్గొన్నారు. ఎంతోమందికి ఉచితంగా సేవలు అందించడం వలన అతను మరింత ఉన్నత స్థితికి వెళ్లాలని మాధవధార ప్రజలు కోరుకుంటున్నారు.

## ముస్లిం తాటిచెట్లపాలెంలో డ్రైడే-ఫ్రైడే

**మాధవధార, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



జోన్-5 ముస్లిం తాటిచెట్లపాలెంలో శుక్రవారం ఆర్టీవీ కృష్ణ రాజేష్ ఎంహెచ్ఓ, ఎస్.జనర్దన్ ఎఎంఒహెచ్, ఏఈఈ అర్బన తదితరులు డ్రైడే-ఫ్రైడే సందర్భంగా స్థానికులకు ఇంటింటి సేకరణ, వినియోగదారుల ఛార్జీలు, సిఎల్‌పి వాహన తనిఖీ, డెంగ్యూ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాలంటీర్లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో సెక్యూరిటీస్ మార్కెట్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్



**మాధవధార, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
సీతం ఇంజనీరింగ్ కళాశాలలో సెక్యూరిటీస్ మార్కెట్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ కొటక్ సెక్యూరిటీలో ట్రైనర్‌గా ఉన్న శ్రీను మాడెం, రిసోర్స్ పర్సన్‌గా విద్యార్థులకు ఆర్థిక రంగం ప్రాముఖ్యత, పెట్టుబడులపై శిక్షణ ఇచ్చారు. అతను విద్యార్థులకు కెరీర్ అవకాశాలు, దీర్ఘకాల ప్రయోజనాలను సూచించారు. విద్యార్థులు రెండు రోజుల వర్క్‌షాప్‌కు హాజరై వారి జీవితంలో ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి పెట్టుబడికి దీర్ఘ కాలిక ప్రణాళిక కోసం ప్రాథమిక ఆర్థిక పరిజ్ఞానం పొందారు. డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ్ రావు విద్యార్థులకు జీవితంలో పెట్టుబడి ప్రాముఖ్యతను గురించి వివరించారు. వర్క్‌షాప్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్ఓడి డా.ఎన్.వరదాని అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ ఆరోపణ**

**గూడెంకొత్తవీధి డిసెంబర్ 9 ప్రభాతవార్త**




గూడెంకొత్తవీధి మండల పరిధి గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ ఆరోపించారు. నిత్యం ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర సరుకులు ధరలు పెంచి పేద మధ్యతరగతి కుటుంబాల పోషణను ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందని అన్నారు. మంచి నూనె, పప్పు దినుసులు, పెట్రోల్, డీజిల్, స్టీల్ సిమెంట్ ఇసుక ధరలు పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించి సామాన్య మధ్యతరగతి ప్రజల బ్రతుకు తెరువుకు ఇబ్బందులు కలిగించడం ప్రభుత్వానికి సరికాదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పెంచినటువంటి నిత్యావసర సరుకు ధరలను తగ్గించి మండల పరిధిలో గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జికెవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గుంట బుజ్జి బాబు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు చెక్కా నాగరాజు మాజీ ఎంపిటిసి అపురంగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ధర్మ ప్రచారం



**నక్కపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన నక్కపల్లిలో శుక్రవారం ఉదయం నుంచి ఎస్ఎస్ఎఫ్ (సమరసతా సేవా ఫౌండేషన్) ప్రతినిధులు ఇంటింటా ధర్మ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎస్ఎఫ్ జిల్లా మహిళా కన్వీనర్ కె.లలిత మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి ప్రారంభించిన ఇంటింటా ధర్మ ప్రచారం 21వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో జరుగుతుందన్నారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్ని ప్రజలను చైతన్యవంతం చేస్తామని, ప్రతీ రోజూ నగర సంకీర్తన వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ నెల 21న నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో ఎస్ఎస్ఎఫ్ గ్రామ కన్వీనర్లకు శిక్షణ తరగతులుంటాయన్నారు. ఇందులో ఎస్ఎస్ శర్మ, నియోజకవర్గ ధర్మ ప్రచారక్ కట్టా వీరబాబు, నక్కపల్లి, కోటవురట్ల మండల కన్వీనర్లు దవలరింగి రాంబాబు, నక్కా సత్యనారాయణ, శ్రీరాములు, నర్సింహరాజు, విజయ కుమార్, సాంబమూర్తి పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల విద్యాలయ జిల్లా నాన్ టీచింగ్ యూనియన్ సమావేశం



**అడ్డతీగల, డిసెంబరు 9, ప్రభాతవార్త**
అడ్డతీగల మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో జిల్లా అధ్య క్షుడు పండ సూర్యారావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నాన్ టీచింగ్ యూనియన్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు హరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదే రామచంద్రరావులు హాజరయ్యారు. రంపచోడవరం చింతూరు ఐటిడిఏ పరిధి లోగల స్కూలు, కాలేజీ యూనియన్ సభ్యులు పలు సమస్యలు ప్రస్తావించి వారి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే రాష్ట్ర అధ్యక్షులు గురుకుల సెక్రటరీ అధికారిని కలిసి సమస్యలను తెలపడానికి ఈనెల 13న సమావేశం అవుతున్నారని తెలిపారు. పలు తీర్మానాలు చేశారని తెలిపారు.

## మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**అడ్డతీగల, డిసెంబరు 9, ప్రభాతవార్త**
అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సాక్షి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సాక్షి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పి.ఆరోగ్యరాజు అధ్యక్షతన అడ్డతీగల జూనియర్ కాలేజీలో విద్యార్థులకు హక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్జీవో అక్కిస బాలు, సీనియర్ పాత్రికేయులు చోడిశెట్టి సుబ్బారావు పాల్గొని హక్కులపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఎప్పుడైనా హక్కులపై ఉల్లంఘన జరిగినట్లయితే స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులను వెంటనే సంప్రదిస్తే సమస్యలకు పరిష్కారం చూపించడం జరుగుతుందని తెలియజేశారు. స్థానికంగా సాక్షి స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చిన ప్రిన్సిపాల్‌కు, లెక్చరర్స్, సిబ్బందికి ఆరోగ్య రాజు ధన్యవాదాలు తెలియజేశారు.

## అయ్యప్ప దీక్షా పరులు మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి



**భీమునిపట్నం, డిసెంబర్, 9, ప్రభాతవార్త**
శబరిమల యాత్రలో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడిని స్వామి వారికి సమర్పించారు. శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్‌తో పాటు అవంతి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్, మిత్రులు యాత్రలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం



**అడ్డతీగల,డిసెంబరు9, ప్రభాతవార్త**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజక వర్గం అడ్డతీగల మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బిల్డింగ్ వద్ద ఏర్పాటు చేసిన ఖరీఫ్ - 2022 ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ రైతులు కష్టపడి శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల పంచాయతీ సర్పంచ్ పప్పుల చిట్టెమ్మ, ఎంపీటీసీ వడ్లమూరి రత్నం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు



**యలమంచిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో సుమారు వెయ్యి మంది మహిళలు పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక చార్టెడ్ అకౌంట్ అయినా బంగారు శెట్టి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసం ఉత్సవాలలో భాగంగా మూడవ శుక్రవారం అమ్మవారికి పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు కోటి పంతులు కనకమహాలక్ష్మి అమ్మవారి వ్రతం చదివి వినిపించారు. ఆలయం వద్ద ఉన్న విఘ్నేశ్వర స్వామి ఆలయం, అభయాంజనేయస్వామి ఆలయంతో పాటు మారేడు, రావిచెట్టు చుట్టూ మహిళలు ప్రదర్శన నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ, పరిసర ప్రాంత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పసుపు కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయం కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పనితీరుపై శిక్షణ

**యలమంచిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



యలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయ కులు, రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జ్‌కి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పనితీరుపై యలమంచిలి ఏడిఏ సుమంత శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రతి రైతు భరోసా కేంద్రంలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం వాతావరణం పరిస్థితి బాగా లేనందున వరి కోతలు వాయిదా వేసుకోవాలని అలాగే కోసిన పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రైతులకు అవగాహనా కల్పించాలని కోరారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించి. పెండింగ్‌లో ఉన్న రైతులకు వీలైనంత త్వరగా పూర్తి చెయ్యాలని కోరారు. మినుములు. పెసర విత్తనాలు రైతులకు కావల్సినవి పూర్తిగా సరఫరా చేయాలని కోరారు. నాలుగు మండలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు, ఉమాదేవి, సౌజన్య, శంకర్ గోవిందు, ఏఈఓ దేవుడు సూర్యనారాయణ, ఏఏఏ ప్రవీణా మేఘన పాల్గొన్నారు.

## గిరిజన బాలికలను వేధించిన వ్యక్తులపై చర్యలకు డిమాండ్

**ఐటీడీఏ కార్యాలయంలో బైఠాయించి గిరిజనుల ఆందోళన -ఎస్ఐ, అధికారులకు గిరిజనుల ఫిర్యాదు**



**రంపచోడవరం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
కాకవాడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో బాలికలపై వేధింపులకు పాల్పడిన కీచకునిపై ఎస్.సి.ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ వేములకొండ సర్పంచ్ కొమరం పండుదొర, గిరిజన సంఘం, జనసేన ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సుమారు ఆరు గంటల పాటు నిర్విరామంగా ఆందోళన చేశారు. రంపచోడవరం మండలం కాకవాడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన బాలికలను వేధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే ఈ దారుణం వెలుగులోకి వచ్చిన తర్వాత ఫిర్యాదు చేసి మూడు రోజులు గడిచినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం, పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో గిరిజన ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో శుక్రవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలోని ఎపిఓ ఛాంబర్లో బైఠాయించి గిరిజనులు ఆందోళన చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడిన తర్వాత గిరిజన సంక్షేమ అధికారులు గిరిజన బాలికలు లైంగిక వేధింపులు ఘటనపై రంపచోడవరం ఎస్ఐకు ఫిర్యాదు చేశారు. అలాగే ఈఘటనపై గిరిజన బాలికలు తల్లిదండ్రులు సైతం మరో ఫిర్యాదు చేశారు. గిరిజన సంఘం, జనసేన నాయకులు మాట్లాడుతూ రంపచోడవరం మండలం కాకవాడ ఆశ్రమ పాఠశాలలో వేధింపులకు పాల్పడిన పాఠశాల హెచ్‌ఎం భర్త ప్రసాద్ అనే వ్యక్తిని తక్షణమే కఠినంగా శిక్షించాలని, ఎస్.సి.ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాగా కాకవాడ ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాపనమ్మను ఇప్పటికే అధికారులు విధులు నుండి సస్పెండ్ చేశారు. హెచ్‌ఎం పావనిపై చర్యలకు సిఫారసు చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపినట్లు గిరిజన సంక్షేమ అధికారులు పేర్కొన్నారు. కాగా పాఠశాలలో బాలికల పట్ల లైంగిక పరంగా వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, దోషులుపై చర్యలు తీసుకుంటామని రంప చోడవరం ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు.

## సరియా జలపాత అభివృద్ధికి చర్యలు

**ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ -అనంతగిరి పోలీసులను అభినందించిన ఎస్పీ సతీష్ కుమార్**

**అనంతగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



మండలంలోని పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన జినబడు పంచాయితీ సరియా జలపాతం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. గత ఏడేళ్లుగా ఎన్నో మరణాలను ఈ జలపాతం దగ్గర చూశామని ఇంతవరకు సుమారు 28 మంది మృత్యువాత పడ్డారని ప్రమాదం జరిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు అక్కడ ఉన్న బండరాళ్లను బ్లాస్టింగ్ చేసి ప్రమాద నిర్వారణకు ప్రత్యేక శ్రద్ధ చూపించిన అనంతగిరి పోలీసులకు అభినందనలు తెలిపారు. అలాగే జలపాతం దగ్గర స్థానిక యువకులను ఒక కమిటీగా ఏర్పాటు చేసి ప్రమాద భరితంగా ఉన్న ప్రదేశాల వద్ద వారిని గమనించే విధంగా చూడడానికి తగుచర్యలు తీసుకుంటున్నామని సీఐ జీడి బాబు అన్నారు. అలాగే రహదారి అభివృద్ధికి చొరవ చూపాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు ఈ పరిస్థితి వివరిస్తానని ఎస్పీ అన్నారు. ఎస్సై రాము హెడ్ కానిస్టేబుల్ కిరణ స్థానిక సర్పంచ్ మాధవి మాజీ మాజీ సర్పంచ్ రాంబాబు కో ఆప్షన్ సభ్యులు మదీనా మహిళా పోలీస్ ఇంద్రజ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్



**మాడుగుల డిసెంబరు 9 ప్రభాతవార్త**
మాడుగుల జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ పటాన్ శెట్టి శుక్రవారం పరిశీలించారు. మాడుగుల ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ప్రారంభానికి విచ్చేసిన వారు అనంతరం మాడుగుల నుంచి ఎం. రామచంద్రపురం వరకు రెండు కిలో మీటర్ల మేర నిర్మిస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి సూచనలు చేశారు. జగనన్న గృహకల్ప పథకంలో నిర్మిస్తున్న గృహ నిర్మాణాల పనులను పరిశీలించి పలువురు లబ్ధిదారులతో ముచ్చటించి గృహాలు మంచి నాణ్యవంతంగా నిర్మించుకోవాలని సూచించారు. ఈ కాలనీకి అన్ని వసుతులు కల్పిస్తామని చెప్పారు. రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం ఆవరణలో నిర్మించితలపెట్టిన అతిథి గృహ నిర్మాణ స్థలాన్ని కూడా కలెక్టర్‌తో పరిశీలించారు.

## ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన గిడుగు రుద్రరాజు

**మాధవధార, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నూతన కమిటీ శుక్రవారం కొలువు దీరింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా శుక్రవారం విజయవాడలో బెంజ్ సర్కిల్‌లోని వేదిక ఫంక్షన్ హాల్ నందు నూతన పిసిసి అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మస్తాన్ వల్లి, జంగా గౌతమ్, సుంకరి పద్మశ్రీ, పి రాకేష్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు పాల్గొని నూతన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి శుభాకాంక్షలు తెలిపారు. మూల వెంకట్రావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే రీతిలో బీజేపీ నిర్ణయాలు తీసుకుంటోందని మండిపడ్డారు. తనను సామాన్య కార్యకర్త నుంచి ఈ స్థాయికి చేర్చింది కాంగ్రెస్ పార్టీయేనని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించేం దుకు రాష్ట్ర ఓబీసీ డిపార్ట్మెంట్ కృషి చేస్తానని వెంకట్రావు అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత జోడోయాత్రకు మంచి స్పందన వస్తోందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మూల వెంకట్రావు అన్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహాయం అందజేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి



**ఎస్.రాయవరం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
మనం చేసిన సహాయం చిన్నదే కావచ్చు కానీ కష్టములో ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుంది. ఇటీవల ఎస్.రాయవరం మండలం ధర్మవరం అగ్రహారం గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పేద రజక కుటుంబానికి చెందిన దిమిలి పెంటమ్మ ఇల్లు కాలిపోయిన తెలిసినదే. ఈ మేరకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఉత్తరాంధ్రా పట్టభద్రుల ప్రోగ్రెసివ్ ఫ్రంట్ అభ్యర్థిని డాక్టర్ కోరెడ్ల రమాప్రభ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆమె స్పందించి శుక్రవారం వారిని పరామర్శించి వారుకి బట్టలు ఇచ్చారు. వారు గూడు ఏర్పాటు చేసుకోవడానికి సహాయం అందించారు. శుక్రవారం ఆమె ధర్మవరం అగ్రహారం వచ్చి వారిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఆమెకు ధర్మవరం అగ్రహారం గ్రామం తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## ముమ్మరంగా పైపులైన్ పనులు



**నర్సీపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
నర్సీపట్నం శివారు ప్రాంతాల్లో జలజీవన్ మిషన్ ద్వారా ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో రూ.160 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ప్రధానంగా మంచి నీటి ప్రాజెక్టులో భాగంగా నర్సీపట్నం శివారు ప్రాంతాల్లో పైపులైన్లు వేసే పనిని ముమ్మరం చేశారు. ప్రాథమికంగా మున్సిపాలిటీ అన్ని వార్డులలో ఈ పైప్ లైన్ నిర్మాణ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని డిఈ మహేష్ ప్రభాతవార్తకు తెలిపారు.

## 17 వాహనాలకు బహిరంగ వేలం

**నర్సీపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
అనకాపల్లి జిల్లా నర్సీపట్నం స్పెషల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలో ప్రోహిబిషన్, ఎక్సైజ్ నేరాలలో పలు కేసుల్లో పట్టుబడిన 17 వాహనాలకు బహిరంగ వేలం 13 డిసెంబర్ ఉదయం 8 గం.ల నుండి నర్సీపట్నం సెబ్ స్టేషన్ నందు నిర్వహిస్తామని తెలిపారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, అనకాపల్లి అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్‌ల పర్యవేక్షణలో జప్తు చేయబడిన వాహనాలకు ఎం.వి.ఐ నిర్ధారించిన ధర నుండి బహిరంగ వేలం వేయనున్నారు. పాడిన మొత్తంకు అదనంగా జీఎస్టీ కూడా చెల్లించాలని ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనదలచిన వారు రూ.5,000 అడ్వాన్స్ చెల్లించి, టోకెన్‌లు పొంది వాహనాలు కొనుగోలు చేయవచ్చునని వాహనాలు పొందలేని వారికి, అడ్వాన్స్ నగదు ఇవ్వబడుతుందని తెలిపారు.

## గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట



**పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి**

**పాడేరు,డిసెంబర్ 9,ప్రభాతవార్త**
గిరిజన సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గిరిజనుల ఆర్థిక పురాభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని భాగ్యలక్ష్మి చెప్పారు. పాడేరు మండలం తోటలగొంది, పుట్టమామిడి, వనబంగి, చీడిమెట్ట గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా 184 గడపలను ఎమ్మెల్యే సందర్శించి ప్రజాసమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గడపగడపకు వెళుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాలతో ఆర్థిక పురోభివృద్ధి ఎలా సాధించారన్న విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆమె చెప్పారు. దానికోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని, ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ అందించిన సంక్షేమ పథకాలతో గిరిజనుల ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే అన్నారు. సర్పంచ్ వంతాల రాంబాబు, వైస్ సర్పంచ్ గెమ్మిలి ఈశ్వరరావు, వ్యవసాయ సలహా మండల చైర్మన్ మినుముల సరస్వతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ సీదరి రాంబాబు, సర్పంచ్‌లు సోమేలి లక్ష్మణరావు, గబ్బాడ చిట్టిబాబు, కొర్రబోయిన సన్ని బాబు, ఎంపిటిసిలు సల్లా చిట్టెమ్మ, లకే రామకృష్ణ పాత్రుడు, వైఎస్ఆర్సిపీ సీనియర్ నాయకులు పలాస రామారావు, జిలుగు బోయిన ఈశ్వరరావు, మినుముల కన్నాపాత్రుడు, ముదిలి సత్యనారాయణ, కొటారి ఈశ్వరరావు, గెమ్మిలి లింగమూర్తి, కొండపల్లి సిద్దేశ్వరరావు, జిలుగుల కొండబాబు, ఉల్లి కామరాజు వైఎస్ఆర్సిపి మహిళా నాయకులు లకే రామసత్యవతి, కోడా సుశీల ఆయా గ్రామాల ప్రజలు, పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ కార్యక్రమానికి విశేష స్పందన

**మాడుగుల డిసెంబర్ 9 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు పిలుపుమేరకు మాడుగుల నియోజవర్గంలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ కార్యక్రమా నికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పీవీజీ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మాడుగుల పార్టీ కార్యాలయంలో ఆయన మా ట్లాడుతూ క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వపరిపాలనపై అభిప్రాయ సేకరణ చేస్తున్నప్పుడు ప్రజల స్పందన పేద ప్రజల రక్తాన్ని పీల్చుకు తింటున్న జలగలని ఎద్దేవ చేశారు. ఈ వైస్సార్ పాలనలో అడ్డగోలుగా పెరిగిన నిత్యావసర ధరలు, ఇసుక, ల్యాండ్ మాఫియా, త్రాగునీటి, సాగు నీటి సమస్య, నిరుద్యోగ సమ స్యలతో ప్రజల సతమత మవుతూ ఛిద్రమైన బ్రతుకులు, బ్రతుకుతూ, ఎప్పుడు చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకుందామని ఎదురు చూస్తున్నారని పీవీజీ అన్నారు. అభివృద్ధి కుంటుబడిపోయి, మహిళలకు భద్రత లేక, నిరుద్యోగ సమస్య పెరిగి పోయి హత్యలు, అత్యాచారాలతో రాష్ట్రం అతలా కుతలం అయిపోయిందని, ఈ రాష్ట్రంలో ప్రజలుకు మంచి జరగాలంటే వైస్సార్ ప్రభుత్వం పోయి తెలుగుదేశం పాలన రావాలని అన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జి గొల్లవిల్లి శ్రీరామూర్తి, యూనిట్ ఇన్‌చార్జి రంజిత్ వర్మ, జల్లి సూర్య ప్రకాష్‌రావు, కశిరెడ్డి అప్పలనాయుడు, భీశెట్టి మోదీనాయుడు, టౌన్ టీడీపీ కార్యదర్శి, సర్వారావు పాలకుర్తి గండి మణికంఠ, గండి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు, విప్

**చోడవరం డిసెంబర్ 9 ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గం పరిధిలో గల బుచ్చయ్య పేట మండలం, దిబ్బిడి గ్రామంలో మాడుగుల మండలం ఎం.కోడూరు పంచాయితీ సర్పంచ్, వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు గొల్లవిల్లి సంజీవరావు నిర్మించిన సన్ రైస్ ఇండస్ట్రీస్, బాయిల్ రైస్‌మిల్‌లో శుక్రవారం జరిగిన ప్రారంభ ఉత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, చోడవరం నియోజవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ హాజరై మిల్లును ప్రారంభించి యజమాని సంజీవరావుకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాస్థాయి వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లాలోని ముగ్గురు సీనియర్ నాయకులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయడంతో కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## పిఏసిఎస్‌లకు నూతన పాలకవర్గాలు ఎంపిక .. బాధ్యతలు స్వీకరణ





నక్కపల్లి, డిసెంబర్9,ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు, నక్కపల్లి, గొడిచర్ల పిఏసిఎస్‌లకు నూతన పాలకవర్గాలను సహకారర సంఘం ఎంపిక చేస్తూ, శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి మూడు పాలకవర్గాలకు ఎన్నికైన సొసైటీ అధ్యక్షులు బాధ్యతలు చేపట్టారు. వేంపాడు సొసైటీ అధ్యక్షురాలుగా అమలాపురానికి చెందిన మాజీ సర్పంచ్ సూరకాసుల రామలక్ష్మి (అధ్యక్షురాలు), సభ్యులుగా డిఎల్‌పురానికి చెందిన లొడగల సత్యనారాయణ, వేంపాడుకు చెందిన బోడపాటి అంజమ్మలు నియమితులయ్యారు. ఈ మేరకు సొసైటీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం కార్యదర్శి టి. సత్యనారాయణ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా గొడిచర్ల సొసైటీ అధ్యక్షురాలుగా ఉద్దండపురానికి చెందిన బొల్లం అప్పలకొండ తో పాటు సభ్యులుగా జగన్నాథపురానికి చెందిన మేరీ, గొడిచర్లకు చెందిన అల్లు సత్యనారాయణలు సొసైటీ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. నక్కపల్లి సొసైటీ అధ్యక్షులుగా ఉపమాక శివారు సారిపల్లివానిపాలెంకు చెందిన యలమంచిలి తాతబాబు, సభ్యులుగా బుచ్చిరాజుపేటకుచెందిన గొర్ల అప్పారావు, సీతంపాలెకు చెందన నల్లమట్టి సరోజినిలు అధ్యక్షులుతో పాటు సైటీ కార ్యదర్శుల సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలుచేపట్టారు. ఈ సందర ్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, బొల్లం అప్పలకొండ, సూరకాసుల రామలక్ష్మిలు మాట్లాడుతూ, రైతులకు మేలు జరిగేవిధంగా సొసైటీలను లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేస్తామని సంయుక్తంగా తెలిపారు. వారికి అధ్యక్షులుగా అవకాశంకల్పించిన పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు,జిల్లా వ్యవసాయ మండలి ఛైర్మన్ చిక్కాలరామారావు, వ్యవసాయశాఖా మంత్రి కాకాని గోవర్ధన్, జిల్లా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, వైకాపానాయకులు శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందు, గొర్ల నాగ అప్పలరాజు, వెలగా బాబ్జీ, వంకా కృష్ణ, కురందాసు నానాజీ, కరణం ఈశ్వరరావుతో పాటు సొసైటీ కార్యదర్శులు కురందాసు సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస కళ్యాణ మండపం ప్రారంభం



విశాఖపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

పునర్నిర్మించిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపాన్ని శుక్రవారం డివిజినల్ రైల్వే మేనేజర్ అనూప్ కుమార్ సత్పతి, శ్రీమతి పారిజాత సత్పతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం సుధీర్ కుమార్ గుప్తా, డిపిఓ ఆర్.ఎన్.పరిదా, పి.జె.శర్మ తదితరులు పాల్గొన్నారు.

## 11న సుస్వర సచిత్ర సరాగ సంకీర్తన

గాజువాక, డిసెంబర్9, ప్రభాతవార్త.

విశాఖ స్టీల్ కల్చరల్ అసోసియేషన్, ఉక్కునగరం క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ ఆదివారం సుస్వర సచిత్ర సరాగ సంకీర్తన అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విస్కా కార్యదర్శి ఏ.కేశవరావు, ఉక్కు క్లబ్ కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సృజనాత్మక గీత చిత్ర సమ్మేళనంగా సాగే ఈ కార్యక్రమంలో ఉక్కునగరం సంగీత జనకులం సంచాలకులు పి.దుర్గారావు వారి శిష్యబృందంచే ప్రముఖ సంగీత వాగ్గేయకారులు కీర్తనలు ఆలపిస్తుండగా ప్రఖ్యాత చిత్రకారుడు నంది పురస్కార గ్రహిత ఎస్ విబిసి చిత్రగానం ఫేమ్ కూచి ప్రతి గీతానికి అక్కటిక్కడే ఆ గీత మాధుర్యాన్ని తన చిత్రంలో గీసి చూపడం అనే అద్భుత ప్రక్రియ ఉంటుందని ఇందులో ఉక్కునగరానికి చెందిన గాయనీ గాయకులందరూ పాల్గొంటున్నారని తెలిపారు. కనులకు, వీనులకు, మనస్సుకు విందు కలిగించే ఇటువంటి సృజనాత్మక, కళాత్మక కార్యక్రమానికి అందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## మాటతప్పి, మడమతిప్పిన సిఎం జగన్

### నిత్యావసర ధరలతో రాష్ట్రానికి ఇదేమిఖర్మ- మాజీ ఎమ్మెల్యే గిడ్డి



కొయ్యూరు, డిసెంబర్9, ప్రభాతవార్త

మాటతప్పనంటూ, మడమతిప్పనంటూ ఎన్నికల్లో ప్రగల్భాలు పలికిన సిఎంజగన్, అటుపై ఇచ్చినహామీలను మర్చి నిత్యావసరసరుకుల ధరలు అమాంతంగా పెంచేసేరంటూ మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ధ్వజమెత్తారు. శనివారం మండలంలోని కొయ్యూరు, రాజేంద్రపాలెం, మర్రివాడపంచాయితీల్లో ఇదేమిఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించగా ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను బూత్‌కన్వీనర్లు, సేవామిత్రలు, స్థానిక నేతలు, కార్యకర్తలు గజమాలతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ–మద్యపాననిషేధం చేస్తానని చెప్పిన జగన్ అధికారంలోనికి వచ్చాక ఆ మాట మరిచారన్నారు. ఇద్దరు పిల్లలకు అమ్మఒడి ఇస్తాననిచెప్పి, ఒకరికే పరిమితంచేసారని దుయ్యబట్టారు. గిరిజనులకు 45సం.లకే పెన్షన్ ఇస్తానని చెప్పి మాటమార్చారన్నారు. నిత్యావసరసరుకుల ధరలు, విద్యుత్, పెట్రోలు,డీజిల్, బస్సు ఛార్జీలు అమాంతంగా పెంచి పేదోడి నడివిరిచారన్నారు. జగన్‌పాలనతో ఇదేమిఖర్మ రాష్ట్రానికి అంటూ ప్రజలు నిట్టూర్చుతున్నారన్నారు. జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. మరలా సిఎంగా చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాల్సి న ఆవశ్యకతను వివరించారు. అటుపై స్థానికులు ఆమెకు పలుసమస్యలను విన్నవించారు. కార్యక్రమంలో మండలపార్టీఅధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచలం, నేతలు కొర్రురామమూర్తి, ఉల్లివెంకటేశ్వర్లు, పుష్పలత, కురుజుశ్రీనుబాబు, పొటుకూరిసన్యాసిరావు, సాంబశివరావు, అల్లుబాలరాజు, కాకూరికుమారి, బోనంగిసత్యవతి, ఏలూరురత్నం, శ్యామలవరలక్ష్మి, గెర్రంగిరాజేశ్వరి, వై.వరహాలబాబు, పల్లాలఅబ్బాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'జెనిత్ ఎనర్జీసర్వీసెస్' నేతృత్వంలో పొగరాని పొయ్యిలపై మహిళలకు అవగాహన

కొయ్యూరు, డిసెంబర్9, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మండలపరిషత్‌కార్యాలయ ఆవరణలో 'జెనిత్ ఎనర్జీసర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా అందించనున్న పొగరానిపొయ్యిలగూర్చి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెనిత్ ఎనర్జీసర్వీసెస్ సంస్థ ప్రతినిధి కె.సింధురెడ్డి, బి.నరేంద్ర, మెకన్‌రెడ్డి పాల్గొని పొగరాని పొయ్యిల వాడకంవలన కలిగేప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనప్రాంతంలో మహిళలు ఎక్కువగా కట్టెలపొయ్యిల వాడకంవలన అనారోగ్యంపాలవుతున్నారన్నారు. ఈ అనర్థాలను నిర్మూలించడానికి ఈ పొగరాని పొయ్యిలను వాడుకలోనికి తేనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మేరీరోజ్, రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచలం, కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజుపాల్గొని, ఈ పొయ్యిలవాడకం వలన కలిగేప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తంచేసారు. కార్యక్రమాన్ని రాంకీఫౌండేషన్ డిప్యూటిహెడ్ కె.శ్రీకాంత్, పి.హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా లయసంస్థ ప్రతినిధి బుల్లయ్య, సుమారు 400మంది మహిళలు,రాంకీఫౌండేషన్ సిబ్బంది ఎస్.శ్రీనువాసరావు, సత్తిబాబు, రామారావు, జి.రవికుమార్ పాల్గొన్నారు.

## జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘ సమావేశంలో జెడ్పీటిసి 'వారా'

కొయ్యూరు, డిసెంబర్9, ప్రభాతవార్త

శనివారం విశాఖపట్నం జిల్లాపరిషత్‌లో జరిగిన జిల్లా ఆర్థిక,ప్రణాళికసంఘ సమావేశంలో కొయ్యూరుమండల జెడ్పీటీసీ, ఆర్థిక,ప్రణాళికసంఘ సభ్యుడు వారానూకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పలుధీర్ఘకాలిక సమస్యలను లేవనెత్తారు. మండలంలోని ధీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సి న పనులకు కావాల్సి న నిధులపై చర్చించారు. మండలంలోని ముఖ్యంగా3 రైతుల సాగునీరుసమస్యల పరిష్కారానికి చొరవచూపాలని, అలాగే పెండింగ్‌పనుల పూర్తికి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా జిల్లాపరిషత్ అధికారులను కోరారు.

## వాలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహణ

కొయ్యూరు, డిసెంబర్9, ప్రభాతవార్త

మండలంలోని వెలగలపాలెం, బాలారం పంచాయితీల్లో ఖాళీగా ఉన్న గ్రామవాలంటీర్ల పోస్టుల నియామకానికిగాను శనివారం మండలపరిషత్‌కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. వెలగలపాలెం పంచాయితీనుండి 8మంది ధరఖాస్తుచేసుకోగా ఇందులో ఇద్దరు గైర్హాజర్ అయ్యారు.

## పీఎం గతిశక్తి కింద ఏపీకి రూ. 202 కోట్లు

7వ పేజీ తరువాయి

తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, డిపార్టుమెంట్ల ద్వారానే కాకుండా ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ డిపార్ట మెంట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూపుల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు మంత్రి సోం ప్రకాష్ తెలిపారు.

### డేటా ప్రొటెక్షన్ బిల్లుపై సంప్రదింపులు...

ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు-2022 పేరుతో ఒక ముసాయిదా బిల్లును రూపొందించిందని, ప్రస్తుతం ఈముసాయిదా బిల్లు సంప్రదింపుల దశలో ఉందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించారు. రాజ్య సభలో శుక్రవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ డేటా ప్రొటెక్షన్ బిల్లులో వినియోగదారుల హక్కులు, విధులు, వారి వ్యక్తిగత సమాచార భద్రత, ఫిర్యాదు విధానం వంటి అంశాలను పొందుపరిచినట్టు మంత్రి తెలిపారు. గూగుల్ ద్వారా వినియోగదారుని లోకేషన్ అక్రమంగా ట్రాకింగ్ చేస్తున్న విషయం మీ దృష్టికి వచ్చిందా? దీనిని అరికట్టేందుకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు? అన్న ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ఇతర దేశాల్లో గూగుల్ ద్వారా వినియోగదారుల లోకేషన్ అక్రమంగా ట్రాకింగ్ చేస్తున్నట్టు మీడియా కథనాల ద్వారా తమ దృష్టికి వచ్చింది. అటువంటి సంఘటనలు మనదేశంలో జరిగినట్టు ఎటువంటి ఫిర్యాదులు తమ దృష్టికి రాలేదని మంత్రి చెప్పారు.

## 175 స్థానాలు గెలిచేలా కార్యాచరణ

విశాఖపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో 175 స్థానాలను గెలుచుకునేలా పార్టీ పరంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ విశాఖపట్నం ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో ఇసుకతోట పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. సమీక్ష అనంతరం తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అన్ని స్థానాలను కైవసం చేసుకునేలా రూపొందించిన కార్యచరణకు అనుగుణంగా కేడర్‌ను కార్యోన్ముఖం చేయడానికి జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం చేసిన, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడానికి సమాంతర కేడర్‌ను పటిష్ట పరుస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేసేలా తీసుకోవాల్సిందిగా చర్యల గురించి కార్యకర్తలు, వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులకు దిశానిర్థేశం చేస్తున్నామని సుబ్బారెడ్డి తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్త రమేష్‌బాబు పాల్గొన్నారు.

## బ్లడ్ డోనేషన్ డ్రైవ్ 2022

7వ పేజీ తరువాయి

సిబ్బందికి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం వలన ప్రజలు నుండి కూడా మంచి సహకారాలు కలిగి ఉంటారని, అలాగే ఏవరైతే ఈ డొంనైట్ చేస్తున్నరో వారందరూ ఈ సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు. అని తెలియజేస్తూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు భవిష్యత్తులో మరెన్నో ఇటువంటి కార్యక్రమాలు చేసి ప్రజలకు మరింత చేరువ అవ్వలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని కాయల వెంకటరెడ్డి తెలియజేయడం జరిగింది.

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు 'వైసీపీ' క్షమాపణ చెప్పాలి

విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఏపీ ఉమ్మడి రాష్ట్రం కాగలిగితే మొదటి స్వాగతించేది వైసీపీనే అని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర ముఖ్యనాయకులు మాట్లాడటం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలను అవమానించడమేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టంచేశారు. తెలంగాణ సెంటిమెంట్‌ను గౌరవిస్తామని, దానికి అనుగుణంగా పనిచేస్తామని వైసీపీ 2012 ప్లీనరీ తీర్మానం చేసి, ఇప్పుడు ఇరు రాష్ట్రాలు కలిసిపోతే స్వాగతిస్తామని చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం సీతంపేట సమీపంలో వున్న పబ్లిక్ లైబ్రరీలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పాలన చేతకాక ప్రజలను పక్కదారి పట్టించేలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులు ఇరు రాష్ట్రాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'పరిపాలన చేతకాక వైసీపీ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, మూడు రాజధానుల పేరు చెప్పి రాష్ట్రంలోని మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఆయన ముఖ్య సలహాదారు హోదాలో ప్రభుత్వ నిర్ణయంగా ఆ మాటలు చెప్పారు అనుకోవాలా? ఏ హోదాలో ఆ విషయం వెల్లడించారో తెలియాలన్నారు. ఉద్యోగులకు జీతాలు, వృద్ధులకు పెన్షన్లు ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. దీని నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నట్టు తెలుస్తోందన్నారు.

### మొదటి మూడు నెలల్లోనే ఆస్తులు ఇచ్చేశారు..

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి నిజంగా రాష్ట్రం మీద ప్రేమే వుంటే... ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లోనే మన రాష్ట్రం అధీనంలో వున్న ఉమ్మడి ఆస్తులను తెలంగాణ ప్రభుత్వానికి ఎందుకు బదలాయించారు? తెలంగాణ రాష్ట్రంలో వాళ్ళు కొత్తగా ఏర్పడిన జిల్లాకో కలెక్టరేట్ నిర్మించుకుంటుంటే.. ఇక్కడ ఎందుకు కట్టలేకపోతున్నారో? సమాధానం చెప్పాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఎంపీలతో రాజీనామా చేయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు ఆ పని ఎందుకు చేయలేకపోతున్నారు? ప్రజల మధ్య చిచ్చు పెట్టి వారి చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నారన్నారు. ఇటువంటి రాజకీయాలు చేయడానికేనా ప్రజలు 151 మంది ఎమ్మెల్యేలను గెలిపించింది? అని ప్రశ్నించారు.

## నగర కార్యాలయంలో ఈస్ట్ ప్రీమియం లీగ్ పోస్టర్ విడుదల

అల్లిపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ నగర కార్యాలయంలో విశాఖపట్నం ఈస్ట్ ప్రీమియం లీగ్ పోస్టర్ విడుదల చేసిన విశాఖపట్నం రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల , నగర మేయర్ గొలగాని హరివెంకటకుమార్, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సందర ్భంగా క్రీడాకారులందరూ కూడా ఈ అవకాశానిన సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గం కార్పొరేటర్లు , వార్డు వైకాపా ఇన్‌చార్జి , వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ , నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహణ

మాడుగుల, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపిఎస్ఎస్‌డిసి) ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో మాడుగుల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి ముఖ ్య అతిధులుగా పాల్గొని యువతి యుకులకు దిశానిర్దేశం చేశారు. జాబ్ మేళాకు నిరుద్యోగ యువత అధికసంఖ్యలో పాల్గొన్నారు. మాడుగుల నియోజకవర్గం నాలుగు మండలాల్లో కూడా ఈ జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. నిరుద్యోగంతో సతమమతమవుతున్న కుటుంబాలకి ఆసరాగా నిలవాలని శిక్షణ తరగతులు ఏర్పాటు. ఫీజు రియంబర్స్మెంట్‌తో ఉన్నత చదువులకు ప్రోత్సాహం అందిస్తున్నాము. ఉన్నత విద్యాపూర్తి చేసిన వారికి అనేక నైపుణ్య శిక్షణలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాల్ని కల్పన చేస్తున్నాము మన ప్రాంతానికి అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేసేదానికి ఎప్పుడు కూడా నేను మీకు అందుబాటులో ఉంటా అభివృద్ధితో పాటు సంక్షేమం చేయటానికి యువతకు అన్ని విధాలుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు నిత్యం అందుబాటులో ఉంటారు అని అన్నారు.

## 31వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

అల్లిపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో శుక్రవారం దయం 31వ వార్డులోని మరిడిమాంబ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నుంచి చాకలి పేటలో ఇంటింటికీ వెళ్ళి ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెసుకున్నారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఎప్పుడు ఏ ప్రభుత్వం మీద కూడా ఇంత తక్కువ కాలంలో ఇంత తీవ్ర మైన వ్యతిరేకత రావడం ఇదే మొదటిసారి అని ఈ ప్రభుత్వ మీద కూడా ఇంత తక్కువ కాలంలో ఇంత త్రీవ మైన వ్యతిరేకత రావడం ఇదే మొదటిసారి అని ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చేందించదని పేదలకు కరెంట్ చార్జీలు నిత్యవసర ధరలు పెంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఎప్పుడు లేని విధంగా చెత్త మీద పన్ను వసూలు చేస్తున్నారని తెలియజేశారు. ప్రజలను పట్టించుకోకుండా వారు దోచుకోవడమే సరిపోతుందని ఈ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్ వార్డు క్లసర్ ఇన్చార్జి వానపల్లి ఫణికుమారి, పల్లు నాగేష్ నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొహ్మద్ ఇలియాస్, రమా, వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో ఎదురెదురు కాల్పులు



ముంచంగిపుట్టు, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లోని ఒడిశాలోని కొంచమాల్ జిల్లా మటకువ రిజర్వ్ ఫారెస్ట్‌లో జరిగిన ఎదురెదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. తాడికోల గ్రామ సమీపాన కూంబింగ్ నిర్వహిస్తున్న బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరపడంతోపాటు, గ్రనేడ్లతో దాడి చేశారు. దీంతో బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పులో ఇద్దరు మహిళా మావోలు మృతి చెందగా, మరికొందరు తప్పించుకున్నారు. ఈ మేరకు ఐటీ అమితాబ్ ఠాకూర్ వివరాలు వెల్లడించారు. మృతుల్లో ఒకరిని ఏసీఎం ర్యాంక్ కమలగా గుర్తించామని, మరొకరి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. సంఘటన స్థలం నుంచి భారీ ఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.


## విశాఖ నుంచే మళ్లీ ఎంపీగా పోటీచేస్తా

7వ పేజీ తరువాయి

ఇచ్చే నిమిత్తం.. ఆ అంశాన్ని ప్రకటించేందుకు గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు లక్ష్మీనారాయణ బదులిచ్చారు. ఏ పార్టీ నుంచి ఎంపీగా పోటీచేస్తున్నదీ నిర్ణయం తీసుకోలేదని స్పష్టంచేస్తూనే... స్వతంత్రంగా పోటీచేసే అకాశం ఉందని కూడా వివరించారు. గత ఎన్నికల్లో తన అజెండా ఏంటనేది బాండ్ పేపర్ ద్వారా తెలియజేశానని, తాను చెప్పింది చేయకపోతే క్రిమినల్ కేసులు పెట్టుకోవచ్చన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలూ కలిసి పోతాయని చాలా మంది అంటున్నారని, ఆ విధంగా చేస్తే బావుంటుందన్నారు. అన్ని పార్టీలు కలిసి కూర్చొని మాట్లాడితే సమస్యలే ఉండబోవని ఆయన స్పష్టంచేశారు.

## బాలికల ఉన్నత చదువులతోనే సమాజం అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




పాడేరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త

బాలికల ఉన్నత చదువులతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సమాజంలో ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేయాలన్నారు. మహిళలపై హింసలు నిర్మూలనపై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గురుకుల కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా మహిళా చట్టాలు, హక్కులు, మహిళలపై హింస నిర్మూలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదనపు ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా హింసకు పాల్పడినా ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తసుకుంటామన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు ఉమ మాట్లాడుతూ కుటుంబంలో ఆడపిల్లను ఆర్థిక భారంగా భావించకూడదన్నారు. ఈ సమావేశంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు సూర్యలక్ష్మి, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పద్మకుమారి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు సరస్వతి, సిడిపిఓలు పాల్గొన్నారు.

## పంచాయితీ సమస్యలపై జిల్లా కలెక్టర్ సానుకూల స్పందన

### దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు, డిసెంబర్9,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌ను ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ సమస్యలపై దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కలిసి పంచాయితీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో గల సమస్యలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని నిధుల సమస్యలు ఉన్న మాట వాస్తవమే కాని సమస్యలు పరిష్కరించడానికి కలెక్టర్ సిద్దంగా ఉన్నారన్నారు. మాలిపుట్టు వంతెనను నిర్మాణం చేపట్టాలని వంతెన లేక అత్యవసర పరిస్థితుల్లో చుట్టూ తిరిగి రావడానికి ప్రజల ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని అదే విధంగా ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని మాలీలు పండించిన పంటలతో పచ్చలు తయారు చేసి ఆర్దికంగా మెరుగు పడటానికి అవకాశం ఉంటుందని గిరిజన ప్రాంతంలో దొరికే జిలుగుకల్లుతో బెల్లం తయారు చేసే యూనిట్ ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతాల్లో వెనకబడిన గిరిజనులకు ఆర్దికంగా మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అదే విధంగా గిరిజన మత్స్యకారులను లైసెన్సులు ఇవ్వాలని, ఉచితంగా వలలు బోట్లు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే మాలిపుట్టు బ్రిడ్జి నిర్మాణానికి అయ్యే ఎస్టిమేట్ తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని సర్పంచ్ స్వామి తెలిపారు. అలాగే గిరిజన మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని కోరగా కలెక్టర్ స్పందించి మత్స్యశాఖ అధికారులను కూడా దానికి సంబంధించిన వివరాలతో రావాలని సర్పంచ్ ఉండగానే సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు.

## ప్రారంభమైన గోవాడ షుగర్స్ గానుగట

### ఈ ఏడాది రైతులకు 15రోజులకోసారి పేమెంట్ -3.5లక్షల క్రషింగ్ లక్ష్యం : ఎండీ సన్యాసి నాయుడు



చోడవరం డిసెంబర్ 9 ప్రభాతవార్త

గోవాడ షుగర్స్‌లో 2022-23 సంవత్సరానికి గానుగాట ముహూర్తం శుక్రవారం ఉదయం 8.22 గం.కు ఎండీ సన్యాసి నాయుడు కేన్ క్యారేజ్‌లో చెరకు కట్టలు వేసి ప్రారంభించారు. అంతకు ముందు కెన్ క్యారేజ్ వద్ద సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి అనంతరం కేన్ క్యారేజీలో చెరుకు గడలను నిర్ణీత సమయంలో వేసి గానుగాటను ప్రారంభించారు. అనంతరం ఎండి మాట్లాడుతూ ఈ ఏడాది నుండి గతంలో వలె రైతులకు ప్రతి 15 రోజులకు ఒకసారి పేమెంట్ల ను వారి ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. అలాగే చెరకు టన్ను ఒక్కంటికీ 2వేల 821 రూపాయి 25పైసలు చెల్లిస్తామని ఆయన చెప్పారు. 85 కోట్లతో విత్తనాలు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని దీనికి కావలసిన చర్యలు ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సహకారంతో తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది 6963 ఎకరాలలో చెరుకు ఉడుకు తోటలు ఉన్నాయని అలాగే 13603 ఎకరాలలో కార్షి సాగు చేస్తున్నారని అన్నారు. 3.5 లక్షలు తను లక్ష్యం తో ప్రారంభించామని లక్ష్యానికి చేరుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు వ్యవసాయ సిబ్బంది చేస్తున్నారని, గత ఏడాది కంటే ఈ ఏడాది పదిహేను రోజులు ముందుగా క్రసింగ్ ప్రారంభిం చమని దీనివల్ల చెరుకు రసం నాణ్యత పెరుగుతుందని రికవరీ శాతం పెరిగేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈ ప్రసాద్, ఏఓ రమణ మూర్తి, ముఖ్య వ్యవసాయ అధికారి రామం, వ్యవసాయ అధికారులు నాగేశ్వరరావు, మధు, యూనియన్ నాయకులు కెవివి భాస్కరరావు, వై.నారాయణరావు, జగన్నాథరావు పాల్గొన్నారు.

## తహశీల్దార్ మృతికి సంతాపం

పాడేరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త

పెదబయలు తహశీల్దార్ శ్రీనివాసరావు మృతికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. పెదబయలు తహశీల్దార్ ఓ.శ్రీనివాసరావు గురువారం మృతి చెందిన విషయం విధితమే. జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ శివ శ్రీనివాసు, ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధి తదితరులు గురువారం సాయంత్రం జిల్లా కేంద్ర ఆసుపత్రికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ముందుగా మృతుడు శ్రీనివాసరావు ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జె శివ శ్రీనివాసు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ, డిఆర్ఓ బి దయానిధి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం నాణ్యత నిర్ధారించేది ఆర్‌బికెలు మాత్రమే : జేసి శివ శ్రీనివాసు

పాడేరు, డిసెంబర్9, ప్రభాతవార్త

ధాన్యం నాణ్యత నిర్ధారించేది రైతు భరోసా కేంద్రాలకు మాత్రమే ఉందని సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు స్పష్టం చేశారు. ఇందులో మిల్లర్లకు, మధ్యవర్తుల ప్రమేయం లేదని తెలిపారు. ఒకసారి ఎఫ్‌టిఓ రైతుకు అందచేసిన తరువాత రైతు మిల్లుకు వెళ్ళాల్సిన అవసరంలేదని, కొనుగోలు భాధ్యత ఆర్‌బికేలు తీసుకుంటాయని తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలో 43 ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటికే 404 మెట్రిక్ టన్నుల ధాన్యం ఆర్‌బికేల ద్వారా కొనుగోలు చేయటం జరిగిందని జేసి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు తగ్గకుండా, తేమ 17 శాతం మించకుండా ఆరబెట్టుకుంటే మంచిదని రైతులకు సూచించారు. రైతు భరోషా కేంద్రం సిబ్బంది రైతు వద్దకే వచ్చి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తారని చెప్పారు. ఒక వేల రైతు గోనె సంచులు తెచ్చుకుంటే 40 కిలోల గోనె సంచికి రూ.3.39లు చొప్పున చెల్లించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా హమాలీలకు క్వింటాకు రూ. 25లు చొప్పున చెల్లించటం జరుగుతందన్నారు.

### వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండండి

తుఫాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు తమ పంటను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని జేసి సూచించారు. ఇప్పటి వరకు పంట కోత కోయని వారు వరి పంట కోతను వర్ష ప్రభావం తగ్గేవరకు వాయిదా వేసుకోవటం మంచిదని సూచించారు. అదేవిధంగా ఇప్పటికే పంట కోసిన వారు వరి పనలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, లేదా కుప్పలుగా పెట్టి తడవకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జేసి సూచించారు. గింజలు మొలకేత్తకుండా ఐదు శాతం ఉప్పు నీటిని పిచికారి చేయాలన్నారు. భారీ వర్ష సూచన ఉన్నందున రైతులు తమ పంట పొలాలలో నీరు నిల్వ లేకుండా బయటకుపోయే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని జేసి కోరారు.

## కుటుంబ తగాదాలతో పెద్దేరులో దూకిన యువకుడు .. ముమ్మరంగా గాలింపు

మాడుగుల, డిసెంబర్ 9 ప్రభాతవార్త

కుటుంబ తగాదాలు మూలంగా ఒక వ్యక్తి పెద్దేరులో దూకిన సంఘటన శుక్రవారం మాడుగుల మండలంలో చోటుచేసుకుంది. ఈ మేరకు ఎస్ఐ దామోదర్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం మాడుగుల మండలం కింతలి గ్రామానికి చెందిన దామరౌతు శ్రావణ్ కుమార్ (27) శుక్రవారం ఉదయం మాడుగుల మండలం పెద్దేరు జలాశయంలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్టు చెప్పారు. అయితే అంతకుముందు మోటార్ సైకిల్ పై జలాశయం వద్దకు వచ్చిన అతడు మోటార్ సైకిల్, సెల్ ఫోను వదిలిపెట్టి జలాశయంలో దూకినట్టు సమాచారం అందడంతో అక్కడికి చేరుకున్నారు. స్థానికులతో పాటు అగ్నిమాపక సిబ్బంది కూడా ఉదయం నుంచి ముమ్మర గాలింపు జరుపుతున్నారు. శనివారం ప్రత్యేక దళాలను రంగంలోకి దించుతామని ఎస్సై దామోదర్ రావు చెప్పారు. వ్యవసాయదారుడైన శ్రవణ్ కుమార్ కుటుంబ తగాదాలకు గల కారణాలు తెలియ రావలసిందని చెప్పారు. దీనిపై పూర్తి వివరాలు వెల్లడి కావలసి ఉంది.

## దుడ్డుపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

చోడవరం డిసెంబరు 9 ప్రభాతవార్త

ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చోడవరం మండలం దుడ్డిపాలెంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొని గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిస్తూ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సంక్షేమ ఫలాలు అందుకోవడానికి అర్హులు ఎవరు ఉంటే వారికి అందజేస్తామని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## చోడవరంలో చోరీ

చోడవరం డిసెంబర్ 9 ప్రభాతవార్త

చోడవరం నుండి గోవాడకు వెళ్తున్న దారిలో బల్క్ మిల్క్ సెంటర్ దగ్గర శుక్రవారం ఒక చోరీ జరిగింది. ఈ చోరిలో ఒక ల్యాప్‌టాప్ ఇయర్ బర్డ్స్, రూ.10వేల క్యాష్ గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని దీనిపై దర్యాప్తు జరుపుతున్నామనీ పోలీసులు తెలిపారు. అలాగే వెంకన్న పాలెం వద్ద పేకాడుతున్న వారి నుంచి 4050 రూపాయలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు.

## నిఘా పెంచాల్సిన అవసరం ఉంది

యలమంచిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

రోజురోజుకు పెరుగుతున్న చోరీలతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పట్టణంలో ఈ మధ్య కాలంలో తరచూ చోరీలు జరుగుతున్న సంఘటనలు వలన పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. చోరీలు జరగకుండా పట్టణాన్ని అప్రమత్తంగా ఉంచాల్సిన అవసరం చాలా ఉంది. పోలీస్‌శాఖ వారు పట్టణంలో రాత్రి సమయంలో నిఘా ఏర్పాటు చేయాలని ఈ మధ్య కాలంలో తరుచుగా చోరీలు జరుగుతున్నప్పటికి ఒకట్రెండు కేసులు నమోదవుతున్నాయే తప్ప మిగతా చోరీలు జరిగిన సంఘటనలు బయటకు రావడం లేదు. చలికాలమే ఈ పరిస్థితి ఉంటే వేసవికాలంలో దొంగల బెడద పెరుగుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రాత్రి సమయాల్లో పట్టణంలో పోలీసులు నిఘా పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
శనివారం, 10 డిసెంబర్ 2022

### వర్ష సూచన నేపథ్యంలో
## వరి కోతలు వాయిదా వేసుకోవాలి



**పాచిపెంట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** వాతావరణంలో మార్పు కారణంగా వరి సాగు చేసిన రైతులందరూ వరి కోతలు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన పాచిపెంట వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి సభ్యులతో మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న రైతులందరినీ తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో వరి కోతలకు వాయిదా వేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించాలని వారిని కోరారు. సభ్యులందరూ రైతులకు ధాన్యము కొనుగోళ్ల మీద అవగాహన కల్పించాలని రైతులెవరు నష్టపోకుండా చూసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. వరి నూర్పులు పూర్తయిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో తెలియజేస్తే సాంకేతిక సహాయకులు రైతులు వారి, వరి కళ్లాల వద్దకే వచ్చి నమూనాలను సేకరిస్తారని తేమ 17శాతం మించకుండా చెత్తాచెదారం ఒక శాతం మట్టి పెల్లలు ఒక్క శాతం కు మాత్రమే అనుమతి ఉందని మద్దతు ధర క్వింటాలకు కామన్ రకానికి 2040 రూపాయలు గ్రేడ్ ఏ రకానికి 2060 రూపాయలు గా నిర్ణయించడం అయిందని బస్తాలు స్వంతంగా సమకూర్చుకున్న రైతులకు బస్తాకు మూడు రూపాయల 39 పైసలు అలాగే సొంతంగా రవాణా సమకూర్చుకున్న రైతులకు దూరాన్ని బట్టి రవాణా చార్జీలు రైతు ఖాతాలకు జమ చేయబడతాయని ఈ విషయాన్ని ప్రతిరోజు ఉదయం గ్రామంలో రైతులకు తెలియజేస్తూ ఉండాలని కోరారు. పీఎం కిసాన్ బయోమెట్రిక్ వేసుకోలేని గిరిజన రైతుల జాబితాలు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో ఉన్నాయని ఆయా గిరిజన రైతులకు తెలియజేసి బయోమెట్రిక్ వేసుకునేటట్టు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హైమ మరియు సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో 'రాణి'స్తున్నారు

**– ఐసీడీఎస్ సిడిపిఓ బి.సత్యవతి**



**సాలూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మహిళలను గౌరవించే సమాజం ఉన్నతంగా నిలబడు తుందని ఇప్పుడు మహిళలు అన్ని రంగాలలో దూసుకు పోతున్నారని సాలూరు అర్బన్ సిడిపిఓ సత్యవతి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం పనివేళల్లో మహి ళలపై వేధింపుల నివారణ, నిషేదం, సంస్కరణ పై సిడి పిఓ ఆధ్వర్యంలో స్థానిక 16, 17, 18, 19 వార్డులలో అంగన్వాడి కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సం దర్భంగా సత్యవతి మాట్లాడుతు ఆడవారు, మగవారు సమానమన్న భావన అందరిలోని రావాలని అలా వచ్చి న రోజు మహిళలలు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహి స్తారన్నారు. లింగ వివక్షకు సంబంధించి సమాజంలో మార్పు రావాలని, దీనిపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఈ ర్యాలీలో వార్డు కౌన్సిలర్ గుల్లిపల్లి నాగేశ్వరరావు, సూప ర్వైజర్ తిరుపతమ్మ, 3 సెక్టార్ అంగన్వాడి కార్య కర్తలు జె.సత్యవతి పి.సత్య సూర్యకళ, జి.అమ్మాజీ, సి.హెచ్. రవణమ్మ, బి.దేవిక, కె.రేణుక తదితరులు పాల్గొన్నారు.

## తానా ఆధ్వర్యంలో రైతు చైతన్య స్రవంతి



**శృంగవరపుకోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** తానా ఆధ్వర్యంలో రైతు చైతన్య స్రవంతి కార్యక్రమం నిర్వహించనున్నా మని తానా సభ్యులు గొంప క్రిష్ణ తెలిపారు. శుక్రవారం ఎస్ కోటలోని మయూర ఇన్ ఫంక్షన్ హాల్లో గొంపక్రిష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల13వ తేదీన ఎస్ కోటలోని ఆకుల డిపోవద్ద తానా ఆధ్వర్యంలో రైతు చైతన్య స్రవంతి కార్యక్రమం నిర్వహించనున్నామని ఈకార్యక్రమంలో ఎస్ కోట నియోజకవర్గంలో సుమారు3000మంది రైతులకు వ్యవసాయ సేఫ్టీ కిట్ లను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 300మంది రైతులకు పవర్ స్ప్రేయర్స్ లను అందజేస్తామన్నారు. సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. రైతులకు తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి రైతులందరు పాల్గొనాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, టిడిపి నియోజకవర్గ నాయకులు ఆర్.చంద్ర శేఖర్, రామస్వామి కొత్తవలస మాజీ గొలిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

### గ్రీన్ అంబాసిడర్లను పంచాయతీలకు అప్పగించే
## ఆలోచన విరమించుకోవాలి : సిఐటియు




**గరుగుబిల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రీన్ అంబాసిడర్ల తో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అద్యక్షుడు బి.వి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పారిశుధ్య నిర్వహణ చేస్తున్నదని అందులో పనిచేస్తున్న కార్మికుల పట్ల మాత్రం నిర్లక్ష్యం చూపిస్తున్నదని విమర్శించారు. ప్రతి నెల సక్రమంగా జీతాలు చెల్లించాల్సి న ప్రభుత్వం 12 నెలలుగా జీతాలు చెల్లించటం లేదని విమర్శించారు. పంచాయతీలకు గ్రీన్ అంబాసిడర్లను అప్పజెప్పి పంచాయతీల ద్వారా జీతాలు చెల్లించే ఆలోచన చేయడం దుర్మార్గమని వెంటనే ఆ ఆలోచన విరమించు కోవాలని డిమాండ్ చేశారు. గ్రీన్ అంబాసిడర్లకు బకాయివున్న జీతాలు పూర్తిగా చెల్లించాలని, గ్లౌజులు, బూట్లు యూనిఫాం సరఫరా చేయాలని, పాడైన వాహనాలను మరమ్మతు చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ పైడితల్లి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎవరికి అయితే పంచాయతీల ద్వారా తక్షణం చెల్లించవలసిన జీతాలు చెల్లించాలో వారికి తక్షణమే జీతం చెల్లించేలా చర్యలు చేపడతానని గ్లౌజులు, బూట్లు తక్షణమే ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గోపాల్,సామంతల అప్పారావు, పి వెంకట్ నాయుడు, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి



**కొమరాడ, డిసెంబర్ 09 (ప్రభాత వార్త) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లలో ఖాతాలు తెరవాలని, పార్వతీపురం బ్రాంచ్ మేనే జర్ కృష్ణ సాగర్ తెలిపారు. శుక్రవారం కొమరాడ మండలం, కుమ్మరగుంట గ్రామంలో జన జాతీయ గౌరవ దివాస్, కార్యక్రమాలలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతాలు తెరవాలని సూచించారు. దీని మూలంగా ప్రభుత్వ పథకాలు అమలు అయితే, స్కీముల ద్వారా నగదును, సబ్సిడీలను పొందవచ్చని తెలిపారు. ప్రధానంగా కేంద్రం ప్రవేశపెట్టిన జన్ధన్ అకౌంట్లను తెరవాలన్నారు .అటల్ పెన్షన్ యోజన స్కీమును, ముద్ర యోజన స్కీమును, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఇందులో భాగంగా, నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 వరకు, జన జాతీయ గౌరవ దివాస్, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మీకు ఏ అవసరమైన బ్యాంకులకు వచ్చి సంప్రదిస్తే, పూర్తి సమాచారం ఉంటుందని తెలిపారు .ఈ సందర్భంగా బ్యాంక్ అకౌంట్ తెరవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జగదీష్, సర్పంచ్ లక్ష్మణరావు, బ్యాంకు మిత్ర కామేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఘోషాసుపత్రి రోడ్డు పనులు ప్రారంభం

**– "వార్త"కు స్పందన**



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** నగరంలోని ఘోషాసుపత్రి రోడ్డు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. వర్క్ ఆర్డర్ ఇచ్చినా రోడ్డు పనులు ప్రారంభం కాకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. రోడ్డు అధ్వాన్నంగా ఉండటం వల్ల ఘోషాసుపత్రికి వెళ్ళే గర్భిణీలు, బాలింతలు అనేక అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో ఈ నెల 3వ తేదీన "ఘోషాసుపత్రి రోడ్డుకు పురిటి నొప్పులు" అనే శీర్షికతో వార్తలో వచ్చిన 'వార్తపై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు స్పందించారు. దీంతో రోడ్డు పనులు ప్రారంభం కావడంతో చుట్టుపక్కల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులను నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు.

## గర్భిణీల ఆరోగ్య తనిఖీలను పర్యవేక్షించిన డిఐఓ



**పార్వతీపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ప్రతి నెలా గర్భిణీల ఆరోగ్య తనిఖీల కోసం నిర్వహించే ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం సంద ర్భంగా జగన్నాధపురం, పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి.జగన్మోహనరావు సందర్శించారు. గర్భిణీలకు వైద్యాధికారి డాక్టర్. ఎస్.పద్మశ్రీ చేపట్టిన ఆరోగ్య తనిఖీలను పర్యవేక్షణ చేశారు. మాతా శిశు సంరక్షణ కార్డులను పరిశీలించారు. ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లోను, ఆన్లైన్లో నమోదు చేయాలని, హైరిస్క్ గర్భిణీలను ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని , గర్భిణి లకు అందించే ప్రభుత్వ పథకాలైన పిఎమ్ఎమ్వివై, జెఎస్వై, ఆరోగ్యశ్రీ ఎప్పటికప్పుడు వారికి చేరేలా అవసరమైన వివరాలను వెంటనే నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ల్యాబ్లో గర్భిణీలకు నిర్వహించిన రక్త పరీక్షలను పరిశీలించారు. తదుపరి అందరినీ సమావేశపరచి గర్భిణీలు నమోదు ప్రక్రియ జరిగినప్పటి నుండి ప్రసవం అయ్యేవరకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి వివరించారు. ముఖ్యంగా రక్తహీనత ను నివారించే ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలో అందజేసే పౌష్టికాహారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, అదేవిధంగా ఆహారంలో ప్రతీ రోజూ ఆకుకూరలు వుండేలా చూసు కోవాలని, ఎటువంటి మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురి కారాదని, సాధారణ ప్రసవాలు ఆవశ్యకత మొదలగు అంశాలపై డిఐఓ జగన్మోహన్ వివరించి అవగాహన కల్పించారు. తదుపరి క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది నిర్వహించిన డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించి స్థానికులకు సీజనల్ వ్యాధులపై, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్ప,జయగౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** నెలవారీ తనిఖీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు భోజన సదుపాయం కల్పించడం గొప్ప విషయమని జామి పిహెచ్సి వైద్యాధి కారిణి డాక్టర్ ఎస్.బాగ్యరేఖ తెలిపారు. జామి పిహెచ్సిలో శుక్రవారం గర్భిణీలకు నెలవారీ తనిఖీలను ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా జామికి చెందిన రొబ్బి గౌరీశంకర్ ప్రసాద్, సుజాత దంపతులు గర్భిణీలకు, వారి సహాయకులకు, ఆసుపత్రి సిబ్బందికి, ఆశావర్కర్లకు భోజన వసతిని కల్పించారు. సుమారు 150 మందికి పైగా భోజనాలు అందించారు. ఈ ఏర్పాట్లను పర్యవేక్షణ చేసిన సామాజిక సేవకుడు నార్ల మహంతి నారాయణరావును ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘ మండలాధ్యక్షుడు విన్నకోటి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**– ఏపీ రైతు కూలీ సంఘం డిమాండ్**



**మక్కువ, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన మక్కువ తాసిల్దార్ కార్యాలయంల ఆవరణలో ఏపీరైతు కూలీ సంఘం ర్యాలీ నిర్వహించారు . అనంతరం తహశీల్దార్ కార్యలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి డి.వర్మ మాట్లాడుతూ.. దళారీ వ్యవస్థ రైతులను దోచుకుంటుంటే ప్రభుత్వం చోధ్యం చూస్తోందని విమర్శించారు. గిట్టుబాటు మద్దతు ధర రూ.2040 ఉండగా ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడంతో ధాన్యం రైతులు దళారిల దోపిడీ గురవుతున్నారన్నారు. 1600, 1500కు గత్యంతరం లేక ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తుందని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే రైతు వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని ఎస్ పెద్దవలస పంచాయతీ పరిధిలోని గండి కొండ తదితర ప్రాంతాల్లో బంజర భూములు సాగు చేస్తున్న సుమారు నాలుగు గ్రామాల్లోని 90 గిరిజన కుటుంబాలకు సాగుపట్టాలందు ఇవ్వాలని సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం తాహశీల్దార్ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు యు.ముత్యాలు, అసిరి శ్రీను నాయుడు, రైతులు, గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ముందస్తు ప్రణాళిక ముఖ్యం : ఎంపిపి



**బొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి ముందుస్తు ప్రణాళికలు ముఖ్యమని ఎంపిపి చల్ల చల్లంనాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గ్రామాభి వృద్ధి, ప్రణాళికలు అనే అంశంపై జరిగిన అవగాహన ముగింపు సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రణాళికలు ఎంతో ఉపయోగపడతాయని గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాభివృద్ధి ప్రణాళికలకు తయారు చేయాలని ఎంపిపి చలంచలంనాయుడు కోరారు. జడ్పీటీసీ సభ్యుడు రాపాకసూర్యప్రకాశరావు మాట్లాడుతూ ముందుగా గ్రామాలలో సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో సమస్యను ప్రణాళికలో పొందుపరచాలని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎ.వేదవతి, ఇఒపిఆర్డి సుగుణకరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం

**కురుపాం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** కురుపాం మండలం నీలకంఠపురం గ్రామపంచాయతీ పరిధిలో కొత్త గూడా నుండి నాయుడు గూడకు నూతన రోడ్డు పనులు ప్రాంభించారు. శుక్రవారం ఏఎంసి చైర్మన్ వెంకటరావు రోడ్డు పనులు ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ మండలాధ్యక్షుడు బిడిక అన్నజీరావు, సర్పంచు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ వెంకటరావు మాట్లాడుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి,కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి నిధులతో గ్రవల్, మెటల్ రోడ్డు మంజూరు చేసారని తెలిపారు, గ్రామస్తులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలను సీఎం జగన్ నట్టేట ముంచారు : బుద్ధా వెంకన్న



**విజయనగరం (ప్రభాత వార్త) :** టిడిపి నిర్వహిస్తున్న 'ఈ రాష్ట్రానికి ఇదేం ఖర్మ' అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విజయనగరం పట్టణంలోని 46వ డివిజన్లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోనల్ ఇన్ఛార్జి బుద్ధావెంకన్న విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్ జంక్షన్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వెంకన్నకు ప్రజలు, మహిళలు కలిసి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బుద్ధ వెంకన్న చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 46వ డివిజన్లో పర్యటించి పేద ప్రజలతో, తాపీ మేస్త్రీలతో మాట్లాడారు. ఈ రాష్ట్రానికి శనిపట్టిందని, ఆ శని పోయేంత వరకు ప్రజలు కష్టాలు పడవలసిందేనన్నారు. రాష్ట్రంలో పులకేశి పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. నాడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ.200 ఫంక్షన్ రూ.2,000 చేస్తే ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం రూపాయి రేటు ఉన్న వస్తువుని పది రెట్లు పెంచి సిమెంట్, ఇసుక, ఐరన్ వంటి వాటిని అమ్ముకుంటుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, మండల అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, నగర పార్టీ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, కనకల మురళీమోహన్, బంగారాజు, కొండ్రు శ్రీను, తెలుగుదేశం పార్టీ యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా మెరుగుపడింది!

**– 'వార్త'కు స్పందన**



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** నగరంలోని కంటోన్మెంట్ వాటర్ ట్యాంకు పరిధిలో మంచినీటి సరఫరా మెరుగుపడింది. ఈ వాటర్ట్యాంకు పరిధిలో ఉన్న వార్డుల్లో బురదనీరు,రంగుమారిన నీరు సరఫరా జరిగిన విషయం పాఠకులకు విదితమే. ముషిడిపల్లి వాటర్వర్క్స్ నుంచి వచ్చే ప్రధాన పైపులైన్లు లీకు కావడంతో రంగుమారిన నీరు సరఫరా జరిగింది. దీంతో తాగునీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ మేరకు 'రక్షితమంచినీరు ప్రజలకు దూరం' అనే శీర్షికతో వార్తలో వచ్చిన వార్తపై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు స్పందించారు. లీకులను అరికట్టడంతో మంచినీటి సరఫరా మెరుగుపడింది.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి



**గంట్యాడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఎంపిపి హైమావతి అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడ ఎంపీడీవో కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు తెలిపిన విధంగా రైతులు రాళ్లు, బెడ్డలు, తేమశాతం 17 మించకుండా రైతులు జాగ్రత్తగా ధాన్యం ను రైతు భరోసా కేంద్రాలకు తరలించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రంది రాము నాయుడు, ఏవో శ్యాం కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరకవలసలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ



**వేపాడ డిసెంబర్ 9 ప్రభాతవార్త:** వేపాడమండలంలోని కరకవలస గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామంలోని ప్రధాన రహదారిలో ఇరుపక్కలా ఇళ్లు నిర్మాణంలో రోడ్డును ఆక్రమించడంతో డ్రైనేజీ వ్యవస్థను రూపొందించే అవకాశం లేకుండా పోయిందని గ్రామస్తులు కొంతమంది తెలిపారు. అయిన ప్పటికీ ప్రభుత్వాలు పాలకులు మారుతున్నప్పటికి ఈ గ్రామంలోని ప్రధాన రహదారిలో డ్రైనేజీ వ్యవస్థను రూపొందించేందుకు ఎవరూ ముందడుగు వేసిన దాఖలాలు లేవు. దాంతో ఈ ప్రధాన రహదారిలో 365రోజులూ మురికి నీరు దర్శనమిస్తూ రాకపోకలకు ఆటంకం కలిగిస్తుంది. సాధారణంగా వర్షాకాలంలో మాత్రమే రోడ్లపై నీరు నిల్వ ఉంటుంది. కానీ ఈ గ్రామంలో మాత్రం ఏడాదంతా మురికి నీరు నిల్వ ఉంటుంది. కనీసం ఈ రోడ్డుపై పేరుకుపోయిన పూడికను కూడా తొలగించిన నాథుడు లేదంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూడికను తొలగించడంతో పాటు ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను రూపొందించేందుకు కృషి చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001.
ఫోన్: 0891-2537792/82, 9494775577, 8074858053. ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు ఋణగ్రహీత(లు): (1) మెస్సర్స్ ఇన్ఫినిటీ ఓర్స్, ప్రొప్రయిటర్: శ్రీ. ఉత్కర్ష్ షెలార్ సురేష్, తండ్రి: సురేష్ బాలకృష్ణ షెలార్, ఫ్లాట్ నెం.201, వినాయగర్ గ్రాండ్ అపార్ట్మెంట్స్, నౌరోజీ రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం. (2) ఇంపెల్ జోన్ రిసోర్సెస్, ప్రొప్రయిటర్: శ్రీ. ఉత్కర్ష్ షెలార్ సురేష్, తండ్రి: సురేష్ బాలకృష్ణ షెలార్, ఫ్లాట్ నెం.201, వినాయగర్ గ్రాండ్ అపార్ట్మెంట్స్, నౌరోజీ రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం మరియు హామీదారు(లు)/తనఖాదారు(లు): శ్రీమతి. నీలాంబరి ఉత్కర్ష్ షెలార్, భర్త: ఉత్కర్ష్ సెలార్ సురేష్, ఫ్లాట్ నెం.201, వినాయగర్ గ్రాండ్ అపార్ట్మెంట్స్, నౌరోజీ రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తేది.31.10.2022 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ.4,11,97,850.99/- (అక్షరాల నాలుగు కోట్ల పదకొండు లక్షల తొంభై ఏడు వేల ఎనిమిది వందల యాభై రూపాయలు మరియు తొంభై తొమ్మిది పైసలు) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిలో తేది. 28.12.2022 న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియచేస్తూ నోటీసు జారీచేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

| స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.4603/16 తేది: 16.09.2016 కలిగిన ఆస్తి: విజయనగరం జిల్లా, విజయనగరం మండలం, సారిక గ్రామం మరియు పంచాయతీ, గుండాలపేట, పైడి తల్లి అమ్మవారి గుడి దగ్గర, సర్వే నెం. 177/1 పార్ట్ నందు ఉత్కర్ష్ షెలార్ సురేష్ పేరున గల 5324 చ॥గ॥ లేదా 4451.55 చ॥మీ॥ విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ.1,57,00,000/- (అక్షరాల ఒక కోటి యాభై ఏడు లక్షల రూపాయలు మాత్రమే). ధరావత్తు : రూ.15,70,000/- (అక్షరాల పదిహేను లక్షల డబ్బై వేల రూపాయలు మాత్రమే). బిడ్ పెంపుదల : రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు). |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్లైన్ ఇ-వేలం వెబ్పోర్టల్ / వెబ్సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 06.12.2022
స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

## జేపీఎల్‌లో క్రీడాకారులంతా పాల్గొని విజయవంతం చేయాలి



విజయనగరం (ప్రభాత వార్త) : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకల్లో భాగంగా నగరంలో క్రికెట్ క్రీడాకారుల కోసం జగనన్న ప్రీమియర్ లీగ్(జేపీఎల్)ను నిర్వహించనున్నట్లు వైసీపి సీనియర్ నాయకులు అవనాపు విక్రమ్, డీసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతులు తెలిపారు. ఈమేరకు జేపీఎల్ టీషర్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 డివిజన్లు, 50 టీంలతో నిర్వహించనున్న ఈ జేపీఎల్‌లో ఉత్సాహవంతులైన క్రీడాకారులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. పోటీలు ఈ నెల 11 నుండి 20వ తేదీ వరకు స్థానిక అయోధ్యా మైదానంలో (ఎం.ఆర్.స్టేడియం) నిర్వహించనున్నట్లు చెప్పారు. 20వ తేదీన ఫైనల్స్‌తో పాటు ముగింపు వేడుకలను నిర్వహించనున్నట్లు వివరించారు. ఫైనల్స్‌లో గెలుపొందిన జట్టు జేపీఎల్ ట్రోఫీతో పాటు, 50 వేల రూపాయల క్యాష్ ప్రైజ్‌ను సొంతం చేసుకోవచ్చని, 2వ స్థానంలో నిలిచిన జట్టు 25 వేల రూపాయల క్యాష్ ప్రైజ్‌ను గెలుపొందవచ్చన్నారు. అదేవిధంగా టోర్నీలో పాల్గొనే అన్ని జట్లకు ఉచిత ప్రవేశంతో పాటు, టీ షర్టులను అందించనున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కాళ్ల గౌరీ శంకర్, డిసిఎంఎస్ డైరక్టర్స్, వైసీపీ నాయకులు, లీగ్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీ నుండి రామాయణం శిక్షణా తరగతులు



విజయనగరం (ప్రభాత వార్త) : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం ప్రాంగణంలో ఈ నెల 10వ తేదీ నుంచి మూడు రోజులపాటు 'తవాస్మి:జీవన వేదంరామాయణం' శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తవాస్మి రూపకర్తలు, ఐఐటి ప్రొఫెసర్లు, ఆర్.శ్రీరామచక్రధర్, ఎ.శారదా దీప్తి పేర్కొన్నారు. రామ నారాయణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందుగా విద్యార్థులకు శిక్షణనిచ్చే మెటీరియల్‌తో కూడిన పుస్తకాలను ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఆవిష్కరించారు. మనిషికి మానవత్వానికి మధ్య పెరుగుతున్న అగాధాన్ని తగ్గించి, వ్యక్తిలో వ్యక్తిత్వపు వెలుగులు నింపే ప్రయత్నమే 'తవాస్మి:జీవన వేదంరామాయణం అని శ్రీరామ చక్రధర్ పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని రేపటి పౌరులే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. అలాంటి పిల్లల వ్యక్తిత్వ వికాసం కోసం 'తవాస్మి' ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, రేపటి పౌరులే దేశ భవిష్యత్తు అని, అలాంటి పిల్లల వ్యక్తిత్వ వికాసం కోసం తవాస్మి: ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటి వరకు సుమారు రెండు వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చామన్నారు.

## 11న తూర్పు కాపు ఆత్మీయ కలయిక



విజయనగరం (ప్రభాత వార్త) : జిల్లాలోని తూర్పు కాపులను ఐక్య పరుస్తూ తూర్పు కాపు సామాజిక వేదికను ఏర్పాటు చేసుకున్నామని వేదిక అధ్యక్ష, కార్యదర్శులు రొంగలి రామారావు, ముదిలి నాగ భూషణం తెలిపారు. అందులో భాగంగా ఈనెల 11న ఆదివారం 'తూర్పు కాపు కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ మేరకు వేదిక భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆఫీస్ గంట్యాడ రోడ్డులో గల కామాక్షి నగర్‌పైడిమాంబ కాలనీలో గల తూర్పు కాపు సామాజిక భవన ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లుగా కరోనా వల్ల వన సమారాధన జరపలేకపోయమన్నారు. అదేవిధంగా కార్తీక మాసంలో వివిధ మాలధారణలు వల్ల ఆలస్యం జరిగిందన్నారు. ఏ విధంగానైనా ఈ ఆత్మీయ కలయిక నిర్వహించుకోవాలని వేదిక పెద్దలంతా ఆలోచన చేయడంతో ఇలా కార్యరూపం దాల్చిందని, ఇందుకోసం గత పది 15 రోజులుగా అహర్నిశలు శ్రమించిన అందరికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని తూర్పు కాపు సామాజిక వర్గ కుటుంబ సభ్యులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నామన్నారు. కాగా 2015లో తమ తూర్పు కాపు సామాజిక వర్గ పెద్దల ఆర్థిక సాయంతో, దాదాపు రూ.2 కోట్లతో ఈ సామాజిక భవన నిర్మాణం చేపట్టామని తెలిపారు. కాపు సామాజిక వర్గంలో చైతన్యం తీసుకు వచ్చి భావి తరాల భవిష్యత్ కోసం ఈ సంఘం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ ఆత్మీయ కలయిక వల్ల మన సామాజిక వర్గ వారు ఏఏ ??దాల్లో, పదవుల్లో, ఉద్యోగాల్లో ఉన్నారని తెలుసుకోవడానికి, మరింత ఆత్మీయులం కావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇకపై తమ సామాజిక వేదిక ద్వారా యువతను బాగా చదివించుకుని, ఉద్యోగాలు, వ్యాపారాలు, రాజకీయాల్లో రాణించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు అంబళ్ల అప్పలనాయుడు, మజ్జి అప్పారావు, కోశాధికారి తట్టికాపు రమణ, రాష్ట్ర కార్యదర్శి మంత్రి రమణ మూర్తి, ముఖ్య సలహాదారు పిన్నింటి సూర్యనారాయణ, సభ్యులు పెదమజ్జి సత్యనారాయణ, పిన్నింటి చంద్రమౌళి, నడిపిల్లి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో పంచాయతీల అభివృద్ధి : ఎంపీపీ




గరుగుబిల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారీ విజయవంతంగా పూర్తి కావాలంటే అందరి భాగస్వామ్యం అవసరమని మండలపరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారీపై శుక్రవారం 2023-2024 సంబంధించి గ్రామపంచాయతీ సర్పంచులకు,కార్యదర్శులు, ఇతర అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ రామారావు మాట్లాడుతూ గ్రామ పంచాయితీల అభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళికలు అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వాటిని తయారీ చేసేందుకు అందరి భాగస్వామ్యం అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందస్తు ప్రణాళికలతో అభివృద్ధి పనులు బాగా చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తోపాటు ఇతర అధికారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి. పైడితల్లిమాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఇటువంటి శిక్షణలో ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలపై ముందస్తుగా చర్చించడం ద్వారా ఒక ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించు కోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, ఇ.ఒ.పి.ఆర్.డి. ఎల్.గోపాలరావు, మండలవిద్యాశాఖ అధికారి నగిరెడ్డి నాగభూషణరావు, ఆర్.డబ్ల్యు.ఎస్. జూనియర్ ఇంజనీర్ గౌరీశంకర్రావు,ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ ఎస్.సులేఖ, ఉపాధి పథకం ఏపీవో టంకాల రామకృష్ణ నాయుడు, ఉపాధ్యాయులు బోచ్చ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ పరివర్తణపై అవగాహన సదస్సు



బొబ్బిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : ఆపరేషన్ పరివర్తణపై మండలంలో గోపాలరాయుడుపేట పంచాయితీ పరిధిలో కృపావలస గ్రామంలో నాటు సారా నివారణకు ఆపరేషన్ పరివర్తణకు అవగాహన సదస్సు బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఆర్ జైబీమ్ అద్వర్యంలో సమావేశం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ నాటుసారా తయారు చేసిన అమ్మిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం మథర్‌థెరిసా సేవా ట్రస్టు క్లెయివ్ కూపర్ పళ్ళు, నిత్యవసర సరకులు బియ్యం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పెద్దలు బిహుం తదితరుల పాల్గొన్నారు.

## పాలక ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్ర పరిస్థితి అధోగతి



గంట్యాడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త : ప్రస్తుత పాలక ప్రభుత్వ వైఫల్యం అరాచకాలతో రాష్ట్రం అధోగతి పాలు అయిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర నాయుడు అన్నారు. మండలంలోని రేగుబిల్లి, డొంకాడ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ తలపెడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై కార్యకర్తలకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రంధి రామునాయుడు, ఐటీడీపీ అధ్యక్షులు రావాలా సతీష్, మిడతన సత్యనారాయణ, బర్ల మధుసూదన్, శాస్త్రి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి అండగా ఉండాలి : ఎమ్మెల్యే



బొబ్బిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : సంక్షేమ పథకాలు అబివృద్ధి తనకు రెండు కళ్లుగా భావిస్తున్న కలమతాలకు పార్టీలకు బేదం లేకుండా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రికి అండగా ఉండాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు గడగడపకు కార్యక్రమంలో అన్నారు. ప్రతి ఇంటికి వచ్చే సంక్షేమ పథకాలు అయిన ప్రతీ ఇంటికి వెల్లు బుక్‌లెట్ చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అద్యక్షులు వేణుగోపాలనాయుడు, వైస్ చర్మన్ చెలికాని మురళీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు. వాడపల్లి మనోజ్‌కుమార్, కమీషనర్ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ఆకస్మిక తనిఖీ



శృంగవరపుకోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త : ఎస్.కోట పుణ్యగిరి డిగ్రీ కళాశాలను శుక్రవారం ఉన్నత ప్రాంతీయవిద్యా సంచాలకులు డాక్టర్ సిహెచ్ కృష్ణ తనిఖీ చేశారు. ముందుగా కళాశాలలలో వివిధ విభాగాలను తనిఖీ చేశారు. అలాగే నేరుగా విద్యార్దుల సమస్యలుపై ఆరా తీశారు. విద్యార్దులకు మెరుగైన భోదన అందించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కేశవరావు, పలువురు ఉపాధ్యాయులు, విధ్యార్దులు పాల్గొన్నారు.

## మ్యూజియం పనులు పునప్రారంభిస్తాం : పీవో



సీతంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త : మండల కేంద్రం సీతంపేటలో ఐటిడిఎ ఆధ్వర్యంలో చేపడుతున్న గిరిజన మ్యూజియం పనులు నిధులు సమకూరిన వెంటనే పునఃప్రారంభిస్తామని ఐటిడిఎ పీవో బి.నవ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ఏపి టూరిజం రీజనల్ డైరెక్టర్,జిల్లా పర్యాటక అధికారితో పీవో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు మ్యూజియం నిర్మాణ పనులు పూర్తి చేయుటకు నిధులు సమకూరుస్తున్నామన్నారు.ఏపి టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతు ఏపి టూరిజం నుండి కూడ నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, టూరిజం ఏఇ రాము,పార్క్ కేర్‌టేకర్ సవర రాజు తదితరులు ఉన్నారు.

**ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి :**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఐటిడిఎ పీవో నవ్య ఆదేశించారు. శుక్రవారం ధాన్యం కొనుగోలుకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు.షెడ్యూల్ ప్రకారం ప్రతీ గ్రామానికి వెళ్లి ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపీవో హరిక్రిష్ణ,ఏవో తిలక్ పాల్గొన్నారు.

## వీఎఒలు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

### – ఐటిడిఎ పిఒ నవ్య



పాలకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త : విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటించాలని, తద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు సజావుగా సాగేందుకు వీలుంటుందని సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి బి.నవ్య పేర్కొన్నారు. శుక్రవారం పాలకొండ మండలం తంపటాపల్లి గ్రామంలో వున్న రైతు భరోసా కేంద్రాన్ని ఆమె సందర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కేవలం ఆర్‌బికె కేంద్రాల ద్వారా కొనుగోలు చేపట్టాలని, ప్రభుత్వం అందించిన మద్దతు ధర రైతులుగా అందేలా చూడాలని పిఒ ఆదేశించారు. వీఎఒలు క్షేత్రస్థాయిలో పర్యటించడం ద్వారా నాణ్యతను పరిశీలించి విలైనంత ఎక్కువ ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చన్నారు. అలాగే రైతుభరోసా కేంద్రాల్లో ఏవైనా లోటుపాట్లు వుంటే తమ దృష్టికి తేవాలన్నారు. ప్రతి ఒక్కరు రైతు వద్ద నుండి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించి కేంద్రాల ద్వారా రైతులకు ఎటువంటి ఆటంకం, ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలన్నారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది వున్నారు.

## గ్రామీణ వైద్య సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా 'ఉగిరి'



వంగర, డిసెంబర్ 9 ప్రభాతవార్త : గ్రామీణ వైద్య సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా ఉగిరి ముత్యాల రావు ఎన్నిక విజయనగరం జిల్లా ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి , సంఘం సలహాదారులు ముమ్మల తిరుపతి రావు,రాజాం డివిజన్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం వంగర మండలం నకు చెందిన ఉగిరి ముత్యాల రావు జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనారు. వీరికి పలువురు రాజాం డివిజన్ నుండి గ్రామీణ వైద్యుల శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఘనంగా జరుపుకున్న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



పాచిపెంట, డిసెంబర్ 9 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో పనసపెద్ది కోనవలసలో శుక్రవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా మన్యంపులి డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర హాజరయ్యారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమం గిరిజన గురుకుల కళాశాలలో జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ ఏ విధమైన వివక్షకు గురికాకుండా ఉండే హక్కు అని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షలు కొరిపిల్లి రవీంద్ర మాజీ మండల ఉపాధ్యక్షులు టి గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

### – ప్రముఖ వైద్యుడు డాక్టర్ తిరుమల ప్రసాద్



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త : రక్తదానం చేసేందుకు ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని ప్రముఖ వైద్యుడు డాక్టర్ తిరుమతి ప్రసాద్ కోరారు. పట్టణంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎం.వి.ఎన్ బ్లడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదానశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ తిరుమలప్రసాద్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన, చైతన్యం పెరిగిందని చెప్పారు. ప్రాణపాయ సమయంలో ఉన్న వారికి అత్యవసరంగా రక్తం అవసరమైతే అనేక మంది యువకులు ముందుకొస్తున్నారని చెప్పారు. ఎవరైనా రక్తదానం చేస్తే బలహీనమైపోతామేనన్న భయం నిజం కాదన్న విషయాన్ని ప్రతీఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిఎఫ్‌సి వైజాగ్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరాజు, అరబిందో ఫార్మసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యు.ఎన్.బి.రాజు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్లస్టర్ హెడ్ డిప్యూటీ వైస్‌ప్రెసిడెంట్ సూర్యనాదెళ్ళ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ ఐ.ఠాకూర్‌నరేంద్ర, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆపరేషన్స్ మేనేజర్ ముత్యాలసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన : ఆర్డీఒ



బాడంగి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని రేజేరు,కోటిపల్లి రైతు భరోసా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను బొబ్బిలి ఆర్డీఒ శేష శైలజా తనిఖీ చేశారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వారా విక్రయించడానికి నాణ్యతా ప్రమాణాలుకి తగిన విధంగా సిద్దం చేసి అందించాలని కోరారు...రైతులు తో మాట్లాడి దళారీ లు నమ్మి మోసపోవొద్దు అని ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటుంది అని తెలిపారు.. గోనె సంచులు అధికారులతో మాట్లాడి తెప్పించడం జరుగుతుంది అని తెలిపారు, రైతు సొంతంగా గోనెలు, కళాసి, ట్రాన్స్‌ఫర్‌మెంటు పెట్టుకుంటే ఆ డబ్బుని కూడా రైతు ఖాతాలో నేరుగా ధాన్యము డబ్బులతో పాటు 21 రోజులలో వేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలమురళి కృష్ణ, మండల వ్యవసాయధికారి కే.శిరీష,సాయికుమార్, అనూష, ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్స్‌లో మెస్ ఛార్జీలు పెంచాలి



కొత్తవలస, డిసెంబర్ 9 ప్రభాతవార్త : విజయనగరం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా కొత్తవలస మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలిక హాస్టల్, ఎస్సీ బాలుర హాస్టల్లో కొత్తవలస మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యా ర్థులతో కంచాలతో నిరసన తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హర్ష మాట్లాడుతూ సుదూర ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు చదవుకోవడానికి సంక్షేమ హాస్టల్స్ లో ఉంటున్నారు. వాళ్ళకి ప్రభుత్వ విద్యను అందుకునేలా సదుపాయాలు కల్పించాల్సింది పోయి,గాలికి వదిలేసింది. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి. విద్యార్థులకు బయట పెరిగిన సరుకుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచమని అడిగితే, అడిగిన విద్యార్థులపై,నాయకులపై నిర్భందం విధిస్తుంది.అదే విధంగా సంక్షేమ హాస్టల్స్‌కి సొంత భవనాలు ఏర్పాటు చేసి,విద్యార్థులకు అండగా నిలబడాలని, అలాగే అమ్మాయిలకు అవసరం అయ్యే సానిటరీ న్యాప్కిన్స్ ప్రభుత్వం భాద్యతగా అందించాల్సింది పోయి విద్యార్థులను కొనుక్కునేలా చేసింది. దీనితో విద్యార్థులు డబ్బులు లేక కొనుక్కోలేక అవస్థలు పడుతున్నారు. వెంటనే ప్రభుత్వం, సంక్షేమ శాఖ అధికారులు దృష్టి సారించి సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

**జయహో బీసీ మహా సభను దిగ్విజయం చేసిన**

## ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు : జెడ్పి చైర్మన్




విజయనగరం (ప్రభాత వార్త) : జయహో బీసీ మహా సభను దిగ్విజయం చేసిన ప్రతీ ఒక్కరికీ విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన జయహో బీసీ మహాసభ విజయవంతమైందన్నారు. జిల్లా నుంచి అత్యధిక శాతం మంది బీసీలు సభకు హాజరయ్యారని, వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకించి సభను విజయవంతం చేసిన జిల్లా పార్టీ శ్రేణులకు, సర్పంచ్ స్థాయి మొదలుకొని ఎంపీటీసీలు జడ్పిటిసిలు, బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు ఎంతో క్రమశిక్షణతో జిల్లా నుంచి తరలి వెళ్లారన్నారు. ఈనెల 11న విజయనగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశామని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులు హాజరువుతున్నారన్నారు.ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా పార్టీ కమిటీలో వివిధ హోదాల్లో గల సభ్యులు తప్పక హాజరు కావాలని కోరారు.

## గ్రీన్ అంబాసిడర్‌లు భారీ ధర్నా



సంతకవిటి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికుల గత తొమ్మిది మాసాలుగా వేతనాలు చెల్లించకుండా ఆకలి బాధలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ రామ్మూర్తినాయుడు సంతకవిటి మండల ఎంపీడీవో ఆఫీస్ వద్ద జరిగిన ధర్నాలో ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. సంతకవిటి మండలంలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికుల సమస్యలపై ఎంపీడీవో ఆఫీస్ వద్ద జరిగిన ధర్నానుద్దేశించి రామ్మూర్తినాయుడు మాట్లాడారరు. రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు గత 9 మాసాలుగా ఇస్తున్నటువంటి అతి తక్కువ గౌరవ వేతనం నేటికీ చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తూ కార్మికులతో వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటున్న పరిస్థితి దాపురించిందని, వేతనాలు నెలల కొద్ది బకాయితో కార్మికుల కుటుంబాలు ఏ విధంగా బ్రతకాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్‌లో అమలు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రతి నెల 5వ తేదీ లోపు కార్మికులకు వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని బకాయి వేతనాలు వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలన్నారు. అనంతరం రాజం ఎంపీడీవో గారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో గారికి వినతి పత్రం గ్రీన్ అంబాసిడర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొయ్యన అసిరాప్పడు, వాసు, లక్ష్మణరావు, అచ్యుతరావు, తౌడు, లక్ష్మణా, వీరాస్వామి, కమయ్య, మహేష్, అప్పయ్య, వేను, మొదలగు వారు పాల్గొన్నారు.

## కొత్తగెటప్‌లో స్టార్‌హీరో..



అమీర్‌ఖాన్.. బాలీవుడ్‌స్టార్ హీరో.. ఇండియాలో తిరుగులేని స్థాయిలో అగ్రశ్రేణి హీరోగా నిల బడ్డారు ఆయన.. ఇటీవల లాల్‌సింగ్ చద్దా డిజాస్టర్ మిగిల్చింది. ఆ తర్వాత సినిమాల నుంచి కొంత బ్రేక్ తీసుకున్నారా యన.. తాజాగా ఆయన కొత్త సినిమా ఏదీ ప్రకటించలేదనే విషయం విదితమే.. ఇదిలా ఉండగా తన కుమార్తె ఒక హిందువుతో వివాహం జరిగిన సంగతి తెలిసిందే.. అయితే వీరిది ప్రేమవివాహమట.. అందుకు ఆయన అడ్డుచెప్పకుండా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఇదిలాఉంటే తాజాగా ఆయన ఓ హిందూ దేవాలయంలో పూజలు చేస్తున్న ఫొటోలో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి..అంతేకాదు ఆయన గెటప్ కూడ పూర్తిగా మార్చే శారు. ఆయన గెటప్ సంగతి అటుంచితే హిందువులా పూజల్లో పాల్గొనటం హాట్ టాపిక్‌గా మారింది.

## నయనతార హారర్‌థ్రిల్లర్ 'కనెక్ట్'

నయనతార నాయికగా నటించిన హారర్ థ్రిల్లర్ కనెక్ట్.. ఈచిత్రాన్ని రౌడీ పిక్చర్స్ పతాకంపై విఘ్నేష్ శివన్ నిర్మించారు.. దర్శకుడు అశ్విన్ శరవణన్ ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. హారర్ థ్రిల్లర్ మూవీస్‌ను రూపొందించటంలో దర్శకుడు అశ్విన్ కు మంచి పేరుంది.. నయనతార నాయికగా ఆయన రూపొందించిన మయూరి సినిమా తెలుగులో విజయం సాధించిన సంగతి తెలిసిందే.. అలాగే తాప్సీ తో ఆయన తెరకెక్కించిన గేమ్ ఓవర్ సినిమా కూడ ఘన విజయం అందుకుంది.. దీంతో కనెక్ట్ మూవీపై భారీ అంచనాలు ఏర్ప డ్డాయి.. ఈసినిమాను గ్రాండ్‌గా యూవీ క్రియేషన్స్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. దేశంలో లాక్‌డౌన్ విధించటానికి 24 గటల ముందు అంటూ ట్రైలర్ ప్రారంభం అవ తుంది.. కుటుంబంతో సంతోషంగా ఉండే నయనతార జీవితం ఆమె కూతురు



అమ్ముకు ప్రేతాత్మ ఆవహించటంతో అందోళనగా మారుతుంది.. తానెంతో ప్రేమించే కూతురు విచిత్రంగా ప్రవర్తించటం, వింత శబ్దాలు చేయటంతోపాటు ఏం జరుగుతుందో ఆమెకు అర్థం కాదు.. ట్రైలర్‌లో కన్పించి కొన్ని షాట్స్ భయపెడతాయి.. దెయ్యాలు ఊరికే వెళ్లిపోవు.. అని చెప్పటం నయనతార తన కూతురును ఆత్మ నెంచి విడదీసేందుకు ఎంతగా శ్రమించిందనేది చూపిస్తోంది.. మొత్తంగా ఈ ట్రైలర్ ఇలా ఉంటే సినిమా ఎంత గూస్ బంప్స్‌ను తెప్పిస్తుందో తెలిసిందే. ఈచిత్రాన్ని ఈనెల 22న తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు యూనిట్ సన్నాహాలు చేస్తోంది.. అనుపమ్‌ఖేర్‌తోపాటు సత్యరాజ్, వినయ్‌రాయ్, హనియ నవీన తదితరులు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.

## '18 పేజిస్' నుంచి మరోపాట రెడీ



జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం '18 పేజిస్'. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వ రన్ నటిస్తున్నారు. ఈసిని మాను బన్నీవాసు నిర్మిస్తు న్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పి స్తున్నారు. ఇటీవలే కార్తికేయ సినిమాతో పాన్‌ఇండియా హిట్ అందుకున్న హీరో నిఖిల్ సిద్ధార్థ్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న ఈచిత్రానికి పాన్‌ఇండియా డైరెక్టర్ సుకుమార్ కథను అందిం చారు.. ఆయన శిష్యుడు కుమారి 21ఎఫ్ చిత్రం దర్శకుడు సూర్యప్రతాప్ పల్నాటి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. ఈ తరుణంలో '18 పేజిస్' కోసం సిద్ శ్రీరామ్ తో తదుపరి పాటను యూనిట్ పాడించనుంది.. ఈచిత్రం కోసం శ్రీమణి రాసిన ఏడు రంగుల వాన.. అనే పాటను సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ ఏపాట పాడినా అది ట్రెండింగ్ అవుతోంది. యూట్యూబ్‌లో మిలియన్స్ వ్యూస్ చాటుతుంది.. తన పాటలు అన్నీ ఇపుడు ఉన్న యూత్‌కు ఒక స్లోపాయిజన్‌లా ఎక్కుతా యి. ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. కాగా ఈపూర్తి పాట డిసెంబర్ 11న విడుదల కానుంది.

## రిలీజ్‌కు రెడీ .. 'రాజ్ కహాని'



భార్గవి క్రియేషన్స్ పతా కంపై భాస్కరరాజు, ధార్మికన్ రాజు, నిర్మాతలుగా రాజ్ కార్తికేయన్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటించిన చిత్రం రాజ్ కహాని... ఈసిని మాకు ప్రముఖ సంగీత దర్శ కుడు దివంగత చక్రి సోదరుడు మహిత్ నారాయణ్ సంగీతం అందిస్తున్నారు. చంద్రికా అవస్తి, సోని యా సాహా, ప్రియా పాల్, సాయి, జబర్దస్త్ ఫణి నటిస్తు న్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది. త్వరలోనే విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు. హైదరా బాద్ బెంగళూరు, కర్ణాటక ప్రాంతాల్లోని పలు పర్యాటక ప్రాంతాల్లో ఈసినిమా తెరకెక్కించగా, తాజాగా ఈసినిమా సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు, హీరో రాజ్ కార్తికేన్ మాట్లాడుతూ, అమ్మప్రేమను అంతర్లీనంగా , అమ్మాయి ప్రేమను బాహ్య వలయంగా చేసుకుని అసలైన ప్రేమకు అర్థం చెప్పే మంచి కథ ఉన్న చిత్రమన్నారు. ఈసినిమాను ప్రేక్షకలోకం తప్పకుండా ఆదరిస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ మంచి కథ ఉన్న సినిమా అన్నారు. ఎంతోఎంజాయ్ చేస్తూ ఈసినిమాను చేశామన్నారు. త్వరలోనే ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. యూత్‌ను, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే అంశాలు ఈసినిమాలో ఉన్నాయని తెలిపారు.



## మరోసారి అగ్గిరాజేసే యత్నం

బాలీవుడ్ యువ సంచలనం జాన్వీకపూర్ హాట్ ఫొటోలు నిత్యం యూత్‌లో హాట్ టాపిక్ ఉంటాయనే విషయం తెలిసిందే. కాగా తాజా ఈ భామ ఆ హాట్‌ను మరింత పెంచేసింది.. ఆమె ఎక్కడికి వెళ్లినా, జిమ్, యోగ సాధనలో ఉన్నా, పబ్లిక్‌గా కన్పించినా, టెంప్టింగ్ లుక్‌తో లాక్ చేయ టం పనిగా పెట్టుకుందని అందరూ అంటున్నారు. కాగా వరుస ఫొటో షూట్లతో కుర్రాళ్ల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది ఈ భామ.. ఇన్‌స్టా వేదికగా వేడెక్కించే ఫొటోలను ఇపుడు నెట్‌లో సంచలనం అవుతున్నాయి.. తాజాగా స్విమ్మింగ్ పూల్ నేప థ్యంలో మరోసారి అగ్గిరాజేసే ప్రయత్నం చేసేసింది.. చిలకపచ్చ రంగు టూపీస్‌బికినీ ధరించి ఫుట్‌బోర్డుపై కూర్చొని కాళ్లను నీటిలో ఆడిస్తూ కవ్వించే చూపులతో కుర్రకారుకు కిక్కెక్కించేలా చేసింది. కెమెరా వైపు టర్న్ అయి తన వీపుభాగం అందాల విందు వడ్డించేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.. కాగా ఈఫొటోలకు జాన్వీ అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పెడుతున్నారు. అన్నట్టు ఈ వయ్యారి తనకు తెలుగు చిత్రాలంటే ఇష్టమని చెప్పటంతో ఆమె సౌత్‌లో ఎంట్రీ ఖాయం అనే టాక్ ఇపుడు విన్పిస్తోంది.. ఏదెలా ఉంటుందో వేచిచూడాల్సిందే మరి.

## విభిన్న పాత్రలో జగపతిబాబు



ప్రముఖ నిర్మాత కెకె రాధామోహాన్, శ్రీసత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై ఇపుడు బాలీవుడ్‌లో అడుగు పెడుతున్నారు. ఆయుష్ శర్మ హీరోగా కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. కాత్యాయన్ శివపురి దర్శ కత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో తాజాగా వెర్సటైల్ యాక్టర్ జగపతి బాబు చేరారు.. ఇందులో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ప్రకటన చేస్తూ ఆయుష్ శర్మ, జగపతిబాబు కలిసిఉన్న ఫొటోను షేర్ చేశారు.. సుశ్రీ మిశ్రా హీరోయిన్‌గా నట ిస్తున్న ఈచిత్రంలో విద్యా మాలవడే, జస్విందర్ గార్డనర్, సంగయ్, రాశుల్ టాండన్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.. విశా ల్, తనిష్క్, చెట్టాస్ ఈచిత్రానికి సంగీతం అంది స్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈచిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. వచ్చేఏడాదిలో సినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## 'జిటిఎ' సినిమా ట్రైలర్ రిలీజ్

చైతన్య పసుపులేటి, హీనా రాయ్ జంటగా అశ్వద్ధామ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో డాక్టర్ సుశీల నిర్మిస్తున్న చిత్రం జిటిఎ (గన్స్, ట్రాన్స్ యాక్షన్) .విభిన్నమైన కథాంశంతో ఆద్యంతం ఆసక్తిక రంగా ఈసినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు దీపక్ సిద్ధాంతన.. తాజాగా ఈచిత్రం ట్రైలర్ లాంచ్ వేడుక హైదరాబాద్‌లో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు ఆకాష్ పూరి, నందు హాజరయ్యారు. వీరు ట్రైలర్‌ను విడుదల చేశారు. మారన్క కే రాబిన్ సంగీతం



అందిస్తునానరు.. ఇప్పటికే ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. త్వరలో విడుదల కానుంది.. దర్శకుడు దీపక్ సిద్ధాంత్ మాట్లాడుతూ, ఈసినిమా కథ చాలా విభిన్నంగా ఉంటుందన్నారు. ఈసినిమా కచ్చితంగా అందరికీ నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. రెగ్యులర్ కమర్షియల్ అంశాలతోపాటు ఈసినిమాలో ప్రతిఒక్కటీ అలరిస్తుందన్నారు. రొటీన్‌కు భిన్నంగా ఈసినిమా ఉంటుందన్నారు. ఆకాష్ పూరి మాట్లాడుతూ, ట్రైలర్ ఈవెంట్‌కు రావటం ఆనందంగా ఉంద న్నారు. చాలా బాగుందన్నారు. దర్శకుని వర్క్ బాగా నచ్చిందన్నారు. ఈసినిమా కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు.. కొత్తదనం కథలను తెలుగు ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారని అన్నారు. కార్యక్రమంలో నందు, హీరో చైతన్య తదితరులు మాట్లాడారు.

## 'ఐలవ్ యు ఇడియట్'

అవిరుద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై బెక్కెం వేణుగోపాల్, శ్రీమతి వసంత సమర్పణలో ఎపి అర్జున్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ఐలవ్‌యు ఇడియట్.. విరాట్, శ్రీలీల హీరో,హీరోయిన్లుగా నటిస్తున్నారు.. రొమాంటిక్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. సాయికిరణ్ బత్తుల, సుదర్శన్ గౌడ్ బత్తుల, ఎపి అర్జున్ నిర్మాతలు.. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది.. ప్రొడ్యూసర్ సాయికిరణ్ బత్తుల మాట్లాడారు. బెక్కెం వేణుగోపాల్‌గారి ప్రజెన్స్‌లో మా సినిమా రిలీజ్ అవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉందన్నారు. మేం విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. మంచి చిత్రాలను ప్రేక్షకులు ఎల్లపుడూ ఆదరిస్తారని అన్నారు. మంచి కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రాలను ఆదరిస్తారనే



నమ్మకంతో ఈసినిమాను నిర్మించామ న్నారు. సినిమా చాలా బాగా వచ్చిం దన్నారు. ప్రస్తుతం పెద్ద చిత్రాల్లో నటి స్తున్న శ్రీలీల, మా చిత్రంలో హీరోయిన్‌గా నటించారని, ఆమె అందం, అభినయం మా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా ఉంటా యన్నారు. చిత్ర దర్శకుడు అర్జున్ మాట్లాడుతూ, ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టు గా ఈచిత్రం ఉంటుందన్నారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా చిత్రాన్ని నిర్మిం చారన్నారు. ఈనెల 17న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.


## 'వీరమల్లు' కబుర్లు...

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రాల్లో హరిహర వీరమల్లు ఒకటి.. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో ఈచిత్రం రూపొం దుతోంది.. ఈచిత్రాన్ని విల క్షణ దర్శకుడు క్రిష్ జాగర్ల మూడి తెరకెక్కి స్తున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. భారీ బడ్జెట్‌తో పవన్‌కల్యాణ్ తొలి పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దీంతో సినిమా పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి... తాజాగా ఈసినిమా నుంచి ఓ ఆన్ లొకేషన్ స్టిల్ సోషల్ మీడియా లో వచ్చి వైరల్ అవుతోంది.. వీరా లుక్‌లోనే పవన్ రీసెంట్‌గా రెడీ చేసిన గడ్డ గెటప్‌తో కన్పిస్తు న్నారు.. షూట్ బ్రేక్‌లో లొకేషన్‌లో ఉన్న ఇతర ఆర్టిస్టులతో పవన్ కన్పిస్తున్నారు.. తాజాగా ఈ ఫొటో తెగవైరల్ అవుతోంది.. ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ జరుపుకుంటోంది.



## 'మహమ్మారి'ని జయించి సెట్లోకి..

ఇండస్ట్రీలో మంచి హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు . అయితే ఆమె కొన్ని నెలల క్రితం తాను బ్రెస్ట్‌క్యాన్సర్ బారినపడ్డానంటూ హీరోయిన్‌గా హంసానందిని ప్రకటించిన వైనం తెలిసిందే. అంతేకాదు ఆమె గుండుతో ఉన్న ఫొటోలను సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.. ఈ వ్యాధి తనకు జన్యపరంగా వచ్చిం దని గతంలో తనతల్లికి ఉండేదని ఆమె దీని కారణంగానే మృతి చెం దిందని చెప్పిపాకిచ్చింది.. దీన్ని జయిస్తానని అందుకు చికిత్స జరుగుతోందని కీమో థెరపీ కారణంగా జట్టు తీసేయాల్సి వచ్చిం దని కూడ పేర్కొన్నా రామె.. ఆ తర్వాత వైద్యుల సూచనలు పాటిస్తూ ఆమె క్యాన్సర్‌ను జయించింది.. తాజాగా ఆమె కోలుకోవటంతో మళ్లీ సెట్‌లో సందడి చేయటం స్టార్ట్‌చేశారు. గతంలో మాదిరిగా జోష్‌తో హంసానందిని ఓ సినిమా సెట్‌లో సందడి చేస్తున్న వీడియో, ఫొటోలు ప్రస్తుతం అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.. తన పుట్టినరజు డిసెంబర్ 8న జరుపుకుంది.. ఈ నేపథ్యంలో హంసానందిని సోషల్‌మీడియా వేదికగా ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేయటంతో పాటు కొత్త సినిమా షూటింగ్ లొకేషన్‌కు సంబంధించి ఫొటోలు, వీడియోలను అభిమానులతో పంచుకున్నారామె.. ' సినిమా సెట్‌లోకి రావటానికి నేను మళ్లీపుట్టానని ఫీలవుతున్నానని, సినిమా టీమ్‌తో పుట్టినరోజు వేడుక చేసుకున్నాను.. కెమెరా ముందుకు వచ్చిన క్షణాన నేను మళ్లీ బ్రతికే ఉన్నానని ఫీలింగ్ కల్గిందని పేర్కొన్నారు. మీ అందరి ప్రేమ సపోర్ట్ లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదని నన్ను సపోర్ట్‌చేసిన వారందరికీ హగ్గులు, కిస్సులు అని పోస్ట్‌చేశారామె.




## 'కల్యాణం కమనీయం'. రిలీజ్ డేట్

యువ హీరో సంతోష్ శోభన్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం.. ఈచిత్రంలో కోలీవుడ్ తార ప్రియభవానీ శంకర్ నాయికగా నటిస్తోంది. ఈచిత్రంతో ఆమెటాలీవుడ్ అరంగేట్రం చేస్తోంది. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది... పెళ్లి నేపథ్యంతో సాగే ఆహ్లాదకరమైన కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందిస్తున్నారు.. తాజాగా



కల్యాణం కమనీయం సినిమా టైటిల్ మోషన్ పోస్టర్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈ టైటిల్ మోషనల్ పోస్టర్ ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.. ప్లెజంట్ విజువల్స్‌కు అంతే అంద మైన బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో ఆకట్టుకుంటోంది.. కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను నిర్మిస్తూ యువ ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్న యూవీ కాన్సెప్ట్స్, ఈచిత్రంతో మరోసారి హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులకు అందించబోతోంది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈసినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.

## సైంటిఫిక్ థ్రిల్లర్‌గా 'ఎంతవారు గాని'



సూర్య శ్రీనివాస్, షెర్రీ అగర్వాల్ ప్రధాన పాత్రల్లో ఎస్.శ్రీనివాసన్ ను దర్శకుడిగా పరిచయం చేస్తూ రాజశేఖర్ అన్న బీమోజు, సురేంద్ర కారుమంచి, శివ, ముప్పరాజు సం యుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఎంవారు గాని,... సైంటిఫిక్ థ్రిలర్‌గా రూపొం దుతున్న ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ హీరో అడివి శేష్ విడుదల చేశారు. టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొల్పింది.. ఈచిత్రం ఎన్నో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తోపాటు సస్పెన్స్, రొమాన్స్ కూడ ఉంటుందని ఈ వీడియో ద్వారా వెల్ల డించారు.. యూత్ ఆడియెన్స్ అట్రాక్ట్ అయ్యే ఓ డిఫరెంట్ పాయింట్‌తో ఈసినిమా రూపొందుతోందని తెలిపారు. ఈ టీజర్ చూసిన అడివి శేష్ ఎంతో బాగా నచ్చిందని చెబతూ, యూనిట్‌ను అభినం దించారు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ ఆల్‌ది బెస్ట్ తెలిపారు. ఈచిత్రానికి విజయ్ కూరాకుల సంగీతం అందిస్తున్నారు.

## మూడు రాజధానులకు స్వయంశక్తి సంఘాల మద్దతు



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మూడు రాజధానులకు స్వయంశక్తి సంఘాలు మద్దతు పలికాయి. నాన్ పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వికేంద్రకరణ కోరుతూ విశాఖ పరిపాలన రాజధానిగా కావాలని చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన తీర్మానం చేసి జెఎసి అధ్యక్షులు, రిటైర్డ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ హనుమంతు లజపతిరాయ్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో సుధారాణి, పద్మ, ఢిల్లేశ్వరి, బిసాయి తదితరులు పాల్గొన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ వారాంతపు కార్యాచరణ ప్రణాళికలో భాగంగా క్లీన్ ఇచ్ఛాపురంపై దృష్టి సారించాలని చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు రీసర్వే క్లాప్ పై కమిషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. తడిచెత్త, పొడిచెత్త, మూడు రకాల బుట్ట లపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్పిలు, వాలంటీర్లు, సరిచవాలయం సిబ్బంది బాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ నారాయణరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, మిషన్ మేనేజర్ జానకిరామారావు, సిఓలు సంతోష్, బాలరాజు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న లక్ష్యం

**-ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



**కొత్తూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ ఫలాలను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. గురువారం మండలంలోని ఆకులతంపర కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గడపగడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాలను మహిళలను అడిగి తెలుసుకున్నాఉ. అలాగే ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును వాటి ద్వారా ఎంత వరకు మేలు జరుగుతుందన్న విషయాల పట్ల ఆమె ఆరా తీశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తిరిగి అధికారం చేపట్టేది జగనన్న ప్రభుత్వమేనని ప్రజలకు వివరిస్తూ జగనన్న మూడేళ్ల పాలనలో రాష్ట్రంలో సాధించిన ప్రగతిని తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్‌నాయుడు, జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాథరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, వైకాపా యువనేత బూర్లె శ్రీనివాసరావు, ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు, సోమరాజపురం మధుసూధనరావు, మొజ్జాడ చక్రపాణి, గంధవరపు నాగేంద్ర, ఎద్దు సంతోష్, వంబరువెల్లి సూర్యనారాయణ, పంకజ్ దాస్, పిఎసిఎస్ డైరెక్టర్ కె.నూకరాజు, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ కె.కృష్ణరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

### మేడారం సమ్మక్క-సారక్క ఆలయాన్ని

## దర్శించుకున్న ఏపీ శాసనసభాపతి

**- ఆలయ మర్యాదలతో స్పీకర్‌కు ఆహ్వానం పలికిన అధికారులు**



**ఆమదాలవలస, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా సమ్మక్క సారక్క జాతర గుర్తింపు పొందిందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సతీమణి వాణిశ్రీ, తనయుడు వెంకట చిరంజీవినాగ్ దంపతులు సకుటుంబ సమేతంగా మేడారంలో గల సమ్మక్క సారక్క ఆలయాన్ని దర్శించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కోట్లాది మంది ప్రజానీకానికి ఆరాధ్య దైవంగా వెలసిల్లిన సమ్మక్క, సారక్క జాతరను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు నోచుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. భారతదేశంలో కుంభమేళా తర్వాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే కావడం గొప్ప విషయమన్నారు. తెలుగు రాష్ట్రాల నుండే గాక పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి కూడా లక్షల కొద్ది భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించు కోవడం ఈ ఆలయ ప్రత్యేకత అన్నారు. ఈ జాతరను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1996లో రాష్ట్ర పండుగగా అప్పటి ప్రభుత్వం గుర్తించిందని వివరించారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీఓ



**సంతబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి పంచాయతీ శవరాం పురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపిడిఓ ఉమాసుందరి, సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీ చేశారు. 11 మంది ప్రీ స్కూల్ పిల్లలు హాజరు కాగా వారితో కొంత సమయం ముచ్చటించారు. ఈ రోజు ఎటువంటి పోషకాహారం పెడుతున్నారని టీచర్(కార్యకర్త) భారతికి అడిగి తెలుసుకున్నారు. అలాగే గర్భిణీలు, బాలింతల వివరాలు అడిగారు. అనంతరం రికార్డులను ఎంపిడిఓ పరిశీలించి స్టాక్ ఎంత ఉందని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ కేంద్రంలో హెల్పర్ లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నామని టీచర్ ఎంపీడీఓ దృష్టికి తెచ్చారు. ఈ విషయం అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి సత్వరమే ఆయా పోస్టు నియామకం జరిగేటట్లు చూస్తానని ఎంపీడీఓ తెలిపారు. ఈ తనిఖీలో సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు, మహిళా పోలీస్ శ్రావణి పాల్గొన్నారు.

## వేగానిన తగ్గిద్దాం... ప్రమాదాలు అరికడదాం



**బూర్జ, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** వాహన చోదకులు వేగాన్ని తగ్గించి ప్రమాదాలను అరికట్టాలని ఎస్సై అశోక్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పినివలస, కె.కె.రాజపురం, కొల్లివలస, మధనాపురం, బూర్జ వంటి అనేక జంక్షన్‌లలో బేనర్లు, ప్లెక్సీలు ఏర్పాటు చేసి వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని వీటిని అర్ధం చేసుకుని వాటిని నివారించాలన్నారు. అలాగేట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రమాదాలు వలన మరణించిన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.

## మున్సిపల్ లైబ్రరీని అభివృద్ధి పర్చండి



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** స్థానిక మున్సిపల్ లైబ్రరీ రామకృష్ణ రీడింగ్ రూంను అభివృద్ధి పర్చాలని అలియన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్‌లకు వినతిపత్రం అందజేశారు. వారపత్రికలు, ఎంప్లాయిమెంట్ న్యూస్, పోటీ పరీక్షల మ్యాగజైన్లు, వైజ్ఞానిక ఆరోగ్య సంబంధిత మ్యాగజైన్లు అందుబాటులో ఉంచాలని తాగునీటి సౌకర్యం కల్పించాలని, మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింహమూర్తి, లక్ష్మణరావు, సత్యమయ్య, దక్కత గోపినాధ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు మీకు పట్టవా?

**- నలుగురు అధికారులపై సస్పెండ్‌కు ఆదేశాలు**



**కోటబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు విషయమై రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు మీకు పట్టవా అంటూ జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ మండిపడ్డారు. ఆయన శుక్రవారం మండలం పెద్దబమ్మిడిలో గల శ్రీమాస్టర్ వేబ్రిడ్జిను ఆయన పరిశీలించారు. అదే సమయంలో ఆ బ్రిడ్జికి మండలం కన్నేవలస గ్రామానికి చెందిన ఆదినారాయణ రైతు ధాన్యం ట్రాక్టర్‌తో తీసుకు రావడం రైతు మండలం చీపుర్లపాడు రైతు భరోసా కేంద్రంలో అంచనాగా విఆర్ఎ 40 బస్తాలు 80 కిలోల లెక్కన ఆన్‌లైన్‌లో నమోదు చేయగా వేబ్రిడ్జిలో ఒక్కో బస్తా 82 నుంచి 88 కిలోలతో అదనం కిలోలు చూపించడంతో రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసిన లెక్క ప్రాప్తికి మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు అవుతుందని అదనపు ధాన్యం ఇక్కడ దించి వేయాలని రైతుకు చెప్పడంతో అక్కడే ఉన్న కలెక్టర్ ఆర్‌బికెలో అలా ముందే ఎన్ని క్వింటాళ్ల ధాన్యం బస్తాలను మీరు ఎలా చెప్పగలరని మిగిలిన ధాన్యంతో రైతు ఈ బ్రిడ్జి దగ్గర ఉండి పోవల్సిందేనా అంటూ ఆయన ఆవేశం వ్యక్తం చేశారు. అదే సమయంలో వేబ్రిడ్జి యజమాని ఇప్పటికే ముగ్గురు రైతులు ఈ సమస్య వచ్చిందని రైతులు ఇక్కడ ధాన్యం దించి గంటల కొద్ది కాపలా ఉన్నారని ఆయన కలెక్టర్‌కు వివరించారు. దీంతో కలెక్టర్ వెంటనే ఆర్‌బికెను పరిశీలిద్దామని అక్కడ నుంచి చీపుర్లుపాడు ఆర్‌బికెను ఆయన సందర్శించారు. రైతు తెచ్చిన ధాన్యం ఎన్ని క్వింటాళ్లు ఉంటాయని మీరు ఎలా చెబుతారని అధికారులను ప్రశ్నించారు. అయితే ఇది అంచనాకు మాత్రమే వేశామని ఇలా అవుతుందని తమకు తెలియదని వారు సమాధానం చెప్పడంతో అక్కడే ఉన్న సీఎస్‌డిటి కె.రాము స్థానిక వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావులను అడుగగా ధాన్యం కొనుగోలుపై అన్ని ఆర్‌బికె సిబ్బందికి అవగాహన కల్పించామని, ఆన్‌లైన్ కొనుగోలుపై దృష్టి సారించలేదని కలెక్టర్‌కు సమాధానం చెప్పారు. దీంతో రైతుల కష్టాలను దృష్టిలో పెట్టగా ఆవేశంలో దీనికి బాధ్యులైన వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, సిఎస్‌డిటి కె.రాము, విఆర్వో సిమ్మ రామకృష్ణ, జిఇపి ప్రతినిధి నక్క వరలక్ష్మిలను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎస్.రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో జెటిఆర్ విస్తృత పర్యటనలు



**మందస, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మందస మండలం కొండలోగాం గ్రామంలో శుక్రవారం పర్యటించిన విద్యావేత్త జుత్తు తాతారావు. గ్రామంలో స్థానిక పరిస్థితులు, విద్యావిధానం, వైద్య సదుపాయాలపై స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికి గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితిని చూసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యంగా గిరిజన మహిళలు విద్యారంగంలో వెనుకబాటు నిర్మూలన కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగు మరియు జెటిఆర్ యువసేన పాల్గొన్నారు.

### అభివృద్ధే ధ్యేయంగా గెలుపే లక్ష్యంగా

## గ్రామ గ్రామానికి తెలుగుదేశం-ఇంటింటికి ఎంజీఆర్ కార్యక్రమం



**పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలం సవర జాడుపల్లి, ఎగువ జాడుపల్లి, బాలేరు, ఎగువ గుమ్మడి, పెద్ద గుమ్మడ, బానాపురం, బానాపురం కాలనీ, సవర బానాపురం, జగన్నాధపురం, పడనపురం, సంతోషమాతపేట, గొల్ల బాంజీరు, ఎగువ బగడ, బగడ గ్రామాల్లో గ్రామ గ్రామానికి తెలుగుదేశం ఇంటింటికి ఎంజీఆర్ కార్యక్రమాన్ని ఎంజీఆర్ శ్రేణులు నిర్వహించారు. జనం ఎదురేగి చేసే అభివాదాలకు, ప్రత్యాభివాదాలు, నమస్కారాలకు ప్రతి నమస్కారాలు, ప్రేమ, ఆప్యాయతలు పంచుతూ జనం చెప్పే సమస్యలు వింటూ సలహాలు తీసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. నిపాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు గత 12 ఏళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాల్ని, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించారు. రానున్న ఎన్నికల కోసం అలుపు, కునుకు లేకుండా అభివృద్ధే ధ్యేయంగా గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామానికి తెలుగుదేశం ఇంటింటికి ఎంజీఆర్ కార్యక్రమాన్ని ఎంజీఆర్ శ్రేణులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్టుపురం ఎంపీటిసి ప్రతినిధి నంబాల వెంకటరావు, తామర మాజీ సర్పంచ్ సిరిపురం బాబూరావు, చాపర కిషక్షర్, వట్టికుల్ల శేఖర్, వరిసి భీమారావు, వాలిపల్లి వెంకటరావు, కలిశెట్టి వేణుగోపాలరావు, పడ్డాన ఢిల్లేశ్వరరావు, జానం కేశవరావు, మక్క రమణ, కవిటి రామస్వామి, రేయి భాస్కరరావు, పతివాడ బుడ్డు, ఎస్.నరసింహరావు, బి.గణేష్, అంబలి కోటేష్, మెళియాపుట్టి ఎంజీఆర్ శ్రేణులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఇండియాలో రియల్‌మీ 10 ప్రో సిరీస్ ఆవిష్కరణ

**అరసవిల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** అత్యంత విశ్వసనీయమైన టెక్ బ్రాండ్ రియల్‌మీ తన సరికొత్త యూత్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లు రియల్‌మీ 10 ప్రోప్లస్ 5జీ, రియల్‌మీ 10 ప్రో 5జీలను పరిచయం చేసినట్లు రియల్‌మీ ఇండియా వీపీ, సీఈఓ, ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్ మాధవ్‌షేత్ తెలిపారు. రియల్‌మీ 10 ప్రో సిరీస్ 5జీ అద్భుతమైన డిస్‌ప్లే, ఫ్లాగ్‌షిప్ కెమెరా, పార్ ఎక్సలెన్స్ పనితీరును అందించడానికి శక్తివంతమైన 5జీ ప్రాసెసర్‌లు, రియల్‌మీ యూఐ 4.0 అవుట్ ఆఫ్‌ది బాక్స్‌ని తీసుకు రావడంతో పాటు ఎక్సలెన్స్‌తో రూపొందించబడిందన్నారు. తాజా జోడింపుతో రియల్‌మీ మరోసారి వినియోగదారులకు లీప్ ఫార్వర్డ్ ఆల్-ఇంపాస్సింగ్ అనుభవాన్ని అందిస్తోందన్నారు. మిడ్-టు-హై-ఎండ్ సెగ్మెంట్‌లో తన ఉనికిని కూడా పెంచుతోందని పేర్కొన్నారు. లీప్-ఫార్వర్డ్ టెక్నాలజీ ద్వారా యువతకు సాధికారత కల్పించాలనే మా నిబద్ధతతో ప్రతి నెంబర్ సిరీస్ ఉత్పత్తితో కనీసం ఒక లీప్ ఫార్వర్డ్ ఫీచర్‌ను అందిస్తున్నామని తెలిపారు. రియల్‌మీ 10 ప్రో సిరీస్ 5జీతో, నంబర్ సిరీస్‌కి మరిన్ని మార్కెట్ నిర్వచించే ఫీచర్‌లను తీసుకు రావడం వినియోగదారుల కోసం ఫీచర్‌లలో నిర్దిష్ట స్థాయి ప్రీమియంను తీసుకు రావడం మా లక్ష్యమన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించిన అగ్రికల్చర్ ఏడీ



**కొత్తూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని కురిగాం వసప రైతు భరోసా కేంద్రాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను శుక్రవారం కొత్తూరు అగ్రికల్చర్ ఏడీ బొడ్డేపల్లి రాజగోపాల్ పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఆయా రైతు భరోసా కేంద్రాల్లో సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు రైతుల నుంచి జరుపుతున్న ధాన్యం కొనుగోలు తీరును ఆయన పరిశీలించినట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ సహాయకులతో పాటు రైతులతో ఆయన నేరుగా మాట్లాడి ధాన్యంలో తేమ శాతం పట్ల ప్రతిరైతు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా వసప ఆర్‌బికెలో శాంపిల్స్ చూసిన ఏడి ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందని రైతులకు చెబుతూ మరో రెండు రోజులు ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఆరు బయట ఉన్న ధాన్యాన్ని విఎఎలతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోళ్లలో విఎఎల పరితీరు భేషుగ్గా ఉందని కితాబు ఇచ్చినట్లు తెలిసింది. నేడు కురిగాం వసప రెండు కేంద్రాల నుంచి వంద క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు జరిగినట్లు ఆయన తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని వ్యవసాయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో ఎడి అగ్రికల్చర్ బొడ్డేపల్లి రాజగోపాల్, ఎఓ నర్సీపురం శ్రీనివాసరావు, కురిగాం, వసప విఎఎలు నవీన్, ఎల్.శృతి, రైతులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25



శనివారం, 10 డిసెంబర్ 2022

## తర్లకోట పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం



**పలాస, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** పలాస మండలం తర్లకోట పంచాయతీలోని కైజోల, కొత్తూరు గ్రామాల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు పాల్గొనగా ఆయనకు మహిళలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి ఈ మూడేళ్ల కాలంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా అందరికి మంచి చేయాలనే తలంపుతో అందించే సంక్షేమ పథకాలు ఇస్తున్నారో వాటి పరిశీలించాలని ఈ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మీ దగ్గరికి రావడం జరిగిందని ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకపోతే వారికి ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అలాగే కొన్ని సమస్యలకు అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు.

## వార్షిక తనిఖీల్లో డిఎస్పీ శివరామిరెడ్డి



**జలుమూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** స్థానిక పోలీస్‌స్టేషన్‌ను కాశీబుగ్గ డిఎస్పీ ప్రస్తుత టెక్కలి ఇన్‌చార్జ్ డిఎస్పీగా ఎం.శివరామిరెడ్డి శుక్రవారం వార్షిక తనిఖీలో స్టేషన్‌ను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ముందుగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. రికార్డులను పరిశీలించిన ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. నరసన్నపేట సిఐ డి.రాము, ఎస్సై పారినాయుడులకు కొన్ని సూచనలు చేశారు. అదే విధంగా స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు.

## పెద్దలక్ష్మీపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



**మెళియాపుట్టి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలంలో పెద్దలక్ష్మిపురం పంచాయతీలో తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంను పాతపట్నం ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి పర్యవేక్షణలో నిర్వహించి గ్రామంలో మెయిన్‌వీధిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్ధతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, మాజీ సర్పంచ్ ప్రతినిధి బూర్ల లలిత శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జ్ భాస్కర్ గౌడ్, యూనిట్ ఇన్‌చార్జ్ సయ్యద్ సిలార్, జాడిపల్లి ఎంపిటిసి ప్రతినిధి కదంబాల సుజాత, పైడిరాజు, మండల ప్రధానకార్యదర్శి ఉర్లాన వసంత్, యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్‌రెడ్డి, పెద్దపద్మాపురం సర్పంచ్ ప్రతినిధి మాలతిశ్రీధర్, బూత్ లెవల్ కన్వీనర్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, మండల మరియు గ్రామ తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెర్‌ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసిన టెక్నో

**బలగ, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన ప్రీమియం స్మార్ట్‌ఫోన్ బ్రాండ్, టెక్నో మొబైల్ తమ తాజా టెక్నో పోవా 4ను విడుదల చేసింది. పనితీరు లక్ష్యిత పోవా సిరీస్‌లో భాగంగా విడుదల చేశారు. టెక్నోపోవా 4లో విప్లవాత్మక ఫీచర్లు అయిన 6ఎన్ఎం హెలియో జీ99 ప్రాసెసర్, అంతర్గతంగా నిర్మించిన డ్యూయల్ గేమింగ్ ఇంజిన్ వంటివి ఉన్నాయి. తమ స్మార్ట్‌ఫోన్‌లో పలు అప్లికేషన్‌లను వినియోగిస్తూ అధిక మొత్తంలో డేటాను సృష్టించే డిజిటల్ ప్రియులైన జెన్‌జెడ్ వినియోగదారులు ఎప్పుడూ కూడా శక్తివంతమైన పనితీరు, భారీ మెమోరీ కోసం వెదుకుతుంటారు. ఈ తరహా వినియోగదారుల అవసరాలను తీర్చే రీతిలో తీర్చిదిద్దబడిన పోవా 4లో మెమోరీ ఫ్యూజన్ టెక్నాలజీతో 13 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజీ, భారీ 6000 ఎంఎహెచ్ బ్యాటరీ, దీనికి మద్ధతునందిస్తూ 18 వాట్ ఫాస్ట్ చార్జింగ్ ఉంటాయి. పోవా సిరీస్‌లో ఈ నూతన స్మార్ట్‌ఫోన్ గురించి టెక్నో మొబైల్ ఇండియా సిఇఓ అరిజిత్ తాలపత్ర మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులు నిత్యం మారుతూనే ఉన్నాయి. వారు రోజురోజుకి డిజిటల్‌గా మారేందుకు శ్రమిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ నుంచి వారు ఎంతో ఆశిస్తున్నారు. తమ పని అభ్యాసం, వినోదంపరంగా ఎన్నో ఉపయోగాలను వారు చూస్తున్నారని చెప్పారు.

## ప్రమాద సూచికల బోర్డులు ఏర్పాటు చేసిన పోలీసులు



**సంతబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ రాధిక ఆదేశాల మేరకు నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంతబొమ్మాళి, నౌపడ ఎస్సైలు మధుసూధనరావు, మహమ్మద్ ఆలీల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రమాద సూచికల బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్లుకు రంగులు వేసి ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. సంతబొమ్మాళి సచివాలయం, ఉన్నత పాఠశాల సమీపంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. అలాగే నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నౌపడ టెక్కలి రోడ్డులోని మరిడమ్మ ఆలయం దగ్గర నౌపడ పోలీసులు స్పీడ్‌బ్రేకర్ వేశారు. అలాగే డిపిఎన్ రోడ్‌లో, మూలపేట రోడ్‌లో ప్రమాద సూచికలు బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, నీలపు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గుండెల్లో మీరే.. మీ గుండెల్లో జగనన్న

**హిరమండలం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి గుండెల్లో మన ప్రజలే ఉన్నారని మళ్లీ మళ్లీ జగనన్నను సిఎం, నన్ను పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించాలని స్థానిక ఎమ్మెల్యే శాంతి అన్నారు. శుక్రవారం హిరమండలం మేజర్ పంచాయతీలోని చిన్న కోరాడవీధిలోని 350 ఇళ్లకు ఎమ్మెల్యే శాంతి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రజలందరికీ ఓట్లు వేయని వారికి కూడా జగనన్న సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మీ ఇంటికి మీకు మంచి జరిగింది కదా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే శాంతి అభ్యర్థించారు. స్థానిక ప్రజలు కూడా వైసిపినే గెలిపించి తీరుతామని ఎమ్మెల్యే శాంతికి మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎంపిటిసి మీసాల రజని, సర్పంచ్ దేవుదల సుందరమ్మ పోలయ్య, వార్డు మెంబర్లు బూర లచ్చయ్య, తోనింగి సుశీల, టి.మాధవరెడ్డి, వైసిపి నాయకులు బూర శ్రీనివాస్, తోనింగి తవుడు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వెలుగు మహిళలు పాల్గొన్నారు.

10-12Pg10:Layout 1 12/10/22 12:39 AM Page 1



## సెలక్షన్‌కమిటీ ఛీఫ్‌గా వెంకటేశ్‌ప్రసాద్?



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా వైఫల్యంతో టీమ్‌ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన బిసిసిఐ ముందు చేతన్‌శర్మ సారథ్యంలోని అఖిలభారతసెలక్షన్‌కమిటీపై వేటువేసింది. ప్రపంచకప్‌కు సరైన జట్టును ఎంపికచేయలేదన్న సాకుతోరద్దుచేసింది. దరఖాస్తులు 200కుపైగా వచ్చాయి. వారిలో ఎంపికయ్యే నలుగురిపైనే ఇపుడు ఉత్కంఠ రేగుతోంది. కొత్త సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గ ఆఎవరన్న చర్చకూడా పతాకస్థాయిలోనడుస్తోంది. మాజీ క్రికెటర్లు నయన్‌మోంగియా, మనీందర్‌సింగ్, నిఃల్‌చోప్రాలు ఈరేసులో ఉన్నారన్న వార్తలురాగా తాజాగా టీమిండియా మాజీపేసర్ వెంకటేశ్‌ప్రసాద్‌పేరు సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా ఖరారుచేసినట్లు తెలుస్తోంది కర్ణాటకకు చెందిన ఈ మాజీ పేసర్ అభ్యర్థిత్వానికి క్రికెట్ అడ్వయిజరీ కమిటీకూడా మొగ్గుచూపిస్తోందని అంచనా. త్వరలోనే ఆతని పేరును బిసిసిఐ అధికారికంగాప్రకటిస్తుందని ఒక అధికారి చెప్పినట్లు క్రీడా వార్తలు వెలువడ్డాయి. ఈనెలాఖరులోనే కమిటీ ఛైర్మన్‌తోపాటు సభ్యులపేర్లుప్రకటిస్తాం. ఛైర్మన్‌రేసులో టీమిండియా మాజీ పేసర్ వెంకటేశ్‌ప్రసాద్ ముందున్నాడు. బహుశా ఆతడికే రావచ్చు అని ఒక అధికారి తెలిపాడు. వెంకటేశ్ చీఫ్‌సెలక్టర్‌గా ఎంపికయితే ఇక బిసిసిఐలో కన్నడిగులదే రాజ్యం అవుతుంది. ఇప్పటికే బిసిసిఐ అధ్యక్షుడిగా కర్ణాటకకు చెందిన రోజర్‌బిన్నీ ఉంటే టీమిండియా హెడ్‌కోచ్‌గా అదే రాష్ట్రానికి చెందిన రాహుల్‌ద్రవిడ్ ఉన్నాడు. వీరికి జతగా వెంకటేశ్‌ప్రసాద్ చీఫ్‌సెలక్టర్గఆ వస్తే బిసిసిఐ టాప్‌ప్లేస్‌లో కర్ణాటకకు చెందినవారే ముగ్గురుంటారు. సెలక్షన్‌కమిటీలో ఛైర్మన్‌తోపాటు నలుగురు సభ్యులుండగా వీరిలో ఒకరిని టి20 ఆడిన అనుభవం ఉన్న ఆటగాడిని తీసుకోవాలనిబిసిసిఐ నిర్ణయించింది. టి20 ఫార్మాట్ ఆడిన అనుభవం ఉన్న వారిని సెలక్షన్‌కమిటీలో తీసుకుంటే ఆతడు ఈ ఫార్మాట్‌కు అనుగుణంగా ఆటగాళ్లను ఎంపికచేసే ఛాన్స్ ఉంటుందని బిసిసిఐ యోచనచేస్తోంది.

## మహిళా తొలి టి20 ముంబయిలో షురూ!

**ముంబయి:** ఆస్ట్రేలియా మహిళాజట్టుతో ముంబయి వేదికగా ఆరంభం అయిన తొలి టి20లో తలపడేందుకు భారత జట్టుసిద్ధం అయింది. ఈమ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఆస్ట్రేలియా తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్న భారత బ్యాటర్ దేవికా వైద్యకు తుదిజట్టులో చోటు లభించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అంజలి శర్వాణి భారత్‌తరపున అంతర్జాతీయ అరంగేట్రంచేస్తోంది. ఈసిరీస్‌కు ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్ లానింగ్ దూరం కావడంతో మీలీ కెప్టెన్సీ బాద్యతలునిర్వహిస్తుంది. కాగా భారత పర్యటనలోభాగంగా ఆస్ట్రేలియా జట్టు ఐదు మ్యాచ్ల టి20 సిరీస్ ఆడుతుంది. ఆస్ట్రేలియా జట్టులో కెప్టెన్‌గాఆలిస్సా హీలీ, బెత్‌మూనీ, తహ్లియామెక్‌గ్రాత్, ఆష్లీ గార్డనర్, ఎల్లీస్‌పెర్రీ, గ్రేస్ హారిన్, అన్నాబెల్ సదర్లాండ్, జెస్ జోనాసెన్, అలానాకింగ్, కిమ్‌గార్త్, మేగాన్‌షూట్ ఉన్నారు. అలాగే భారత జట్టులో స్మృతి మంథాన, షెఫాలీవర్మ, జెమీమారోడ్రిగ్స్,హర్మన్‌ప్రీత్‌కౌర్, దేవికా వైద్య, రిచాగోష్, దీప్తిశర్మ, రాధాయాదవ్, అంజలి శర్వాణి, మేఘనాసింగ్, రేణుకాసింగ్ తదితులను ఎంపికచేసారు.




## నాభార్య ఎమ్మెల్యే

### సతీమణితో జడేజా ఫోటో వైరల్




**అహ్మాదాబాద్, డిసెంబరు 9:** గుజరాత్ ఎమ్మెల్యేగా ఎంపికైన తన సతీమణి రివాబా జడేజాను టీమిం డియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా ప్రశంసించాడు. ఇక ట్విట్టర్ వేదికగా ఆమె విజయాన్ని ప్రస్తావించిన జడేజా హాలో ఎమ్మెల్యే అంటూ అభినందించాడు. గుజరాతీలో ట్వీట్‌చేసిన జడేజా ఈ విజయానికి రివాబా పూర్తి అర్హురాలని అన్నాడు.

జామ్‌నగర్‌ని యోజకవర్గంలో పనులన్నీ వేగంగాజరిగిపోతాయని హామీ ఇచ్చిన జడేజా తన సతీమణిని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ ట్వీట్‌కు రివా బాతో కలిసి ఉన్న ఫోటోను ట్వీట్‌చేసిన జడేజా దానిపై ఎమ్మెల్యే గుజరాత్ అని క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈట్వీట్ వైరల్ అవు తోంది. యూఆర్‌మె ఎమ్మెల్యే అని జడేజాపాడుకుంటున్నాడంటూ అభిమానులు తమ ట్వీట్లు వెల్లువెత్తించారు.

రివాబా జడేజా తన ప్రత్యర్థిపై 15వేల పైచిలుకు ఓట్ల మెజార్టీసాధించింది. సతీమణి ఎన్నికలప్రచారంకోసం గాయం సాకుతో బంగ్లా పర్యటనకు దూరంగా ఉన్న జడేజా దగ్గరుండి రివాబాను గెలిపించుకున్నాడు.

ఆమెకు 57శాతం ఓట్లు లభించాయి జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీచేసిన ఆమ్ ఆద్మీ అభ్యర్థి కర్షన్‌భాయ్ కర్మూర్ 23శాతం ఓట్లు దక్కించుకోగా కాంగ్రెస్ అభ్యర్థి బిపేంద్రసింహ్ జడేజాకి 15.5శాతంఓట్లువచ్చాయి.

## ఫిఫాపోటీల్లో మిస్‌క్రోయేషియా అట్రాక్షన్!



**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022 తుది దశకు చేరింది. ప్రీక్వార్టర్స్ దశ ముగిసి క్వార్టర్‌ఫైనల్‌సమరానికి సిద్ధమైంది. బ్రెజిల్‌క్రోయేషియా మద్యనేడు జరిగే మ్యాచ్‌తో క్వార్టర్‌ఫైనల్ దశకు తెరలేపనుంది. ఈమెగా టోర్నీకి ముస్లిం దేశం అయిన ఖతార్ ఆతిథ్యం ఇవ్వడంతో అభిమానులు కఠిన ఆంక్షలమధ్య మ్యాచ్‌లు చూడాలి. దాంతో అభిమానులు అందాల విందులు మిస్సయ్యాయి. ప్రతి ఫిఫా ప్రంచకప్‌మాదిరిగా ఈటోర్నిల్లో అందాల సుందరిల ఆగమనం కూడా పెరిగింది. క్రోయేషియా బ్యూటీ ఇవానా నోల్ ఈసారి ఫిఫా పోటీల్లోప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మిస్ క్రోయేషియా అయిన ఇవానా నోల్ ఖతార్‌చట్టాలను లెక్కచేయకుండా తన అందాలుప్రనదర్శించింది. దాంతో ఆమె ఫిఫా వరల్డ్‌కప్ 2022 అందాలభామగా ఫ్యాన్స్ పోస్టులు పెట్టారు. స్టాండ్స్‌లోని ప్రతి ఒక్కరూ తల తిప్పుకోకుండా ఉండలేకపోయారు. ఇవానా నోల్‌స్టాండ్స్‌లో నడుస్తూండగా ఖతార్‌ఫ్యాన్స్ ఆమెను ఫోటోలుతీసారు. ఈ ఫోటోను షేర్‌చేసిన ఈక్రోయేషియా బ్యూటీ థాంక్యూ యువర్‌సపోర్ట్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో వైరల్ అవుతోంది. అయితే ఖతార్‌చట్టాలు ఉల్లంఘించిందని చూపేందుకే ఈఫిర్యాదులకోసం ఈఫోటోలు తీసారని ఆదేశ వ్యాపారి ఒకరు ట్వీట్‌చేసారు. మహిళలు సాంప్రదాయ దుస్తులుమాత్రమే ధరించాలి.

జర్మనీలో జన్మించిన ఇవానానోల్ ఏడేళ్ల వయసులోనే తల్లితండ్రులతో క్రోయే షియాకు వెళ్లింది. ఆమెకు ఇన్‌స్టా ఫాలోవర్లు పదిలక్షలమంది. 2018 ఫిఫాకు వస్తేనే ఆమె అందరినీ ఆకర్షించింది. ఖతార్‌చట్టాలపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒళ్లు కప్పుకునే దుస్తులు తనకు లేవని ఖతార్‌లోప్రపంచకప్ అనగానే ఫాన్స్‌కు ఎలాంటి నిబందనలు లేకుండా అనుమతిస్తారని భావించానని, కానీ రూల్స్ ఉన్నాయని తెలిసి షాక్ అయినట్లు తెలిపింది. డ్రెస్ కోడ్‌పాటించాలన్న నిబంధన తనకు ఆశ్చర్యంగా ఉందని ఒళ్లుమొత్తంకప్పుకునే డ్రెస్‌లు నాదగ్గరలేవని ఆమె వ్యాఖ్యలుచేసింది. అయినా వారి హిజామ్, నిఖబ్ అంటే గౌరవం ఉందని వారుకూడా ఇతరుల ఆచారాలు వ్యవహారాలను గౌరవించాలని, మామతం ప్రకారం మేం మాకు నచ్చిన దుస్తులు వేసుకోవచ్చంటూ సమర్థించుకుంది.




## మూడుదేశాలకు 'ఫిఫా' భారీ జరిమానా

**దోహా:** ఖతార్‌వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్‌లో కొన్నిదేశాలుని బంధనలు ఉల్లంఘించినట్లు ఫిఫా గుర్తించింది. ఈ క్రమంలోనే మూడుదేశాలకు భారీ జరిమానా విధిస్తున్నట్లు వెల్లడించింది. ఈ జాబితాలో సెమిఫైనల్స్‌చేరిన క్రోయేషియాతోపాటు, సెర్బియా, సౌదీ అరేబియాలున్నాయి. ఈ మూడింటిపై కలిపి లక్ష స్విస్‌ఫ్రాంక్స్ అంటే 97 లక్షలకుపైగా జరిమానా విధిస్తున్నట్లు ఫిఫా వెల్లడించింది. క్రోయేషియాపైనే ఎక్కువ ఫైన్ విదించింది. ఈ జట్టు అభిమానులు కెనడా గోల్‌కీపర్ మిల్టన్ బోర్యాన్‌ను అవహేళనచేసినట్లు ఫిఫా దర్యాప్తులో తేలింది. మిలన్ తల్లితండ్రులు క్రోయేషియాలోభాగమైన సెర్బియాకు చెందినవారు. 1995లో క్రోయేషియా దళాలు ఆప్రాంతాన్ని ఆక్రమించినపుడు ఈప్రాంత వాసులు ట్రాక్టర్లలో పారిపోయారు. ట్రాక్టర్ ఉన్న జెండాను చూపుతూ మిలన్‌నుక్రోయేషియా అభిమానులు ఎగతాళిచేసారు. దీనితో ఆజట్టుపై 50వేలస్విస్‌ఫ్రాంక్‌లు జరిమానా విధించారు. ఇకబ్రెజిల్‌మ్యాచ్‌సమయంలో సెర్బియా డ్రెస్సింగ్‌రూమ్‌లో ఒకజెండా కనిపించింది. దీనిలో కొసావో ప్రాంతంకూడా సెర్బియాలో భాగంగా ఉంది. మేం లొంగిపోవడంజరగదు అనే నినాదంకూడా ఉంది. ఈ ఫోటోలను కొసావో మంత్రి సోసల్‌మీడియాలో పోస్టుచేసారు. ఇది తెలిసిన ఫిఫా సీరియస్‌గా పరిగణించి సెర్బియా జట్టుపై 20వేల స్విస్‌ఫ్రాంక్‌లను జరిమానావిధించింది. సౌదీ ఆటగాళ్ల ప్రవర్తన సక్రమంగా లేదని చెప్పిన ఫిఫా అర్జంటీనా మెక్సికోతో జరిగినమ్యాచ్‌ల్లో అతిచేష్టలకు పోయారు. ఈ క్రమంలో అంపైర్లు వారికి హెచ్చరికలుచేసారు. సౌదీ ఆటగాళ్ల ప్రవర్తన సంమంజసంగా లేకపోవడంతో 30వేల స్విస్‌ఫ్రాంకుల జరిమానా విధించారు. ఇలాంటి ఘటనలు సహించేదిలేదని ఫిఫా పాలకవర్గం హెచ్చరించింది.

## అంతర్జాతీయ క్రికెట్‌కు డూప్రీజ్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా మహిళల జట్టు మాజీ కెప్టెన్ మిగ్నాన్ డూ ప్రీజ్ అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్‌లకు వీడ్కోలు చెప్పింది. ఇప్పటికే వన్డేలు, టెస్టులకు గుడ్‌బై చెప్పిన మిగ్నాన్ తాజాగా టి20లనుంచి కూడా తప్పుకుంటున్నట్లు వెల్లడించింది. ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన డూ ప్రీజ్ ప్రపంచ వ్యాప్తంగా ఫ్రాంచై జీలీగ్‌లలో మాత్రం ఆడుతుంది. ఈ ఏడాది బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వె ల్త్‌గేమ్స్‌లో డుప్రీజ్ చివరిసారిగా టి20 మ్యాచ్ ఆడింది. తన టి20 అంతర్జాతీయ కెరీర్‌లో 114 టి20లు ఆడిన డుప్రీజ్ 1805 పరుగులుచేసింది. ఆమె ఇన్నింగ్స్‌లో ఏడు అర్థసెంచరీలున్నాయి. ఏప్రిల్‌లోనే ఆమె వన్డే,టెస్ట్‌క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటిం చింది. కాగా 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో మిగ్నాన్ డుప్రీజ్ అరంగేట్రంచేసింది. 2011నుంచి 2016వరకూ కెప్టెన్‌గా కూడా బాద్యతలునిర్వహించింది. దక్షిణాఫ్రికా తరపున అత్యధిక వన్డేలు ఆడిన మహిళాక్రికెటర్ డుప్రీజ్‌కావడం గమనార్హం.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికాలో ప్రతికూల పరిస్థితుల కారణంగా ఐటి కంపెనీ స్టాక్స్‌లో 10-27 శాతం దిద్దుబాటు ఉండే అవకాశం ఉందని క్రెడిట్ సూయిస్ నివేదిక తెలిపింది. చైనాలో కొవిడ్ ఆంక్షల సడలింపు నేపథ్యంలో ఆసియా-పిసిఫిక్ సూచీలు శుక్రవారం లాభపడ్డాయి. సెన్సెక్స్ చివరికి 389 పాయింట్లు నష్టపోయి 62,181.67పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 112.75 పాయింట్లు క్షీణించి 18,496.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.27 వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, విప్రో, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫ్లేమ్ ఎంటర్‌ప్రైజెస్‌లో 100 శాతం వాటాలను రూ.660 కోట్లకు కొనుగోలుచేయాలని వీగార్డ్ ఇండస్ట్రీస్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ షేరు 3.49శాతానికి పైగా పెరిగి రూ.258 వద్ద నిలిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధిపై హెచ్‌సిఎల్ టెక్నాలజీ సందేహాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో కంపెనీ షేరు శుక్రవారం 6.50శాతం క్షీణించి 1,029.80 రూపాయల వద్ద నిలిచింది.



## వర్క్ ఫ్రం హోం యేడాది పొడిగింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** వర్క్ ఫ్రం హోం వెసులుబాటు నుంచి ఆఫీసులకు వెళుతున్న పలు స్పెషల్ ఎకనామిక్ జోన్ల (సెజ్)లో పని చేసే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. దేశంలో ఐఆర్ ప్రత్యేక ఆర్థిక మంగళ్ల యూనిట్లలో ఉన్న ఐటి, ఐటి ఆధారిత కంపెనీల్లోని 100 శాతం మంది ఉద్యోగులకు ఇంటి నుంచి పూర్తి పనిని అనుమతించింది. వచ్చే యేడాది డిసెంబరు ఇంటే 2023 డిసెంబర్ వరకు ఇంటి నుంచే పనిచేసుకోవచ్చు. దీనికి సంబంధించి వాణిజ్య మంత్రిత్వ శాఖ కొన్ని షరతులతో కూడిన ఆదేశాలు జారీచేసింది. మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం ఒక యూనిట్ తన ఉద్యోగులను ఇంటి నుంచి లేదా సెజ్ వెలుపల ఏ ప్రదేశం నుండైనా పనిచేసుకోవడానికి అనుమతించవచ్చు. ప్రస్తుతానికి సెజ్‌లలో మొత్తం ఉద్యోగుల్లో సగం మంది, గరిష్టంగా ఒక సంవత్సరం పాటు ఇంటి నుంచి పని చేయడానికి అనుమతి ఉన్న విషయం విదితమే. సెజలలోని యూనిట్ యజమానులు సంబంధిత జోన్ల డెవలప్‌మెంట్ కమిషనర్‌కు సమాచారం అందించి సంబంధిత ఆమోద పత్రం పొందాలి. భవిష్యత్తులో ఇంటి నుంచి పని ప్రారంభించాలనుకునే యూనిట్లు ఇంటి నుంచి పని ప్రారంభించే తేదీకి లేదా ముందు మెయిల్ చేయాల్సి ఉంటుంది. కానీ ఎవరెవరు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారనేది బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఉద్యోగులు ఇంటి నుంచి పని చేయడానికి ల్యాప్‌టాప్‌లు, డెస్కటాప్‌లు లేదా ఇతర పరికరాలను అందించాలని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.



## ఆల్‌టైమ్ గరిష్టానికి ఎస్ బ్యాంకు

**ముంబై, డిసెంబరు 9:** భారతీయ రిజర్వ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రంగంలోకి దిగి యాజమాన్య బాధ్యతలతో పాటు కొత్త పెట్టుబడులు పెట్టడంతో ఎస్ బ్యాంకు మళ్లీ పుంజుకుంటోంది. శుక్రవారం మార్కెట్లో యేడాది గరిష్టానికి చేరుకున్న స్టాక్ రికార్డుల మోత మోగిస్తోంది. స్టాక్ తాజా పెరుగుదల రెండేళ్ల గరిష్ట ధర కావడంతో ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఇంట్రాడేలో 14.93శాతం పెరిగింది. గతంలో కూడా ఇదే విధంగా భారీగా లాభపడింది. దీంతో స్టాక్ ధర బిఎస్ఇ లో గత ముగిం పు అయిన రూ.17.75 నుంచి రూ.20.40కు చేరుకుంది. ఈ క్రమంలో మొత్తం 616.23 లక్షల షేర్లు చేతులు మారగా వాటి విలువ రూ.120.47 కోట్లుగా నిలిచింది. దీంతో కంపెనీ మార్కెట్ టర్నోవర్ దాదాపు రూ.50వేల కోట్లకు చేరుకుంది. ఎస్ బ్యాంకు రెండు ప్రైవేట్ ఈక్విటీ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం, ఇటీవల బ్యాంకింగ్ రంగంలోని షేర్లు భారీగా లాభపడడం వంటి కారణాలతో ఎస్ బ్యాంకు స్టాక్ భారీగా లాభపడినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రెగ్యులేటరీ అనుమతులకు లోబడి ఎస్ బ్యాంకులో రూ.8వేల కోట్లకుపైగా పెట్టుబడి పెట్టాలని జులై రెండు ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ ప్రతిపాదించాయి. ప్రైవేట్ ఈక్విటీ మేజర్లు కార్లైల్, అడ్వెంట్ ఎస్ బ్యాంకులో 9.99 శాతం వరకు వాటాను కలిగి ఉండడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అంగీకారం తెలపడం ఇప్పుడు ఇన్వెస్టర్లకు కలిసొచ్చింది.




## ఆటోమొబైల్ టాప్ గేర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** గత నెలలో వాహన రిటైల్ విక్రయాలు రికార్డుస్థాయిలో నమోదయ్యాయని వాహన డీలర్ల పరిశ్రమ సమాఖ్యా ఫాడా తెలిపింది. ప్రయాణికుల, ద్విచక్ర, వాణిజ్య వాహనాలు ఇలా అన్ని విభాగాల్లో అమ్మకాలు జోరందుకున్నాయి. నవంబరులో మొత్తం వాహన రిటైల్ విక్రయాలు 26శాతం పుంజుకున్నాయని పేర్కొంది. క్రితం యేడాది ఇదే సమయంలో 18,93,647 యూనిట్లు విక్రయాలు జరగ్గా, ఈ యేడాది అది 23,80,465 యూనిట్లకు చేరినట్లు వెల్లడించింది. బిఎస్-IV నుంచి బిఎస్- VI కు మారిన 2020 మార్చి నెలకు పక్కనపెడితే, భారత వాహన పరిశ్రమ చరిత్రలోనే అత్యధిక విక్రయాలు నవంబరులో జరిగాయి అని ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. పండుగ సీజన్ ముగిసినప్పటికీ, విక్రయాలు భారీ ఎత్తున కొనసాగాయని పేర్కొన్నారు. పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడం అందుకు దోహదం చేసినట్లు తెలిపారు. ప్రయాణికుల వాహన విక్రయాలు 21శాతం పెరిగి 3,00,922 యూనిట్లకుచేరినట్లు సింఘానియా తెలిపారు. సరికొత్త మోడళ్లు అందుబాటులోకి రావడం, కొత్త వాహనాల విడుదల, గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకోవడం వంటి అంశాలు విక్రయాల వృద్ధికి దోహదం చేసినట్లు పేర్కొన్నారు. కాంపాక్ట్ ఎస్‌యువి, ఎస్‌యువిల్లో పెద్ద వేరియంట్ మోడల్ కార్ల విక్రయాలు పెరిగాయని తెలిపారు. మరోవైపు ద్విచక్రవాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 14,94,797 యూనిట్ల నుంచి 24శాతం పెరిగి 18,47,708 యూనిట్లకు చేరినట్లు పేర్కొన్నారు. అదే సమయంలో వాణిజ్య వాహన విక్రయాలు 33శాతం పెరిగి 79,369 యూనిట్లకు చేరాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 81శాతం, ట్రాక్టర్ల అమ్మకాల్లో 57శాతం వృద్ధి నమోదైంది. వాహన తయారీ సంస్థలు ధరల్ని పెంచుతున్నాయని ఫాడా గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో కిందిస్థాయి వేరియంట్ల వాహనాలపై సంస్థలు రాయితీ ప్రకటించే అవకాశం ఉందని తెలిపింది. అలాగే సంవత్సరాంతం నేపథ్యంలో పాత స్టాక్ పూర్తి చేయడం కోసమూ కంపెనీలు ప్రయోజనాలను ప్రకటించొచ్చని అంచనా వేసింది. ఫలితంగా డిసెంబరులోనూ విక్రయాలు భారీ ఎత్తున జరిగే అవకాశం ఉందని తెలిపింది. అయితే రానున్న రోజుల్లో దిచక్ర, ఎంట్రీలెవెల్ స్థాయి వాహన కొనుగోలు భారంగా మారొచ్చని తెలిపింది.



## వాణిజ్యం

## ఎఫ్ఎంసిజిపై తగ్గుతున్న ఒత్తిడి: ఐటిసి సిఎండి

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఎఫ్ఎంసిజి రంగంపై ద్రవ్యోల్బణం పరమైన ఒత్తిడి కొద్దిగా తగ్గుతోందని ఐటిసి సిఎండి సంజీవ్ పురి తెలిపారు. ప్రస్తుతం భారీ ద్రవ్యోల్బణం కారణంగా గ్రామీణ మార్కెట్లలో అమ్మకాలు ఒక మోస్తరుగా ఉన్నప్పటికీ రాబోయే రోజుల్లో మరింత మెరుగుపడనున్నాయని ఆయన చెప్పారు. పరిశ్రమల సమాఖ్య సిఐఐ నిర్వహించిన గ్లోబల్ ఎకనామిక్ పాలసీ సమ్మిట్ 2022 లో కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పురి ఈ విషయాలు వివరించారు. ద్రవ్యోల్బణం అధికంగా ఉన్న ఇతర దేశాలతో పోలిస్తే భారత్ మెరుగైన స్థానంలోనే ఉందని పురి చెప్పారు. గతంలో దాదాపు అయిదేళ్లలో పెరిగేంత స్థాయిలో ప్రస్తుతం చాలా మటుకు ఉత్పత్తుల ధరలు పెరిగిపోయాయని, వినియోగ ధోరణులపై ఇవి ప్రభావం చూపిస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే వర్ష పాత ధోరణులను బట్టి గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ మెరుగ్గానే ఉండబోతోందని చెప్పారు. మరోవైపు పెట్టుబడులకు ప్రస్తుతం స్థూల ఆర్థిక పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని పురి తెలిపారు.




## హైదరాబాద్‌కు బిల్‌గేట్స్, సత్య నాదెళ్ల

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** వచ్చేయేడాది ఫిబ్రవరి 24 నుంచి 26వ తేదీ వరకు బయో ఏసియా 20వ వార్షిక సదస్సు హైదరాబాద్ వేదికగా జరగనుంది. ఈ సదస్సులో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కేంద్ర ఎంఎస్ఎంఇ విభాగంతో బయో ఏషియా భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకోనుంది. ఏషియాలో అతిపెద్దదైన లైఫ్ సైన్సెస్, హెల్త్ టెక్ వేదికగా బయో ఏసియా సదస్సుకు తెలంగాణ ప్రభుత్వం యేటా నిర్వహిస్తోంది. ఆ సదస్సులో ఎంఎస్ఎంఇలకు ప్రత్యేక పెవిలియన్ కేటాయిస్తారు. ఇందులో వైద్య ఉపకరణాలు, ఫార్మా స్యూటికల్స్‌తో పాటు అనుబంధ పరిశ్రమలకు చెందిన 60 ఎంఎస్ఎంఇలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సదస్సులో హెల్త్‌కేర్, లైఫ్‌సైన్సెస్ రంగాలకు చెందిన అంతర్జాతీయ సంస్థలు, పరిశ్రమలతో పాటు స్థానిక సంస్థలు భాగస్వాములుగా ఉంటున్నాయని ఐటి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ వెల్లడించారు. సదస్సుకు అనేక మంది నోబుల్ బహుమతి విజేతలతో పాటు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల, నోవార్టిస్ సిఇఒ వాస్ నర్సింహన్, మెడ్‌ట్రానిక్స్ సిఇఒ జపెఫ్ మార్తా వంటి ప్రముఖులు హాజరవుతున్నట్లు బయో ఏసియా సిఇఒ శక్తి నాగప్పన్ వెల్లడించారు.



## రియల్ మీ నుంచి 10ప్రో

**ముంబై, డిసెంబరు 9:** రియల్ మీ రియల్ మీ10ప్రో సిరీస్‌ను భారతదేశంలో ఆవిష్కరించింది. డేర్ టు లీప్ స్పిరిట్‌తో నంబర్ సిరీస్‌లోని ప్రతి ఉత్పత్తిలో గణనీయమైన సాంకేతిక పురోగతిని అందించడానికి కట్టుబడి ఉన్న ఎ-స్థాయి రియల్‌మీ 'స్ఫైర్' వ్యూహంతో రియల్‌మి తదితర దశ వృద్ధిలోకి ప్రవేశిస్తుంది. రియల్ మీ 10 ప్రో 5జి భారతదేశపు మొదటి 2160 హెచ్‌జెడ్ పిడబ్ల్యూఎం డిమ్మింగ్‌తో ఫ్లాగ్‌షిప్-లెవల్ 120హెచ్‌జెడ్ కర్వ్ విజన్ డిస్‌ప్లేతో కూడిన సెగ్మెంట్ యొక్క మొదటి స్మార్ట్‌ఫోన్. డైమెన్సిటీ 1080 5జి చిప్‌సెట్ ద్వారా ఆధారితం, ఇది 173 గ్రాముల బరువున్న అల్ట్రా-లైట్ బాడీతో ఆకర్షనీయమైన హైపర్ స్పేస్ డిజైన్, భారత 5000ఎంఎహెచ్ బ్యాటరీ, ఫ్లాగ్‌షిప్ స్థాయి 108 ఎంపి ప్రోలైట్ కెమెరాను కలిగి ఉంది. ఇది గోల్డ్, డార్క్ మాటర్, నెవిలిబ్లూ రంగుల్లో లభ్యమవుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.